




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

9-12-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 309, పేజీలు : 10+4 వెల : 6.50


మరో రెండుసార్లు అధ్యక్ష పదవిలో పుతిన్

ముగ్గురు సిఎంల ఎంపికకు కేంద్ర పరిశీలకులు

5లో

# నేనున్నా, సాయం చేస్తా

## తుఫాను బాధితులను ఓదార్చిన సిఎం జగన్

### ప్రతి ఇంటికి వలంటీర్లు వచ్చి సాయం పంపిణి

### స్వర్ణముఖిపై రూ.30కోట్లతో హైలెవెల్ బ్రిడ్జి మంజూరు



శుక్రవారం తిరుపతి జిల్లాలోని తుఫాను బాధిత ప్రాంతాలను పరిశీలిస్తున్న సిఎం జగన్

**వాకాడు, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** మిచౌంగ్ తుఫానుతో ఇబ్బందులు పడ్డ రైతులు, ప్రజలు ఓ ఒక్కరూ భయపడొద్దని అందర్నీ తప్పక తాను ఆదుకుంటానని ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి భరోసా ఇచ్చారు. శుక్రవారం తిరుపతి జిల్లాలో ముఖ్యమంత్రి తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. తొలుత తిరుపతి నుంచి హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే చేశారు. తుఫాను నష్టంపై జిల్లా కలెక్టర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలిరెడ్డి పాళ్యం- గంగన్నపాళ్యం మధ్యలో స్వర్ణముఖి నదికి పడిన గండిని పరిశీలించారు. పంట నష్టపోయిన రైతుల ఆవేదన చూసి చలించి పోయారు. అనంతరం తుఫాను బాధితులు, రైతులతో నేరుగా మాట్లాడారు. సాధారణ పరిస్థితులు నెలకొనేవరకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. విద్యుత్, రహదారులు, తాగునీటి సౌకర్యాలను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. తుఫాను సందర్భంగా ఈ ప్రాంతాల్లో 92 సహాయక శిబిరాలు ఏర్పాటుచేశామన్నారు. 8364 మందిని ఈ శిబిరాలకు తరలించామన్నారు. దాదాపు 60వేలమందికి రేషన్‌బియ్యం 25 కిలోలు, కందిపప్పు, పామాయిల్, ఎర్రగడ్డలు, బంగాళాదుంపలు అందించామన్నారు. ఏ రాష్ట్రం లో లేని విధంగా ఇక్కడ వాలంటీర్, సచివాలయ వ్యవస్థ ఉందన్నారు. ఏ ఒక్కరికీ నష్టం జరగకుండా చూస్తానని పేర్కొన్నారు. తుఫాను ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు తలా రూ.2500లు అందిస్తున్నట్లు తెలిపారు. మరో నాలుగు రోజుల్లో ప్రతి ఇంటికి వాలంటీర్లు వచ్చి నగదు అందిస్తారన్నారు. ఎవరెవరు పంటలు వడేశారో, నష్టపోయారో వారికి ఎనభైశాతం రాయితీతో విత్తనాలు అందిస్తామన్నారు. ప్రజలు, రైతులకు అవసరమైన సౌకర్యాలు జిల్లా కలెక్టర్లు దగ్గరుండి పూర్తి చేస్తారన్నారు. పలుచోట్ల కరెంట్ పునరుద్ధరణ చేపట్టామనిమరికొన్ని చోట్ల పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ల ≫2

## గ్రూప్-1 భర్తీకి నోటిఫికేషన్

**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** నిరుద్యోగులకు ఏపీ ప్రభుత్వం 24గంటలకు ముగియక మునుపే మరో నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.గ్రూప్-1 సర్వీసుల్లో ఉద్యోగుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. నిన్న గ్రూప్-2 సర్వీసుల నోటిఫికేషన్ విడుదల చేసిన ఏపీపీఎస్సీ శుక్రవారం గ్రూపు-1 పరీక్షలకు నోటిఫికేషన్ను విడుదల చేసింది. ఏపీలో 81 పోస్టులతో గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదలైంది.ఈ పరీక్షలకు మార్చి17న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహిస్తారు. డిప్యూటీ కలెక్టర్-9, డీఎస్పీలు 26 పోస్టులకు నోటిఫికేషన్ విడుదలైంది.గ్రూప్‌వన్ సర్వీసులకు జనవరి 1 నుంచి జనవరి 21 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు.డిప్యూటీ కలెక్టర్ 9, డిఎస్పీలు 26, ట్యాక్స్ అసిస్టెంట్లు 18,రీజినల్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్లు ఆరు, కోఆపరేటివ్ సర్వీసెస్‌లో డిప్యూటీ రిజిస్ట్రార్ పోస్టులు5, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్లు-4, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి పోస్టులు-3, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్/ అసిస్టెంట్ అకౌంట్స్ అధికారి పోస్టులు 3, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ పోస్టులు 2, జైళ్ల శాఖలో డిప్యూటీ సూపరింటెండెంట్,జిల్లా బీసీ వేల్ఫేర్ ఆఫీసరు,మున్సిపల్ కమిషనర్ గ్రేడ్11,అసిస్టెంట్ ప్రొబిషన్, అండ్ ఎక్సైజ్ సూపరిం టెం డెంట్ పోస్టులకు ఒక్కొక్కటికి నోటిఫికేషన్ విడుదలైంది.ఇప్పటికే ఏపీ ప్రభుత్వం ≫2



## తృణమూల్ ఎంపి మహువాపై వేటు

### లోక్‌సభనుంచి బహిష్కరణ

### ప్రశ్నలకు డబ్బు వ్యవహారం

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రాను లోక్‌సభ నుంచి బహిష్కరించారు.డబ్బులు తీసుకుని ప్రశ్నలు అడిగారన్నకేసులో ఆమె ఎథిక్స్ కమిటీ ఇచ్చిన నివేదికను లోక్‌సభ ఆమోదించింది. పార్లమెంట్‌లో ప్రశ్నలు అడిగినందుకు డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటూ ఎంపీ మహువామొయిత్రాపై బహిష్కరణ వేటు పడింది. ఈ వ్యవహారంపై విలువల కమిటీ ఇచ్చిన నివేదికను లోక్‌సభ ఆమోదించింది. 'ఎంపీ మహువా అనైతికంగా, అమర్యాదగాను ప్రవర్తించారని కమిటీ చేసిన తీర్మానాన్ని సభ అంగీకరించింది. ఆమె లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దుచేస్తూ .. ≫2



## మిజోరం సిఎంగా లాల్డుహోమా ప్రమాణం

**ఐజ్వాల్, డిసెంబరు 8:** మిజోరమ్ ముఖ్యమంత్రిగా జోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్ అధినేత లాల్డుహోమా ప్రమాణ స్వీకారం చేసారు. ఇతర జడ్‌పిఎం నాయకులు కూడా మంత్రులుగా రాజ్‌భవన్ కాంప్లెక్స్‌లో ప్రమాణ స్వీకారాలుచేసారు. ముందురోజు జడ్‌పిఎం శాసనసభా పక్ష సమావేశం జరిగింది. నాయకుడిగా లాల్డుహోమాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిప్యూటి నేతగా కె.సప్దంగాను ఎన్నిక చేసుకున్నారు. జడ్‌పిఎం మీడియా సెల్ ప్రధానకార్యదర్శి ఎడీ జోసాంగ్లియానా మాట్లాడుతూ వాల్ ఉపా మండలి అంటే పార్టీ సలహా మండలి లాల్డుహోమాను కలిసి మంత్రివర్గం కూర్పుపై చర్చిం ≫2



## నేటి నుండి మళ్లీ లోకేష్ 'యువగళం'

**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** యువగళం పాదయాత్ర 217వ రోజు కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలోని ఉదయం 8గంటలకు శీలంవారిపాకలు జంక్షన్ నుంచి పాదయాత్ర ప్రారంభం అవుతుందని జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ తెలిపారు.9.30గంటలకు కోనపాపపేటలో మత్స్యకారులతో సమావేశం, శ్రీరాంపురంలో ఎస్సీలతో సమావేశం జరుగుతుందన్నారు.11.05గంటలకు పాదయాత్ర తుని అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుంది.12.05గంటలకు జిఎంఆర్ హాస్పటల్ వద్ద భోజనం విరామం.3.00గంటలకు కాకినాడ సెజ్ బాధిత రైతులతో ముఖాముఖి సమావేశం.సాయంత్రం 4.00గంటలకు జిఎంఆర్ హాస్పిటల్ వద్ద నుంచి పాదయాత్ర ప్రారంభం అవుతుంది. 4.30గంటలకు బుచ్చయ్యపేట సెంటర్‌లో గ్రామస్థులతో సమావేశం, 6.00గంటలకు వాకదారిపేట సెంటర్‌లో మాటామంతీ. 6.45 గంటలకు పెరుమాళ్లపురం దివీస్ ఫ్యాక్టరీ వద్ద ≫2

# ఓటర్ల జాబితాలో అన్నీ అవకతవకలే

### ముసాయిదాలో ఇంకా డబుల్ ఎంట్రీలు, మృతుల పేర్లు

### ప్రధాన ఎన్నికల అధికారికి చంద్రబాబు లేఖ

**అమరావతి, డిసెంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అధికార పార్టీ ఓట్ల అవకతవలకు పాల్పడుతోందని రాష్ట్ర ప్రధాన ఎన్నికలఅధికారికి



టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు శుక్రవారం లేఖ రాశారు. ఎలక్ట్రోరల్ మాన్యువల్ 2023 ప్రకారం ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు జరగటం లేదన్నారు. మాన్యువల్ ప్రకారం జనాభాపరమైన సారూప్య ఎంపికలు, ఫొటోగ్రాఫిక్ సారూప్య ఎంపికలు పరిశీలించి, డబుల్ ఎంట్రీలను తొలగించాలని, కానీ ఓటర్ల జాబితాలో అనేక నియోజకవర్గాల్లో ఇప్పటికీ డబుల్ ఎంట్రీలు గుర్తించబడుతూనే ఉన్నాయని పేర్కొన్నారు. ఇంటింటి సర్వేలో భాగంగా బూత్ లెవల్ ఆఫీసర్లు గుర్తించిన మరణాల సమాచారం, రాష్ట్ర డేటా బేస్‌లోని బర్త్ అండ్ డెత్ రిజిస్ట్రార్ సమాచారం మేరకు ఇఆర్‌ఓలు మరణించిన వారి ఓట్లను తొలగించాలన్నారు. కానీ, దురదృష్టవశాత్తూ డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో ఇప్పటికీ మరణించిన వారి ఓట్లు దర్శనమిస్తున్నాయని చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్ -1960 ప్రకారం ఓట్లను ఇంటి నెంబర్ల ప్రకారం క్రమంగా ఉండేలా చూడాలని, కానీ,నేటికీ దీనికి సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. అర్హత లేని వారికి సైతం ఫామ్ -6 ద్వారా ఆన్‌లైన్‌లో ఇష్టానుసారంగా ఓట్లు నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. అధికార పార్టీకి అనుకూలంగా ఇష్టా నుసారం ప్రతిపక్షాల ఓట్లను తొలగిస్తున్నారని, వీటిపై మా అభ్యంతరాలపై నేటికీ దృష్టిపెట్టలేదన్నారు. డైరెక్ట్‌గా గానీ, ఆన్‌లైన్‌లో గానీ, ఫామ్-7 దరఖాస్తులను స్వీకరించరాదని, ఓటుపై అభ్యంతరం లేవనెత్తి ఓట్లను తొలగించాలని కోరుతున్న వారు కచ్చితంగా ఆధారాలు చూపించాల్సి ఉంటుందన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో ఎలాంటి విచార ≫2

# గ్రామీణ రోడ్లకు మహర్దశ

### గ్రామాలనడుమ పక్కా రహదారుల ఏర్పాటు

### మండల, డివిజన్ కేంద్రాలకు రోడ్డు సౌకర్యం

### రహదారి రక్షణ ఏజెన్సీ ఏర్పాటు: సిఎం జగన్



**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రవాణా వ్యవస్థ సులభతరం చేసే దిశలో గ్రామీణ ప్రాంతాల్లో పటిష్టమైన రోడ్లు నిర్మిస్తున్న సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు,ప్రభుత్వం గ్రామీణ రహదారుల వ్యవస్థ విషయంలో పూర్తి శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు.ఏపీలో గ్రామీణ ప్రాంత ప్రజలకు రవాణా వ్యవస్థ సులభతరం కానున్నది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో దశలవారిగా మొత్తంగా రూ.నాలుగువేల కోట్లకు పైగా నిధులను వ్యయం చేస్తూ గ్రామాలో రోడ్లకు మహర్దశను తీసుకుని వచ్చేందుకు చర్యలు చేపట్టింది.ఈ క్రమంలో గామీణ ప్రాంతాల్లో మరిన్ని రహదారులను పీఎంజీఎస్‌వై నిధులతో ఆధునీకరిస్తున్నారు.ఇప్పటికే దగ్గర,దగ్గర మూడు కిలో మీటర్లు రోడ్లను ఆధునీకరించారు.100 కిలో మీటర్లు మేరకు రోడ్లు నిర్మాణాలు పూర్తయ్యే దశకు చేరకున్నాయి.మిగిలిన రోడ్లు నిర్మాణం ముందుకు సాగుతుంది.మరో 1000 కిలో మీటర్లు పొడువున రోడ్లును ఆధునీకరించనున్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి నిధులతో 115 అధ్వాన్నంగా మారిన పాత తారురోడ్లును పునర్నించేందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి సహకారం అందించేందుకు ముందుకు వచ్చింది.ఈ రోడ్లతో పాటుగా 74 వంతెనలను కుడా నిర్మించేందుకు కార్యచరణతో రూపొందించి ముందుకు వెళ్ళాలని అధికారులను సీఎం జగన్ ఆదేశిం చారు.రోడ్లు నిర్మాణ, భద్రత, ప్రమాదాల నియంత్రణపై ప్రభుత వ్ం ప్రత్యేక దృష్టిని పెట్టింది.ఇందులో భాగంగా గ్రామాల్లో కొత్త రహదారుల నిర్మాణంతో పాటుగా కాలం చెల్లిన వంతెనలను గుర్తించి,వాటికి ప్రత్యామ్నయ బ్రిడ్జిలు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా అధికార యంత్రాంగం ప్రణాళిక యుతంగా చర్యలు చేపట్టింది.రోడ్లు భవనాల శాఖ, సమాచార, పౌర సంబంధాల శాఖల ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్ రహదారుల నిర్మాణ ప్రగతిపై అప్డేట్ సమాచారాన్ని తీసుకుంటున్నారు.అందులో భాగంగా అధికారులకు పలు సూచనలు అందిస్తున్నారు.ఈ సందర్భంలో ఆయన రోడ్లనిర్వహణ విషయాన్ని క్రియాశీలకంగా తీసు కోవాలని అధికారులకు సూచించారు.గతంలో ఎన్నడులేని విధంగా రూ.2205 కోట్లు రోడ్ల నిర్మాణం,మరమ్మత్తులకు ఇచ్చిన సందర్భం లేదన్నారు.గత ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా రహదారుల నిర్మాణాన్ని, మరమ్మత్తులను విస్మరించిందన్నారు.రాష్ట్ర అభ్యుదయానికి అడుగడుగున అడ్డంకులు సృష్టిస్తున్న విపక్షం అసమర్థతే రాష్ట్రానికి శాపంగా మారింద న్నారు. వాటినన్నింటి అధిగమించి రహదారుల నిర్మాణాన్ని నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేస్తామని స్పష్టం చేసారు.రోడ్లు,భవనాల శాఖ,రోడ్డు భద్రత, 108 సర్వీసులపై ప్రత్యేకంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. తమ ప్రభుత్వం గ్రామీణ ≫2

# అందుబాటులో జనరిక్ ఔషధాలు

### నాణ్యతాప్రమాణాల్లో అగ్రశ్రేణి

### పర్సంటేజిలిచ్చే ఫార్మా కంపెనీలపై నిఘా

### రాష్ట్ర వైద్య, ఆరోగ్యమంత్రి రజని



**విజయవాడ,డిసెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** జన ఔషధి కేంద్రాల అందించే మందులు పూర్తి నాణ్యతా ప్రమాణాలతో ఉంటాయని ఏపీ వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజనీ స్పష్టం చేసారు.ప్రజలకు నాణ్యమైన మందులను వారికి అందుబాటు ధరల్లో ఉండే విధంగా అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో జనఔషధి కేంద్రాలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు.ఈ కేంద్రాల్లో లభించే మందులన్ని జనరిక్ ఔషదాలని ఆమె వెల్లడించారు.ఈ మందులను వైద్యులు కచ్చితంగా సూచించాలన్నారు.వైద్యులకు మందుల విక్రయంలో పర్సంటేజ్ చూపుతూ మందుల్ని అధిక ధరలకు విక్రయించే ఫార్మా కంపెనీలపై నిఘా పెట్టాలన్నారు.ఇటువంటి కంపెనీలను వైద్యులు ప్రోత్సహించడం మంచిది కాదన్నారు. కంపెనీల పేరుతో వైద్యులు మందులు చీటీలు రాస్తుంటే,వాటిని మెడికల్‌షాపులు ప్రోత్సహిస్తున్నాయన్నారు.ఈ విషయాన్ని గమనించి డ్రగ్ ఇన్స్పెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ విషయంలో ఎటువంటి ఉపేక్ష ఉండకూడదన్నారు.వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజనీ తన కార్యాలయం నుంచి విడుదలైన ఒక ప్రకటనలో రాష్ట్రంలో 145 జనఔషధి కేంద్రాల్లో 1,759 జనరిక్ మందులు అందుబాటులోకి రానున్నట్లు వివరించారు.రానున్న రోజుల్లో సంఖ్య మరింతగా పెంచుతామన్నారు. నిర్మలా ఫార్మసీ కళాశాలల్లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి జనఔషధి దివస్‌ని నిర్వహించినట్లు తెలిపారు.వైద్య ఆరోగ్య రంగంలో విప్లవాత్మక సంస్కరణలను సీఎం జగన్ ఆదేశాలకనుగుణంగా అమలు చేస్తున్నా మన్నారు.ప్రతి ఇంటికి అందుబాటులో ఉండే విధంగా వైద్యశాలలను ఏర్పాటు చేసామన్నారు.ప్రతి పల్లెలోను, పట్టణాలు, నగరాల్లోను క్షేత్రస్థాయిలో వైద్యం అందించేందుకు విలేజీ/వార్డు క్లినిక్‌లు అందుబాటులోకి వచ్చాయన్నారు.ఈ విషయంలో ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహిస్తున్నామన్నారు. ఏప్రిల్ నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.వైద్యం సేవలపై పూర్తి దృష్టి పెట్టి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.వైద్య ఆరోగ్యరంగంలో విప్లవాత్మకసంస్కరణలను సీఎం జగన్ ఆదేశాలకనుగుణంగా ≫2

# స్కిల్ కేసు: బాబు బెయిలు రద్దు పిటిషన్

## విచారణ జనవరి19కి వాయిదా



**విజయవాడ,డిసెంబర్8,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు బెయిల్ రద్దు కోరుతూ ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీం కోర్టు విచారణ జరిపింది.తదుపరి విచారణను వచ్చే ఏడాది జనవరి19కి వాయిదా వేసింది. స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబు కీలకనిందితునిగా ఉన్నారు. ఆయనకు విజయవాడ ఏసీబీ కోర్టు బెయిల్ ఇవ్వడానిక నిరాకరించడంతో ఆరోగ్యకారణాలతో బెయిల్ మంజూరు చేయాలని ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.హైకోర్టు మొదట ఆయనకు ఆరోగ్యకారణాల రీత్యా కొన్ని షరత్తులతో నాలుగు వారాలు బెయిల్ మంజూరు ≫2



శుక్రవారం నందివెలుగులో తుఫాన్‌కు దెబ్బతిన్న వరిపొలాలను పరిశీలిస్తున్న చంద్రబాబు

# రైతులంటే సిఎంకు లెక్కలేదు

### ఎక్కువ అప్పులున్న రాష్ట్రాల్లో ఎపి అగ్రస్థానం

### ప్రకృతి విపత్తుకు మానవతప్పిదం తోడవటంతో అపార నష్టం

### తుఫాన్ హెచ్చరికలున్నా ముందస్తు చర్యలు శూన్యం

### తుఫాన్‌కు దెబ్బతిన్న ప్రాంతాల పర్యటనలో చంద్రబాబు

**అమరావతి, డిసెంబర్ 8,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకృతి విపత్తుకు మానవతప్పిదం తోడవటం వల్లే రైతులు తీవ్రంగా నష్టపోయారని టిడిపి జాతీయఅధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. శుక్రవారం ఉదయం ఉమ్మడి గుంటూరు జిల్లా రేవంద్రపాడు, నందివెలుగుగ్రామాల్లో మిచౌంగ్‌తుఫాన్‌తో దెబ్బతిన్న పంటలను టిడిపి నేతలతో కలిసి చంద్రబాబు పరిశీలించారు.. రైతులతో మాట్లాడి వారి కష్టాలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. తుఫాన్‌తో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. కౌలు రైతుల్ని చూస్తుంటే మనసు తరుక్కుపోతోందని అన్నారు. చేతికి పంట వచ్చే సమయంలో నీళ్లపాలైందన్నారు.ఈ ఏడాది కరవు వల్ల సగం మంది రైతులు పంటలు సాగుచేయలేదన్నారు. వేసినవారు కష్టపడి పంట నిలబెట్టుకుంటే ఇపుడు ఈ తుఫాన్ మింగేసిందన్నారు. వేసిన పంట నీళ్ల పాలైందన్నారు. నష్టపోయిన వారిలో ఎక్కువ మంది కౌలు రైతులే అన్నారు. ఎకరాకు రూ.20వేలు కౌలు, పెట్టుబడికి మరో రూ.20నుంచి రూ.40 వేలు ఖర్చుచేశారన్నారు. మరో 15 రోజులుంటే పంట చేతికొచ్చేది కానీ, తుఫాన్‌తో పంట అంతా నీటిపాలైందన్నారు. ప్రకృతి విపత్తులు ≫2



శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర మాజీ మంత్రి నరేంద్రసింగ్ తోమర్‌తో కేంద్రమంత్రి అర్జున్‌ముండా

# నేనున్నా, సాయంచేస్తా

≫ ను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం తుఫాను బాధితులకు తోడుగా ఉంటుందన్నారు. స్వర్ణముఖి నదిపై హైలెవెల్ వంతెన నిర్మాణంకు 30కోట్లు మం జూరు చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లాలో 110 ట్యాంకులు ఉంటే కొన్ని చోట్ల బ్రీచ్ అయ్యా యన్నారు. రోడ్ల మరమ్మతులు, తాత్కా లిక పనులు చేపట్టాలని ఆదేశించారు. రోడ్లు, ఆర్ డబ్ల్యుఎస్, ఆర్అండ్‌బి రోడ్లు, ట్యాంకుల మర మ్మతులకు రూ. 32కోట్లతో ప్రతిపాదనలు వచ్చాయన్నారు. యుద్ధ ప్రాతిపదికన ఈపనులు చేపట్టాలని అధికారులను ఆదే శించారు. తమ ప్రభుత్వంలో ఏ ఒక్కరికైనా మంచి జరుగుతుందే తప్ప చెడు జరగదన్నారు. ఏ చిన్న సమస్య అయినా ఏంటే జగనన్నకు చెబుదాం 1902కు ఫోన్ చేయాలని సూచించారు.

# గ్రూప్-1 భర్తీకి నోటిఫికేషన్

≫ గ్రూప్-2 సర్వీసులకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలయింది. 331 ఎగ్జిక్యూటివ్ పోస్టులకు 566 నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ఏపీ పబ్లిక్ సర్వీస్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఫిబ్రవరి25వ తేదీన గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఏపీ పీఎస్సీ తెలిపింది. ఈ పరీక్షలకు సంబంధించి దరఖాస్తులను ఈ నెల 21నుంచి జనవరి10వరకు ఆన్‌లైన్ విధానంలో స్వీకరిస్తారు. పరీక్షార్థులకు అర్హతలు,అనుసరించాల్సి విధానాలను పబ్లిక్ సర్వీసు కమిషన్ నోటిఫికేషన్‌లో వివరించింది.మొత్తం 897 పోస్టులకు విడుదలైన ఈ నోటిఫికేషన్‌లో 331 ఎగ్జిక్యూటివ్ పోస్టుల వివ రాలు,566 నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల వివరాలు తెలిపింది. ప్రభుత్వం మరిన్ని గ్రూప్ సర్వీసులకు సం బంధించి నోటిఫికేషన్లు విడుదల చేస్తోందని అధికారులు తెలిపారు.

## అన్నీ అవకతవకలే

≫ ణ చేయకుండా,తెల్ల పేపర్‌పై పేర్లు రాసిస్తే, ఓట్లను తొలగిస్తున్నారని లేఖలో తెలిపారు. నేటికీ ఇఆర్‌ఓలు ఓటర్లకు నోటీసులు జారీ చేస్తూ ఓటర్లను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. ఓట్లు మార్పులు-చేర్పులకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక రివిజన్ సమ్మరీ సం దర్భంగా చాలా స్పష్టమైన ఆదేశాలు జారీచే సిందని గుర్తుచేశారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో ఓట్ల అవకతవకలు మరలా పునరావృతం కాకుం డా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి సం బంధించి ఇఆర్‌ఓలకు, డిఇఓలకు నిర్ణీత సమయం కల్లా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేయాలని కోరుతూ చంద్రబాబు తన లేఖలో విజ్ఞప్తి చేశారు.

## విచారణ జనవరి19కి వాయిదా

≫ చేసింది. అనంతరం పరిణామాలతో చంద్రబాబు అభ్యర్థనపై ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మల్లికార్జునరావు ఆయనకు సాధారణ బెయిల్ ఇచ్చారు. సభలు,సమావేశాల్లో,ర్యాలీల్లో పాల్గొనే అవకాశం కల్పించారు.దీనిపై ఏపీ సీఐడీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది.ఈ రోజు చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ సతీష్ చంద్రశర్మల ధర్మాస నంపై విచారణ జరిపింది.జనవరి19కి వాయిదా వేసిం ది.ఈ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై సుప్రీం కోర్టు ఇప్పటికే తీర్పు రిజర్వు చేసింది.ఇంకా తీర్పు వెలువడాల్సి ఉంది.

# గ్రామీణ రోడ్లకు మహర్దశ

≫ రహదారులకు,ఆర్అండ్‌బి దారులకు మహర్దశను తీసుకుని రానున్నదన్నారు.నూతన రోడ్ల నిర్మాణం,పాడైన వాటికి మరమ్మత్తులు, నిర్వహణాంశాల్లో అత్యంత బాధ్యతగా ప్రభుత్వం వ్యవహరించాలన్నారు.రోడ్ల నిర్మాణ పురోగతిపై అధికారులను ఆరా తీసారు.రాష్ట్ర చరిత్రలో రోడ్ల నిర్మాణ, నిర్వాహణ,మరమ్మత్తులకు రూ.2205 కోట్లు ఇచ్చిన పరిస్థితి లేదన్నారు.అధికారులు వెల్లడించినట్లు ఈ ఏడాది మే చివరినాటికి రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు.గత ప్రభుత్వ హయాంలో 33 ఆర్వోబీలు చాలా కాలం పాటు పెండింగ్‌లో ఉంచిందన్నారు. వాటిని తమ ప్రభుత్వ హయాంలో పూర్తి కాలేదని అపవాదు వేయాలని ప్రయత్నించి భంగపడిం దన్నారు.వీటిని పూర్తి చేయడానికి తమ ప్రభుత్వం రూ.571.3కోట్లు ఖర్చు చేస్తున్నా మన్నారు. విశాఖ పట్టణం పోర్టు నుంచి భీమిలి-భోగాపురం తిరిగి ఎన్‌హెచ్-16 అను సంధానం అయ్యే బీచ్ కారిడార్ నిర్మాణం కోసం తీసుకుంటున్న చర్యలను సీఎం జగన్‌కు సమావేశంలో అధికారులు వివరించారు,రోడ్ల నిర్మాణ రీతులు(డిజైన్)పై ప్రత్యేక శ్రద్ధను పెట్టాలన్నారు.ఈ బీచ్ కారిడార్ ప్రపంచంలోనే అత్యుత్తమమైనదిగా నిలవాలన్నారు.విశాఖ నగరం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టుకు వీలైనంత త్వరగా చేరుకోవాలన్నారు.అదే విధంగా ఎయిర్‌పోర్టు నుంచి కూడా నగరానికి వీలైనంత త్వరగా రావాలన్నారు.దీంతో పాటుగా రహదారిని ఆనుకుని పర్యాటక ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తాయన్నారు.దీని వలన రోడ్డుకు అత్యంత ప్రాధాన్యత పెరుగుతుందన్నారు.ఇప్పుడును విమానాశ్రయంలో పౌర విమానాల రాకపోకలపై నిరంతర ఆంక్షలు ఉంటున్నాయన్నారు.రాత్రి పూట ల్యాండింగ్ కూడా నేవీ ఆంక్షలు కారణంగా కష్టం అవుతోందన్నారు.ఇటువంటి నేపథ్యంలో బీచ్ కారిడార్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.108 సర్వీసులు మరింత సమర్థవంతంగా పని చేయాలన్నారు.ప్రమాదాలకు గురైన వారి ప్రాణాలు కాపాడటంలో,నిర్ణీత సమయంలో ఆస్పత్రులకు చేర్చడంలో 108 కీలక పాత్రను పోషిస్తోందని అధికారులు సమావేశంలో అధికారులు సీఎం జగన్మోహనరెడ్డికి తెలిపారు.

# అందుబాటులో జనరిక్ ఔషధాలు

≫ అమలు చేస్తున్నా మన్నారు.ప్రతి ఇంటికి అందుబాటులో ఉండే విధంగా వైద్యశాలలను ఏర్పాటు చేసామ న్నారు.ప్రతి పల్లెల్లోను,పట్టణాలు, నగరాల్లోను క్షేత్ర స్థాయిలో వైద్యం అందించేందుకు విలేజ్/వార్డు క్లినిక్‌లు అందుబాటులోకి వచ్చాయ న్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ నిర్వహిస్తున్నామన్నారు. ఏప్రిల్ నెలల్లో వ్యాప్తంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అందుబాటులోకి తీసుకుని వచ్చా మన్నారు.వైద్యం సేవలపై పూర్తి దృష్టి పెట్టి ప్రభుత్వం పనిచేస్తుం దన్నారు. బాలికలు, బాలింతల్లో అత్యధికంగా కన్పిస్తున్న రక్తహీనత సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణను చేపట్టినట్లు మంత్రి విడదల రజని తెలిపారు. ఇందుకు అనుగుణంగా విధిగా బి-12 విటమిన్ మాత్రలను పంపిణీ చేసేందుకు ప్రత్యేక ప్రణాళికను అమలు చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి రజని తెలిపారు.కొత్త ప్రొసీజర్లతో కలిపి 3,255 ఆరోగ్యశ్రీ వైద్యసే వలు వెంటనే అందుబాటులోకి వచ్చినట్లు తెలి పారు.ఆరోగ్యశ్రీ సేవలు అందుతున్న ఆసుపత్రుల ఆవరణలోనే ఆరోగ్యశ్రీ వైద్య సేవల వివరాలను అందరికి కనిపించేలా ఏర్పాట్లు చేసామన్నారు.. ఇవే బోర్డులు ఆ ఆసుపత్రి పరిధిలోని సచివాలయంలో కూడా కనిపించేలా ఏర్పాట్లు చేసామన్నారు.అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సహజ కాన్పులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, కాన్పులకు కూడా ఆరోగ్యశ్రీ వర్తిస్తోంది. కాబట్టి ప్రభుత్వ వైద్యశాలకు ఇది ఎంతగానో దోహదం అవుతుందని తెలిపారు.ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఎటు వంటి బకాయలు లేకుండా చూస్తున్నామన్నారు.ఎంపెనెల్ ఆస్పత్రులు ప్రభుత్వం పట్ల నమ్మకం, విశ్వాసం కలిగిఉన్నారు.మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నారుఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందాక రికవరీ పిరియడ్ లోపే మళ్లీ అనారోగ్య సమస్య వస్తే ఆ రోగికి ఆరోగ్యశ్రీ కిందే మళ్లీ వైద్యం అందాలని చెప్పారు. సిబ్బంది మొత్తం చిత్తశుద్ధితో పనిచేస్తేనే ప్రభుత్వ ఆశయాలు నెరవేరతాయని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీఎంపీ, డబ్ల్యూహెచ్‌ఓ ప్రమాణాలున్న మందులు ఇస్తున్నామన్నారు.భారీ మార్పులను ఆశించి,దానికి అనుగుణంగా లక్ష్యాలు పెట్టుకున్నామన్నారు.అందుకే విద్య,వైద్య సహా కీలకరంగాలను అత్యంత సీరియస్‌గా తీసుకుంటున్నా న్నారు.అనుభవం,సమర్థత ఉన్న అధికారులకు ఆయా శాఖలను అప్పగించామన్నారు.

## నేటి నుండి మళ్లీ లోకేష్ 'యువగళం'

వద్ద ఆక్వా రైతులతో సమావేశం.7.45 గంటలకు ఒంటిమామాడి వద్ద విడిది కేంద్రంలో బసచేస్తారు. పాదయాత్ర రాజమండ్రి చేరుకున్న యువనేత లోకేష్‌కు టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు.



శుక్రవారం డెహ్రాడూన్‌లో జరిగిన 'ఉత్తరాఖండ్ గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సు'లో ప్రధాని మోడీ

# రైతులంటే సిఎంకు లెక్కలేదు

≫ సాధారణంగా వస్తాయని,కానీ, ఇందులో మానవ తప్పిదం కూడ ఉందన్నారు.. తుఫాన్ వస్తుందని ముందస్తు సమాచారం ఉన్నా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టలేదన్నారు. కనీసం గోనె సంచులు కూడ ఇవ్వలేదన్నారు. డ్రైనేజీ వ్యవస్థకు నాలుగున్నరేళ్లలో ఒక్క రూపాయి ఖర్చు చేయలేదన్నారు. మురికి కాలవలను గాలికొదిలేశారన్నారు.ఈ నీరంతా పొలాల్లోకి వెళ్లిమునిగిపోయాయని అన్నారు. పంటలు మునిగి రైతులు అల్లాడుతుంటే, ఇంతవరకు ప్రభుత్వ యంత్రాంగం రాలేదన్నారు. ఫసల్ బీమా మీలో ఒక్కరికైనా వచ్చిందా? అని రైతుల నుద్దేశించి చంద్రబాబు అడిగారు.ఖరీఫ్‌కు జూలై15 కి ఫసల్ బీమా ఫైనలైజ్ చేయాలని, పోర్టల్‌లో చూస్తే కేవలం 16 మంది రైతులకే ఫసల్‌బీమా ఉందన్నారు. ఇలాంటి సమయంలో సిఎం ప్రతిపక్షాల కంటే ముందే రైతుల వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకోవాలన్నారు.కానీ నేను ఇవాళ పర్యటనకు వస్తున్నానని తెలిసి ఆయన నేడు చుట్టపు చూపు కోసం పర్యటనకు వెళ్లారన్నారు. తుఫాన్ బాపట్ల తీరంలో క్రాస్ అయితే జగన్ మాత్రం తిరుపతిలో తిరుగుతున్నారన్నారు. 2014లో ఇన్‌పుట్ సబ్సిడీ ఎకరాకు రూ.10 వేలుంటే, మేం రూ.20 వేలకు పెంచామన్నారు.ఐదేళ్లలో రైతులకు జగన్‌రెడ్డి ఏంచేశారు? రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చారా? అంటూ నిలదీశారు..

**ఏతప్పు చేయని నన్ను అక్రమ కేసుపెట్టి జైల్లో పెట్టి వేధించారు:** 45 ఏళ్ల నుంచి ఏ తప్పు చేయలేదని, అలాంటి నన్ను అక్రమ కేసు పెట్టి జైల్లో పెట్టి వేధించారన్నారు. చేయని తప్పుకు ఎంతో క్షోభ అనుభవించానని అన్నారు. అధికారం ఉందికదా అని విర్రవీగొద్దని, 3 నెలల తర్వాత మీ పరిస్థితి ఏంటో ఆలోచించండి అని సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అహంకారంతో విర్రవీగిన తెలంగాణలో పరిస్థితి ఏమైందో చూడండి అని అన్నారు. రేపు మీ పరిస్థితి అంతే ప్రభుత్వ వైఫల్యాల్ని ప్రశ్నించిన నాయకులు, ప్రజలపై అక్రమ కేసులు పెట్టి జైలులో వేస్తున్నారని దుయ్యబట్టారు.

**ఎక్కువ అప్పులున్న రైతులున్న రాష్ట్రాల్లో ఏపి మొదటిస్థానం:** ఎక్కువ అప్పులున్న , రైతులున్న రాష్ట్రాల్లో ఏపి నెంబర్1స్థానంలో ఉందన్నారు. కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే 2వ స్థానంలో ఏపి ఉందన్నారు. రైతులు ఎలా బ్రతకాలని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లుతెరవాలన్నారు. నష్టపోయిన వారందరికీ న్యాయం చేయాలనిపేర్కొనాననరు. మీకు జరిగిన అన్యాయంపై పోరాడుతానని, మీకు నేను అండగా ఉంటానన్నారు. అందరం కలిసి పోరాడదామని పిలుపునిచ్చారు. ప్రభుత్వం స్పందంచకుంటే మీకు పరిహారం ఇప్పించేబాధ్యత 3 నెలల తర్వాత మేమే తీసుకుంటామని చంద్రబాబు హామీ నిచ్చారు. అంతకుముందు రేవేంద్రపాడులో దెబ్బతిన్న పంటలను చంద్రబాబు పరిశీలించారు. తుఫాన్‌తో తీవ్రంగా నష్టపోయామంటూ ఉరి తాడులు వేసుకుని చంద్రబాబు ఎదుట రైతులు వాపోయారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, చేతికొచ్చిన పంట మునిగిపోయి అన్నదాతలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. శ్రమించి పండించిన పంట ప్రభుత్వ వైఫల్యం వల్లే నీటిపాలైందన్నారు. తుఫాన్ వస్తుందని తెలిసినా, ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టటంలో విఫలమైందన్నారు. తుఫాన్ తర్వాత బాధితులను ఆదుకోవటంలోనూ విఫలమైందన్నారు. తుఫాన్ వచ్చి ఇన్ని రోజులైనా పంటనష్టం అంచనా వేయలేదంటే ఈ ప్రభుత్వాన్ని ఏమనాలి? అని నిలదీశారు. రైతులంటే సిఎంకు లెక్కలేదని, పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునేవరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టమని చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో తెనాలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి ఆలపాటిరాజేంద్రప్రసాద్, పలువురు సీనియర్ నేతలు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:08/12/23

DAY - SINGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 175783
2nd Prize Rs.7000/- 58443
3rd Prize Rs.3500/-
10660 11272 32551 41608 70876
72006 75479 76968 79692 85483
4th Prize Rs.200/-
2583 4778 5639 6139 6223 6402 6549
7071 7689 8707
5th Prize Rs.100/-
1483 4197 5809 5917 6071 6579 6740
6995 7580 7875
6th Prize Rs.50/-
0129 1446 2609 4036 6259 8007 9023
0213 1503 2711 4233 6585 8102 9050
0339 1775 2859 4375 6723 8200 9100
0385 1787 2913 4513 6952 8360 9213
0664 1838 2922 4933 6958 8502 9329
0838 1921 3047 5090 7159 8509 9662
0971 1984 3425 5127 7199 8619 9702
0982 2003 3450 5336 7353 8628 9843
0999 2004 3481 5524 7623 8667 9879
1035 2033 3521 5581 7694 8669 9990
1162 2057 3583 5637 7711 8791
1236 2126 3794 5672 7841 8813
1361 2306 3869 6060 7879 8828
1375 2384 3947 6175 7902 8845
1438 2545 3986 6233 7905 8896

DAY - KUIL SERIES Dr No:216
1st Prize Rs.100000/- 738309
2nd Prize Rs.7000/- 60013
3rd Prize Rs.3500/-
06615 12900 33009 34649 68516
72972 80126 90284 96218 99024
4th Prize Rs.200/-
0460 0934 1522 2171 2775 4136 4204
7916 8288 9702
5th Prize Rs.100/-
1246 2643 2647 2810 3392 4276 4346
4584 5273 7770
6th Prize Rs.50/-
0054 2096 3465 4868 6565 8001 8896
0206 2336 3809 4904 6591 8068 8967
0558 2427 3860 5170 6824 8262 8983
0570 2428 3866 5238 6966 8332 9050
0833 2533 3885 5260 7292 8466 9274
1038 2554 3978 5791 7304 8501 9297
1174 2632 4197 5893 7352 8591 9486
1491 2766 4236 5907 7440 8684 9710
1601 2869 4279 5930 7507 8686 9952
1626 2898 4362 6022 7524 8711 9955
1811 2944 4381 6200 7588 8713
1825 2993 4462 6208 7751 8724
1909 3211 4538 6268 7936 8768
2061 3324 4759 6272 7979 8795
2090 3333 4867 6393 8000 8845

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:08/12/23

DAY - ROSA SERIES Dr No:216
1st Prize Rs.100000/- 529345
2nd Prize Rs.7000/- 81288
3rd Prize Rs.3500/-
01892 20212 22986 25581 26200
28377 42135 49789 54437 88748
4th Prize Rs.200/-
0951 1887 3610 3738 4443 5467 8344
8413 9689 9969
5th Prize Rs.100/-
1068 3172 3764 5283 5942 6110 6294
6466 7913 8897
6th Prize Rs.50/-
0042 1270 3146 4591 5890 7979 9129
0064 1575 3183 4831 5897 8220 9209
0124 1798 3189 5127 5920 8278 9234
0168 1905 3230 5130 5950 8438 9389
0196 2007 3377 5262 6129 8459 9479
0326 2072 3390 5328 6153 8485 9510
0459 2082 3439 5436 6245 8531 9657
0496 2083 3488 5458 6472 8547 9740
0594 2297 3732 5459 7233 8655 9804
0755 2371 4039 5472 7453 8704 9874
0876 2596 4201 5504 7709 8725
0969 2651 4244 5579 7804 8973
1116 2833 4284 5629 7849 9042
1193 3111 4297 5641 7931 9048
1231 3117 4568 5753 7932 9083

DAY - DEAR SERIES Dr No:216
1st Prize Rs.100000/- 331461
2nd Prize Rs.7000/- 70479
3rd Prize Rs.3500/-
17275 24123 49649 54055 73458
74908 83484 96318 99436 99544
4th Prize Rs.200/-
2161 2956 4256 4592 4927 4946 5971
7042 8211 8216
5th Prize Rs.100/-
3147 4894 4969 5385 5643 5875 6167
6181 7997 8249
6th Prize Rs.50/-
0021 1776 3094 4768 6642 7906 9314
0180 1777 3425 4887 6733 8042 9338
0217 2034 3577 4932 6930 8100 9448
0257 2193 3612 5054 6984 8120 9538
0524 2280 3759 5112 7010 8163 9608
0665 2389 3813 5141 7024 8239 9616
0864 2398 3864 5232 7393 8308 9622
0923 2485 3873 5404 7404 8367 9644
1056 2497 4090 5491 7625 8378 9692
1168 2502 4274 5842 7729 8595 9751
1169 2794 4284 5844 7744 8755
1227 2827 4357 6125 7761 8988
1327 2845 4508 6234 7791 9053
1374 2854 4532 6394 7828 9222
1584 2983 4669 6450 7842 9306

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:08/12/23

DAY - THANGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 257208
2nd Prize Rs.7000/- 37042
3rd Prize Rs.3500/-
14482 16348 17314 24434 29026
46184 67886 72469 77923 89953
4th Prize Rs.200/-
0931 2166 2812 2874 3788 6731 8305
8711 8990 9763
5th Prize Rs.100/-
1465 1706 1807 2478 3035 4170 5564
6557 7173 9996
6th Prize Rs.50/-
0107 1991 3420 4435 6017 7722 8960
0380 2215 3503 4505 6040 7727 9170
0490 2260 3520 4558 6042 7928 9188
0591 2327 3711 4603 6059 7937 9324
0796 2538 3736 4858 6082 8121 9359
0802 2626 3746 4870 6157 8255 9488
0927 2668 3757 4969 6231 8364 9607
0942 2679 3917 5024 6300 8372 9614
1430 2754 4054 5100 6537 8406 9742
1483 2844 4062 5263 6666 8493 9991
1676 2943 4237 5273 7186 8506
1708 2946 4353 5414 7209 8642
1726 3292 4375 5725 7214 8713
1906 3325 4385 5822 7343 8821
1954 3374 4431 5857 7473 8927

DAY - VAIRAM SERIES Dr No:75
1st Prize Rs.50000/- 948151
2nd Prize Rs.7000/- 76526
3rd Prize Rs.3500/-
37864 58601 61890 63442 68729
77799 87232 89265 89409 91419
4th Prize Rs.200/-
2287 3029 3246 3735 4388 4857 5489
7742 9246 9900
5th Prize Rs.100/-
1236 1747 2225 2346 4813 7017 7909
8072 8799 9136
6th Prize Rs.50/-
0042 1301 3209 4606 5841 7503 8894
0088 1381 3264 4694 5990 7556 9263
0124 1393 3573 4766 6037 7588 9355
0130 1404 3611 4859 6107 7863 9411
0178 1541 3628 4884 6210 7894 9486
0356 1725 3664 4968 6260 7923 9601
0392 2241 3676 5131 6589 8117 9795
0395 2253 3697 5266 6685 8129 9860
0639 2345 3734 5366 6704 8212 9942
0659 2398 3875 5394 6801 8309 9969
0689 2709 4026 5727 6946 8326
0779 2777 4138 5732 7196 8554
1185 2787 4477 5747 7342 8577
1223 2807 4492 5773 7387 8626
1280 2995 4515 5818 7500 8683

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:08/12/23

DAY - NALLANERAM SERIES Dr No:216
1st Prize Rs.50000/- 128933
2nd Prize Rs.7000/- 20968
3rd Prize Rs.3500/-
07134 13422 31675 35676 44236
45520 49862 50897 59612 93760
4th Prize Rs.200/-
0303 0785 0947 5750 6554 7962 8255
8635 8900 9681
5th Prize Rs.100/-
0718 4506 4552 5109 5504 5703 6837
6998 7026 9905
6th Prize Rs.50/-
0158 1736 3460 4474 5666 6899 8788
0166 1776 3468 4493 5941 6993 8920
0192 1940 3483 4521 5947 7027 9040
0279 2322 3484 4610 5956 7044 9076
0391 2385 3495 4891 6011 7275 9474
0397 2598 3626 4990 6041 7535 9574
0541 2620 3841 5001 6059 7556 9584
0555 2816 3928 5069 6066 7910 9667
0774 2849 3938 5077 6178 7935 9702
0796 2876 3969 5128 6207 8010 9755
0821 2895 4195 5141 6495 8338
1126 2969 4287 5381 6591 8471
1542 2974 4324 5479 6632 8514
1583 3165 4394 5489 6695 8557
1643 3295 4425 5617 6862 8709

DAY - MANI SERIES Dr No:75
1st Prize Rs.50000/- 859687
2nd Prize Rs.7000/- 52968
3rd Prize Rs.3500/-
20031 24984 25561 26265 49376
54843 58046 64631 73348 98070
4th Prize Rs.200/-
3272 3834 3989 4093 5681 6539 6857
7307 8011 9207
5th Prize Rs.100/-
0711 1069 1525 1528 3159 3448 3462
5061 6427 6680
6th Prize Rs.50/-
0059 2124 3259 4791 6837 7818 8765
0193 2196 3303 4924 7082 7842 8851
0421 2374 3330 5328 7124 7887 9038
0890 2539 3524 5462 7167 7907 9436
0970 2561 3572 5500 7182 8082 9540
1208 2562 3593 5792 7198 8109 9619
1327 2601 3707 5847 7286 8166 9638
1496 2612 4072 5858 7420 8234 9783
1543 2647 4073 6067 7470 8268 9891
1552 2800 4108 6227 7485 8273 9911
1638 2851 4122 6361 7510 8279
1732 2888 4196 6411 7517 8376
1834 3172 4301 6425 7644 8448
1955 3189 4313 6583 7759 8489
2019 3241 4418 6783 7805 8584

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:08/12/23

DAY - KUMARAN SERIES Dr No:216
1st Prize Rs.50000/- 432149
2nd Prize Rs.7000/- 83751
3rd Prize Rs.3500/-
12846 13152 14624 22873 28824
52514 61786 62072 67314 90330
4th Prize Rs.200/-
0002 0122 0910 1140 1631 2884 3215
6656 7373 7498
5th Prize Rs.100/-
0591 0864 1165 1776 2402 2657 2760
3169 7822 8715
6th Prize Rs.50/-
0138 2169 3883 5344 7113 8681 9415
0316 2195 3926 5457 7160 8707 9465
0333 2256 4042 5630 7304 8721 9524
0695 2444 4162 5899 7405 8833 9569
0709 2481 4187 6041 7447 8847 9596
0753 2627 4242 6141 7734 8856 9632
0818 2652 4257 6228 7745 8885 9659
1069 3016 4477 6507 7813 8897 9661
1115 3122 4584 6854 7840 8898 9751
1374 3134 4847 6879 7992 8971 9807
1517 3239 5055 7000 8033 9018
1544 3436 5152 7027 8058 9142
1590 3486 5162 7057 8201 9264
1763 3735 5170 7068 8362 9282
1772 3788 5266 7087 8563 9388

DAY - VISHNU SERIES Dr No:216
1st Prize Rs.50000/- 945497
2nd Prize Rs.7000/- 57929
3rd Prize Rs.3500/-
28640 47513 51108 55658 56034
60451 69737 72302 73503 76176
4th Prize Rs.200/-
0190 0470 0579 1650 3683 4116 4357
5708 6714 6765
5th Prize Rs.100/-
0366 1280 1632 3431 3922 4420 6625
6968 7741 8432
6th Prize Rs.50/-
0322 2199 4148 5612 6703 7650 9425
0407 2205 4337 5711 6716 7777 9433
0443 2475 4381 5808 6812 7813 9491
0684 2615 4436 5838 6852 7914 9500
0745 2688 4475 5840 6908 8033 9697
0747 2700 4513 5970 7049 8053 9706
0911 2731 4526 6078 7236 8318 9723
1078 2807 4589 6174 7339 8652 9770
1144 2844 4821 6299 7400 8664 9774
1213 2962 4871 6316 7414 8670 9821
1511 3081 5048 6382 7501 8736
1623 3124 5146 6463 7572 8944
1964 3186 5439 6615 7593 8991
1975 3610 5474 6680 7594 9004
2042 3861 5508 6702 7628 9305

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:08/12/23

SWARNALAXMI SERIES Dr No:216
1st Prize Rs.50000/- 262809
2nd Prize Rs.7000/- 84200
3rd Prize Rs.3500/-
16195 27220 38101 49492 51281
51775 62172 73430 84881 95328
4th Prize Rs.200/-
0400 0657 1288 1564 3508 3523 3860
4173 5884 8781
5th Prize Rs.100/-
0072 0553 1118 1827 4608 6117 6445
8062 9536 9709
6th Prize Rs.50/-
0091 2027 3433 4862 6460 7834 9289
0236 2092 3482 4934 6520 7851 9578
0258 2382 3520 5073 6553 7901 9645
0320 2390 3614 5235 6601 7962 9676
0340 2635 3631 5253 6610 7977 9688
0370 2667 3698 5264 6611 8093 9829
0379 2706 3707 5305 6715 8203 9847
0582 2828 3798 5448 6748 8348 9880
0661 2866 3902 5468 6776 8358 9929
1137 3053 4241 5619 6801 8633 9982
1415 3098 4529 5681 6833 8669
1447 3138 4650 5732 6930 8832
1657 3277 4716 5886 7119 8929
1681 3318 4718 6163 7345 9180
1795 3428 4744 6274 7733 9221

DAY - LION SERIES Dr No:75
1st Prize Rs.50000/- 126311
2nd Prize Rs.7000/- 48940
3rd Prize Rs.3500/-
15390 15613 26537 37469 48158
59901 61506 72145 83293 94387
4th Prize Rs.200/-
1611 2109 3082 3472 4892 6305 7322
7369 8318 8913
5th Prize Rs.100/-
0249 1869 2666 3754 6241 6759 6772
8473 8934 9620
6th Prize Rs.50/-
0182 1630 3176 4275 6099 6924 8631
0190 1645 3217 4294 6152 6995 8668
0200 1729 3234 4298 6157 7101 8807
0289 1787 3282 4409 6244 7175 9055
0330 1938 3288 4495 6440 7232 9140
0337 2044 3302 4680 6538 7321 9311
0570 2190 3610 4775 6576 7323 9391
0588 2363 3676 4941 6690 7619 9481
0639 2405 3677 4958 6732 7673 9712
0692 2452 3716 5078 6750 8090 9898
0718 2739 3844 5082 6789 8116
0752 2783 3972 5114 6818 8167
0899 2845 4029 5456 6849 8169
1588 2903 4096 5484 6881 8225
1594 3075 4233 5972 6918 8279

# 14న కేబినెట్ భేటీ

**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మంత్రి మండలి సమావేశం ఈ నెల 14న సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధ్యక్షతన జరుగునున్నది.ఆ మేరకు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయం ప్రకట విడుదల చేసింది.వాస్తవానికి ఈ సమావేశం ఈ నెల11న జరుగుతుందని భావించారు.సాంకేతికంశాల దృష్ట్యా ఈ నెల14వ తేదికి వాయిదా వేసార.రాష్ట్ర సచివాలయంలో సీఎం జగన్ అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుంది. సమావేశం అజెండా రూపకల్పన,చర్చనీయాంశాలకు సంబంధించి ఈ నెల12 తేది సాయంత్రం నాలుగు గంటల లోపుగా అన్ని మంత్రిత్వశాఖ అధికార యంత్రాంగం నుంచి సమగ్ర సమాచారంతో కూడిన దస్త్రాలు పంపించాలని సీఎస్ కార్యాలయం ఆదేశించింది,ఈ సమావేశంలో ఏపీలో కొన్ని సంక్షేమాంశాల గురించి చర్చించి ప్రతిపాదనలు చేసారు.వాటిని ఏకగ్రీవంగా ఆమోదిస్తారు.ఈ ఏడాదికి ఇదే చివరి మంత్రి వర్గ సమావేశం అయినందున పలు అంశాలు ప్రతిపాదనకు వచ్చే అవకాశం ఉంది.

**సీఎం జగన్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి ధన్యవాదాలు:** తెలంగాణ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన రేవంత్‌రెడ్డి ఏపీ సీఎం జగన్ ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యమంత్రిగా రెవెంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర పదవుల్లో బాధ్యతలు స్వీకరించిన ఉత్తమకుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి సీఎం జగన్ శుభాకాంక్షలు తెలిపారు.ఇందుకు తెలంగాణ సీఎం రెవంత్ ధన్యవాదాలు తెలిపారు.ఉభయ రాష్ట్ర ప్రభుత్వాలు పరస్ప సోదరభావంతో ముందుకు అడుగులు వేద్దామని ఆకాంక్షించారు

**కేసీర్ ఆరోగ్యం పట్ల సీఎం జగన్ ఆరా**

ప్రమాదవశాత్తు కిందపడటంతో మోకాలికి దెబ్బతగిలి హైదారాబాద్ యశోదర ఆస్పత్రిలో శస్త్ర చేయించుకుంటున్నారు.ఆయన ఆరోగ్య స్దితిపై ఏపీ సీఎం జగన్ ఆరా తీసారు.కేసిఆర్ కుమారుడు.మాజీ మంత్రి కేటిఆర్‌కు ఫోన్ చేసిన సీఎం జగన్ కేసిఆర్ త్వరగా కొలుకొని ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షించారు.

# లాల్డుహోమా ప్రమాణం

≫ చిందని తెలిపారు. 12 మంది మంత్రివర్గంలో లాల్‌రిన్‌పులి ఏకైక మహిళా మంత్రిగా ఉన్నారు. వీరిలో ఏడుగురు మొదటిసారి ఎన్నికల్లో పోటీచేసి గెలిచిన వారే ఉన్నారు. మంత్రులుగా ప్రమాణం చేసినవారిలో కె.సప్దంగా, వన్‌లాల్‌హనా, సి.లాల్‌తావివుంగా, లాల్‌తన్‌సంగా, డా.వన్‌లాల్తనా, పిసి వన్‌లాల్‌రువాతా, లాలరిన్‌పుయ్‌లు కేబినెట్‌మంత్రులుగా ప్రమాణాలుచేసారు. రోడింగ్లియానా, లాల్‌చన్‌జోవా, లాల్నిలావమా, లాల్‌నిగిన్‌గ్లోవా హామర్‌లను సహాయమంత్రులుగా నియమించారు. 2019లో రాజకీయ పార్టీగా రిజిస్టరు అయిన జడ్‌పిఎం ఈ ఎన్నికల్లో అప్రతిహత విజయం సాధించింది. మొత్తం 27 స్థానాలు గెలుచుకుని ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. అప్పటివరకూ జోరాంతంగా నాయకత్వంలో ఉన్న మిజో నేషనల్‌ఫ్రంట్ ప్రభుత్వాన్ని కాదని ఇపుడు జడ్‌పిఎం అధికారం చేపట్టింది. 2018లో ఎంఎన్ఎఫ్ 26 స్థానాలు గెలిచింది. ఈసారి ఎన్నికల్లో కేవలం పది మాత్రమే గెలిచింది.

# మహువాపై వేటు

≫ ఆమెను సభ నుంచి బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. ఆమెపై వచ్చిన ఆరోపణలపై ఏథిక్స్ కమిటీ ఇచ్చిన నివేదిక శుక్రవారం (ఈరోజు) మధ్యాహ్నం లోక్‌సభ అనంతరం ఆమెను బహిష్కరించాలని డిమాండ్ చేస్తూ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి తీర్మానాన్ని పెట్టారు. అయితే ఈ తీర్మానాన్ని విపక్షాలు వ్యతిరేకించాయి. ఎథిక్స్ కమిటీ ఇచ్చిన నివేదికపై అధ్యయనం చేసేందుకు తమకు కొంత సమయమివ్వాలని, నివేదికపై ఓటింగ్‌కు ముందు సభలో జరపాలని టిఎంసి సహా పలువురు విపక్ష ఎంపీలు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో నివేదికపై కొంతసేపు చర్చించేందుకు స్పీకర్ ఓం బిర్లా అనుమతిచ్చారు. ఈ క్రమంలోనే అధికార, విపక్షాల మధ్య వాడీ వేడీ చర్చ జరిగింది. అయితే, చర్చలో తనకు అవకాశమివ్వాలని మహువా కోరగా సభాపతి అందుకు నిరాకరించారు. అనంతరం మూజువాణీ ఓటింగ్ ద్వారా .. ఈ నివేదికను ఆమోదించింది. అనంతరం మహువాను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించిన స్పీకర్ సభను వచ్చే డిసెంబర్ 11కి వాయిదా వేశారు. విపక్షాలు వాకౌట్ చేశారు. తన బహిష్కరణను మహువా తీవ్రంగా వ్యతిరేకించారు. ఎథిక్స్ కమిటీ ప్రతి నిబంధనను ఉల్లంఘించిన మమ్మల్ని అణగదొక్కేందుకు ఈ కమిటీని ఓ ఆయుధంగా ఉపయోగిస్తున్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం ఇద్దరు వ్యక్తులు చెప్పిన మాటలను నమ్మి నన్ను దోషిగా నిర్ధారించారు. ఇక, రేపు మాఇంటికి సిబిఐని పంపించి నన్ను వేధిస్తార్లో అని మహువా మండిపడ్డారు. లోక్‌సభలో ప్రశ్నలు అడిగేందుకు హిరానందానుంచి మెయిత్రా డబ్బులు,ఖరీదైన కానుకలు తీసుకున్నారని పార్లమెంట్ లాగిన్ వివరాలు దుబాయ్ నుంచి యాక్సెస్ చేశారని ఆరోపణలపై దర్యాప్తు చేపట్టిన ఎథిక్స్ కమిటీ ఆమెపై ఫిర్యాదు చేసిన బిజెపి ఎంపీ నిషికాంత్ దూబె, న్యాయవాది అనంత్ దేవద్రాయ్‌ను విచారించి అనంతరం 500 పేజీల నివేదిక రూపొందించిన అనైతిక ప్రవర్తన, సభాధిక్కరణకు పాల్పడ్డారని పేర్కొంది. పార్లమెంట్ లాగిన్ వివరాలు బయటవ్యక్తులకు ఇచ్చినట్లు కమిటీ నిర్ధారించింది.

## వారం - వర్జ్యం

తేది : 09-12-2023, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
ద్వాదశి ఉ.6.12, చిత్త ఉ.10.43,
వ.సా.4.34-6.15,
దు.ఉ.6.25-7.09
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** దూరప్రాంత విషయాలు సానుకూల దిశలో ఉంటాయి. వ్యాపార పరంగా అభివృద్ధి బాగుంటుంది.

**వృషభం :** స్టేషనరీ వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంది. ఉద్యోగంలో నిపుణతను నిరూపించు కోగలుగుతారు.

**మిథునం :** వర్గ రాజకీయాలను సమర్థవంతంగా నడుపుతారు. జీవిత భాగస్వామి సలహాలను పాటిస్తారు.

**కర్కాటకం :** వృత్తి, ఉద్యోగాల పరంగా ఉన్నతిని సాధించడానికి గాను దృష్టిని సారిస్తారు.

**సింహం :** ఆర్థికపరమైన లాభాలను పూర్తి స్థాయిలో అందుకోవడానికి గాను శ్రమిస్తారు. ధనలాభం.

**కన్య :** చెల్లించవలసిన ఇన్‌స్టాల్‌మెంట్లను వాయిదా వేస్తారు. విదేశీ ప్రయాణ యత్నాలు కలిసి వస్తాయి.

**తుల :** ఇ-మెయిల్స్‌ను సకాలంలో సరిచూసుకోవడం వలన ఉపయుక్తమైన సమాచారాన్ని తెలుసుకుంటారు.

**వృశ్చికం :** అసమర్థవంతమైన సన్నిహిత వర్గం వలన కొన్ని చికాకులను ఎదుర్కొన వలసి వస్తుంది.

**ధనుస్సు :** రహస్య ప్రయాణాలను, చర్చలను సాగిస్తారు. మీ అభిప్రాయాలతో కుటుంబ సభ్యులు ఏకీభవిస్తారు.

**మకరం :** కొంతమంది మిమ్మల్ని ఇరుకున పెట్టే ప్రయత్నాలు సాగిస్తారు. అయితే ఆ ప్రయత్నాలేవీ ఫలించవు.

**కుంభం :** ప్రతి పని నిదానంగా నింపాదిగా సాగుతుంది. ఆత్మస్థైర్యం కొండంత అండగా నిలుస్తుంది.

**మీనం :** అనుకున్న పనులు అతి కష్టం మీద సానుకూల పడతాయి. రాజకీయ సమీకరణలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# స్వామి అమ్మవార్లకు కళ్యాణోత్సవం:భక్తుల సంబరాలు



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 8 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి. శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం,మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారు చీర, వజ్రకిరీటంతో పాటు సాయంత్రం బంగారు పుష్పాలతో అభిషేకం ప్రత్యేకార్షణగా మారింది.ఈ సేవలకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. అయితే అమ్మవారికి బంగారుపుష్పాల అభిషేకానికి దేవస్థానం అధికారులు అంతగా ప్రచారం చేయలేదు.దాంతోఈ సేవలకు స్థానికులు మాత్రమే హాజరౌతున్నారు. అంతేకాక మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రభిషేకానికి ఇచ్చినట్లు వారంలో ఒక్క రోజు నిర్వహించే పూజలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది.

**నిత్యకళ్యాణం భక్తుల సంబరం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతన కల్గుతుంది.
ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమాలు నిర్వహించారు.



దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న గిడుగు రుద్రరాజు

# రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలి : ఎపిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు

**విజయవాడ, డిసెంబర్ 7, ప్రభాతువార్త' :** ఆంధ్రప్రదేశ్‌లోని తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో తీవ్రంగా పంటనష్టపోయిన రైతులకు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారాన్ని ఇవ్వాలని ఏపిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు అన్నారు. శుక్రవారం ఆయన ఎన్‌టిఆర్ జిల్లా జూపూడి, ఇబ్రహీంపట్నం ప్రాంతాల్లోని పంటపొలాలను పరిశీలించారు. నష్టపోయిన రైతులను వివరాలడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా రైతాంగం తమకు వెంటనే సహాయక చర్యలను చేపట్టేలా సహాయం చేయాలని ఆయనను కోరారు. దీనిపైస్పందిస్తూ గిడుగు రుద్రరాజు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకునేలా తాము ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బుర్రా కిరణ్, జనరల్ సెక్రటరీ ఏసుదాసు, పలువురు నేతలు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారి సేవలో మహారాష్ట్రమంత్రి ముంగంటివార్



**తిరుమల,డిసెంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** మహారాష్ట్ర మంత్రి సుధీర్ ముంగంటివార్ శుక్రవారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోపలకు వెళ్ళారు. స్వామివారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. వేదాశీర్వచనం అనంతరం టిటిడి అధికారులు తీర్థప్రసాదాలుఅందజేశారు.

## వెంకన్న ఆశీస్సులకోసం తిరుమలలో బీహార్ మాజీ సిఎం లాలూ కుటుంబం



**తిరుమల,డిసెంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** చాలా కాలం తరువాత బీహార్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్‌యాదవ్ కుటుంబంతో కలసి శుక్రవారం రాత్రి తిరుమలకుచేరుకున్నారు. ఏడు కొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు విచ్చేసిన లాలూప్రసాద్‌యాదవ్ ,రబ్రీదేవి, బీహార్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి తేజస్వియాదవ్ కుటుం బానికి జిఎంఆర్ అతిధి గృహం వద్ద వసతికల్పన విభాగం ఓఎస్‌డి రామకృష్ణ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. శనివారం(నేటి)ఉదయం స్వామివారి సేవలోపాల్గొననున్నారు.

# అంతర్జాతీయ తెలుగు మహాసభలను విజయవంతం చేయాలి

## - డాక్టర్ గజల్ శ్రీనివాస్ , చైతన్య రాజు




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 8, ప్రభాతవార్త :** గోదావరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ గైట్ కళాశాల ప్రాంగణంలో జనవరి 5, 6, 7 తేదీల్లో నిర్వహించనున్న అంతర్జాతీయ తెలుగు మహాసభలను విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని ఆంధ్ర సారస్వత అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యా సంస్థల చైర్మన్ కెవివి సత్యనారాయణ రాజు చైతన్య రాజు కోరారు. గైట్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన అంతర్జాతీయ తెలుగు మహాసభల సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా చైతన్యరాజు మాటా్లడుతూ చైతన్య విద్యా సంస్థల ఆంధ్ర సరస్వతా పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో మహాసభలు నిర్వహిసు్తన్నామన్నారు. ఈ మహాసభలతో పాటు జనవరి 4వ తేదీ నుంచి 5 రోజుల పాటు చతుర్వేద మహాయాగం విశ్వశాంతి కోసం టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని శ్రీవారి ఆలయంతో తొమ్మిది ప్రముఖ దేవాలయాల నమూనాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ 5 రోజుల్లో సుమారు రెండు లక్షల మంది హాజరు కావచ్చని అంచనా వేసు్తన్నామన్నారు. ఆంధ్ర సరస్వతా పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ మాటా్లడుతూ మూడు రోజులు జరిగే అంతర్జాతీయ తెలుగు మహాసభలకు 5గురు గవర్నర్లు, 4గురు జడ్జీలతో పాటు కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు హాజరవు తారన్నారు. సినిమా టీవీ రంగాలకు చెందిన నటీనటులు, ప్రముఖ పత్రికా సంపాదకులు కూడా హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రతీ ఒక్క రూ భాగస్వామ్య అంతర్జాతీయ తెలుగు మహా సభలను జయప్రదం చేయాలని కోరారు. తెలుగు భాషా వికాసం కోసం ఈ కార్య క్రమాలు నిర్వహిసు్తన్నామని గజల్ శ్రీనివాస్ తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కే.పద్మరాజు మాటా్లడుతూ మన భాష, మన యాస మర్చి పోతున్న రోజులలో మన ప్రాచీన తెలుగు భాష గొప్పతనం సంస్కృతి వెలుగులోనికి తేవడానికి చేసు్తన్న కృషి అభినందనీయమన్నారు. ఈ అంత ర్జాతీయ మహాసభలు విజయవంతం కావడానికి తమ వంతు సహకారం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు భద్రం, ప్రిన్సిపాల్ పీఎంఎంఎస్ శర్మ, ఎంవికె వల్లి మాధవి, పిజి రామానుజన్, డైరెక్టర్లు డాక్టర్ ఎం. శ్రీనివాసరావు, డాక్టర్ టీవీ ప్రసాద్ పాల్గొన్నారు.

# స్వర్ణమ్మ హారతులకు సన్నాహాలు: ఏర్పాట్ల పరిశీలన

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 8 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో ఈ నెల 12న చేపట్టనున్న' స్వర్ణమ్మ హారతుల'ఏర్పాట్లను చేపట్టారు. ఆలయ ఇఒగా గతంలో ఇక్కడ పని చేసిన ఆర్‌డిఓ రామారావు ఇఒగా మొదటి నదీ హారతులను నిర్వహించనున్నారు. ధార్మిక చింతన కల్గిన ఆయన సంప్రదాయ కార్యక్రమాలకు ప్రాదాన్యత ఇస్తున్నారు. ఈ నేపధ్యంలో ఈ నెల 12న నదీ హారతులను నిర్వహించుటకు విశేష కృషి చేస్తున్నారు.శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో 'స్వర్ణమ్మ హారతులను' నూతనంగా 2019లో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి శ్రీకారం చుట్టారు.ఇదోనూతన సంప్రదాయంగా కార్తీక మాసంలో నదిలో నిండుగా నీరు ప్రవహిస్తుంది కాబట్టి హారతుల కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.ఈ ఏడాది స్వర్ణమ్మకు నదీ హారతులకు నిర్ణయం తీసుకున్నపుడు వర్షాల్లేదు.నదిలో నీరు లేదు. ఎలా నిర్వహించాలనే మీమాంశలో పడ్డారు. గత నాలుగు రోజులుగా మి చాంగ్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసాయి.స్వర్ణమ్మకు జల కల వచ్చింది.స్వర్ణమ్మ హారతులకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఏడాది పరస్థితులు అనుకూలించటంతో ప్రతిష్టాత్మకంగానిర్వహించాలని నిర్ణయించారు.ఈ మేరకు ఇప్పటికే శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి అధికారులు,అర్చకులు, వేద పండితులతో సమీక్షించారు.పలుమార్లు ధర్మకర్తల మండలి చైర్మెన్‌కు పలు సూచనలు ఇచ్చారు. జగనన్న ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ప్రవేశ పెట్టిన ఈ కార్యక్రమాలు జనరంజకంగా భక్తి భావంతో నిండి ఉండాలని సూచించారు.



**నదిలో పరిశీలనలు:** శ్రీకాళహస్తీశ్వరాలయం కార్తీక మాసంలో నిర్వహించే' కార్తీక స్వర్ణమ్మ హారతుల ఏర్పాట్ల'ను శుక్రవారం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధికారులతో కలసి పరిశీలించారు. ఎంఎల్‌ఏ సూచన మేరకు ఏర్పాట్లను పరిశీలించారు. జలవినాయక ఆలయం నుంచి నదిలోకి దిగువకు వెళ్ల మార్గంలో ఒక వేళ వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.ఈ నెల 12న మాస శివరాత్రి పర్వదినాన స్వర్ణమ్మ హారతులు నిర్వహించాలని వేదపండితులు, అర్చకులు నిర్ణయించారు.ఈ సందర్భంగా నదిలో ఎలాంటి అపరిశుభ్రత లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. హారతులు నిర్వహించటానికి ఇబ్బంది లేకుండా 80కి 80 ప్రత్యేక షెడ్లు నిర్మించాలని ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశించారు.ఈ కార్యక్రమాలకు అత్యధికంగా మహిళలు హాజరౌతారు కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆ రోజు మహిళలు నదిలో దీపాలు వెలిగించుటకు ప్రయత్నిస్తారు కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమం విజయవంతం చేయటానికి ఆలయాధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఇక భద్రత దృష్ట్యా ముందుజాగ్రత్తగా నదిలో బారికాడ్లునిర్మించాలని సూచించారు. కాగా అంజూరు తారక శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రాంతంలో 500 సంవత్సరాలకు పూర్వం ఈ నదీహారతుల కార్యక్రమాలు జరిగేవని కానీ వాటిని విస్మరించారని వివరించారు. శాసనసభ్యుడు వాటిని పునర్దురించారని వివరించారు. సంప్రదాయాలు, సంస్కృతికి ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు.ఈ పరిశీలనల్లో డిఇఇ శ్రీనివాసులు రెడ్డి, ఎఇఇ కిషోర్, ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాలో అక్రమాలపై చర్యలు తీసుకోండి

## - రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి టిడిపి నేతల వినతి



**అమరావతి, డిసెంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** ఓటర్ల జాబితాలోని తప్పుల్ని సరిదిద్దాలని, అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలని టిడిపికిందిస్థాయి అధికారులతోపాటు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి కూడ పలుమార్లు విజ్ఞప్తి చేసిందని శాసన మండలి మాజీ చైర్మన్, టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు మొహమ్మద్ షరీఫ్ అన్నారు. శుక్రవారం రాష్ట్రఎన్నికల ప్రధానాధికారిని కలిసి ఓటర్ల జాబితాలో అవకతవలపై ఆయన దృష్టికి తీసుకెళ్లారు.అనంతరం పార్టీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావుతో కలిసి తెదేపా జాతీయ కార్యాలయంలో షరీఫ్ మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ప్రధానాధికారి ఇచ్చే ఆదేశాలను కిందిస్థాయి అధికారులు కొందరు జిల్లాకలెక్టర్లు పూర్తిగా పెడచెవిన పెడుతున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వైకాపా నేతల ఆదేశాలకు లోబడి కిందిస్థాయి అధికారులు గంపగుత్తగా ఫామ్6, ఫామ్ 7 దరఖాస్తులను అప్‌లోడ్ చేస్తున్నారన్నారు.
గ్రామ, మండల, నియోజకవర్గస్థాయి అధికారులు,జిల్లా కలెక్టర్లకు టిడిపినేతలు ఫిర్యాదు చేయటమే తప్ప సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోవటంలేదన్నారు. పరిస్థితి చేయిదాటిపోతోందని గ్రహించిన మీదట టిడిపి అధినేత చంద్రబాబు రాష్ట్రంలో జరుగుతున్న ఓట్ల అక్రమాలపై నేరుగా కేంద్ర ఎన్నికలసంఘానికి లేఖ రాయటం జరిగిందన్నారు. ఒకటి కంటే ఎక్కువ ఓట్లు ఉన్న ఓటర్ల సంఖ్య ఇప్పటికే 3లక్షలకు పైగా ఉన్నారని, వారిని ఎందుకు ఓటర్ల జాబితా నుంచి తొలగించలేదన్నారు. మృతిచెందినవారి ఓట్లను ఎందుకు తొలగించలేదని ఎన్నికల కమిషన్‌ను ,అధికారులను టిడిపి ప్రశ్నిస్తోందన్నారు. జనన, మరణ జాబితాను అనుసరించి చనిపోయినవారి ఓట్లు తొలగించే అవకాశం ఉన్నా అధికారులు ఆదిశగా ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదన్నారు.అలాగే టిడిపికి పడే ఓట్లను ఉద్దేశ్యపూర్వకంగానే బూత్‌ల వారీగా చెల్లాచెదురు చేస్తున్నారన్నారు. ఒకే డోర్ నెంబర్‌లో ఉండాల్సిన ఓట్లను , వివిధ పోలింగ్ బూత్‌లకు మార్చటం, ఒకే పోలింగ్ బూత్‌లో ఉండాల్సిన ఓట్లను ఇష్టమొచ్చినట్టు మార్చటం చేస్తున్నారన్నారు. భార్య ఓటు ఒకచోట, భర్త ఓటు ఒక చోట ,తండ్రి,బిడ్డల ఓట్లు వేరుచేయటం వంటి ఉదాహరణలు కోకొల్లలుగా ఉన్నాయన్నారు.
ఫామ్ 6 దరఖాస్తులను దుర్వినియోగం చేస్తూ దొంగ ఓట్లు చేర్పిస్తున్నారన్నారు. ఫామ్7 లు గంపగుత్తుగా నమోదు చేస్తూ ఉరవకొండ , పర్చూరు, కొండెపి నియోజకవర్గాల్లో టిడిపికి పడే సాంప్రదాయ ఓట్లను తొలగిస్తున్నారని అన్నారు. పార్టీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు మాట్లాడుతూ, ఓటర్ల జాబితాలోని అవకతవకలు, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అధికారులు,సిబ్బందిపై టిడిపి ఇచ్చిన ఫిర్యాదులపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకుందో కూడ తక్షణమే పూర్తివివరాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

# న్యూఢిల్లీ.. గోరఖ్‌పూర్‌లకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 8 ప్రభాతవార్త** ప్రయాణికుల రద్దీ, డిమాండ్‌లను దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ నుంచి హజరత్ నిజాముద్దీన్ (న్యూఢిల్లీ), గోరఖ్‌పూర్‌లకు ఈనెల 10న ఆదివారం ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 07574 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 10న ఆదివారం రాత్రి 10:30 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, మంగళవారం తెల్లవారు జామున 4:15 గంటలకు హజరత్ నిజాముద్దీన్ చేరుకుంటుంది. ఈ రైలు మార్గ మధ్యంలో జనగామ, ఖాజీపేట, మంచిర్యాల, సిర్పూర్ కాగజ్‌నగర్, బల్హార్ష, చంద్రాపూర్, సేవగ్రాం, నాగ్‌పూర్, చేతుల్, ఇటర్సీ, భోపాల్, బిన, ఝాన్సీ, గ్వాలియర్, ఆగ్రాకంటోన్‌మెంట్, మ ధుర, ఫరిదాబాద్ స్టేషన్లలో నిలుస్తోంది. అలాగే సికింద్రాబాద్ నుంచి గోరఖ్ పూర్ వెళ్లే నెంబర్ 07573 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 10న ఆదివారం రాత్రి 9:35 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి గోరఖ్‌పూర్‌కు మంగళవారం ఉదయం 6 : 40 గంటలకు చేరుకుంటుంది. మార్గ మ ధ్యంలో ఈ రైలు ఖాజీపేట, మంచిర్యాల, సిర్పూర్ కాగజ్ నగర్, బల్హార్ష, చంద్రపూర్, సేవగ్రాం, నాగ్‌పూర్, బెతుల్, ఘోరడోంగ్రీ, ఇటార్సి, భోపాల్, లలిత్‌పూర్, ఝాన్సీ, ఒరయ్, ఫోఖ్రాన్, కాన్పూర్, ఉన్నో, ఆశీష్‌బాగ్, బాద్షానగర్, బారబంకీ, గోండా, మనక్‌పూర్, బస్తీ, ఖాళీలాబాద్ స్టేషన్లలో నిలుస్తోంది.

# ఎపిలో తెలంగాణ ఎన్నికల ఫలితాల ప్రభావం ఉండదు

## - బిజెపి రాజ్యసభ సభ్యుడు జివిఎల్ నరసింహారావు



**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో తెలంగాణా ఎన్నికల ఫలితాల ప్రభావం ఉండదని రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు స్పష్టం చేసారు.ఆయా రాష్ట్రాలో ఉన్న రాజకీయ పరిస్థితులను ఎన్నికలు నిర్ధారిస్తాయన్నారు.ఏపీలో ఉన్న రాజకీయ,స్థానిక పరిస్థితులు వేరన్నారు,ఇక్కడ ప్రజల ఆలోచన విధానం మరో రకంగా ఉంటుందన్నారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఒక రాష్ట్రం ప్రభావం ఇంకో రాష్ట్రంపై పెద్దగా ఉండదన్నారు.తెలంగాణాలో వచ్చే లోక్‌సభ ఎన్నికలలో పోటీ కాంగ్రెస్, బీజేపి మధ్యే ఉంటుందన్నారు.ఏపీలోను బిజెపితో జనసేన పొత్తు ఉందన్నారు.తెలంగాణాలో బిజెపి,జనసేన కలిసి పోటీ చేసాయన్నారు.టీడీపీ- జనసేన కూటమితో బిజెపి పొత్తుపై తాము నిర్ణయం తీసుకోమన్నారు.తమది జాతీయ పార్టీ అన్నారు.అధిష్టానాన్ని అనుసరించి తమ పార్టీ నిర్ణయాలు ఉంటాయన్నారు.తెలంగాణాలో తమ పార్టీ కెసిఆర్ నియంతృత్వ పార్టీకి వ్యతిరేకంగా చేసిన పోరాటం కాంగ్రెస్‌కు లాభించిందన్నారు.నాలుగు నెలల్లో వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణాలో పోటీ తమ పార్టీ కాంగ్రెస్ మధ్యనే ఉంటుందన్నారు.కాంగ్రెస విజయం ద్వారా ఏపీలో ఆ పార్టీకి ఏ మాత్రం ఉపయోగం ఉండదన్నారు.తెలంగాణాలో భారతీయ రాష్ట్రసమితి మనుగడ ఇక కష్టమన్నారు.విశాఖ్ గ్రోత్ హబ "ద్వారా ఉత్తరాంధ్ర జిల్లాలో ఆర్ధికాభివృద్ధి సాధించేందుకు కేంద్రం ప్రణాళికలు చేస్తోందన్నారు,.దేశంలో వారణాసితో పాటు సూరత్,ముంబై,.విశాఖపట్టణం నగరాలను కేంద్రం ప్రత్యేకం ఎంపిక చేసింది.దక్షిణాదిలో విశాఖపట్టణం ఎంపిక చేయడం సంతోషంగా ఉందన్నారు,దీనితో పాటు ఏపీలో ఉపాధి అవకాశాలు పెరగడం, పెద్ద ఎత్తున పెట్టుబడులు కుడా వస్తాయని జీవీఎల్ పేర్కొన్నారు.కేంద్రం నిర్ణయం వల్ల ఏపీకి పెద్ద ఎత్తున పలు ప్రయోజనాలున్నారు.గ్రోత్ హబ్‌లో కేంద్రం తనను సభ్యున్ని చేసిందన్నారు.ఈ హబ్ ద్వారా వచ్చే రెండు దశాబ్దాల్లో సమగ్ర ఆర్ధిక ప్రగతి సాధించేందుకు వీలుందని తెలిపారు.

# కెసిఆర్ త్వరగా కోలుకోవాలి: చంద్రబాబు

**అమరావతి, డిసెంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ మాజీసిఎం కెసిఆర్‌కు గాయంపట్ల టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. ఈమేరకు శుక్రవారం ట్వీట్ చేశారు. కేసిఆర్ పూర్తిగా, వేగవంతంగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. ఆయన ఆరోగ్యం మెరుగుపడి క్షేమంగా ఇంటికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ ట్వీట్‌చేశారు.

# అప్పుల బాధతో వారణాసిలో మండపేట వాసుల ఆత్మహత్య

## - దర్యాప్తు చేస్తున్న యుపి పోలీసులు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 8, ప్రభాతవార్త :** అప్పుల బాధ తట్టుకోలేక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా్ల మండపేటకు చెందిన ఓ కుటుంబం వారణాసిలోని ఓ కాటేజీలో ఆత్మహత్య చేసుకున్న సంఘటన సంచలనమైంది. ఈ ఘటన యూపీలో చోటుచేసుకోవడంతో అక్కడి పోలీసులు దీనిపై దర్యాప్తు చేస్తున్నారు. భార్య భర్తతో సహ ఇద్దరు కుమారులు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడం మండపేటలో సంచలనం రేపింది. వారణాసిలోని దశాశ్వమేధ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవనాథ్‌పూర్ ప్రాంతంలోని ధర్మశాలలో కాటేజ్‌లో ఓ గదిలో గురువారం సాయంత్రం ఒకే కుటుంబానికి చెందిన నలుగురి మృతదేహాలు లభ్యం కావడం సంచలనంగా మారింది. వీరంతా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా్ల మండపేటకు చెందిన వారిగా పోలీసులు గురి్తంచారు. మండపేటకు చెందిన గుండవరపు కొండబాబు (50), లావణ్య (45) దంపతులతో పాటు వారి కుమారులు రాజేష్ (25), జైరాజ్ (23)లు అక్కడ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కొండబాబు మండపేట పెద్ద కాల్వ సమీపంలో మోటార్ సైకిల్ మెకానిక్‌గా జీవనం సాగిస్తున్నారు. ఈయన కుమారుడు రాజేష్ సత్యశ్రీ సెంటర్‌లో ఉన్న ఓ ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలో పనిచేసు్తన్నట్లు్ల స్థానికులు తెలిపారు. డిసెంబర్ 3న వీరంతా వారణాసి వెళా్లరు. గతంలో వీరు పెద్ద కాల్వ ప్రాంతంలో ఉండేవారు. ఇప్పుడు గాంధీనగర్‌లో అద్దెకు ఉంటున్నారని తెల్సింది. కొన్ని అప్పులు వడ్డీలు పెరిగి పోవడంతో అప్పు ఇచ్చిన వారి నుండి వేధింపులు అధికం కావడంతో ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని పోలీసులు ప్రాథమిక విచారణలో వెల్లడించారు. ఈ కేసులో మృతుడి సూసైడ్ లెటర్ కీలకంగా మారింది. అందులో పూర్తి వివరాలు, ఇబ్బంది పెట్టి్టన వారి పేర్లు సైతం ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. కాగా మృతదేహాలు ఇక్కడికి తెస్తారా లేకుంటే అక్కడే దహన సంస్కారాలు చేస్తారా అనేది తెలియాల్సి ఉంది. కాశీ మండలం దశాశ్వమేధ ప్రాంతంలోని కైలాష్ భవన్ సత్రం రెండో అంతస్తులోని ఎస్6 రూమ్ తీసుకున్నారని పోలీసులు తెలిపారు. వీరంతా రాత్రే చెక్ అవుట్ చేసినట్లు తెలిపారు. అయితే గురువారం సాయంత్రం వరకు వారి తలుపులు లోపల నుంచి తాళం వేసి ఉన్నాయని చెప్పారు. 5గంటల ప్రాంతంలో రూమ్‌ను క్లీన్ చేసేందుకు స్వీపర్ వచ్చి తలుపు తట్టినా తెరవకపోవడంతో కిటికీలోంచి లోపలికి చూశారన్నారు. చూడగానే నలుగురి మృతదేహాలు వేలాడుతూ ఉండటంతో స్వీపర్ కంగారుగా కిందికి వచ్చి సమాచారాన్ని అధికారులకు తెలపడంతో వారు పోలీసులకు సమాచారం అందించారని ఘటనపై పోలీసులు విచారణ చేపట్టగా అప్పులే కారణంగా తేల్చారు. బస చేసిన గదిలో పలు వస్తువులు కూడా కనిపించాయని, గదిలో నుంచి పెట్రోల్ నింపిన మూడు బాటిల్స్ కూడా స్వాధీనం చేసుకున్నారని, గదిలో కొంత విషపూరిత పదార్థం, కొన్ని మందులు సైతం పోలీసులు కనుగొన్నారని, ఆత్మహత్య చేసుకోవాలనే కుటుంబమంతా కాశీకి వచ్చారని పోలీసులు తెలిపారు. అప్పుల వివరాలను సూసైడ్ నోట్‌లో రాశారని పేర్కొన్నారు. సూసైడ్ నోట్‌లో పేర్కొన్న వ్యక్తు్లను విచారించేందుకు ఏపీ పోలీసులను సంప్రదించినట్లు తెలిపారు.

# కెసిఆర్ సంపూర్ణంగా కోలుకోవాలి: పవన్ కళ్యాణ్

**అమరావతి, డిసెంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ మాజీ సిఎం, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కె.చంద్రశేఖర్‌రావుకు గాయమైందని తెలిసి బాధపడ్డానని జనసేన పార్టీఅధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. కేసీఆర్ సంపూర్ణంగా కోలుకోవాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఎన్నో సవాళ్లను అధిగమించిన కేసీఆర్ ఈ అనారోగ్య పరిస్థితులనూ మనోధైర్యంతో అధిగమిస్తారనే నమ్మకం ఉందన్నారు. పూర్తి స్వస్థత పొంది మళ్లీ ప్రజలకు, సమాజానికి తన సేవలు కొనసాగిస్తారని ఆకాంక్షిస్తున్నానని పవన్ ప్రకటన చేశారు.

# వెంకన్న దర్శనాలపై మిచౌంగ్ తుఫాన్ ప్రభావం - భారీగా తగ్గిన భక్తులు

**తిరుమల,డిసెంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాన్ ప్రభావం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలపై చూపింది. లక్షమంది వరకు తిరుమలకు చేరుకునే భక్తులు ప్రతిరోజూ సరాసరి 80వేలమంది వరకు ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేవారు. ప్రతినెలా కూడా సరాసరి 23లక్షలమంది వరకు భక్తులు దేవదేవుడిని దర్శనం చేసుకొంటున్నారు. డిసెంబర్ నెలలో వరుసగా నాలుగురోజులు కురిసిన తుఫాన్ వర్షాలకు తమిళనాడు,కర్నాటక రాష్ట్రాలనుండేగాక తెలుగురాష్ట్రాల్లో కూడా భారీ వరదలకు భక్తులు తిరుమలకు చేరుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపధ్యంలో గత నాలుగురోజులుగా తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగానే ఉంది. తుఫాన్ పూర్తిగా తగ్గుముఖం పట్టినా వెంకన్నను దర్శించుకునే భక్తుల సంఖ్య నామమాత్రంగా కనిపిస్తోంది. శుక్రవారం సాయంత్రం వరకు 34వేలమంది భక్తులు మహాలఘులో దర్శనం చేసుకోగలిగారు. డిసెంబర్ 7వతేదీ గురువారం అర్ధరాత్రి వరకు 56,344మంది భక్తులు మహాలఘులో స్వామివారిని దర్శనం చేసుకున్నారు. 6వతేదీ 45,275మంది, 5వతేదీ 44,547మంది, 4వతేదీ 55,909మంది భక్తులు, 3వతేదీ 70,349మంది, 2వతేదీ 66,612మంది భక్తులు మహాలఘులో స్వామివారి దర్శనం చేసుకోగలిగారు. డిసెంబర్ 1వతేదీ 56,950మంది భక్తులకు దర్శనం కల్పించారు. గత వారంరోజుల్లో తిరుమలకు చేరుకుని దేవదేవుడిని దర్శనం చేసుకున్న భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గింది. తుఫాన్ ప్రభావంతో తమిళనాడులో అనేక నగరాలు, చెన్నై జలమయం కావడంతో ప్రజలు ఇళ్ళనుండి బయటకు రాలేని దుస్థితిలో ఉన్నారు. అలాగే తెలుగురాష్ట్రాల్లో వరుసగా తుఫాన్‌తో భారీ వర్షాలు కారణంగా భక్తులు తిరుమలకు చేరుకోలేని పరిస్థితి. ఇదిలా ఉండగా గత వారంరోజులు భక్తుల సంఖ్య తగ్గడంతో హుండీ కానుకలు కూడా అంతంతమాత్రంగానే చేకూరాయి. 1వతేదీ 3.75కోట్లు రూపాయలు హుండీ ఆదాయం లభించగా 2వతేదీ 3.24 కోట్లు, 3వతేదీ 4.10కోట్లు, 4న 3.42కోట్లు, 5న 3.25కోట్లు, 6న 2.32 కోట్లు రూపాయలు, 7వతేదీ 4.26కోట్లు రూపాయలు హుండీకి ఆదాయం చేకూ రింది. తుఫాన్‌ప్రభావం తగ్గడంతో శని,ఆదివారాలు వారాంతం కావడం, రెండవ శనివారం రావడంతో భక్తుల సంఖ్య ఏ మేరకు ఉంటుందో చూడాల్సిందే.

వార్త

వృద్ధులు యుద్ధం ప్రకటిస్తే
పోరాడేది, మరణించేది మాత్రం యువకులే.

-హెర్బర్ట్ హూవర్

# విస్తరిస్తున్న విద్యావ్యాపారం!

ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి ఆరాధించి పూజించిన విద్యరానురాను అంగడి సరుకుగా మారిపోతుంది. నేడు విద్య ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. విద్యనే కాదు విద్యార్థులతోసహా ఏకంగా విద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. బాలబాలికలకు పుస్తకాల బరువు తల్లిదండ్రులకు ధనభారం మోయలేనంతగా పెరిగిపోతున్నాయి. విద్యాశాఖ అసమర్థతకు నిదర్శనంగా విద్యావ్యాపారం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ఆ మాటకొస్తే దేశవ్యాప్తంగా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్థిల్లుతున్నది. రోజురోజుకు ప్రైవేట్ రంగంలో విద్యావ్యాపారం విస్తరించి వెర్రితలలు వేస్తున్నది. లాభసాటిగా ఉన్న ఈ వ్యాపారంలో గతంలో ఇతర వ్యాపారాలు చేసేవారు, కాంట్రాక్టర్లు అన్నింటికంటే ముఖ్యంగా రాజకీయ నాయకులు నేరుగా భాగస్వాములు అవుతున్నారు. విద్యాశాఖలో పటిష్టమైన చట్టాలున్నా అమలు చేయగలిగిన సామర్థ్యం ఉన్న అధికారగణం ఉన్నా పరిస్థితి రానురాను అగమ్యగోచరంగా మారుతున్నది. వాస్తవంగా చూస్తే ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్ బడులు లేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో నడిచేవి. వాటిలో కూడా వ్యాపార ధోరణులు కన్పించేవి కాదు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవాదృక్పథంతో ఆ విద్యాసంస్థలు సేవలు అందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి బడులు నడిపేవారు. అందువల్ల ఆనాటి ప్రైవేట్ పాఠశాలలను అరికట్టే అవసరం లేకుండా పోయింది. అందుకే చట్టాల అవసరం తలెత్తలేదు. ప్రభుత్వరంగంలో కూడా అంతో ఇంతో పటిష్టంగానే నడిచేవి. కానీ పరిస్థితులు మారిపోయాయి. పాలకుల అశ్రద్ధ అరకొర నిధులు, అవినీతి వీటన్నింటిని మించిన రాజకీయ జోక్యంతో విద్యనానాటికీ దిగజారిపోతున్నది. రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అనే ఆందోళన వ్యక్తమవుతున్నది. బీదాబిక్కి జనం కూడా నాణ్యమైన విద్య ప్రైవేట్ పాఠశాలల్లోనే దొరుకుతుందనే నమ్మకంతో ఆ వైపే మొగ్గుచూపుతున్నారు. ఏమాత్రం ఆర్థిక వసతి లేనివారు, మరో దారి లేనివారే విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బాటపడుతున్నారు. గ్రామాలకు కూడా ఈప్రైవేట్ విద్యావ్యాపారం విస్తరించింది. ఇక రానురాను ప్రభుత్వ పాఠశాలల భవిష్యత్ ఏమిటనేది ప్రశ్నార్థకంగా కన్పిస్తున్నది. ఎందుకు ఈ పరిస్థితి దాపురిస్తున్నది? కారకులెవరు? కారణాలు ఏమిటి? అనేది అటు అధికార వర్గాలకు కానీ, ఇటు పాలకులకు కానీ తెలియందికాదు. అయినా ఈ దుర్మార్గపు వ్యాపారానికి అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. అయితే ప్రభుత్వాలు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు.

ప్రభుత్వ పథకాలు, ఆశయాలు కాగితాల వరకు బాగానే ఉంటున్నాయి. కానీ ఆచరణకు వచ్చేసరికి అసలు సమస్యలే కారణమవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో యేటా వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. అన్ని పాఠశాలల్లో కలిపి ఒకటో తరగతిలో నలభైలక్షల మందికి పైగా చేరుతున్నారు. వీరిలో యాభై శాతం కూడా ఉన్నత విద్య దశకు చేరుకోవడం లేదు. రకరకాల కారణాలతో ప్రాథమిక విద్య దశలోనే చదువుకుస్వస్తి చెప్తున్న లక్షలాది మంది బాలబాలికలు ఉన్నారు. మొన్న కరోనా రక్కసి సృష్టించిన బీభత్సంతో బడిబాట వదిలిపెట్టిన వారు దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఉన్నారు. ప్రభుత్వాలు బడిబాట అంటూ మళ్లీ పాఠశాలల్లో చేర్పించేందుకు ఎన్నో ప్రోత్సాహకాలు ప్రకటించి ప్రయత్నం చేస్తున్నా ఆశించిన మేరకు ఫలితాలు ఇవ్వడం లేదు. అన్నింటి కంటే ముఖ్యంగా పాఠశాలల్లో కనీస వసతుల కొరత తీవ్రంగా కన్పిస్తున్నది. తెలంగాణ రాష్ట్రం వరకే పరిశీలించినా దాదాపు పదమూడువేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ ఉన్నట్లు అంచనా. ఈ ఖాళీలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం విద్యా వలంటర్లీను నియమించారు. కరోనా సమయంలో కొందరిని తొలగించారు. ఇక ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీరు, మరుగుదొడ్లు వంటి కనీస వసతులు లేకపోవడంతో ప్రధానంగా బాలికలు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఏడున్నర దశాబ్దాలు గడిచిపోయినా అందరికి విద్య అందించాలన్న లక్ష్యం కనుచూపు మేరలో సాధించే అవకాశాలు కన్పించడం లేదు. దేశాభివృద్ధికే కాదు మానవ జాతి అభ్యున్నతికి విద్య పునాది అనేది నిర్వివాదాంశం. ఆరేళ్ల నుంచి పధ్నాలుగేళ్ల బాలబాలికలందరికీ ఉచిత విద్య అందించాలని ఈ కార్యక్రమం పదేళ్లలో పూర్తి చేయాలని స్వాతంత్ర్యం రాగానే పెద్దలు నిర్ణయించారు. ఆ సంకల్పం కాగితాల్లోనే కన్నుమూసింది. ఇక డిపెప్, ఎపెప్, సర్వశిక్షణ అభియాన్ వంటి కార్యక్రమాలు చేపట్టి దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చించారు, వెచ్చిస్తున్నారు. కానీ లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. బాలబాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం సమంజసంకాదు. మారిన పరిస్థితులకు అనుగుణంగా చట్టాలు రూపొందించాలి. విద్యావిధానానికి రూపకల్పన చేయాలి. ఇప్పటికైనా విద్యావ్యాపారాన్ని ఆపకపోతే భవిష్యత్‌లో ఎలాంటి విపరీత పరిణామాలు చోటుచేసుకుంటాయో ఊహిస్తేనే భయాందోళనలు కలుగుతాయి. విద్యను వ్యాపారంగా మార్చేవారిపై ఉక్కుపాదం మోపాలి. కొత్త చట్టాల సంగతి అటుంచి ఉన్నచట్టాలను త్రికరణశుద్ధిగా అమలుకు కృషి జరగాలి.

మంచి ధానుష్కుడు వదిలిన బాణం ఒకర్ని చంపుతుంది. కానీ అరాచక రూపంలో ఉన్న మేధావి ఆలోచన దేశాన్నంతటిని నాశనం చేస్తుంది.



చాణక్యుడు

నీ తప్పులను, నీ తెలివితక్కువ పనులను నీ ముందు నిదానంగా నివేదించేవాడే నిజమైన స్నేహితుడు.



జాన్ రస్కిన్

# చింతించి వగచిన ఏమి ఫలం!

**ప్రజాస్వామ్యంలో ఎంతటి పెద్దనేత అయినా ఐదేళ్లకొకసారి అయినా ప్రజల వద్దకుపోక తప్పదు. అందుకే అంటారు కావడి ఎన్ని వంకర్లు తిరిగినా ఇంటికి చేరక తప్పదని. ఇలా ఒకటి ఒకటి పెరిగి ప్రభుత్వంలో ఉండే పెద్దలపై ప్రజలకు ఒకసారి విముఖత ఏర్పడితే ఎన్ని సంక్షేమ కార్యక్రమాలు, నిర్మాణాత్మక పథకాలు చేపట్టి కోట్లాది రూపాయలు వెచ్చించినా, రంగురంగుల పుస్తకాలు ముద్రించి పంపిణీ చేసినా అవి నిరుపయోగం అవుతాయనేది నిన్నటి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి రుజువు అయింది.**

దామెర్ల సాయిబాబ

కడుపునింపే దారిచూపకపోయినా మాట తీపితోనైనా సంతృప్తిపరిచారనే సంతోషం ఉండాలన్నారు పెద్దలు. పనిచేసినా చేయకపోయినా నోరారా మాట్లాడాడు, మనస్ఫూర్తిగా ఆదరించాడు. అరనిమిషమైనా చెప్పింది విన్నాడు. ఇచ్చిన కాగితం చూశాడు. అదేచాలు. పనికాకపోతే తమ దురదృష్టమని అనుకునేవిధంగా ప్రజానాయకులు వ్యవహరించాలి. అయితే కొన్ని వందల మంది రోజూ వివిధ అభ్యర్థనలతో కీలకపదవుల్లో ఉన్ననేతలను కలుసుకునేందుకు వస్తుంటారు. వారి పనులన్నీ పరిష్కరించి అందరిని సంతృప్తి పరచడం సాధ్యమయ్యేపనికాదు. కానీ వచ్చినవాడు కనీసం వినే ఓపిక లేదు. ఇచ్చిన దరఖాస్తు చూడనైనా లేదు. ఇక పని ఏమవుతుందోనన్న అసంతృప్తితో మనసులో తిట్టుకుంటూ వెళ్లేవిధంగా ప్రవర్తించడం ప్రజానాయకులనుకున్న వారి లక్షణం కాదు. ప్రజాస్వామ్యంలో ఎంతటి పెద్దనేత అయినా ఐదేళ్లకొకసారి అయినా ప్రజల వద్దకుపోక తప్పదు. అందుకే అంటారు కావడి ఎన్ని వంకర్లు తిరిగినా ఇంటికి చేరక తప్పదని. ఇలా ఒకటి ఒకటి పెరిగి ప్రభుత్వంలో ఉండే పెద్దలపై ప్రజలకు ఒకసారి విముఖత ఏర్పడితే ఎన్ని సంక్షేమ కార్యక్రమాలు, నిర్మాణాత్మక పథకాలు చేపట్టి కోట్లాది రూపాయలు వెచ్చించినా, రంగురంగుల పుస్తకాలు ముద్రించి పంపిణీ చేసినా అవి నిరుపయోగం అవుతాయ నేది నిన్నటి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి రుజువు అయింది. వాస్తవంగా చూస్తే తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఉద్యమనేత తెలంగాణ సాధనలో అలుపెరుగని పోరాటం చేశారు. మంచి వ్యూహకర్త, రాజకీయ చాణక్యత ఉంది. వీటన్నింటిని మించి వాక్చాతుర్యం ఉంది. మంచి ఊటకలిగిన బావిలో నీరు ఎలా తన్నుకు వస్తుందో అలా ఆయన నోటి వెంట మాటలధారలు పొంగి వస్తుంటాయి. ముఖ్యమంత్రి అయినతర్వాత తెలంగాణ అభివృద్ధికి ఆయన చేసినకృషి విస్మరించలేము. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, రైతు బంధు, కల్యాణలక్ష్మి, వృద్ధాప్యపెన్షన్ లాంటి ఎన్నో కార్యక్ర మాలు చేపట్టి ప్రజాభిమానం ఉందనుకున్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి మొన్నటి ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు తిరస్కరించారు. దీనికి కొంతవరకు అధినేతే బాధ్యుడైనా ఆయన చుట్టూ సలహాదారుల రూపంలో ఉన్న అధికార, అనధికారు లందరూ భాగస్వాములే. కనీసం క్లిష్ట సమయంలోనైనా వాస్తవాలు చెప్పగలగాలి. ప్రత్యర్థుల వల్ల జరిగే నష్టం కంటే ఇలాంటి వారివల్లే కలిగే నష్టమే ఎక్కువ. అసలు విషయానికిపోయే ముందు ఒక్కమాట. ఇదేదో విమర్శల కోసమో, కించపరచడం కోసమో రాయడం లేదు. వాస్తవ పరిస్థితులకు అద్దంపట్టే ప్రయత్నమే ఇది. అధినేత వ్యవహార శైలితోకొంత, కొందరు ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్న తీరు, అవినీతి, ఆశ్రిత పక్షపాతం లాంటివి ప్రభుత్వాన్ని క్రమేపీ ప్రజలకు దూరం చేశాయి. ఇక ముఖ్యమంత్రిని కలవడం అనేది సామాన్యులకు కలగా మారిపోయింది. సామాన్య ప్రజలే కాదు కొందరు ఎమ్మెల్యేలు, మరికొందరు ఎంపిలు, ఆమాటకొస్తే కొందరు మంత్రులకు కూడా ముఖ్యమంత్రి దర్శన భాగ్యం లభించడం గగనమైపోయింది. అదృష్టం కలిసి వచ్చి అపాయింట్మెంట్ దొరికినా ముఖ్యమంత్రి ముక్తసరిగా మాట్లాడి ఎప్పుడెప్పుడు వెళ్తారా అన్నట్లు వ్యవహరిస్తున్నారనే ఆవేదన కొందరు మంత్రులు, ప్రైవేట్ సంభాషణల్లో వ్యక్తమయ్యేది. మంత్రుల పరిస్థితే ఇలా వుంటే మామూలు ప్రజలకు ముఖ్యమంత్రి దర్శన భాగ్యం కలగడం ఎంత కష్టతరమో చెప్పనక్కర్లేదు. గతంలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన ఎన్టీఆర్ కానీ, వైఎస్సార్ కానీ అంతకుముందు ముఖ్యమంత్రులు కానీ ఏదో కొంత

ఒక్క మాట

సమయం ప్రజలకు కేటాయించేవారు. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి, రోజుల తరబడి ఎదురుచూసి ముఖ్యమంత్రిని కలుసుకున్న సామాన్య ప్రజలు ఈ తీపి జ్ఞాపకాలను మరిచిపోలేరు. ముఖ్యమంత్రి సంతకంతో ఆయన కార్యాలయాల నుంచి వెళ్లిన ఉత్తరాలను ఎంతో భద్రతంగా దాచుకునేవారు ఎందరో ఉన్నారు. అదికూడా నోచుకోకుండా అసలు దర్శనం అవకాశం లేకుండా తిప్పిపంపితే ఎంతో అసంతృప్తికిలోనవుతారు. అది ఎంతో మందికి చెబుతారు. మంచి అయినా, చెడు అయినా అంతే. ఆనోట, ఆనోట అందరి చెవుల్లోపడి నెగిటివ్ పబ్లిసిటీ ఎక్కువైతే చాలా ప్రమాదం. కెసిఆర్‌ను అభిమానించే కొందరు అధికారుల్లో కూడా అదే అభిప్రాయం. ఏదో చెప్పాలని ఉంది. అవకాశం దొరకడం లేదనేదే వారి ఆవేదన. వాస్తవంగా అధినేత అలా వ్యవహరిస్తుంటే ఎక్కడైనా పొరపాట్లు జరుగుతుంటే ఆయన మనసు కష్టపెట్టకుండా సరైనసలహాలు ఇచ్చి ఆయన ప్రతిష్టకు భంగం కలగకుండా సలహాదారులు కానీ, కార్యదర్శులు కానీ వ్యవహరించాలి. ఇక్కడ ఒక రాజుగారి గుర్రం కథ గుర్తొస్తుంది. రాజుగారికి అత్యంత ప్రీతిపాత్రమైన ఓ గుర్రం ఆకస్మికంగా చనిపోయింది. రాజుగారు పడిపోయి ఉన్న గుర్రాన్ని చూసి ఏమైందని అక్కడ ఉన్న బంట్రోతుని అడిగాడు. చనిపోయిందని చెప్పడంతో ఒక్కసారిగా ఉగ్రుడై తన గుర్రం చనిపోయిందనడానికి ఎంత ధైర్యం అంటూ బంటోత్రును ఉరి తీయాల్సిందిగా ఆదేశించారు. పక్కనున్నవారు తెలియక అన్నాడని, సర్దిచెప్పి ఆ బంటోత్రును రాజుకాళ్లపై కట్టిపడేశారు. మొదటి తప్పుగా క్షమిస్తూ ఎవరైనా ఈ గుర్రం చనిపోయిందంటే అన్నవారి తల తీయించాల్సిందిగా ఆదేశాలు ఇచ్చి ఆయన విసవిసా రాజభవనంలోనికి వెళ్లిపోయారు. దీంతో గుర్రం చనిపోయిందని చెప్పడానికి ఎవరికీ ధైర్యం చాలలేదు. కానీ భజనపరులేమో రాజుగారి వద్దకు వెళ్లి ఇతర పొగడ్తలతోపాటు గుర్రాన్ని గూర్చి ప్రస్తావిస్తూ బ్రహ్మాండంగా నిద్రపోతున్నదని, నిద్రలో ఎంతో అందంగా ఉన్నదంటూ యథాశక్తిగా భజన చేస్తూనే ఉన్నారు. ఇలా నాలుగైదు రోజులు గడిచిపోయాయి. అక్కడ గుర్రం మృతకళేబరం కుళ్లిపోయి భరించరాని దుర్గంధం వెదజల్లుతున్నది. ఆ పరిస్థితుల్లో రాజుగారి సలహాదారుల్లో ఒకరు ధైర్యం చేసి పనికల్పించుకొని రాజభవనంలోకి వెళ్లాడు. వచ్చిన పని గూర్చి వివరించి చివరున... గుర్రం గుర్రం అంటూ చిన్నగా నసిగాడు. గుర్రం ప్రస్తావన రావడంతో రాజుగారు గుర్రం ఎలా ఉందని ప్రశ్నించాడు. మీరు చూసినప్పటిలాగానే ఉందని జవాబు చెప్పాడు. అంటే అప్పటి నుంచి లేవనేలేదా? లేదని సలహాదారు చెప్పడంతో మళ్లీ రాజుగారు కల్పించుకొని గడ్డి తింటుందా? నీరుతాగుతుందా? అని అడిగితే లేదని జవాబు ఇచ్చారు. కనీసం శ్వాస అయిన ఆడుతుందా? అంటూ రాజుగారు అడగడంతో శ్వాసకూడా ఆడడంలేదని జవాబు చెప్పారు. అయితే అది చనిపోయినట్లే కదా అని రాజుగారే అన్నారు. అయ్యో ఇంతమంది మేము ఉన్నాం. మాకు ఎవరికి తెలియని విషయం మీకు తెలిసింది అంటూ రాజుగారిని మళ్లీ పొగిడి బయటకు వచ్చి గుర్రం చనిపోయిందనే విషయం మనకు ఎవరికి తెలియలేదు. లోపల ఉన్నరాజుగారికి తెలిసింది. ఆ విషయం రాజుగారే స్వయంగా చెప్తున్నారు అంటూ గుర్రం కళేబరాన్ని తరలించారు. కెసిఆర్ కొలువులో ఎంతో మంది సలహాదారులు, అధికారులు ఉన్నారు. పాలనాపరంగా ఎన్నో నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుంది. ఆ నిర్ణయాలు తీసుకునే ముందు సలహాలు ఇవ్వడమే కాదు అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి చుట్టూ ఉన్న అధికారులు, ఉంటుంది. అందుకే అక్కడ సీనియర్లు, సమర్థులైన, నమ్మకస్తులైన అధికారులను నియమించుకుంటారు. ప్రధాన కార్యదర్శిది కూడా ఎంతో కీలకమైన పాత్ర. గతంలో పనిచేసిన ప్రధాన కార్యదర్శి ఒకరు తాను తప్ప ముఖ్యమంత్రికి ఎవరూ దగ్గర కాకూడదనే తాపత్రయంలో సర్వం తానే అన్నట్లుగా వ్యవహరించారు. అందుకు అనుగుణంగా ఆయన అనుకూలమైన కొందరు అధికారులను నియమించుకొని వాస్తవాలను ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లకుండా చూడగలిగారు. సమర్థత ఉన్న కొందరు అధికారులు ఉన్నాఎందుకో వారు చొరవ చూపలేకపోయారు. పిలవని పేరంటానికి ముత్తైదు వేషం ఎందుకు కట్టాలనుకున్నారేమో. మౌనంగా ఉండిపోయారు. కొందరి పాత చరిత్ర చూస్తే సిఎం సలహాదారుగా పదవి పొందే అవకాశమే లేదు. ఇలాంటి కారణాలు ఎన్నో పరిపాలనపై ప్రభావం చూపింది. ఏదిఏమైనా కెసిఆర్ ప్రజలను, ప్రజాప్రతినిధులను కలవకపోవడం, క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను తెలుసుకోలేకపోవడంతో మూడోసారి ముఖ్యమంత్రి కావాల్సిన సువర్ణ అవకాశాన్ని కోల్పోయారు. ఏ ప్రజానాయకుడికైనా భరింపరాని వేదనాపూరితమైన పరిస్థితి ఇది. ఆయనను అభిమానించేవారు కూడా జీర్ణించుకోలేకపోతున్నారు. ఏదిఏమైతేనేమీ ఆయన చేతులను ఆయన్నే కాల్చుకున్నారు.

# మంత్రివర్గంలో మైనార్టీలు అవసరం లేదా?

ఫిరోజ్ ఖాన్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్రం రెండో సీఎంగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. మరో 11 మంది మంత్రులు సైతం బాధ్యతలు తీసుకున్నారు. అయితే వీరిలో ఒక్క ముస్లిం కూడా లేకపోవడం గమనర్హాం. మరోవైపు అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలో ఒక్క ముస్లిం ఎమ్మెల్యే లేకపోవడం రాష్ట్రచరిత్రలోనే ఇది మొదటిసారి, కాగా, ముస్లింలను మంత్రివర్గంలోకి తీసుకొని న్యాయం చేయడానికి కాంగ్రెస్ వద్ద అనేక మార్గాలు ఉన్నాయి. ఒక్కసీనియర్‌నైనా మంత్రివర్గంలోకి తీసుకొని ఆ తర్వాత ఎమ్మెల్సీగా ఎంపిక చేసుకోవాలనే డిమాండ్ మైనార్టీ వర్గాల నుంచి వినిపిస్తున్నది. కాంగ్రెస్ పార్టీ తరపున 64 మంది ఎమ్మెల్యేలు విజయం సాధించారు. బీఆర్ఎస్ నుంచి 39 మంది, బీజేపీ 8, ఎంఐఎం ఏడుగురు, సీపీఐ నుంచి ఒకరు అసెంబ్లీలో అడుగు పెట్టనున్నారు. అయితే వీరిలో ఎంఐఎం మినహా వేరు ఏ ఇతర పార్టీ నుంచి ఒక్క ముస్లిం ఎమ్మెల్యే కూడా లేకపోవడం గమనార్హం. ఎంఐఎం పార్టీ నేరుగా ప్రభుత్వంలో చేరిన సందర్భం ఇప్పటికీ లేదు. మరోవైపు ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బహిరంగంగా మద్దతు తెలిపిన ఆపార్టీని కాంగ్రెస్ అక్కున చేర్చుకునే పరిస్థితి లేదు. దీంతో మైనార్టీలకు ఈ సారి మంత్రివర్గంలో ఛాన్స్ ఎలా అనే చర్చ మొదలైంది. కాంగ్రెస్ ఎన్నికల్లో ఆరుస్థానాలను ముస్లింలకు కేటాయించింది. నిజామాబాద్ అర్బన్ నుంచి మహమ్మద్ షబ్బీర్ అలీ, జుబ్లీహిల్స్ నుంచి మహమ్మద్ అజారుద్దీన్, నాంపల్లి నుండి ఫిరోజ్ ఖాన్, మలక్‌పేట నుంచి షేక్ అక్బర్, చార్మినార్ నుంచి ముజీబ్ షరీఫ్, కార్వాన్ నుంచి ఉస్మాన్ అల్‌హాజ్రీ పోటీ చేశారు. అయితే కార్వాన్, చార్మినార్, మలక్‌పేట్‌లో ఎంఐఎం డామినేషన్ ఉన్నందున.. అక్కడ గెలుపుపై ఎవరికీ ఆశలు లేవు. వీరిని ప్రజలు డమ్మీ అభ్యర్థులుగానే భావించారు. అక్కడ ఎంఐఎం గెలిచింది. మరోవైపు జుబ్లీహిల్స్‌లో కూడా ఎంఐఎం తన అభ్యర్థిని నిలబెట్టడంతో అక్కడ అజారుద్దీన్ ఓడిపోయారు. అక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ విజయం సాధించారు. నాంపల్లి నుంచి ఫిరోజ్ ఖాన్ టఫ్‌ఫైట్ ఇచ్చినా ఎంఐఎం అభ్యర్థి మాజిద్ హుస్సేన్‌చేతిలో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమిని చవి చూశారు. మహమ్మద్ షబ్బీర్ అలీ నియోజకవర్గం చేంజ్ చేయడంతో ఆయన ఓడిపోయారనే చర్చ జరుగుతున్నది. ఆయన కామారెడ్డి నుంచి గతంలో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అయితే ఈసారి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పోటీ చేయడంతో టిపీసీసీ ఛీఫ్‌గా ఉన్న రేవంత్ రెడ్డి సైతం అక్కడి నుంచి బరిలోకి దిగారు. అక్కడ బీజేపీ విజయం సాధించింది. షబ్బీర్ అలీకి నిజామాబాద్ అర్బన్‌నుంచి పోటీ చేసే అవకాశం కల్పించగా, ఆయన ఓడిపోయారు. తెలంగాణలో సీఎంతో కలిపి మొత్తం 18 మంది మంత్రులుగా ఉండే అవకాశమున్నది. కేసీఆర్ కేబినెట్‌లో 17 మంది మంత్రులు ఉన్నారు. ఈటలను తొలగించిన తర్వాత మంత్రి పదవి ఖాళీగా ఉంచిన కేసీఆర్.. ఎన్నికలసమయంలో దాన్ని పట్నం మహేందర్‌తో భర్తీచేశారు. అయితే ప్రస్తుతం సీఎం రేవంత్‌తోపాటు 11మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. అంటే మరో ఆరుగురికి మంత్రి పదవి ఇచ్చేఅవకాశముంది. దీంతో రెండోదశ మంత్రి విస్తరణసమయంలో కనీసం ఒక ముస్లింకైనా మంత్రి పదవి కేటాయించాలనే డిమాండ్ వినిపిస్తున్నది. దీంట్లో ముఖ్యంగా కామారెడ్డి నుంచి రేవంత్ రెడ్డిపోటీ చేయడంతో నియోజకవర్గం మారి ఓడిపోయిన షబ్బీర్ అలీకి అవకాశం కల్పిస్తేబాగుంటుంది. మహ్మద్ అజారుద్దీన్, ఫిరోజ్ ఖాన్‌లలో ఒకరికి అవకాశం ఇచ్చినా సరిపోతుంది. సీఎం రేవంత్ చేసినట్వీట్ 'తెలంగాణలో ప్రజా ప్రభుత్వ కొలువు దీరింది. బానిస సంకెళ్ల బద్దలయ్యాయి. ఇక తెలంగాణస్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటుంది. సామాజికన్యాయం, సమాన అభివృద్ధి తో తెలంగాణ ఉజ్వలంగా వెలుగొందుతుంది' నిజమవుతుంది. కానీ మంత్రివర్గంలో మైనార్టీలు లేకపోవడమంటే తెలంగాణలో సామాజిక న్యాయం పూర్తి కానట్లే.

# గిరిజన యూనివర్సిటీ కోసం ఎదురు చూపులు!

రేలా

కారడవుల్లో కకావికలమైన బతుకులతో కాలం వెళ్లదీస్తున్న ఆదివాసుల్లో చదువుల వెలుగు నింపడానికి కేంద్ర ప్రభుత్వం వారి విద్య కోసం 889.07 కోట్ల రూపాయలతో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం నిర్మాణానికి పూనుకుంది. ఆదివాసీల ఆరాధ్య దైవాల పేరు మీదుగా ఆ విశ్వవిద్యాలయానికి సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంగా పేరు పెడుతూ పార్లమెంట్‌లో బిల్లు పెట్టడం హర్షణీయం. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ప్రకారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు అనేక సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక అంశాలను కేంద్రం పరిగణనలోకి తీసుకొని కొన్ని ప్రత్యేకమైన హామీలను కల్పించారు. అందులోభాగంగా రెండు రాష్ట్రాలకు సెక్షన్ 93 షెడ్యూల్ 13(3) ప్రకారం రెండు గిరిజన యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తామని కేంద్ర ప్రభుత్వం 2017లోనే ఆమోదం తెలిపింది. గిరిజనులు భాష, సంస్కృతి, ఆచా రాలు, కళలలో ప్రత్యేకశైలి కలవారు, అటవీ ఆధారిత ఉత్ప త్తులు, ఔషధాలను ఉపయోగించుకొనే ప్రావీణ్యం వారి సొంతం. కాబట్టి వారికి నాణ్యమైన విద్యను అందించి, వారి సేవలను సామాజిక పునర్నిర్మాణానికి అందించాలనే ఉద్దేశమంతో యూపిఏ ప్రభుత్వం 2008 మధ్యప్రదేశ్‌లోని అమర్ కంటక్ ప్రాంతంలో తొలి నేషనల్ ట్రైబల్ యూని వర్సిటీ నెలకొల్పింది. మన రాష్ట్రం అక్షరాస్యతలో దేశంలో చివరి నుంచి రెండోస్థానంలో ఉంది. కానీ గిరిజనుల అక్షరా స్యత రాష్ట్ర అక్షరాస్యతతో పోల్చితే సుమారు 17 శాతం తక్కువ. రాష్ట్రంలో వీరి జనాభా 10శాతంగా ఉంది. కళలు, సాహిత్యం, భాష ఆచార సంప్రదాయాలలో గిరిజనులది ప్రత్యేక శైలి. అలాగే నైపుణ్యాలు, సామర్థ్యాల విషయాల్లో అత్యంత ప్రతిభావంతులు. కానీ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా ఉన్నత విద్యను అభ్యసించే సగటు జనాభాతో పోల్చి చూసినప్పుడు గిరిజనుల ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉంది. రాష్ట్రం విడిపోయాక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చొరవతో అక్కడ గిరిజన యూనివర్సిటీని విజయనగరం జిల్లా కొత్తవలస మండలం రెల్లి ప్రాంతంలో 2019లో ఏర్పాటు చేశారు. అక్కడ తాత్కాలికంగా తరగ తులు ప్రారంభమైనవి. కానీ, తెలంగాణలో ఇంకా ప్రారం భానికి నోచుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం ములుగు ప్రాంతంలో యూనివర్సిటీ కోసం 335.04 ఎకరాల భూమి కేటాయించింది. దీనిని కేంద్ర ప్రభుత్వం నియమించిన ఐదుగురు సభ్యుల కమిటీ కూడా పరిశీలించింది. 2019లో తాత్కాలిక



తరగతులు ప్రారంభించడానికి హెచ్‌సియుకి బాధ్యత అప్పగించినప్పటికీ కొంత అలసత్వం ఏర్పడింది. అలాగే ఈ గిరిజన యూనివర్సిటీలో 30 శాతం సీట్లు రాష్ట్ర కోటాగా కేటాయించాలని గత ప్రభుత్వంలో రాష్ట్ర గిరిజన శాఖా మంత్రి కోరారు. కానీ తెలంగాణ గిరిజన అభ్యర్థులు ఉన్నత విద్యకు దూరం కాకుండా 50శాతం సీట్లు గిరిజనులకే కేటాయించాలి. అలాగే ఉద్యోగాలు 50శాతం వారికే కల్పించాలి. నేడు ఆదివాసీలు విద్య, ఉపాధి రంగాల్లో చాలా వెనుకబడిపోయారు. ఉన్నత చదువులు చదవలేక ఈ నాగరికత సమాజంలో ఇతరులతో పోటీపడలేకపోతున్నారు. పశుపోషణ, అటవీ ఉత్పత్తుల సేకరణ, వ్యవసాయం చేసుకుంటూ ఏజెన్సీకి పరిమితం అయ్యారు. ఐదవ షెడ్యూల్‌కు చెందిన ఆదివాసీ భూభాగంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఆదివాసీలకు సరైన ఉన్నత విద్యావకాశాలు అందక చాలా మంది నేడు నిరాశ్రయులుగా మిగులుతున్నారు. విద్య, ఉపాధి అవకాశాలు ఆదివాసీల దరికి చేరక పట్టణ ప్రాంతాల్లోకి వెళ్లే అవసరాలు సన్నగిల్లు తున్నాయి. ఆదివాసీలకు ప్రత్యేకంగా ఉన్నత విద్యను అందించే ఆదివాసీ యూనివర్సిటీ త్వరగా ఏర్పాటు చేస్తే ఆదివాసీ సమాజం విద్య, ఉపాధి రంగాల్లో ముందడుగు వేస్తుంది. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, అస్తిత్వం మనుగడ అంతమవుతున్న నేపథ్యంలో ఆదివాసీ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తేనే ఆదిమ జాతి సంరక్షణ సాధ్యం అవుతుందని రాజకీయ విశ్లేషకులు, మేధావులు సూచిస్తున్నారు. ఈ యూనివర్సిటీ ద్వారా ఆదివాసీ సమాజాన్ని మేల్కొల్పే అవకాశం ఉంది. కాబట్టినేడు ఆదివాసీల స్థితిగతులను సంపూర్ణంగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. ఆదివాసీ యూనివర్సిటీ వల్ల భవిష్యత్ తరాలను ఉన్నత విద్యావంతులుగా చూపించాలంటే యూనివర్సిటీ ఏర్పాటు అనివార్యం. ఇప్పటికే ఆదివాసీలది 75యేళ్ల వెనుకబాటు. ప్రతి రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఎన్నికల సమయంలో ఏజెన్సీలోని ఆదివాసీల హక్కుల గురించి మాట్లాడుతున్నారే గానీ చేసేదేమీ లేదు. నేడు ఆదివాసీలు విద్యారంగంలో పోస్టు గ్రాడుయేషన్, మెడిసిన్, ఇంజినీరింగ్, అగ్రికల్చర్, వంటి వృత్తి విద్య, ఉన్నత చదువులు పొందాలంటే వారికి ప్రైవేట్ కళాశాలలే దిక్కు. వేలు, లక్షలు పెట్టి చదవాలంటే ఆర్థిక స్తోమత ఆదివాసీలకు లేదు. మైదాన ప్రజలతో చాలా మంది ఆదివాసీలు పోటీ పడలేక చదువును మధ్యలోనే మానేస్తున్నారు. ఆదివాసీ గ్రామాల్లో సరైన పాఠశాలలు, కళాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. వీటన్నింటికి పరిష్కార మార్గంగా ఏజెన్సీలో విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలంటే ప్రత్యేక గిరిజన

# ప్రజావాక్కు



## నిరాటంకంగా కొనసాగించాలి

**విద్యావ్యవస్థలో** విప్లవాత్మక మార్పుకు నాంది పలికే దిశగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఉదయం అల్పాహారంఅందించే పథకాన్ని గత ప్రభుత్వం ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రంలో 28,807 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా ఇందులో22,05,081మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ పథకం వల్ల సర్కారు బడుల్లో చదువుతున్న వారందరికీ లబ్ధి చేకూరుతుంది. గ్రామాల్లో ఉంటున్న తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉదయాన్నే వంటచేసి పెట్టే తీరికఉండదు. కావున పాఠశాలల్లో పొద్దున్నే అల్పాహారం పెట్టడం వల్ల మధ్యాహ్నం భోజనం పెట్టడం వల్ల విద్యార్థులు ఆకలి బాధ లేకుండా ఉంటారు. కనుక ఈ పథకాన్ని ఇలాగే కొనసాగించాలి.

-సి.చంద్రశేఖర్‌రావు, నల్గొండజిల్లా

## అగ్నిమాపక కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**ఇప్పటివరకు** అగ్నిమాపక కేంద్రాల కొరత అధికంగా వేధిస్తున్నది. ప్రస్తుతం చాలా వరకు ఈ అగ్నిమాపక కేంద్రాలు రెవెన్యూ డివిజన్ కేంద్రాలకే పరిమితమైనవి. అవి పల్లెలకు చాలా దూరంలో ఉండటం వల్ల అగ్నిప్రమాదాలు సంభవిస్తే అగ్నిప్రమాదాలను అదుపు చేయలేకపోతున్నారు. ఈ అగ్నిమాపక కేంద్రాలను పాత మండల కేంద్రాలలో అయినా ఏర్పాటు చేస్తే కొంతవరకు అగ్ని ప్రమాదాలను నివారించవచ్చును. కావున ప్రభుత్వయంత్రాంగం ప్రజాసంక్షేమం కొరకు ఎన్నోనిధులు ఖర్చుచేస్తుంది. ఈఅగ్నిప్రమాదాల నివారణకు, అగ్నిమాపక కేంద్రాల ఏర్పాటుకు నిధులు విడుదల చేసి అవి నిర్మితం కావడానికి చర్యలు తీసుకోవాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## శబ్దకాలుష్యాన్ని నివారించాలి

**మనిషి** జీవన విధానానికి ఆటంకం, ప్రమాదం, ప్రాణాంతకం కలిగిస్తున్న వాటిలో శబ్దకాలుష్యం చాలా తీవ్రమైనది. తట్టుకోలేనంత శబ్దధ్వని మనిషికి, పక్షులకు, జంతువులకు ప్రాణాంతకమైంది. ఒకవైపు ప్రకృతి సృష్టించే ఉరుములు, పిడుగుల శబ్దాలతోపాటు అనేక దేశాలు ప్రయోగిస్తున్న అణుబాంబుల శబ్దాలు వాహనాల సైలెన్సర్లరోద, చాలా ప్రదేశాల్లో ఎయిర్ హారన్ కొట్టకూడదనే నిబంధన ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.

-జి. వేణుగోపాల్, హైదరాబాద్

## రిజర్వేషన్లు మారుతాయా?

**తెలంగాణ** రాష్ట్రంలోని 12,769గ్రామ పంచాయతీలకు 2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ప్రస్తుత కొనసాగుతున్న పాలకవర్గం పదవీ కాలం 2024 జనవరి 31న ముగియనున్నది. 2024 ఫిబ్రవరి నుండి నూతన గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నిక కావలసి ఉంది. 2018 పాలకవర్గం రిజర్వేషన్ ఐదు సంవత్సరాలకు ఒక కాల పరిమితి. మరొక ఐదుసంవత్సరాల కాలపరిమితికి రెండు పర్యాయాలు సర్పంచులు, వార్డు సభ్యులు 10 సంవత్సరాల కాలానికిఒకే రిజర్వేషన్ కొనసాగుతుందని చట్టం చేయడం జరిగింది. ఈ విధానం రూపొందించిన బిఆర్ఎస్ ప్రభుత్వం మారింది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగుతున్నా ప్రభుత్వం గత ప్రభుత్వం రూపొందించిన 10 సంవత్సరాల కాల పరిమితి, రెండు పర్యాయాల రిజర్వేషన్ మారుస్తుందా? లేదా అనేది రాజకీయ పార్టీల సమాలోచన.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

## ఎన్నికల గుర్తు మార్చడం మంచిది

**పంతొమ్మిది** వందలఎనభై, తొంభైల్లో హీరోహోండా, యమహా, సుజికీ వంటి మోటారు బైకులు ఉండేవి. జనాలు వాటి మీదే తిరుగుతుండేవారు. అయితే ఇప్పుడు మార్కెట్‌లోకి సరికొత్త మోడళ్లు ఎన్నో వచ్చాయి. పాతవన్నీ మూలన పడిపోయాయి. మోటారు బైకుల్లో కార్లలోను కొత్త రకాలు వచ్చాయి. ఈ కారణంతో పాత మోటారు సైకిళ్లలానే అంబాసిడర్ కార్లు కూడా మూలన పడ్డాయి. చుద్దామనుకున్నా ఇప్పుడు ఎక్కడా అంబాసిడర్ కారు కనిపించడం లేదు. పాతకాలం నాటి అంబాసిడర్ కారు ఎన్నికల గుర్తుగా ఉన్న బి.ఆర్.ఎస్ పార్టీ ఇటీవల జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికలలో ఓడిపోయింది.

-మిథునం, హైదరాబాద్

## ప్రాధాన్యత కల్పించాలి

గతదశాబ్ద కాలానికిపైగా భారతదేశంలో మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్‌లను కల్పించాలని ప్రయత్నాలు చేస్తూ చేసిన పోరాటానికి ఫలితం లభించింది. కానీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించినా దానిని అమలు చేయకపోవడం చాలా బాధాకరం. రిజర్వేషన్ అమలులో జాప్యం వహించడం మంచిది కాదు. ఈ బిల్లును వెంటనే అమలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం మరోసారి ఆలోచన చేయాలి.

-కె.నాగమణి, కొండాపూర్, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ముగ్గురు సిఎంల ఎంపికకు కేంద్ర పరిశీలకులు!



**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** బిజెపి గెలిచిన మూడు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి అభ్యర్థులను ఎంపికచేసేందుకు బిజెపి హైకమాండ్ తొమ్మిది మంది పరిశీలకులను నియమించింది. వారిలో ముగ్గురు కేంద్ర మంత్రులు కూడా ఉన్నారు. వీరంతా కలిసి మూడురాష్ట్రాల్లో పర్యటించి మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘర్ రాష్ట్రాల ముఖ్యమంత్రులుగా నియమించింది. శుక్రవారం ఇందుకు సంబంధించి పార్టీ ప్రకటన విడుదల చేసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, జాతీయ కార్యదర్శి వినోద్ తావ్‌డే, రాజ్యసభ ఎంపి సరోజ్ పాండేలు రాజస్థాన్‌కు నియమితులయ్యారు. హర్యానా ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, పార్టీ నాయకత్వంలోని ఇద్దరు సభ్యులు నియమితులయ్యారు. ఓబిసి అధ్యక్షుడు కె.లక్ష్మణ్, కార్యదర్శి ఆశా లక్రాలను మధ్యప్రదేశ్‌కు పంపించారు. ఇక వ్యవసాయ గిరిజన వ్యవహారాల మంత్రి అర్జున్ ముండా, షిప్పింగ్ మంత్రి శర్బానంద సోనోవాల్, జాతీయ ప్రధాన కార్యదర్శి దుష్యంత్‌కుమార్ గౌతమ్‌లు ఛత్తీస్‌ఘర్‌కు వెళతారు. పరిశీలకులు కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేలతో కలిసి చర్చలు జరుపుతారు. ముఖ్యమంత్రి అభ్యర్థిత్వంపై వారి అభిప్రాయాలను తీసుకుంటారు. ఆతర్వాత వాటన్నింటినీ పార్టీ జాతీయ నాయకులకు పంపిస్తారు. శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ నివాసంలో ప్రత్యేక సమావేశం జరిగిన తర్వాత పరిశీలకుల నియామకాలు జరిగాయి. కేంద్రహోంమంత్రి అమిత్‌షా, పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా. మొత్తం 12 మంది ఎమ్మెల్యేలుగా గెలిచిన ప్రస్తుత ఎంపిలు కూడా ఈ సందర్భంగా ప్రధాని నివాసంలో ఉన్నారు. ఎమ్మెల్యేలుగా గెలిచిన ఎంపీల్లో దియాకుమారి, బాబా బాలక్‌నాథ్ రాజస్థాన్‌నుంచి ఎన్నికయితే మధ్యప్రదేశ్‌లో ఇద్దరు మాజీ కేంద్ర మంత్రులు నరేంద్రసింగ్ తోమర్, ప్రహ్లాద్‌పటేల్‌లు కూడా ఉన్నారు. వారు కూడా వారి పార్లమెంటు కేబినెట్ బెర్తులను ఖాళీచేసారు. ఈరెండు రాష్ట్రాల్లో కూడా బిజెపికి సుదీర్ఘకాలంగా ముఖ్యమంత్రులుగా పనిచేస్తున్నవారే ఉన్నారు. ఒకరు శివరాజ్‌సింగ్ చౌహాన్ కాగా మరొకరు వసుంధరరాజే సింధియాలు ఇపుడు గట్టిపోటీ ఇస్తున్నారు. ఈమూడు రాష్ట్రాల్లోను యువనేతలను ఎంపికచేసే దిశగా బిజెపి హైకమాండ్ నడుస్తోంది. పరిశీలకుల పర్యటన అనంతరం ఆదివారం నాటికి ముఖ్యమంత్రి అభ్యర్థులపేర్లు కొలిక్కి వస్తాయని చెపుతున్నారు.

# విచారణకు ముందు ఎక్కువ రోజులు జైలులో ఉంచొద్దు

### మద్యం కేసులో సుప్రీం కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** విచారణకు ముందు నిందితులను ఎక్కువ రోజులు జైలులో ఉంచడం సరైన చర్య కాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో నిందితుడిగా ఉన్న పెర్నాడ్ రికార్డ్ ఇండియా ప్రతినిధి బినోయ్ బాబు బెయిల్ పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం, ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. ఈ సందర్భంగా దర్యాప్తు సంస్థల వ్యవహారశైలిపై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టి ధర్మాసనం పలు వ్యాఖ్యలు చేసింది. 'విచారణకు ముందు నిందితులుగా ఉన్న వ్యక్తులను ఎక్కువ కాలం జైలులో ఉంచడం సరైంది కాదు. నిందితులపై ఇడి, సిబిఐ చేసిన ఆరోపణల మధ్య వ్యత్యాసం ఉంది. ఈ విచారణ ఎలా సాగుతుందో తెలియడం లేదు' అని జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన బినోయ్ బాబు గత 13 నెలలుగా జైలులో ఉన్నారు. ఇదే విషయాన్ని బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఆయన తరపు న్యాయవాది హారీషన సాల్వే సుప్రీం ధర్మాసనానికి తెలియచేశారు. ఈ సందర్భంగా బినోయ్ బాబు బెయిల్ పిటిషన్‌లో లేవనెత్తిన అంశాల ఆధారంగా ఆయనకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది.

# దేశంలో 1.6 లక్షల ప్రాణాలు హరించిన రోడ్డుప్రమాదాలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** దేశవ్యాప్తంగా గత ఏడాది మొత్తం 1.6 లక్షల రోడ్డుప్రమాదాలమరణాలు సంభవించినట్లు కేంద్రం ప్రకటించింది. ఉత్తర ప్రదేశ్ లోనే ఎక్కువ మంది రోడ్డుప్రమాదాల్లో చనిపోయినట్లు స్పష్టంచేసింది. కేంద్ర రవాణా హైవే మంత్రి నితిన్‌గడ్కరీ మాట్లాడుతూ గత ఏడాది ప్రమాదాలకారణంగా 1,68,491 మంది చనిపోయినట్లు వెల్లడించింది. 2021లో 1,53,972 కాగా కొవిడ్ సమయంలో అంటే 2020లో 1,38,383 రోడ్డుప్రమాద మరణాలు జరిగినట్లు తేలింది. అలాగే 2022లో 4,61,312 రోడ్డుప్రమాదాలు జరిగాయి. అంతకుముందు ఏడాది 4,12,432 ప్రమాదాలు జరిగితే 2020లో 3,72,181 రోడ్డుప్రమాదాలు జరిగాయని కేంద్ర మంత్రి ప్రకటించారు.

ఉత్తరప్రదేశ్‌లో ఎక్కువ రోడుసడప్రమాదాల్లో మృతిచెందిన వారు ఎక్కువ ఉన్నాయి. 22,595 ప్రాణాలు హరించిన రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఆ తర్వాత తమిళనాడులో 17,884, మహారాష్ట్రలో 15,224, మధ్యప్రదేశ్‌లో 13,427, కర్ణాటకలో 11,7092 ప్రాణాలు హరించిన రోడ్డుప్రమాదాలుజరిగాయి. ఎక్కువశాతం ప్రయాణాల్లో మొబైల్ ఫోన్లు వాడటం, మద్యంసేవించి నడపడం, రాంగ్ రూట్‌లో నడపడం, లేన్లవారీగా నడపకపోవడం, రెడ్‌లైట్ జంపింగ్, భద్రతా సూచీలు వాడకపోవడం, హెల్మెట్లు, సీటబెల్టులు, వాహన కండిషన్, వాతావరణ పరిస్థితి, రోడ్డుపరిస్థితి వంటి వాటి వల్లనే జరుగుతున్నట్లు తేలింది. మోటారు వాహన చట్టం కింద అనేక భద్రతా ప్రమాణాలను విధించేచేసామని కేంద్ర మంత్రి ప్రకటించారు. జరిమానాలు పెంచామని, మితిమీరిన వేగంతో నడిపితే లైసెన్సును రద్దుచేయడం, ప్రమాదకర డ్రైవింగ్, తాగి నడపడం, భద్రతలేని వాహనాలు, హెల్మెట్లు వాడకపోవడం వంటివాటిని శిక్షార్హమైన వాటిగా అమలుచేయాల్సి ఉందన్నారు. లోపాలున్న వాహనాలను రీకాల్‌చేయడం, నాలుగేళ్లకు పైబడిన వారికి రక్షణకవచాలు విధిగా ధరించేట్లు చూసేవిధంగా ఎలక్ట్రానిక్ పర్యవేక్షణ వ్యవస్థను అమలుచేస్తున్నట్లు గడ్కరి తెలిపారు.


# ఆర్మీనియా, అజర్‌బైజాన్‌మధ్య శాంతి ఒప్పందం



**నాగార్నోకారబాక్(ఆర్మేనియా):డిసెంబరు 8:** ఐరోపా ఖండంలోని రెండు చిన్నదేశాలు, సుదీర్ఘ కాలంగా దాడులకు తెగబడుతున్న ఆర్మేనియా, అజర్‌బైజాన్ దేశాలు రెండూ కూడా పరస్పర శాంతి ఒప్పందానికి చొరవచూపిస్తున్నాయి. అంతేకాకుండా ఈరెండు దేశాలు ఖైదీలను మార్పిడిచేసుకునేందుకు కూడా అంగీకరించాయి. ఇందులోభాగంగా అజర్‌బైజాన్ 32 మంది యుద్ధఖైదీలను ఆర్మేనియాకు అందిస్తుంది. ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమత్వాలకు భంగం కలుగకుండా ఈ శాంతి ఒప్పందానికి ఈరెండుదేశాలు ముందుకు వస్తున్నాయని అజర్‌బైజాన్ అధ్యక్షుడు, ఆర్మేనియా ప్రధానమంత్రులు వెల్లడించారు. అమెరికా విదేశాంగ ప్రతినిధి మాథ్యూ మిల్లర్‌మాట్లాడుతూ ఖైదీల మార్పిడి అంశం రెండుదేశాల్లో పరస్పర ఖైదీల మార్పిడి అంశం మంచి పరిణామమని, శాంతి ఒప్పందం జరుగుతుందన్న విశ్వాసాన్ని మరింత పెంపొందిస్తుందని అన్నారు. అజ.ర్‌బైజాన్ అదనయక్షుడు అలియేవ్, ఆర్మేనియా ప్రధాని పాషిన్యాన్‌లు సంయుక్తంగా కృషిచేస్తే సత్వర శాంతి ఒప్పందం జరుగుతుందని రెండుదేశాల ప్రజలకు ఎంతో మేలు జరిగినట్లవుతుందని అమెరికా ప్రతినిధి మిల్లర్ అన్నారు. రెండుదేశాలమధ్య శాంతి ఒప్పందంలో జరిగే కృషికి అమెరికా మద్దతుగా నిలుస్తుందని మిల్లర్ అన్నారు. రెండుదేశాల మధ్య ద్వైపాక్షిక చర్చలు కొనసాగించడం మంచి అంశమని ఐరోపా ఖండంలోని బ్రస్సెల్స్‌లో చర్చలుజరగాలని ఈయూ అధ్యక్షుడు ఛార్లెస్ మిచేల్ అన్నారు. కాకసస్ పర్వతశ్రేణుల్లో ఉన్న నాగార్నో కారబాక్ పైనే సుదీర్ఘకాలంగా రెండుదేశాలమధ్య వివాదం నడుస్తోంది. గత సెప్టెంబరులో అజర్‌బైజాన్ ఈ ప్రాంతంపై పట్టుసాధించింది. 24 గంటల మెరుపుదాడులతో ఈ ప్రాంతం స్వాధీనంచేసుకుంది. నాగార్నో కారబాక్ అంతర్జాతీయంగా అజర్‌బైజాన్ ప్రాంతంగా గుర్తింపుపొందింది. అయితే కొన్ని దశాబ్దాలనుంచి ఆర్మేనియా వేర్పాటువాదుల అధీనంలో ఉంది. ఆర్మేనియా అజర్‌బైజాన్ ఇప్పటికే రెండుసార్లు యుద్ధాలుచేసాయి.

# మాజీ సీఎంపై పునర్విచారణకు సుప్రీం నో!

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** హైవేటెండర్ కుంభకోణంపై పునర్విచారణకు అనుమతించాలని కోరుతూ తమిళనాడు రాష్ట్ర విజిలెన్స్ శాఖ దాఖలుచేసిన అప్పీలును సుప్రీంకోర్టు కొట్టివేసింది.



తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిసామిపై హైవే టెండర్ కుంభకోణం జరిగిందని గతంలో విచారణ కొనసాగింది. తాజాగా పునర్విచారణ దర్యాప్తునకు అనుమతించాలని వేసిన అప్పీల్‌ను శుక్రవారం ఇద్దరుసభ్యుల సుప్రీం బెంచ్ కొట్టివేసింది. జస్టిస్ బేలా ఎం త్రివేది, సతీష్‌చంద్రశర్మలతోకూడిన బెంచ్ డివిఎసి దాఖలుచేసిన పిటిషన్‌ను విచారణచేసింది. మద్రాసు హైకోర్టు 2018లోదాఖలయిన ఈ పిటిషన్‌ను కొట్టివేసింది. డిఎంకెసభ్యుడు ఆర్ఎస్‌భారతి దాఖలుచేసిన ఈ పిటిషన్‌లో పళనిసామిపై దర్యాప్తులు జరిపించాలని కోరారు. మద్రాస్ హైకోర్టు ఉత్తర్వులను సమర్థించిన సర్వోన్నత న్యాయస్థానం ఈ ఉత్తర్వుల్లోజోక్యంచేసుకోలేమని, ఈ ఉత్తర్వులు ఖచ్చితత్వం, స్పష్టంగా ఉన్నాయని స్పష్టం చేసింది. రాష్ట్ర హైవే ప్రాజెక్టుల్లో అనేక అవకతవకలు అవినీతిజరిగిందని, ఈ టెండర్ల కేటాయింపులో లుకలుకలు బయటపడ్డాయని పిటిషనర్ ఆరోపించారు. దీనివల్ల ప్రభుత్వానికి నాలుగువేల కోట్ల భారం పడిందని అన్నారు. సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవే డివిఎసి తరపున వాదనలు వినిపించారు. ప్రభుత్వం మార్పువల్ల మరోసారి విచారణచేయాల్సి ఉందని, చట్టాలు మరోసారి దర్యాప్తునకు న్యాయసూత్రాలు అంగీకరించవా అని వాదించారు. తీవ్రస్థాయిలో కుంభకోణం జరిగిందనినాలుగువేల కోట్లు ప్రభుత్వానికి నష్టం వచ్చిందని అందువల్లనే విచారణ కోరుతున్నట్లు దవే వాదించారు. హైకోర్టు మరోసారి తాజా విచారణకు అంగీకరించడంలేదని, అందువల్లనే సుప్రీంను ఆశ్రయించామని స్పష్టం చేసారు. అయితే సుప్రీంకోర్టు బెంచ్‌మాత్రం దవే చేసిన వాదనలను పరిగణనలోనికి తీసుకోలేదు. ఈ తీర్పులో జోక్యం చేసుకోలేమని డివిఎసి అభ్యర్థనను తోసిపుచ్చింది.

# నేను రాజ్యాంగ సేవకుడిని :సిజెఐ జస్టిస్ చంద్రచూడ్



**న్యూఢిల్లీ, డిసెంబర్ 8:** ఓ న్యాయమూర్తిగా చట్టం, రాజ్యాంగానికి తానో సేవకుడినని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు. నిర్దేశించి స్థాయిని అనుసరించాల్సి ఉంటుందని చెప్పారు. కొలీజియం వ్యవస్థలో సంస్కరణలు అవసరమనే అంశాన్ని ధర్మాసనం దృష్టికి సంస్కరణలు అవసరమనే అంశాన్ని ధర్మాసనం ఓ న్యాయవాది తీసుకువచ్చిన నేపథ్యంలో సీజేఐ ఇలామాట్లాడారు. కోర్టులో రోజువారీ కార్యకలాపాలు ప్రారంభంకాగానే సీజేఐ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం సమావేశమైంది. ఇదే సమయంలో మాథ్యూస్ జే నెడుంపారా అనే న్యాయవాది కోర్టు ముందు ఓ అంశాన్ని ప్రస్తావించారు. కొలిజియం వ్యవస్థలో సంస్కరణల అవసరంతోపాటు సీనియర్ న్యాయవాది హోదా రద్దు వంటి అంశాలను ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. వీటిపైన ధర్మాసనం స్పందిస్తూ మీ మనసుకు నచ్చిన అంశాన్ని చెప్పే స్వేచ్ఛ మీకు ఉంది. భారత ప్రధాన న్యాయమూర్తిగా, ముఖ్యంగా ఓ న్యాయమూర్తిగా మొదట నేను చట్టం, రాజ్యాంగానికి సేవకుడిని నిర్దేశించిన స్థాయిని అనుసరించాల్సి ఉంటుంది. నాకు ఇది నచ్చింది. నేను ఇది చేస్తా అని చెప్పలేను అని జస్టిస్ డీవై చంద్రచూడ్ స్పష్టం చేశారు.

ఇదిలా ఉంటే, న్యాయవాదుల్లో కొందరికి సీనియర్ న్యాయవాది హోదా ఇవ్వడానికి సవాల్ చేస్తూ నెడుంపారా దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని గతేడాది అక్టోబర్‌లోనే సుప్రీం కోర్టు కొట్టివేసింది. అడ్వొకేట్స్ చట్టం-1961లోని నిబంధనల ప్రకారం సీనియర్ న్యాయవాది హోదాను ఇచ్చే యంత్రాంగం ఏకపక్షంగా కృత్రిమంగా లేదని, ప్రతిభ ఆధారిత ప్రక్రియ అని స్పష్టంచేసింది.

# విదేశాల్లో 403 మంది భారత్ విద్యార్థులు మృతి

### కెనడాలోనే అత్యధికం

**ఒట్టావో, డిసెంబర్ 8:** హత్యలు, ఆత్మహత్యలు, ప్రమాదాలు, అనారోగ్యం ఇలా పలు కారణాలతో గత కొన్నేళ్లుగా విదేశాల్లో చదువుకునేందుకు వెళ్లిన అనేక మంది భారతీయ విద్యార్థులు అక్కడే ప్రాణాలు కోల్పోయారు. 2018 నుంచి ఇప్పటి వరకు 400 మందికిపైనే విద్యార్థులు విదేశాల్లో మృతి చెందినట్లు కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. ఇందులో అత్యధిక మరణాలు కెనడాలోనే చోటు చేసుకున్నట్లు తెలిపింది. ఈ మేరకు కేంద్ర విదేశాంగ శాఖ సహాయమంత్రి వి.మురళీధరన్ రాజ్యసభకు సమర్పించిన లిఖిత పూర్వక సమాధానంలో వెల్లడించారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, గత ఐదేళ్లలో మొత్తంగా 34 దేశాల్లో 403 మంది భారతీయ విద్యార్థులు మరణించారు. అత్యధికంగా కెనడాలో 91 మంది మృతి చెందారు. ఆ తర్వాత యూకేలో 48, రష్యాలో 40, అమెరికాలో 36, ఆస్ట్రేలియాలో 35, ఉక్రెయిన్‌లో 21, జర్మనీలో 20, సైప్రస్‌లో 14, ఇటలీ, ఫిలిప్పీన్స్‌లో 10 మంది చొప్పున విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు.

అయితే అత్యధికంగా కెనడాలోనే భారతీయ విద్యార్థులు మరణించడంపై విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి అరీం దమ్ బాగ్చిని ప్రశ్నించగా, ఆ దేశానికి వెళ్లే విద్యార్థుల సంఖ్య కూడా పెరిగిందని చెప్పడం విశేషం. ఇది ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే సమస్య అవునో కాదో ఇప్పుడే చెప్పలేం. ఇందులో కొన్ని వ్యక్తిగత కారణాలతో చోటుచేసుకున్న మరణాలున్నాయి. కుట్రలు, ఇతర కారణాలతో చోటు చేసుకున్న మరణాలపై ఇప్పటికే మా కాన్సులేట్ అధికారులు ఆయా కుటుంబాలను సంప్రదించాయి. అలాంటి కేసులను మేం స్థానిక అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లాం'అని బాగ్చి వెల్లడించారు. ఇటీవల కెనడాలో కొందరు భారతీయ విద్యార్థులపై దాడులు జరిగిన విషయం విదితమే. మరోవైపు భారత్-కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు కూడా కొనసాగుతున్నాయి. కెనడాలో భారత వ్యతిరేక కార్యకలాపాలు, రాజకీయ అండతో జరుగుతున్న విద్వేషపూరిత నేరాలు పెరుగుతున్నాయని, అందువల్ల అక్కడి భారతీయులంతా అప్రమత్తంగా ఉండాలని ఆ మధ్య కేంద్రం అడ్వైజరీ కూడా జారీచేసింది.

# అమెరికాలోనూ పిల్లలకు అంతుచిక్కని న్యూమోనియా, చైనా వైరస్సేనా?

**వాషింగ్టన్, డిసెంబరు 8:** చైనాలో సరిగ్గా నాలుగేళ్ల క్రితం వెలుగుచూసిన కోవిడ్-19 యావత్ ప్రపంచాన్ని అతలాకుతలం చేసింది. ఆర్థిక వ్యవస్థతోపాటు ప్రజల ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేసింది. మహమ్మారితో మిలియన్ల మంది ప్రాణాలు కోల్పోగాకోట్లాది మంది బాధితుల య్యారు. ఈ నష్టం నుంచి ప్రపంచం ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. చైనా ఉత్తర ప్రాంతంలోని చిన్నారులు పెద్ద సంఖ్యలో అంతుచిక్కని న్యూమోనియాతో ఆస్పత్రుల్లో చేరుతున్నారనే వార్త యావత్ ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసింది. అక్టోబరు మధ్య నుంచి పెద్ద సంఖ్యలో ఈ రకం కేసులు నమోదవుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. తాజాగా, అమెరికాలో కొత్తరకం న్యూమోనియా కేసులు నమోదు కావడం ఆందోళనకు గురిచేస్తోంది. ఒహియో రాష్ట్రంలోని పెద్దసంఖ్యలో పిల్లలు మిస్టీరియస్ న్యూమోనియాతో బాధపడుతున్నారు. అధిక సంఖ్యలో బాధితులు ఆస్పత్రుల్లో చేరుతున్నారు. దీంతో ఒహియోలో చైనా న్యూమోనియా వ్యాప్తి చెందినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. వారెన్ కౌంటీ ఆరోగ్య అధికారుల ప్రకారం ఆగస్టు నుంచి వైట్ లంగ్ సిండ్రోమ్‌గా పిలిచే ఈ వింత వ్యాధికి సంబంధించి 3 నుంచి 14 యేళ్లలోపు పిల్లల్లో 142కేసులు నమోదయ్యాయి. ఓహియోలో ఈ సంఖ్యసగటు కంటే ఎక్కువగా ఉందని అధికారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ వైరస్ సోకిన పిల్లల సగటు వయస్సు ఎనిమిదేళ్లు ఉన్నట్లు ఆరోగ్యశాఖ నివేదిక పేర్కొంది.

# ప్రజాస్వామ్యాన్ని చంపేసిన బిజెపి: మహువా గెలిచి వస్తుంది: సిఎం మమతా బెనర్జీ ఆగ్రహం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 8:** పార్లమెంట్‌లో డబ్బుకు ప్రశ్నల వ్యవహారంలో టిఎంసి ఎంపి మహువా మొయిత్రాపై వేటు పడిన విషయం తెలిసిందే. ఆమెను లోక్‌సభ నుంచి బహిష్కరిస్తున్నట్లు పార్లమెంట్‌లో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. ఈ క్రమంలో సభలో ఉన్న ప్రతిపక్ష ఎంపిలందరు ఆమెకు మద్దతుగా సభ నుంచి వాకౌట్ చేశారు. ఇక ఈ వ్యవహారంపై టిఎంసి అధినేత్రి, బెంగాల్ సిఎం మమతా బెనర్జీ స్పందించారు. బిజెపివి ప్రతీకార రాజకీయాలని మండిపడ్డారు. బిజెపి దేశంలో ప్రజాస్వామ్యాన్ని చంపేసిందని దుయ్యబట్టారు. బిజెపి తమ పార్టీ ఎంపిపై వ్యవహరించిన తీరు చాలా అన్యాయమని అన్నారు. మహువా మొయిత్రా మళ్లీ గెలిచి వస్తుందని తెలిపారు. ఎన్నికల్లో తనకు ప్రజలు న్యాయం చేస్తారని చెప్పారు. బిజెపి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి చవి చూస్తుందని మండిపడ్డారు.


# కెనడా కీలక నిర్ణయం.. స్టూడెంట్ వీసా డిపాజిట్ రెట్టింపు




**ఒట్టావా,డిసెంబర్ 8:** కెనడా స్టూడెంట్ పర్మిట్ డిపాజిట్‌ను ప్రస్తుతమున్న 10వేల డాలర్లకు పెంచుతున్నట్లు అక్కడి ప్రభుత్వం వెల్లడించింది. ఉన్నత విద్యకోసం కెనడా వెళ్లే అంతర్జాతీయ విద్యార్థులపై అక్కడి ప్రభుత్వం నిబంధనలను కఠినతరం చేస్తోంది. స్టడీ పర్మిట్ కోసం దరఖాస్తు చేసుకొనే విద్యార్థుల ఆర్థిక సంసిద్ధతను పెంచేందుకు మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈక్రమంలో స్టూడెంట్ డిపాజిట్‌ను భారీగా పెంచింది. దీనిని ప్రస్తుతం ఉన్న10,000 డాలర్లనుంచి 20,635 డాలర్లకు పెంచుతున్నట్లు ప్రకటించింది. జనవరి1 2024 నుంచి అమల్లోకి వస్తుందని తెలిపింది. కెనడాలో జీవన వ్యయం విషయంలో అంతర్జాతీయ విద్యార్థులు పలు సవాళ్లను ఎదుర్కొంటున్నారు. అందుకే జీవన వ్యయ పరిమితిని సవరిస్తున్నాం. తద్వారా ఇక్కడి పరిస్థితులను వారు అర్థం చేసుకోగలరు. విద్యార్థుల అవసరాలకు తగిన వసతి కల్పనకు ఉన్న మార్గాలను అన్వేషిస్తున్నాం. ఆర్థిక బలహీనత దోపిడీ నుంచి అంతర్జాతీయ విద్యార్థులను తాజా నిర్ణయాలు రక్షిస్తాయి అని కెనడా ఇమ్మిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్ పేర్కొన్నారు. తాజా నిర్ణయం కేవలం పెరుగుతోన్న జీవన వ్యయానికి సంబంధించే కాకుండా తగిన వసతిని పొందడంలోనూ అంతర్జాతీయ విద్యార్థులకు దోహదపడుతుందన్నారు. వీటితోపాటు అంతర్జాతీయ విద్యార్థులు క్యాంపస్ బయట పని పరిమితిపై ఇచ్చిన మినహాయింపును వచ్చే ఏడాది ఏప్రిల్ 30 వరకు పొడిగిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే కెనడాలో ఉన్న వారితోపాటు డిసెంబర్ 7 నాటికి దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే ఇది వర్తిస్తుందన్నారు. కెనడాలో ఉన్నత చదువుల కోసం దరఖాస్తు చేసుకునే వారికి అవసరమైన జీవన వ్యయం డిపాజిట్‌ను అక్కడి ప్రభుత్వం కొన్నేళ్లుగా మార్చలేదు. స్టూడెంట్ క్యాడ్ కింద నివాస, వసతి కోసం ఒక్కో దరఖాస్తు దారుడు 10వేల డాలర్లు డిపాజిట్ చేయాలి. కాలక్రమేణా జీవన వ్యయం పెరగడంతో విద్యార్థులు ఇక్కడకు చేరుకున్న తర్వాత అవి సరిపోవడం లేదని కెనడా ప్రభుత్వం భావిస్తోంది. ఈనేపథ్యంలో వీటి కోసం 20,635 డాలర్లు ఉన్నట్లు దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు ఈ మార్పు వర్తిస్తుందని కెనడా ఇమ్మిగ్రేషన్ విభాగం ఓ ప్రకటనలో తెలిపింది. ఇంటర్నేషనల్ స్టూడెంట్ ప్రోగ్రాంలో సంస్కరణలు చేపట్టనున్నట్లు ఈ ఏడాది అక్టోబర్ 27న వెల్లడించిన కెనడా ప్రభుత్వం.పలు నిర్ణయాలను వెల్లడిస్తోంది.

# కన్నడ సీనియర్ నటి లీలావతి ఇకలేరు

**బెంగళూరు,వార్తప్రతినిధి, డిసెంబరు 9:** కన్నడ సీనియర్ నటి అలనాటి అందాల నటి లీలావతి ఇకలేరు. బెంగళూరు శివారులోని సోలదేవనహళ్లి ప్రైవేట్ ఆసుపత్రిలో శుక్రవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు.



వయోసహజ రుగ్మతలకు గురైన ఆమె తన తనయుడు వినోద్‌రాజ్‌తో కలసి సోలదేవనహళ్లి సమీపంలోని మైలనహళ్లి ఫారం హౌస్‌లో నివసిస్తున్నారు. ఆమెకు 87 సంవత్సరాలు. కన్నడ సూపర్ స్టార్ రాజ్‌కుమార్‌తో కలసి 39 సిన్మాల్లో హీరోయిన్‌గా నటించారు. కన్నడ, తమిళం, మళయాళం భాషల్లో 600 సిన్మాల్లో నటించారు. 1960,70 దశకాల్లో కన్నడ భాషలో తీసిన అలనాటి హిట్ సిన్మాల్లో కథానాయికగా నటించారు. దక్షిణకన్నడ జిల్ల బెళ్తంగడి తాలూకాలో 1938లో జన్మించిన లీలావతి చిన్నతనంలోనే తల్లి తండ్రులను కోల్పోయి బంధువుల చెంతలో పెరిగారు. కన్నడ జానపద సిన్మాలు వీరకేసరి, రత్న మంజరి, భక్తకుంబార మొదలైన హిట్ సిన్మాల్లో నటించి కన్నడిగుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు. కన్నడ రాజ్యోత్సవ అవార్డుతో పాటు పలు అవార్డులను ఈమెకు లభించాయి. లీలావతి మృతిపట్ల మాజీ సిఎం బియస్ యడియూరప్ప, ముఖ్యమంత్రి సిద్దరామయ్య పలువురు చిత్రరంగ నిర్మాతలు దర్శకులు సంతాపం వెలిబుచ్చారు. లీలావతి అంత్యక్రియను ప్రభుత్వ లాంఛనాలతో జరపాలని సిఎం సిద్దరామయ్య ఆదేశించారు.

# మరో రెండుసార్లు అధ్యక్షపదవిలో పుతిన్

### రాజ్యాంగ సవరణలతో మరింత పట్టుసాధించిన క్రెమ్లిన్‌నేత

**మాస్కో,డిసెంబరు 8:** రాజ్యాంగ సవరణలు తీసుకురావడంద్వారా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ తనకు 80ఏళ్లు దాటేంతవరకూ అధ్యక్షపదవిలో కొనసాగే వెసులుబాటు దక్కించుకున్నారు. రెండుపర్యాయాలు రష్యా రాజ్యాంగానికి సవరణలు తెచ్చి ఆరేళ్లు చెప్పున రెండుసార్లు పోటీచేసిన తర్వాత కూడా మరో రెండుపర్యాయాలు తగ్గకుండా అధ్యక్షపదవిలో కొనసాగవచ్చన్న సవరణలకు రష్యా సభలు ఆమోదం తెలిపాయి. బలవంతంగాను, అణిచివేత ధోరణిలోనో మొత్తం విపక్ష వాణి లేకుండా చేసుకున్న పుతిన్ వచ్చే మార్చి 17నజరిగే ఎన్నికల్లో తనకు ప్రతిపక్షం నామమాత్రమేనన్న ధీమాతో ఉన్నారు. నిన్నమొన్నటివరకూ ఉక్రెయిన్ యుద్ధంలో పోరాడిన కిరాయి సైన్యం వాగ్నార్ అధిపతి, పుతిన్ విదేయుడు యెవగిని ప్రిగోజిన్ తిరుగుబాటుచేసిన సంగతి తెలిసిందే. ఈ తర్వాత ప్రిగోజిన్ ప్రయాణిస్తున్న విమానం కుప్పకూలడంతో చనిపోయిన సంగతి కూడా తెలిసిందే. ఇదికూడా పుతిన్ యుద్ధకుట్రలో భాగమేనని అప్పట్లో అమెరికా తీవ్రస్థాయి ఆరోపణలుచేసింది. ఇక ప్రిగోజిన్ మరణంతో పుతిన్‌కు ఎదురులేకుండాపోయింది. సుమారు 25ఏళ్లపాటు తనపదవిలో ఎలాంటి ఢోకాలేకుండా కొనసాగుతాడని అంచనా. ఉక్రెయిన్‌పై యుద్ధం, రష్యాలో నిరసనలు అన్నింటినీ కూడా ఉక్కుపాదంతో అణిచివేసారు. ప్రతిపక్ష వాణిని వినిపించిన అలెక్సి నవాల్నీని కూడా జైలుకు పంపించారు. తద్వారా ఎలాంటి విపక్షం తనకు ఎదురుకాకుండా తీసుకోగలిగిన పుతిన్ వచ్చే ఎన్నికల్లో కూడా తానే గెలుస్తానన్న ధీమాతో ఉన్నారు. 80శాతం రష్యా జనాభా పుతిన్ పనితీరుపట్ల సంతృప్తిగా ఉన్నారు. లెవాడా సెంటర్ నిర్వహించిన సర్వేలో ఇదే స్పష్టం అయింది. వచ్చే ఎన్నికల్లోకూడా పుతిన్‌కు నామమాత్రపు విపక్షమే ఉంటుందన్నది నేటి సర్వేలను బట్టి తెలుస్తోంది. ప్రస్తుతం 71 ఏళ్ల పుతిన్ ఈ ఎన్నికల్లో గెలిస్తే తనకు 80వ సంవత్సరం దాటేంతవరకూ కూడా పదవిలో కొనసాగే వీలుంటుందని అంచనా. రష్యాలో జోసెఫ్ స్టాలిన్ తర్వాత సుదీర్ఘకాలం అధ్యక్షుడుగా పనిచేసిన వారిలో రెండో అధ్యక్షుడుగా పుతిన్ నిలిచారు.

# 24 గంటల్లో తొమ్మిది మంది శిశువులు మృతి

### దర్యాప్తునకు ఆదేశించిన బెంగాల్ ప్రభుత్వం

**కోల్‌కత్తా, డిసెంబరు 8:** బెంగాల్‌లోని ముర్షిదాబాద్‌వైద్య కళాశాలలో గడచిన 24 గంటల్లోనే తొమ్మిది మంది శిశువులు మృతిచెందడం కలకలం సృష్టించింది. వారితోపాటు మరో రెండేళ్ల చిన్నారి కూడా ప్రాణాలు విడిచింది. ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి దర్యాప్తు కమిటీని ఏర్పాటుచేసింది. ప్రాథమిక నివేదిక ప్రకారం ఈచిన్నారులంతా పోషకాహారలోపం, అతి తక్కువ బరువుతో ఉన్నారని, ఒకరు తీవ్రమైన హృద్రోగ సమస్యను ఎదుర్కొంటున్నారని తెలిసింది. మృతిచెందిన శిశువుల్లో ముగ్గురు ముర్షిదాబాద్ వైద్యకళాశాలలో జన్మించారని, మిగిలిన శిశువుల్ని చుట్టుపక్కలప్రాంతాలనుంచి ఇక్కడకు తీసుకువచ్చారని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. అప్పుడు వారికి ఆరోగ్యం క్షీణించిందని, మెరుగైన చికిత్సనిమితం ఇక్కడకు తరలించారని పేర్కొన్నాయి. అలాంటి కేసుల్లో చికిత్సకోసం కొంచెం సమయం కావాలని కానీ అప్పటికే సమయం మించిపోయిందని చెప్పారు. జాంగిపుర్ సబ్‌డివిజనల్ ఆసుపత్రిలో కొద్దిరోజులుగా పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని దాంతో చిన్నారులను ముర్షిదాబాద్‌కు రిఫర్‌చేసారని అధికారులు తెలిపారు.

# అసోం నిజానికి మయన్మార్‌లో భాగం: సుప్రీంకోర్టుకు కపిల్ సిబల్

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** అసోం నిజానికి మయన్మార్‌లో భాగమని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సుప్రీంకోర్టుకు తెలిపారు. 1955 పౌరసత్వ చట్టంలోని సెక్షన్ 6 ఎ చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఈ నెల 5 నుంచి విచారణ ప్రారంభించింది. ప్రతివాదుల తరఫున కపిల్ సిబల్ వాదించారు. అసోంలో సహా ఈశాన్య రాష్ట్రా ల్లో అక్రమ వలసలను గుర్తించడం చాలా కష్టమని తెలిపారు. అసోం వాస్తవానికి మయన్మార్‌లో ఒక భాగమని ఆయన అన్నారు.1824లో ఈ భూభాగాన్ని బ్రిటిష్ స్వాధీనం చేసుకుందని, ఒక ఒప్పందం ద్వారా అసోంను బ్రిటిష్ వారికి అప్పగించారని చెప్పారు. ఆ తర్వాత జరిగిన బెంగాల్ విభజనకు ముందు ఈస్ట్‌బెంగాల్ (బంగ్లాదేశ్) ప్రాంతంతో ఈ భూభాగానికి సంబంధం ఉండేదని చారిత్రక ఆధారాలతో వెల్లడించారు. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ నుంచి అక్రమ వలసదారుల ప్రవేశాన్ని పౌరసత్వ చట్టంలోని సెక్షన్ 6ఎ ద్వారా చట్టబద్ధం చేసినట్లు వివరించారు. కాగా, అసోం ఒప్పందం అమలులో భాగంగా 1966 జనవరి 1 నుంచి 1971 మార్చి 25 మధ్య అసోంలోకి ప్రవేశించిన నిర్దిష్ట విదేశీ వలసదారులు భారతీయ పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవడానికి సెక్షన్ 6ఎ ద్వారా అనుమతించారని కపిల్ సిబల్ తెలిపారు.దీంతో అసోం రాష్ట్ర జనాభా, సంస్కృతిని ఇది బాగా ప్రభావితం చేసిందన్నారు. 'ప్రజలు, జనాభా వలసల గురించి చరిత్రలో ఉంది. అయితే ఎక్కడి నుంచి వలస వచ్చారో అన్నది మ్యాప్ చేయలేదు. అసోం చరిత్రను పరిశీలిస్తే, ఎవరు ఎప్పుడు ఎక్కడి నుంచి వచ్చారో అన్నది గుర్తించడం అసాధ్యమన్నది మీరు (ధర్మాసనం) గ్రహించవచ్చు' అని సుప్రీంకోర్టుకు వివరించారు. మరోవైపు సిజెఐ చంద్రచూడ్,న్యాయమూర్తులు ఎఎస్ బోపన్న, ఎంఎం సుందరేష్, ఎబి పార్దీవాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం, ఇరువర్గాల వాదనలు విన్నది. దీంతో 1971 మార్చి 25 తర్వాత అసోం, ఈశాన్య రాష్ట్రాల్లోకి అక్రమ వలసదారుల ప్రవేశంపై వివరణాత్మక డేటా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని గురువారం ఆదేశించింది. తాము భారత పౌరులమేనని నిరూపించుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు.

# అర్ధగిరిలో అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ



అర్ధగిరి ఆలయం నుండి అయోధ్య రాముని అక్షింతలను మంగళ వాయిద్యాల నడుమ తీసుకెళుతున్న భక్తులు

**తవణంపల్లె, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** అయోధ్య ఆలయ కుంభాభిషేకం సందర్భాన్ని పురస్కరించుకుని మండలానికి చేరుకున్న శ్రీరామచంద్రుడు ఆశీర్వదించిన అక్షింతలను శుక్రవారం మండలంలోని గ్రామ పంచాయతీలకు పంపిణీ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. గత పది రోజుల క్రితం అయోధ్య రాముని అక్షింతలు మండలాలనికి చేరుకోగా వీటిని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అర్థగిరి శ్రీవీరాంజనేయస్వామి దేవస్థానంలో వుంచి పూజలు నిర్వహిస్తున్నారు. ఈఅక్షింతలను అయోధ్య ఆలయ కమిటీ ఆదేశాల మేరకు ప్రతి పంచాయతీకి పంపిణీ చేసే కార్యక్రమంను శుక్రవారం చేపట్టారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మండలంలోని 24 గ్రామాల నుండి వచ్చిన ప్రతినిధులకు ఒక్కో పంచాయతీకి ఐదు కిలోల వంతున అక్షింతలను పంపిణీ చేశారు. వీటిని మంగళవాయిద్యాల నడుమ తీసుకువెళ్లారు. వీటిని ఆయా గ్రామాలలోని ఆలయాలలో వుంచి ప్రతి ఇంటికి పంపిణీ చేయనున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ సురేంద్రారెడ్డి, ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, పాలకమండలి సభ్యులు సందీప్‌రెడ్డి, పార్థసారధిరెడ్డి, బిజెపీ జిల్లా ఉపాధ్యక్షుడు కెవి. చంద్రమోహన్, అయోధ్య అక్షింతల కమిటీ కన్వీనర్ చంద్రబాబులతో పాటు ఆలయ అధికారులు, పలు గ్రామాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# తుఫాను బాధితులను ఆదుకోండి

## కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్




వరద బాధితులను ఆదుకోవాలని నిరసన తెలుపుతున్న మాజీ ఎంపి చింతామోహన్

**గూడూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త :** వర్షాలు తగ్గి మూడు రోజులు అవుతున్న గూడూరు శ్రామిక్ నగర్‌లో సమస్యల పరిష్కారానికి అధికారులు కాని నాయకులుగాని ఎవరు స్పందించకపోవడం శోచనియమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాల అవలంభిస్తున్నాయని మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ వెల్లడించారు. భారీ వర్షాలతో గూడూరు పట్టణంలో దెబ్బతిన్న శ్రామిక్ నగర్‌లో మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్ పర్యటించారు. నివాసాల వద్దకు వెళ్లి స్థానికుల నుండి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్ మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తాయని దీంతో శ్రామిక్ నగర్‌లో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. వర్షాలు తగ్గి మూడు రోజులు కావస్తున్న ఇంత వరకు అధికారులు కాని మంత్రులు గాని ఎందుకు పర్యటించలేదని ప్రశ్నించారు. ధరలు విపరీతంగా పెరిగిపోతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని రాబోయే ఎన్నికల్లో సరైన తీర్పు ఇస్తారని పేర్కొన్నారు. ఈ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు పంటా శ్రీనివాసులు రెడ్డి, నాయకులు పూల చంద్రశేఖర్, నాగభూషణం, తాబద్దీన్, పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# దేశంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

## - బిఆర్ఎస్ ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**తిరుమల, డిసెంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని కుటుంబంతో వచ్చి దర్శించుకున్నామని, అంతా మంచిగా జరిగిందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ ప్రజలు కుటుంబసభ్యుల్లానే మెలగు తున్నారన్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలకు అంతా మంచిజరగాలని ఆకాంక్షించారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కుటుంబంతో కలిసి స్వామివారిని దర్శించు కున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికారు.

# రాష్ట్రంలో పలువురు సిఐలకు డిస్పీలుగా పదోన్నతులు

**విజయవాడ.డిసెంబరు8,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ పోలీసు వ్యవస్థలను హోంశాఖ చేపడుతుంది. అందులో భాగంగా భారీ బదిలీలు. పదోన్నతులను రాష్ట్ర డీజీపీ కె. రాజేంద్రనాద్‌రెడ్డి కల్పిస్తున్నారు. దీర్ఘకాలం నుంచి పోస్టింగులు లేని పలువురు డీఎస్పీలకు పోస్టింగ్‌లు కల్పించారు. పలువురిని ఎఎస్పీలు, ఎసీపీలు నియమించారు. ఈ క్రమంలో భారీ స్థాయిలో ఏపీ సీనియర్ సర్కిల్ ఇన్‌స్పెక్టరులు పదోన్నతి కల్పించే దిశలో తీసు కుంటున్నారు. సర్వీసు అనుభవం ఉన్న సిఐలను డీఎస్పీలుగా నియమిస్తున్నారు. పదోన్నతులు వచ్చిన సీఐల స్థానే సీనియర్ ఎస్ఐలు నియమిస్తూన్నారు. సీనియర్ సిఐలను డీఎస్పీలుగా నియమిస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీ చేసారు. ఏ సీఐ పదోన్నతి పొందారు. డిఎస్పీలుగా నియ మిస్తున్నారనే అంశంపై సమగ్ర సమాచారం వెలువడవలసి ఉంది.

# జ్యుడీషియల్ ప్రివ్యూకు స్విమ్స్ఆస్పత్రి భవనాల పునరుద్ధరణ పనుల టెండర్



**తిరుమల, డిసెంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో తిరుపతిలో నడుపబడుతున్న శ్రీవేంకటేశ్వర వైద్యవిజ్ఞానసంస్థ(స్విమ్స్) ఆస్పత్రి భవనాల పునరుద్దరణ పనులు చేపట్టేందుకు టెండరు డాక్యుమెంట్లను జ్యుడీషియల్ ప్రివ్యూకు సమర్పించారు. 197కోట్ల రూపాయలు అంచనాతో తిరుపతి స్విమ్స్ ఆస్పత్రి ఆధునీకరణ, అభివృద్ధిపనులు చేపట్టే ప్రాజెక్టుకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలుంటూ ఈనెల 18వతేదీ సాయంత్రం 5గంటలలోపు తెలియజేయాలని కోరారు. తిరుమలకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం, తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, కర్నూలు జిల్లాల పరిసర ప్రాంతాల రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలను అందించడానికి స్విమ్స్ ఆస్పత్రి పునరుద్దరణ పనులు చేపట్టేందుకు గతనెలలో టిటిడి పాలకమండలి ఆమోదించిన విషయం విదితమే. ఈ ప్రాజెక్టుపనులకు సంబంధించి ఏవైనా సలహాలు, అభ్యంతరాలు ఉంటే "ఎపిజ్యుడీషియల్‌ప్రివ్యూఅట్‌దిరేట్ఆఫ్ జిమెయిల్. కామ్, సిఇటిటిడిటిపిటిఅట్‌దిరేట్ఆఫ్ జిమెయిల్. కామ్ మెయిల్‌ద్వారా తెలియజేయాలి. ఇతర వివరాలకు జ్యుడీషియల్‌ప్రివ్యూ. ఎపి. జిఒవి. ఇన్. డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తిరుమల. ఓఆర్‌జి"వెబ్‌సైట్లు సంప్రదించాల్సి ఉంటుందని టిటిడి వెల్లడించింది.

# జగనన్న పాలనలో వైద్యరంగంలో పెనుమార్పులు

## ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



వాగ్దేవి కళాశాలలో నర్సింగ్ కళాశాలను ప్రారంభించి సమాచార దీపికలను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను.

**జగ్గయ్యపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పరిపాలనలో వైద్యరంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ పెను విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నట్లు ప్రభుత్వవిప్, టిటిడి పాలకమండలి సభ్యులు, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను వెల్లడించారు.. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో వాగ్దేవి మహిళా కళాశాల ప్రిన్సిపాల్, డైరెక్టర్-కరస్పాండెంట్ బుస్సా సురేష్-సరిత దంపతుల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన నర్సింగ్ కళాశాలను ప్రభుత్వవిప్ ఉదయభాను, ఆయన తనయుడు యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ సిఎం జగన్మోహనరెడ్డి పరిపాలనలో గతంలో ఎన్నడూ లేనివిధంగా 17 మెడికల్ కాలేజీలను ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు. పారిశ్రామిక వాడగా దినదినాభివృద్ధి చెందుతున్న జగ్గయ్యపేట ప్రాంతంలో వైద్య సేవలను మరింత అభివృద్ధి పర్చేందుకు మొట్టమొదటి నర్సింగ్ కళాశాలను స్థానికంగా ఏర్పాటుచేయటం అభినందనీయమన్నారు. గతంలో బిఎస్‌సి నర్సింగ్ చదవాలంటే సుదూర ప్రాంతాలకు వెళ్ళి కోర్సు పూర్తిచేసేందుకు విద్యార్థులు అవస్థలు పడ్డారన్నారు. నేడు అలాంటి సమస్యలు లేకుండా నియోజకవర్గ కేంద్రమైన జగ్గయ్యపేటలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మహిళా నర్సింగ్ కళాశాలను ఏర్పాటుచేయటం హర్షనీయమని నిర్వాహకులను అభినందించారు. బిఎస్‌సి నర్సింగ్ కోర్సు చదవాలనే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు.

**మినీ వాటర్ ఫౌంటేన్ నిర్మాణానికి శంకుస్థాపన**

పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధాన ద్వార వద్ద రూ.12 లక్షల నిధులతో ఏర్పాటుచేయనున్న వాటర్ ఫౌంటేన్ నిర్మాణానికి నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శుక్రవారం శంకుస్థాపనచేశారు. విప్ ఉదయభాను కృషితో ఆసుపత్రి అభివృద్ధితోపాటు సుందరీకరణ పనులు, అంతర్గత సిమెంట్ రోడ్డు, క్యాంటీన్ ఏర్పాట్లు జరుగటంతోపాటు పూర్తిస్థాయిలో వైద్యాధికారుల పోస్టులను కూడా భర్తీచేయటం అభినందనీయమన్నారు.

**129వ రోజు 1,700ల మందికి ఉచిత భోజనం**

జగ్గయ్యపేట పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ కార్యాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వవిప్ ఉదయభాను ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాజన్న ఉచిత భోజన శిబిరం శుక్రవారానికి 129వ రోజుకు చేరుకోగా 1,700ల మంది భోజనంచేసి తమ క్షుద్బాధ తీర్చుకున్నారు.

**మహిళా శక్తితో అభ్యున్నతి**

డ్వాక్రా సంఘాల్లోని ఎస్‌సి, ఎస్‌టి మహిళల అభ్యున్నతికి సిఎం జగన్మోహనరెడ్డి కొత్తగా ప్రవేశపెట్టిన మహిళా ఆటో శక్తి పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రభుత్వవిప్ ఉదయభాను అన్నారు. శుక్రవారం స్థానిక ఏపిఎస్ ఆర్టీసి బస్టాండ్ కూడలిలో జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు మండలాలకు చెందిన ఉన్నతి మహిళా శక్తి పథకం కింద అర్హులైన నలుగురు డ్వాక్రా మహిళలకు ఉదయభాను ఆటోలను పంపిణీచేసి ప్రారంభించారు. కాగా కార్యక్రమాల్లో పలువురు వైఎస్ఆర్‌సిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల సమైక్య అధ్యక్షులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# టి.నాబ్‌కు చిక్కిన రసాయన డ్రగ్స్ తయారీ ముఠా

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణలో రసాయన డ్రగ్స్ తయారీ ఆగడం లేదు. నగర శివార్లతో పాటు మరికొన్ని పారిశ్రామిక వాడల్లో మూతపడ్డ ఫ్యా క్టరీలలో వీటిని తయారు చేస్తున్న స్మగ్లర్లు దండిగా సంపాదించసాగారు. వారం రోజుల క్రితం శివార్లలోని గాజులరామారంలో ఇటువంటి డ్రగ్స్‌ను తయారు చేస్తున్న ఓ ముఠాను తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) పట్టుకోగా తాజాగా సంగారెడ్డి జిల్లా జిన్నారం పారిశ్రామికవాడలో ఇటువంటిదే మరో ముఠాను అరెస్టు చే సింది. ఈ సందర్భంగా మూడు కోట్ల రూపాయల విలువ చేసే "ఎనోర్డాజెపయి అనే రసాయన డ్రగ్‌ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సంగారెడ్డి జిల్లా ఎ స్పి చెన్నూరి రూపేష్‌తో పాటు టి.నాబ్ అధికారులు శుక్రవారం నాడు జిన్నారంలో మీడియాకు వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరుకు చెందిన మహమ్మద్ యూనుస్ (40) మూడేళ్లుగా జిన్నారం పరిధిలో గల కొడకంచి గ్రామంలో మూతపడ్డ ఫ్యాక్టరీని స్థావరంగా చేసుకుని డ్రగ్‌ను తయారు చేయసాగాడు. ద్రవరూపం తో పాటు ఘన రూపంలోనూ దీనిని తయారు చేయడంలో యూనుస్ దిట్ట. 2017లో ఇతను ఇదే జిన్నారంలో గల ఓ మూతపడ్డ ఫ్యాక్టరీలో అల్ప్రాజోలం అనే రసాయన డ్రగ్‌ను తయారుచేస్తూ డిఆర్ఐ అధికారులకు దొరికిపోగా ఈ కేసులో అతను అరెస్టయి చాలాకాలం పాటు జైల్లో వు ండి మూడేళ్ల క్రితం బెయిలుపై విడుదలయ్యాడు. అనంతరం కూడా ఇతను తనతీరు మార్చుకోకుండా పటాన్‌చెరుకు చెందిన గౌండ్ల శ్రీనివాస్ గౌడ్ (36), కృష్ణంగారి నిర్మల్ గౌడ్ (30), పసుపులేటి మాణిక్యాల రావు (39)లతో కలిసి కొత్త తరహా రసాయన డ్రగ్స్ తయారు చేయసాగాడు. దీనిపేరు "ఎనోర్డాజెపయి. కల్తీ కల్లు తయారీలో వాడే అల్ప్రాజోలం తరహాలో ఇది పనిచేస్తుంది. దీనిని ద్రవరూపంగానూ, ఘనరూపంలోనూ వుంటుంది. దీనిని దేశ వ్యాప్తంగా యూనుస్ ముఠా అమ్ముతూ రెండు చేతులా సంపాదిస్తోంది. కాగా ఈ ముఠా గురించి సమాచారం అందుకున్న టి.నాబ్ అధికారులు జిన్నారం పోలీసుల సహకారంతో శుక్రవారం ఉదయం "ఎనోర్డాజెపయి డ్రగ్ తయారు చేస్తున్న మూతపడ్డ ఫ్యాక్టరీపై దాడిచేశారు. రసాయన డ్రగ్ తయారుచేసే స్థావరంలో మెథనాల్, కాస్టిక్ సోడా నురగ, బెంజిల్ సైనేడ్, ఆర సింథటిక్స్ ప్రేవేట్ లిమిటెడ్ పేరిట వున్న డ్రమ్ము, ఆసో ప్రొఫైల్ ఆల్కాహాల్, ఇథిల్ అసెనెట్, హెక్సామెథలిన్ టెట్రామిట్, సోడియం కార్బొనేట్, ఐరన్ పౌడర్, అమ్మోనియం కార్బొనేట్, సోడియం హైడ్రాక్సైడ్, ఒక్సిలిన్, క్లోరో, నైట్రో బెంజెన్ పాస్పరస్ పెంటా సల్ఫైడ్, పార్నిట్రో క్లోరో బెంజెన్ రసాయనాలు పెద్ద మొత్తంలో పట్టుబడ్డాయి.

# నష్టపోయిన రైతులందరిని ప్రభుత్వం ఆదుకుంటుంది

## - కలెక్టర్ దినేష్‌కుమార్, మాజీమంత్రి బాలినేని



**ఒంగోలు, ప్రభాతవార్త** మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులందరిని ప్రభుత్వం ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ చెప్పారు. శుక్రవారం ఒంగోలు మండల పరిధిలోని వెంగముక్కలపాలెం గ్రామంలో దెబ్బతిన్న పొగాకు, మిరప పంటలను స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు నగర పాలక సంస్థ మేయర్ గంగాడ సుజాతలతో కలిసి ఆయన పరిశీలించారు. పంట నష్టం వివరాలను రైతులతో మాట్లాడి వారు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తుఫాన్ ప్రభావంతో ఈనెల 5,6వ తేదీల్లో విస్తారంగా వర్షాలు కురిశాయని, దీని వలన పొలాల్లో నీరు నిలిచి పంటలు దెబ్బతిన్నాయన్నారు. అలాగే తీవ్రమైన గాలుల వలన కూడా పంటలకు నష్టం వాటిల్లిందని ఆయన చెప్పారు. ప్రధానంగా వరి, మిరప, శనగ, పొగాకు, మినుము వంటి పంటలతో పాటు అరటి వంటి ఉద్యాన పంటలకు కూడా నష్టం వాటిల్లిందన్నారు. వరి ధాన్యం 4000 హెక్టార్లు, మిరప పంట దాదాపు 2300 హెక్టార్లు, అరటి తోటలకు సుమారు 200 హెక్టార్ల వరకు నష్టం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మొక్క దశలోనే నీరు నిలవడం వల్ల 4500 ఎకరాల్లో శనగ పంట కుళ్లి పాడైపోయిందని చెప్పారు. ప్రాధమిక దశలోనే పాడైపోయిన పంటకు 80 శాతం సబ్సిడీతో విత్తనాలను పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చినట్లు కలెక్టర్ చెప్పారు. పొగాకు పంటకు పది వేల హెక్టార్లలో నష్టం జరిగిందన్నారు. నష్టపోయిన రైతులందరికి ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు భీమా పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తడిచిన ధాన్యాన్ని పౌర సరఫరాల సంస్థ ద్వారా కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జరిగిన నష్టాన్ని సంబంధించిన ప్రాథమిక అంచనాలను ప్రభుత్వానికి పంపించినట్లు తెలిపారు. నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకు న్యాయం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ జిల్లాలో పంట నష్టంపై వివరాలు సేకరిస్తున్నామన్నారు. నష్టపోయిన రైతులందరికి ఇన్‌ఫుట్ సబ్సిడీ, భీమా పరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఒంగోలు నగరంలో ఈ వర్షాలు వల్ల ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా మున్సిపల్ కమీషనర్, మేయర్ పటిష్టమైన చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఎప్పుడూ లేని విధంగా ఏ సీజన్‌లో జరిగిన నష్టానికి ఆ సీజన్‌లోనే నష్ట పరిహారాన్ని ప్రభుత్వం అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. నష్టపోయిన రైతులెవరూ అధైర్యపడవద్దని అన్ని రకాలుగా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని బాలినేని శ్రీనివాసరెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, జిల్లా ఉద్యానశాఖాధికారి గోపిచంద్, ఒంగోలు ఆర్డీఓ విశ్వేశ్వరరావు, ఒంగోలు తహశీల్దార్ మురళి, వ్యవసాయ, ఉద్యాన శాఖ మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వారణాసిలో ఆత్మహత్యకు పాల్పడ్డవారి బంధువుల ఆచూకీ కోసం గాలింపు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 8, ప్రభాతవార్త :** ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ఆత్మహత్యకు పాల్పడిన కుటుంబ నేపథ్యం గుండె తరుక్కుపోతుంది. వీరి జీవన విధానం తెలిసిన వారి మనసు కలిచి వేసు ్తంది. కుటుంబ యజమాని గుండవరపు కొండ అడ్డతీగలకు చెందిన వారు. వీరి కుటుంబం విశాఖపట్నంకు వలస వెళ్ళింది. సుమారు 26 ఏళ్ళ క్రితం కొండ వివాహం చేసుకుని మండపేట వచ్చాడు. ఇక్కడే మెకానిక్‌గా జీవితం ఆరంభించారు. పల్సర్ బైక్ మరమ్మతులు చేపట్టడంలో దిట్ట. వీరికి ఇద్దరు కుమారులు వారు మండపేటలోనే జన్మించారు. ఇక్కడే చదువుకున్నారు. వీరు తొలుత ధర్మ గుండం చెర్వు, తర్వాత విజయలక్ష్మినగర్, పెద్ద కాల్వ వద్ద, గాంధీనగర్ ఇలా పలుచోట్ల అద్దె ఇళ్ళల్లో నివసించేవారు. ఇటీవల సప్తగిరి ఏరియాలో ఇల్లు అద్దెకు తీసుకుని సామాన్లు అందులో ఉంచారు. ఈ ఏడాది వినాయక చవితికి తీర్థ యాత్రలకు బయలుదేరి వెళ్లారు.

పెద్ద కుమారుడు రాజేష్ విజయ మహల్ సమీపంలో ఉన్న ద్విచక్ర వాహనాల ఫైనాన్స్ సంస్థ వెహికల్ కన్సల్టెంట్స్‌లో గుమస్తాగా పనిచేసేవాడని స్థానికులు తెలిపారు. ఈ సంస్థలో రూ.6.50 లక్షలు రాజేష్ వాడుకున్నారని చెబుతున్నారు. పెద్దల సెటిల్‌మెంట్ ప్రకారం నెలకు రూ.50వేలు చెల్లి ంచాలని నిర్ణయించారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అప్పు తీర్చే దారి లేక మానసికంగా కృంగిపోయి ఉంటారని పోలీసులు భావిసు ్తన్నారు. మండపేట మోటార్ సైకిల్ మెకానిక్స్ యూనియన్ అధ్యక్షుడు అవంతి శ్రీను మాట్లాడుతూ తమ యూనియన్‌లో కొండ 20 ఏళ్ళుగా సభ్యులుగా ఉన్నారని చెప్పారు. ఎంతో సౌమ్యంగా ఉండేవారని చెప్పారు. ఇద్దరు కుమారులు చాలా మంచి వారని, సున్నితమైన మనస్తత్వం ఉన్న వారని పేర్కొన్నారు. ఎక్కువగా ఆధ్యాత్మికంగా గడిపే వారన్నారు. తరచూ పుణ్యక్షేత్రాల దర్శనంకు వెళ్ళేవారని తెలిపారు. ఈ నేపథ్యంలో వినాయక చవితికి ఇక్కడ నుండి వెళ్లిన వారు ఇక తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా మండపేటలో వీరి బంధువులు, స్నేహితులు లేకపోవడంతో వీరి కుటుంబ వివరాలు తెలియడం లేదు. పోలీసులు బంధువులు ఆచూకీ కోసం విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. ఏజన్సీలోని అడ్డతీగలలో కొండ అమ్మమ్మ ఉందన్న సమాచారంతో ఆమెను పోలీసులు విచారించారు. 95 ఏళ్ళ వృద్ధురాలు కావడంతో కొండ ఇక్కడికి రాలేదని చెబుతోందని పోలీసులు తెలిపారు. విశాఖపట్నం, ఉత్తరాంధ్ర జిల్లాలలో వీరి బంధువులు కోసం పోలీసులు వెదుకుతున్నారు.



# అన్నదాతలు అధైర్యపడొద్దు 3నెలలు ఓపిక పట్టండి:నారా లోకేష్

**అమరావతి, డిసెంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయం పట్ల వైకాపా సర్కారు నిర్లక్ష్యధోరణితో అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని టిడిపి జాతీయఅధ్యక్షుడు నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాలలో వరి పంట వేసిన తులిమెల్లి బవవ పున్నయ్య పంట నష్టపోయి తీవ్రమనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడం తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని లోకేష్ శుక్రవారం రాత్రి ప్రకటన విడుదల చేశారు. బసవపున్నయ్య కుటుంబానికి టిడిపి అండాగ ఉంటుందన్నారు. మొన్నటివరకూ కరవుతో ఎండిన పంటలు అప్పులు చేసి కాపాడితే , తుఫాన్ వచ్చి మొత్తం ఊడ్చే సిందన్నారు. ఆదుకోవాల్సిన సర్కారు చోద్యం చూస్తోందని దుయ్యబట్టారు. అన్నదాతలు అధైర్య పడొద్దని, 3 నెలలు ఓపిక పట్టండని అన్నారు.

# టిడిపి నిధుల మళ్లింపుపై హైకోర్టులో పిల్

**విజయవాడ, డిసెంబరు8, ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం నిధులను మళ్ళించడాన్ని సవాల్ చేస్తూ భారతీయ జనతాపార్టీ అధికార ప్రతినిధి భానుప్రకాశ్‌రెడ్డి హైకోర్టులో పిల్ దాఖలు చేసారు. టీటీడీ నిధులను తిరుపతి నగరంలో రోడ్లు, పారిశుద్ధ్యానికి కేటాయించడం చట్టవిరుద్ధమని పిటిషన్‌లోపేర్కొన్నారు. ఎండోమెంట్ చట్టం 111 ప్రకారం నిధులు మళ్ళింపు చట్ట విరుద్ధమని పిటిషనర్ తరపు న్యాయవాది యలమంజుల బాలాజీ పిటిషన్‌ను దాఖలు చేసారు. టీటీడీ నిధులను తిరుమల తిరుపతి దేవస్థానం అభివృద్ధికి మాత్రమే వినియోగించాలని పిటిషన్‌లో న్యాయవాది బాలాజీ కోరారు. తిరుమల శ్రీవారి నిధులను హారతి కర్పూరంలా కరిగించేందుకు వైకాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతొందని పిటిషన్ భాను ప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. ధార్మిక చట్టానికి విరుద్ధంగా ధర్మకర్తల మండలి నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. భక్తుల ప్రయోజనాలు కల్పించే అంశాలకు భిన్నంగా నిధులను నగరపాలక సంస్థ పరిధిలో రోడ్ల నిర్వాహణ, పారిశుద్దానికి వినియోగించాలనే ఆలోచన సరికాదన్నారు.



# తప్పుడు డిక్లరేషన్‌తో ఓటు నమోదుచేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసిన ఎన్నికల కమీషనర్ ముఖేష్‌కుమార్ మీనా

**విజయవాడ, డిసెంబరు8, ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల సంఘానికి వైకాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఫిర్యాదుపై ఈసీ ముఖేష్‌కుమార్ మీనా స్పందించారు. పక్క రాష్ట్రాల ఓటర్లు ఏపీలో ఓటు వేస అ ంశంపై చర్యలకు ఉపక్రమించింది. డూప్లికేట్, డబుల్ ఓట్లపై ఈసీ కీలకాదేశాలు జారీ చేసింది. వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదుపై ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. అన్ని జిల్లాల కలెక్టరుకు ఈసీ ముఖేష్‌కుమార్ మీనా ఆదేశాలు జారీ చేసారు. పొరుగు రాష్ట్రాల్లో ఓటు ఉన్న వారికి ఏపీలో ఓట్లు ఉన్నాయని ఫిర్యాదులు రావడంతో ఈసీ చర్యలకు ఉపక్రమించింది. ఒక వ్యక్తికి ఒకే నియోజకవర్గం, ఒకే రాష్ట్రంలో ఓట్లు ఉండాలి.

# దీవిపాలెం చల్ల కాలువ వద్ద యువకుడు మృతి

**గూడూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త :** గూడూరు రూరల్ పరిధిలోని దివిపాలెం సమీపంలో చల్ల కాలువ వద్ద విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. మృతుడు బేల్దారు కాలనీకి చెందిన శివకుమార్ (17)గా గుర్తించారు. మృతుడు శివకుమార్ మరో నలుగురు స్నేహితులు కలిసి కట్టెలు కొట్టేందుకు అడవిలోకి వెళ్లారు. ఆ ప్రాంతంలో 11 కేవీ విద్యుత్ వైరు తెగి నీటిలో పడి ఉండడంతో ఆ నలుగురు స్నేహితులు దాటుకుని వెళ్లిపోయారు. కాసేపటి తర్వాత ఒక పెద్ద శబ్ధం వచ్చింది. వెనక్కి వచ్చి తిరిగి చూడగా విద్యుత్ షాక్‌కు శివకుమార్ కింద పడిపోయి ఉన్నాడు. అది చూసిన తన స్నేహితులు హుటాహుటిన ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే యువకుడు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ కేసు నమోదు చేసి సంఘటనా స్థలం చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు.

# చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరిన ముస్లిం నేతలు



**అమరావతి, డిసెంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన పలువురు ముస్లీం మైనార్టీ వర్గ నేతలు శుక్రవారం టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరారు. ఈసందర్భంగా చంద్రబాబు తెదేపా కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.
ఉండవల్లిలోని చంద్రబాబు నివాసం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ జలీల్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా ప్రారంభమైన ఇంటర్ కళాశాల క్రీడాపోటీలు స్పోర్టెక్-2కె23

**అనంతపురం, డిసెంబర్ 8 ప్రభాతవార్త బ్యూరో** స్థానిక రుద్రంపేట అనంతపురంలోని పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో నేటి నుంచి మొదలు మూడు రోజులపాటు, శ్రీ బాలాజీ విద్యా సంస్థల జూనియర్ కళాశాల మధ్య క్రీడా పోటీలు స్పోర్టెక్-2కె23 పేరిట ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా క్రీడా అభివృద్ధి శాఖ అధికారి పి. నరసింహారెడ్డి, విశ్రాంత క్రీడా అధికారి (సాప్)జి. వెంకటరమణ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శ్రీ బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ కిషోర్ పల్లె మాట్లాడుతూ.. కళాశాలలో విద్యతో పాటు క్రీడలు కూడా అంతర్భాగమని, అందుకుగాను అంతర్జాతీయ స్థాయిలో కళాశాలల క్రీడా ప్రాంగణాలు అభివృద్ధి పరచామని, కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు ఎందరో జెఎన్‌టియు యూనివర్సిటీ బృందాలలో ప్రాతినిధ్యం వహించడం ఎంతో గర్వకారణమనానరు. ప్రతి సంవత్సరం విధిగా శ్రీ బాలాజీ విద్యా సంస్థల ఇంటర్ కళాశాలల మధ్య క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, బాస్కెట్ బాల్, హైజంప్, లాంగ్ జంప్ లాంటి ఎన్నో క్రీడలతో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని నిరంత సాధనతో క్రీడలలో విజయం సాధిస్తారన్నారు. పి నరసింహారెడ్డి మాట్లాడుతూ.. పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో ఇంత ఘనంగా జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు క్రీడలు నిర్వహించడం ఎంతో సంతోషించ దగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో కళాశాల కోశాధికారి పల్లె సింధూర, రిటైర్డ్ కేరళ డీజీపీ శంకర్‌రెడ్డి, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డా. బండి రమేష్, బాబు, డీన్ డా. సంతోష్‌కుమార్‌రెడ్డి, బాలాజీ ఎంబిఏ కళాశాల ప్రిన్సిపాల్ డా. సుబ్బారావు, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డా. వైభవ్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు రూ.25 వేల ఆర్థిక సాయం అందజేత

- ఎంపీ, తూర్పునియోజకవర్గ సమన్వయకర్త ఎంవివి దాతృత్వం



11లో

## ముంపు ప్రాంతాల్లో ఆడారి పర్యటన

- శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆదేశం



11లో

## అభివృద్ధి పనులకు ఆడారి శంకుస్థాపన

- 58వ వార్డు కార్పొరేటర్ లావణ్య, వార్డు అధ్యక్షుడు కృష్ణ



11లో

# తప్పు ఎవరిదీ ...?

- కేంద్ర ప్రభుత్వానిదా ? రాష్ట్రానిదా ?
- అసలు ఎందుకు రైల్వేజోన్ పనులు ప్రారంభం కాలేదు?
- రాజకీయం చేస్తున్న పార్టీలు - అనుమానంలో ప్రజలు





విశాఖపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి

విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వేజోన్ నిర్మాణ పనులు ఎందుకు ముందుకు కదలడం లేదని సందేహం, లేనిపోని అనుమానాలు ప్రజానీకాన్ని వెంటాడుతున్నాయి. 2019 ఫిబ్రవరి 27న కేంద్రం దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను ప్రకటించింది. ఇప్పటికీ ఈ రైల్వేజోన్ పనులు ప్రారంభం కాకపోవడంపై అనేక సందేహాలు కలుగుతున్నాయి. దక్షిణకోస్తా రైల్వేజోన్ ప్రధాన కార్యాలయం నిర్మాణానికి ఇప్పటి వరకు అవసరమైన భూమిని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఇవ్వలేదు. ఈ విషయాన్ని ఈనెల 6న లోక్‌సభలో కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఏపీ విభజన హామీల్లో విశాఖ రైల్వేజోన్ అంశం ఒకటి. ఈ అంశంపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రకటనలు అందరినీ ఆశ్చర్యం పరుస్తున్నాయి. విశాఖ కేంద్రంగా రైల్వేజోన్‌ను ప్రకటించినా ఎటువంటి పనులు ప్రారంభం కాకపోవడంతో ఇంకా తూర్పుకోస్తా రైల్వేగానే ఈ జోన్ కొనసాగుతోంది. రైల్వేజోన్ సమగ్రమైన ప్రాజెక్టు నివేదికను కేంద్ర రైల్వే బోర్డుకు అందించి నాలుగు సంవత్సరాలు దాటింది. 2019 సెప్టెంబర్ మొదటివారంలోనే దక్షిణ కోస్తా రైల్వేజోన్‌కు సంబంధించిన డిపీఆర్‌ను రైల్వేబోర్డుకు అందజేశారు. డీపీఆర్ అందజేసిన 60 రోజుల్లో పనులు - మిగతా 11లో

## నేడు విశాఖకు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్



జగదాంబ, డిసెంబర్ 8, ప్రభాతవార్త

రైల్వేలు, కమ్యూనికేషన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ మంత్రి అశ్విని వైష్ణవ్ విశాఖ నగరానికి 9వ తేదీ ఉదయం ఢిల్లీలో 5.45కు బయల్దేరి 8.05 గంటలకు విశాఖపట్నం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. 8.15కు విశాఖపట్నం చేరుకుని సింహాచలం దేవస్థానానికి చేరుకుని దైవదర్శనం చేసుకుంటారు. అక్కడ నుంచి 9.20కి బయల్దేరి 10.20కి రైల్వే స్టేషన్ చేరుకుని రైల్వే డిఆర్ఎం, ఇతర అధికారులతో అమ్రిత్ స్టేషన్ డిజైన్‌ను పరిశీలిస్తారు. 11 గంటలకు సింహాచలం రైల్వే స్టేషన్ నుంచి వీలుపర్తి గ్రామం, వేపాడ మండలంకు వెళ్తారు. 15.30 గంటలకు విశాఖ విలుపర్తి గ్రామం చేరుకుని అక్కడ నుండి 16.45కు అర్బన్ వీక్షిత్ వాన్ కార్యక్రమంలో పాల్గొంటారు. 16.45కు విశాఖపట్నం ఎయిర్‌పోర్టు నుంచిబయల్దేరి 20.10కి ఢిల్లీ చేరుకుంటారు. ఈ పర్యటనలో మంత్రి అశ్విని వైష్ణవ్‌తోపాటు ఒఎస్‌డి (ఎంఆర్) వేద్‌ప్రకాష్, కమ్యూనికేషన్స్ ఆఫీస్ అభిషేక్ కుమార్ సింగ్ ,డిడిజి కూడా పాల్గొంటారు.

## ఏపీలో 8 కోట్ల మొబైల్ వినియోగదారులు

-ఎంపీ విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



విశాఖపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

రాష్ట్రంలో మొబైల్ ఫోన్ వినియోగదారుల సంఖ్యం 8.20 కోట్లకు చేరింది. 17328 గ్రామాలకు గాను 15322 గ్రామాల్లో నెట్‌వర్క్ సదుపాయం కల్పించినట్లు కేంద్ర కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి దేవ్‌సిన్హ్ చౌహాన్ వెల్లడించారు. రాజ్యసభలో శుక్రవారం వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ... గడిచిన పదేళ్లలో ఏపి టెలికాం కనెక్టివిటీ లైసెన్స్ సర్వీస్ ఏరియా గణనీయంగా పెరిగిందన్నారు. రాష్ట్రంలోని మొత్తం బేస్ ట్రాన్సీవర్ స్టేషన్ల సంఖ్య 53,858 నుంచి 2,07,330 కు పెరిగిందని తెలిపారు. అలాగే మొత్తం మొబైల్ సబ్ స్క్రైబర్స్ సంఖ్య 6.71 కోట్లకు పెరిగిందని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 16,714 బీటీఎస్ 5జీ నెట్‌వర్క్ కనెక్టివిటీని అందిస్తున్నాయి. దేశంలో నెట్‌వర్క్ కనెక్టివిటీలేని గ్రామాల్లో మొబైల్ నెట్‌వర్క్ కనెక్టివిటీ సదుపాయం కల్పించేదుకు ప్రభుత్వం అనేక పథకాలు చేపడుతోందన్నారు. నెట్‌వర్క్ కనెక్టివిటీలేని ప్రాంతాలు 41,331 కోట్ల వ్యయంతో 41,160మొబైల్ టవర్స్ ఏర్పాటు చేయడం ద్వారా ఏపి సహా దేశంలోని 54,000 గ్రామాలకు నెట్‌వర్క్ సదుపాయం కల్పించవచ్చని ప్రభుత్వం భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. - మిగతా 11లో

## నేటి నుంచి వికసిత్ భారత్ సంకల్పయాత్ర

- జీవీఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ



విశాఖపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

జివిఎంసీ పరిధిలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రచార కార్యక్రమాన్ని ఐ.ఇ.సి ప్రచార రథం ద్వారా 40 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని అందులో మొదటి విడతగా డిసెంబర్ 9 నుంచి 15 వరకు 14రోజుల పాటు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రచారం జరుగునని జివిఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. యాత్ర అనేది అన్ని గ్రామ పంచాయితీలు నగర పంచాయతీలు పట్టణ స్థానిక సంస్థల లక్ష్యాలతో దేశ వ్యాప్తంగా భారత ప్రభుత్వ పథకాలు సంతృప్తత సాధించడానికి అవుట్ రీచ్ కార్యకలాపాల ద్వారా అవగాహన పెంచడానికి దేశ వ్యాప్త ప్రచారం కార్యక్రమాలు జరగనున్నాయి. అందుబాటులో లేని వారికి చేరుకోవడం వివిధ పథకాల కింద అర్హులైనప్పటికి ఇప్పటి వరకు ప్రయోజనాలు పొందని సహాయం చేరుకోవడం పథకాలపై అవగాహన కల్పించడం సమాచార వ్యాప్తి పౌరుల నుంచి నేర్చుకోవడం ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో వారి వ్యక్తిగత కథలు, అనుభవాలను పంచుకోవడం ద్వారా సంభాషించిడం యాత్ర సందర్భంగా నిర్ధారించిన వివరాల ద్వారా సంభావ్య లబ్ధిదారుల నమోదు లాంటిపై అవగాహన ఉంటుందని తెలిపారు.



## నేవీ రిహార్సల్స్ అదుర్స్

- నేవీ డేకు సర్వం సిద్ధం - 10 న నిర్వహణ



విశాఖసిటీ , డిసెంబర్ 8, ప్రభాతవార్త

తూర్పు నావికాదలం ఆధ్వర్యంలో నేవీ డేను ఆదివారం ఆర్‌కె బీచ్ రోడ్డులో నిర్వహించనున్నారు. డిసెంబరు 4న నిర్వహించవలసి ఉండగా మిచౌంగ్ తుఫాన్ హెచ్చరికల కారణంగా వాయిదా వేశారు. ఈ నెల 10 ఆదివారం తిరిగి నిర్వహించాలని నేవీ అధికారులు ఏర్పాట్లు చేశారు. గత నెల 28 నుంచి రెండుమార్లు రిహార్సల్స్ నిర్వహించిన అనంతరం తుఫాన్ హెచ్చరికలు రావటం వలన నేవీ డే వాయిదా పడింది. ప్రత్యేక విన్యాసాలపై కసరత్తు చేశారు. సాగరతీరం నుంచి తీరానికి వచ్చే శత్రువులను ఒక్కసారిగా దాడిచేసి వారిని అదుపులోకి తీసుకోవడం , నీటిలో బాంబులతో దాడి చేసే క్రమంలో ప్రమాదానికి గురైన జవాన్లను రక్షించే విధానంతో పాటు పలు నమూనా విన్యాసాలు కూడా ప్రదర్శించారు. నేవీ శక్తి సామర్థ్యాలను చాటిచెప్పే విధంగా ప్రదర్శించిన పలు విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. వీటిని వీక్షించేందుకు నగర ప్రజలతో పాటు నేవీ అధికారులు కుటుంబ సమేతంగా కూడా పాల్గొన్నారు. పూర్తిస్థాయిలో రిహార్సల్స్ చేపట్టడంతో నగరంలో గల ప్రముఖ పాఠశాలల విద్యార్థులను కూడా ఆయా పాఠశాల ఉపాధ్యాయులు తీసుకొచ్చారు.





## రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ రేపు రాక

విశాఖసిటీ డిసెంబర్ 8, ప్రభాతవార్త

గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ఈ నెల 10 వ తేదీన నగరానికి రానున్నారు. ఆదివారం జరగనున్నా నేవీడే కార్యక్రమంలో ఆయన పాల్గొనున్నారు. 10వ తేదీన ఉదయం 11 గంటలకు విజయవాడ రాజ్‌భవన్ నుండి బయలుదేరి గన్నవరం విమానాశ్రయంకు చేరుకుంటారు. 11.30 గంటలకు విశాఖ విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గం గుండా 13.05 గంటలలకు పోర్టు గెస్ట్ హౌస్ కు చేరుకుంటారు. సాయంత్రం 16.07 గంటలకు నేవీ డే కార్యాక్రమంలో పాల్గోనడానికి ఆర్‌కె బీచ్‌కు చేరుకుంటారు. అనంతరం 17.35 గంటలకు తిరిగి నేవీహౌస్ కు చేరుకొంటారు అక్కడ నుండి రోడ్డు మార్గంగుండా 19.20 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడనుండి ప్రత్యేక విమానంలో 21.00 గంటలకు విజయవాడలోగల రాజ్‌భవన్‌కు చేరుకుంటారు.



## ప్రజాసేవలో నిరంతర శ్రామికుడు అవంతి



11లో

## పరిశ్రమ రంగానికి ఇండస్ట్రియల్ స్టేటస్ కల్పించాలి : మంత్రి



11లో

## పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు చర్యలు

- ప్రమాదాల నివారణ సమన్వయ కమిటీ సమావేశంలో జేసీ కెఎస్ విశ్వనాథన్



11లో

## ఐటి రంగంలో ప్రతిఒక్కరూ స్కిల్స్‌పై దృష్టిపెట్టాలి













11లో

## డ్రంక్ అండ్ డ్రైవర్లపై కొరడా

- 116 మందికి రూ.3.53.500 జరిమానా



11లో

# తుఫాను బాధిత రైతులను ఆదుకోవాలి



**చింతూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** మిచౌంగ్ తుఫాను ప్రభావంతో పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, తక్షణ సహాయంగా రూ॥10వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సిపిఎం నాయకులు చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్యకు వినతిపత్రం అందజేశారు. తుఫాను ప్రభావంతో ఏజెన్సీ లోని చింతూరు, కూనవరం, వి.ఆర్.పురం, ఎటపాక మండలాల్లో చాలాచోట్ల వరి, మిర్చి, పొగాకు, నువ్వులు, మినుము పంటలు దెబ్బతిన్నాయని ,సచివాలయాల ద్వారా వ్యవసాయ అధికారులు గ్రామాల వారిగా సర్వేలు నిర్వహించి పంట నష్టాన్ని అంచనావేయాలని, రైతుభరోసా కేంద్రాల వద్ద కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయాలని, రైతులను ఆదుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి సీసం సురేష్, నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాస్, తుమ్మల యంపిటిసి వేక రాజ్‌కుమార్, మొట్టు రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సర్వీసులను క్రమబద్ధీకరించాలి



**నక్కపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణగ్రంధాలయాల్లో పనిచేస్తున్న గ్రామీణగ్రంధపాలకుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని కోరుతూ రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు సమైఖ్యచైర్మన్ కాకర్లవెంకట రామిరెడ్డికి యూనియన్ అధ్యక్షులు జి. నాగ భూషణం, కన్వీనర్ కెజనార్ధన్ సభ్యులు జిశ్రీనివాసులు వినతిపత్రం అందచేసారు. శుకృవారం వెలగపూడి సచివాలయంలో రాష్ట్రగ్రామీణ గ్రంధపాలకుల యూనియన్ ఆధ్వర్యంలో ఆయనను కలిసి సమస్యలను విన్నవించినట్లు తెలిపారు. 1993 నవంబర్ 25వ తేదీకి ముందు నియామకమైన గ్రంధపాలకులు సర్వీసులను క్రమభద్దీకరిస్థామని చైర్మన్ వెంకటరామిరెడ్డి ప్రభుత్వం దృష్టిలో అంశం ఉన్నట్లు తెలిపారు. యూనియన్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సత్కరించారు. రాష్ట్రగ్రామీణ గ్రంధపాలకుల అందరూ చైర్మన్‌కు ధన్యవాదాలు తెలియచేసారు.

# రాజయ్యపేటలో బాబు షూ్యరిటీ భవిష్యత్ గ్యారంటీ



**నక్కపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** నక్కపల్లి మండలం మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో శుకృవారం బాబుషూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని రాజయ్యపేట తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పిక్కి గంగరాజు ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్ళితెలుగుదేశం పార్టీ జాతీయఅధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు పెట్టిన మేనిఫెస్టోను మహిళలకు బస్సు ప్రయాణం ఉచితం మహిళలకు సంవత్సరానికి మూడుగ్యాస్ సిలిండర్‌లు ఇంటింటికీ మంచినీటిపధకం రైతుభరోసా నిరుద్యోగులకు బాబుతోనే మంచిభవిష్యత్ ఉందని వివరించారు.

# ఘనంగా ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం



**కశింకోట, డిసెంబరు 8, ప్రభాతవార్త:** ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు స్థానిక ఎమ్.పీ.పీ.ఎస్ నెం.2 స్కూలు అనుభంధ ంగా ఉన్న భవితా సెంటర్‌లో ప్రతేక ఉపాధ్యాయులు కే.వెంకటేశ్వరరావు(స్కూల్ అసిస్టెంట్) అధ్యక్షతను ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు ముఖ్యఅతిధిగా డి.పీ.ఎన్. జెడ్.పీ. హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు ఏ.అప్పారావు హాజరై దివ్యాంగులు కూడా అందరివలే అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం వారు అందించే అన్ని సౌకర్యాలను వినియోగించుకొని సమాజంలో ఉన్నతశిఖరాలు అదిరోహించవచ్చని వారిపట్ల సానుభూతి కాదు సహాయం అందించాలని కోరారు. అనంతరం 13 మంది మానశిక విధ్యార్ధులకు 1,36,500 విలువ చేసే ఎమ .ఆర్ కిట్లు పంపిణీ చేశారు. డీ.పి.ఎన్ హైస్కూల్ హెచ్.ఎమ్ అప్పారావు ఉపాధ్యాయులు వేంకటేశ్వర రావు, రమణమ్మ, దీప పాల్గొన్నారు.

# నేడు కశింకోట మండల సర్వసభ్య సమావేశం

**కశింకోట, డిసెంబరు 8, ప్రభాతవార్త:** కశింకోట మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షులు అధ్యక్షతన శనివారం ఉదయం 10:30 గంటల నుంచి సమావేశం జరపబడునని ఎమ్.పీ.డీ.ఓ వివి.రవికుమార్ తెలిపారు. దీనికి సర్పంచులు, ఎమ్.పీ.టీ.సీ.లు వివిధ శాకల మండల అధికారులు విధిగా హాజరు కావాలని కోరారు.

# జిల్లా డేటా ప్రోసెసింగ్ సెంటర్ ప్రారంభం



**పాడేరు, డిసెంబర్8, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా సర్వే, భూమి రికార్డుల కార్యాలయపు జిల్లా డేటా ప్రోసెసింగ్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనువాసు జిల్లా కలెక్టరేట్ భవనంలో శుక్రవారం ప్రారంభించారు. డేటా ప్రోసెసింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కంప్యూటర్లను పరిశీలించారు. మరొక రెండు కంప్యూటర్లను కలెక్టరేట్ నుంచి నిధులు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా భూ సర్వే డేటా ప్రకృయ వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో సర్వే సహయక సంచాలకులు వై.మోహనరావు, డిఆర్‌ఓ పి.అంబేద్కర్, డిఐఓఎస్ జి.వెంకటరావు, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

# స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి



**పాడేరు, డిసెంబర్8, ప్రభాతవార్త:** అల్లూరి జిల్లా చింతూరు డివిజన్‌విఆర్ పురం మండలం తహశీల్దార్‌గా పనిచేస్తూ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన శ్రీధర్‌కు జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఎపి రెవెన్యూ సర్వీసెస్ అల్లూరి జిల్లా ప్రెసిడెంట్ చిన్నికృష్ణ బమ్మిడి, కార్యదర్శి వంజంగి త్రినాధనాయుడు ఆఫీస్ బేరర్స్ పూలదండ వేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగులు, యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు శివ, భవానీ దీక్ష



**పాడేరు, డిసెంబర్8, ప్రభాతవార్త:** మండలం మినుములూరు పంచాయితీ సంగోడి గ్రామం బ్రహ్మకుమారీస్, ఓంశాంతి ఆశ్రమం యందు అయ్యప్ప స్వాములకు, శివదీక్ష, భవానీ దీక్ష చేసిన సుమారు అరవై మంది స్వాములకు భిక్ష ఏర్పాటు చేసారు. గురుస్వా ములు వెయ్యాకుల సత్యనారాయణ, ఈశ్వర రావు స్వాములతో పాటు స్వాములు, భక్తులు హాజరుకాగా బ్రహ్మకుమారీస్ ఆశ్రమ నిర్వాహ కులు శారద, జయశాంతి, ఈశ్వరరావు, శివరాత్రి శ్రీనివాస్ కుమార్ పాల్గొన్నారు.

# నాదెండ్ల మనోహర్‌తో 'మండల జనసైనికులు'



**కొయ్యూరు, డిసెంబర్8, ప్రభాతవార్త** జనసేన నేత నాదెండ్ల మనోహర్‌తో శుక్రవారం మండల జనసైనికులు భేటీ అయ్యారు. శుక్రవారం విశాఖపట్నంలో నిర్వహించిన ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ సమావేశంలో పాల్గొన్న మండల జనసేన నేతలు పార్టీ బలోపేతంకై తమవంతు కృషిచేస్తామంటూ తమ అభిమాన నేతలకు హామీ ఇచ్చారు. పాడేరు పార్టీ ఇన్‌ఛార్జి వంపూరుగంగులయ్య నేతృత్వంలో మండల జనసేననేతలు గూడెంలక్ష్మణ్, సాగినబుజ్జిబాబు, పీటాసుధీర్, పొట్టిరాంప్రసాద్, జుర్రాసూర్యప్రకాష్, జి.శేషుబాబు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శరవేగంగా చిల్డ్రన్ పార్క్ నిర్మాణం



**గాజువాక, డిసెంబర్ 8, ప్రభాతవార్త** పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీయంసీ60వ వార్డు శ్రీహరిపురం గుల్లలపాలెం వుడాకాలనీలో చిల్డ్రన్‌పార్క్ నిర్మాణం శరవేగంగా జరుగుతుంది. పార్క్‌లో చిన్న పిల్లలకు సంబంధించిన ఆట పరికరాల ఏర్పాటు చేసారు. దీంతో పాటు పెద్దల కు నడక మార్గం, బ్యాట్‌మెంటన్, కరాటే, బాక్సింగ్ తదితరులు క్రీడాకారులకు అవసరమైన ఏర్పాట్లు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. శిధిలావస్థకు చేరిన క్రీడా మైదానాన్ని సుమారు రూ.39 లక్షలతో పునర్ నిర్మాణంతో పాటు చిన్న పిల్లకు, పెద్దలకు అవసరమైన క్రీడా, ఆట పరికరాలను సమకూర్చుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నిర్మాణంనకు నిధులు హెచ్‌పిసియల్ యాజమాన్యం సియస్ఆర్ కార్యక్రమంలో భాగంగా సమకూర్చిందని జీవీయంసీ ప్రజాపనులు అధికారి బాబురావు తెలిపారు. క్రీడా మైదానంలో పిల్లలకు అవసరమైన ఉయ్యాల, జారుడుబల్ల, స్వింగ్ అండ్ గ్లైడర్ సెట్, రోటేటింగ్ సీసా, తదితర క్రీడా పరికరాలు అమర్చినట్లు తెలిపారు. ఈ క్రీడా మైదానానికి సమీపంలో ఉన్న మైదానంలో క్రీడాకారులు, నడకదారులు తాకిడి ఎక్కువగా ఉండడంతో ఇది అందుబాటులోకి వస్తే కొంత ఉపయోగం ఉంటుందని తెలిపారు. ఇదిఇలా ఉంటే గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా పార్క్ శిధిలావస్థకు చేరుకోవడంతో చెత్త చేదారాలకు నిలయంగా మారింది. పందులు చేరి చిందరవందరగా చేయడంతో దుర్వాసన, దోమలబెడద ఎక్కువైంది. అంతేకాకుండా ఆకతాయిలకు అడ్డాగా మారడం తోపాటు, నిత్యం ఇక్కడ ఆకతాయిలు తిరుగుతుండడం, మద్యం సేవించడంతో చుట్టుపక్కల నివాసితులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొనే వారు. హెచ్‌పిసియల్ యాజమాన్యం చొరవతో పార్క్ నిర్మాణం నూతనంగా చేపట్టడం వలన ఈ సమస్యకు చెక్ పెట్టడంతో పాటు క్రీడా ప్రాంగణంగా పిల్లలకు, పెద్దలకు అందుబాటులోనికి రావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

# దొన్నుదొరకు ఘన స్వాగతం

## -చిలకల గెడ్డ నుంచి అరకు వరకు ర్యాలీగా వచ్చిన టిడిపి నేతలు, కార్యకర్తలు

## - అడుగడుగునా హారతులు పట్టిన మహిళలు



**అరకులోయ, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇంచార్జిగా ఇటీవల నియామకమై అరకులోయకు విచ్చేసిన సివేరి దొన్నుదొరకు శుక్రవారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు అడుగడుగునా సాదర స్వాగతం పలికారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చిలకల గెడ్డ గ్రామం నుంచిఇ టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అడుగడుగునా పూలమాలలు వేసి, తిలకం దిద్ది హారతులు పట్టారు. పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు ఆధ్వర్యంలో సుంకరమెట్ట గ్రామం మొదలుకుని అరకులోయ వరకు సుమారు రెండు వందలకు పైగా వాహనాలతో రెండు వేల మంది సివేరి దొన్నుదొర ర్యాలీగా వచ్చారు. దీంతో అరకు లోయ కాస్తా పసుపు మయంగా మారింది. భారీ ర్యాలీలో జై చంద్రబాబు, జై లోకేష్, జై దొన్ను దొర అంటూ టిడిపి శ్రేణులు నినదించారు. అరకులోయ ప్రధాన రహదారి మీదుగా కొనసాగిన ర్యాలీలో అధిక సంఖ్యలో టిడిపి శ్రేణులు పాల్గొనగా, స్థానిక ఎన్టీఆర్ గార్డెన్ వద్ద ఉన్న స్వర్గీయ ఎన్‌టిఆర్ కాంస్య విగ్రహానికి సివేరి దొన్ను దొర పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అక్కడ నుండి అరకులోయ నాలుగు రోడ్ల జంక్షన్ వద్దకు చేరుకుని అక్కడ ఉన్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పున్నమి వేలి రిసార్ట్స్ ఇష్టాగోష్టి సమావేశం మందిరానికి చేరుకుని అక్కడ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశం అయ్యి పార్టీని బలోపేతం చేయాలని, వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయంకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే అరకులోయ అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో విజయం సాధించి అధినాయకుడు చంద్రబాబుకు బహుమతిగా ఇద్దామన్నారు. టిడిపి యువ నాయకుడు కిల్లో శ్యాం, టి సుబ్బారావు, కె బలరాం, కె తులసీరావు, కె.దన్నేరావు, వి కొండయ్య, జి రామూర్తి, అశోక్, నాయకులు విజయనిర్మల, జగన్, లోకోయి మహదేవ్, వి శ్రీనివాస్, బొరిబొరి లక్ష్మి, అప్పారావు, కుమార్, కె సుబ్బారావు, జి అప్పారావు, నీరజ, గంగ, తులావతి, చందు పాడి, త్రినాధ్, తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యం : దొన్నుదొర



**అరకులోయ, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 2024లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని ఆ పార్టీ అరకు నియోజకవర్గ ఇంచార్జి సివేరి దొన్నుదొర అన్నారు. శుక్రవారం అరకు ఇంచార్జిగా నియామకమైన తరువాత మొట్ట మొదటిసారిగా అరకులోయకు విచ్చేశారు. స్థానిక పర్యాటక శాఖకు చెందిన పున్నమి వేలి రిసార్ట్స్ ఇష్టాగోష్టి సమావేశ మందిరంలో నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గంకు చెందిన ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సివేరి దొన్నుదొర మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనపై నమ్మకం ఉంచి అరకు నియోజకవర్గం ఇంచార్జిగా నియమించదని, ఈ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ విజయం సాదించేలా రేయింబవళ్ళు పనిచేస్తానని చెప్పారు. అరకు ఇంచార్జిగా నియమించిన తనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికి, సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అరకు అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో టిడిపి జెండా ఎగిరేలా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని పిలుపు నిచ్చారు. అరకు ఎంపి, ఎమ్మెల్యే స్థానాల్లో అత్యదిక మెజార్టీతో గెలుపొంది తమ నాయకుడు చంద్రబాబుకు బహుమతిగా ఇస్తామన్నారు. అరకు నియోజకవర్గం ప్రజల మద్దతుతో గెలుపొంది, గిరిజన ప్రాంతాల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అంతకు ముందు సివేరి దొన్ను దొర కు అరకులోయలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అరకులోయ ప్రధాన రహదారిలో ర్యాలి నిర్వహించి జై చంద్రబాబు, జై దొన్నుదొర అంటూ నినదించారు. సమావేశంలో పెదలబుడు పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, టి సుబ్బారావు, కె బలరాం, కె తులసీరావు, కె దన్నేరావు, వి కొండయ్య, జి రామ్మూర్తి, కిల్లో శ్యాం, వి శ్రీనివాసరావు, ఎల్ అశోక్, జె అప్పారావు, మాజీ ఎంపిటిసి కుమార్, జగన్, మహదేవ్, విజయనిర్మల, బి బి లక్ష్మి, నీరజ, చందుపాడి, త్రినాధ్, తులావతి, గంగ, తదితరులు పాల్గొన్నారు.

# అదుపు తప్పిన పర్యాటకుల కారు



**పాడేరు, డిసెంబర్8, ప్రభాతవార్త:** శుక్రవారం ఉదయం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం నుంచి ప్రముఖ పర్యాటక కేంద్రం పాడేరు మం డలం వంజంగి హిల్స్ తిలకించడానికి వస్తున్న పర్యాటకుల కారు మంచు పొగ కారణంగా రోడ్డు క్లీయ ర్‌గా కనిపించకపోవడంతో పాడేరు సమీపం కందమామిడి జంక్షన్ వద్ద కారు అదుపుతప్పి బోల్తాప డింది. అయితే కారు ధ్వంసం కాగా కారులో ఉన్న ఆరుగురు పర్యాటకులు సురక్షితంగా బయటపడ్డారు.

# నేడు పాడేరులో అయ్యప్ప స్వామి అంబలంపూజ



**పాడేరు, డిసెంబర్8, ప్రభాతవార్త:** ఈనెల 9వ తేదీ శనివారం సాయంత్రం నుంచి పాడేరు మెయిన్ రోడ్డులో వెయ్యాకుల సత్యనారాయణ గురుస్వామి పీఠం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి అంబలం పూజ మహోత్సవాలు నిర్వహించనున్నామని గురుస్వామి వెయ్యాకులు సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ అంబలం పూజకు అయ్యప్ప మాల ధారణ చేసిన స్వాములు, శివ మాలధారణ స్వాములు, భవానీ మాలధారణ చేసిన స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి తీర్ధప్రసాదాలను స్వీకరించాలని గురుస్వామి విజ్ఞప్తి చేసారు.

# ప్రజలతో 'ఫ్రెండ్లీ'..'విధి' నిర్వహణలో లేదు'రాజీ'!

## -కొయ్యూరు నూతన సిఐ ఎస్‌కె బాజీలాల్



**కొయ్యూరు, డిసెంబర్8, ప్రభాతవార్త** ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూనే, చెడు నిర్మూలనకై విధి నిర్వహణలో రాజీ పడే ప్రసక్తేలేదని కొయ్యూరు నూతన సిఐ ఎస్‌కె.బాజీలాల్ అన్నారు. కొయ్యూరు సిఐగా బాధ్యతలు స్వీకరించిన ఆయన శుక్రవారం తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ –ఉన్నతాధికారుల ఆదేశాలకనుగుణంగా నాటుసారా, గంజాయి నిర్మూలనకు నిరంతరం కృషి చేస్తామన్నారు. అలాగే జూదాల నిర్వహణను ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించేదిలేదన్నారు. ప్రజలతో మమేకమవుతూ ప్రజలతో తాము స్నేహపూర్వక వాతావరణంలో ముందుకు సాగుతామని, అయితే ఎట్టిపరిస్తితుల్లో సమాజంలోని చెడును నిర్మూలించడానికి వెనకాడబోమన్నారు. తనకు ప్రజలు, మీడియా సహకారం అవసరమన్నారు. నిషేధిత గంజాయి, నాటుసారా నిర్మూలనకు చేపట్టేచర్యలు తమ విధినిర్వహణలో భాగంమాత్రమేనన్నారు. అయితే వీటి నిర్మూలన వలన కలిగే ప్రయోజనాలను ప్రజలు, ముఖ్యంగా యువత గ్రహించి, వాటికి దూరంగా ఉండాలన్నారు. మావోయిస్టుల ఉనికిపై విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ ఆ విషయమై చర్చ అప్రస్తుతమన్నారు. కాగా రానున్న ఎన్నికలను ప్రశాంతవాతావరణంలో నిర్వహించడానికి తమకు ప్రజల సహకారం ఎంతైనా అవసరమని అభిప్రాయపడ్డారు. కొయ్యూరు ఎస్ఐ రాజారావు పాల్గొన్నారు.

# వాలంటీర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం



**కొయ్యూరు, డిసెంబర్8, ప్రభాతవార్త** రేవళ్లు, ఎం.భీమవరం గ్రామసయివాలయాల పరిధిలోని రెండు గ్రామవాలంటీర్ పోస్టుల భర్తీకై అర్హులైన అభ్యర్థులనుండి ధరఖాస్తులు కోరుతున్నట్టు కొయ్యూరు ఎంపిడిఒ లాలంసీతయ్య తెలిపారు. ఈనెల12నుండి 14వరకు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు స్వీకరించి, 15న పరిశీలించి, 16న ఎంపిడిఒ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించి, 18న ఎంపికైన వారి వివరాలను తెలిపి, 19న ఒకరోజు శిక్షణనిచ్చి, 20 నుంచి విధుల్లోకి తీసుకోనున్నట్టు ఎంపిడిఒ వివరించారు.

# తుఫాన్‌లో ఆగ(ర)ని విద్యుత్ దీపం..!



**కొయ్యూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** మిచౌంగ్ తుపాన్ ప్రభావంతో మూడురోజులపాటు మండలంలో విస్తారంగా వర్షాలు కురిసి, అంతా అతలాకుతలం అయినప్పటికీ ఏఒక్కరోజు కూడా విద్యుత్‌సరఫరాలో మాత్రం ఎటువంటి అంతరాయం ఏర్పడలేదు. దీనికి కారణం విద్యుత్‌శాఖ నర్సీపట్నం ఎగ్జిక్యూటివ్ఇంజనీర్ రామకృష్ణ ఆదేశాలతో, స్థానిక ఎఇ నాగేశ్వర్రావు నేతృత్వంలో విద్యుత్‌సిబ్బంది ఎప్పటిక ప్పుడు పునరుద్ధరణ పనులు సకాలంలో చేపట్టడమేనని వినియోగదారులు కొనియాడుతున్నారు. ఈ తుపాన్ తాకిడికి మండలంలో 35గ్రామాల్లోని 202హెక్టార్లలోని పంటకు నష్టంవాటిల్లినట్టు వ్యవసాయశాఖ తెలిపారు. జీడిమామిడితోటలు సైతం ఈదురుగాలులకు ధ్వంసమయ్యాయి. కొన్నిచోట్ల రోడ్లు, వంతెనలు శిధిలమయ్యాయి. అయితే విద్యుత్‌సరఫరాలో అప్పుడప్పుడూ అంతరాయం కలిగినప్పటికీ విద్యుత్‌సిబ్బంది పుపరుద్ధరణ పనులతో మరికొద్ది సమయానికే విద్యుత్‌సరఫరా రావడంపై తుఫాన్‌సమయంలో వినియోగదారులను తీవ్ర సంతోషానికి గురిచేసింది. ఏది ఏమైనా ఈ తుఫాన్ సమయంలో విద్యుత్‌సిబ్బంది పనితీరు భేష్ అంటూ పలువురు కొనియాడుతున్నారు.

# సంక్షేమం కావాలంటే..జగన్ రావాలి!



**కొయ్యూరు, డిసెంబర్8, ప్రభాతవార్త** రాష్ట్రంలో సంక్షేమపధకాలు యధావిధిగా అమలవ్వాలంటే మరలా సిఎంగా జగనే రావాలని ఎంపిపి బడుగు రమేష్, వైసిపి మండలాధ్యక్షుడు జల్లిబాబులు, జెసిఎస్ కన్వీనర్ బండిసుధాకర్, బిసిడైరెక్టర్ గాడినాగమణి అభిప్రాయపడ్డారు. శుక్రవారం మండలంలోని కొమ్మిక గ్రామసచివాలయం పరిధిలో వైసిపినేతలు 'వై నీడ్స్ ఎపి జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా నేతలు మాట్లాడుతూ– రాష్ట్రంలో జల్లెడపట్టిమరీ అర్హులకు సంక్షేమపధకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సంక్షేమపధకాల వల్ల ప్రతీ నిరుపేద కుటుంబం ఆర్ధికంగా ఎంతో పురోగతి సాధించినట్టు నేతలు వివరించారు. ఇంటింటికీవెళ్లి జగన్ సంక్షేమపధకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సెగ్గె సూరిబాబు, ఎంపిటిసి కమతం అర్జమ్మ, సుర్లలోవరాజు, జిల్లాప్రచార కార్యదర్శి ధోనిబాబ్జీ, శేఖర్, గంగరాజు, చెల్లారావు, బకులూరు సర్పంచ్ పొట్టిశ్రీను పాల్గొన్నారు.

# నేడు 24 గంటల నిర్విరామ హరేరామ హరేకృష్ణ సంకీర్తన

**జగదాంబ, డిసెంబర్ 8, ప్రభాతవార్త** రాగమయి సాంస్కృతిక సంగీత సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు కందర్పరాధ ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీ ఉదయం 9 గంటల నుంచి 10వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల వరకు వన్‌టౌన్ బురుజుపేట కనకమహాలక్ష్మి ఆలయం సమీపంలో గల శ్రీకోదండ సీతారామస్వామి గుడిలో 24 గంటల నిర్విరామ 'హరేరామ హరేకృష్ణ నామ సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు, సీనియర్ గాయనీ కందర్పరాధ తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని, భక్తులంతా విచ్చేసి కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

# హక్కుల కోసం కలసికట్టుగా పోరాడాలి

## - మాజీ కేంద్రమంత్రి జెడీ.శీలం



**జగదాంబ, డిసెంబర్ 8, ప్రభాతవార్త** అంబేద్కర్ ఆశయసాధనకోసం కలిసికట్టుగా పనిచేయాలని కేంద్రమాజీ మంత్రిజెడి శీలం అన్నారు. ముఖ్యంగా యువత రాజ్యాంగపరంగా మనకు రావాల్సిన హక్కులకోసం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ రూబీ జూబ్లీ (40 ఏళ్ళు) వేడుకల్లోభాగంగా శుక్రవారం రామాటాకీస్ సమీపంలో గల అంబేద్కర్ భవన్‌లో జరిగిన సదస్సులో ఆయన ల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎంతో కష్టపడి తాము ఈ స్థాయికి వచ్చామని, ఆధ్యతాయుతంగా పనిచేస్తేనే హక్కులు సాధించగలమన్నారు. మాజీ యుపిఎస్సీ సభ్యుడు ఆచార్య కెఎస్.చలం అధ్యక్ష ఉపన్యాసం చేస్తు దేశంలో మూడు అగ్రకులాలే ఆధిపత్య, అధికారం చెలాయిస్తున్నారన్నారు. పెట్టుబడిదారులే వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారన్నారు. దేశంలో దళితులు 15 శాతం ఉన్నప్పటికిఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఒక శాతమే దక్కాయని ఆవేదన వ్యక్తంచేసారు. ఆదయంలో కూడా దళితుల అత్యల్పంగా ఉన్నారన్నారు. దేశంలో దళితులు 90 శాతం మంది ఉపాధి అవకాశాలు లేకుండా ఉన్నారు. కులాల ఆధిపత్యం పోతేనే రాజ్యాంగం ప్రకారం మన హక్కులు సాధించగలమన్నారు. ఎబిఎస్ అధ్యక్షుడు బొడ్డుకళ్యాణరావు మాట్లాడుతూ 40 ఏళ్ళుగా అంబేద్కర్ భవనంకోసం జరిగిన అభివృద్ధిని వివరించారు. భవనం కార్యదర్శి జెవిప్రభాకర్, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు తాడి కాంతారావు, సత్యనారాయణ, ఆచార్య పిడి సత్యపాల్, సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాథం, డాక్టర్ జయరాజ్, భవనం వ్యవస్థాపకుడు రాజారావు, ఐఆర్ఎస్ అధికారి జంగాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దేవుని ఆలయం పరలోకపు గవిని

## -బేతేల్ నూతన మందిరం ప్రారంభం



**జగదాంబ, డిసెంబర్ 8, ప్రభాతవార్త** తెలికిచెర్లలో బేతల్ మినిస్ట్రీస్ నూతన మందిరం ప్రారంభోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా.బొల్లవరపు జాన్‌వెస్లీ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సంఘ కాపరి పాస్టర్ దావీదురాజు అధ్యక్షత వహించారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెవరెండ్ జి.జె.జ్యోతి ఆనంద్ ముఖ్య సందేశం ఇచ్చారు. అనంతరం ముఖ్యఅతిధి డా.జాన్‌వెస్లీ మాట్లాడుతూ ఎవ్వరూ దేవుని ఆలయాన్ని నిర్లక్ష్యం చేయరాదన్నారు. విచ్చేసిన సంఘస్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా జాన్‌వెస్లీ చేతుల మీదుగా కేక్‌కటింగ్, క్యండిల్ సర్వీస్‌ను ఘనంగా జరిపించారు. అనంతరం డా.జాన్‌వెస్లీని స్థానిక పాస్టర్లు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విశ్వాసులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.



## వైల్డ్ లైఫ్ వార్డెన్‌గా సత్తిమందారెడ్డి

ఆరిలోవ, డిసెంబర్ 8, ప్రభాతవార్త

ఆరిలోవ సుందరయ్యనగర్‌కు చెందిన వైఎస్సార్‌పార్టీ సీనియర్ నాయకులు సత్తిమందారెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా వైల్డ్ లైఫ్ వార్డెన్‌గా నియమించింది. ఈ మేరకు శుక్రవారం మందారెడ్డి తన స్వగృహం నందు విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అధిష్టానం నాపై ఎంతో నమ్మకంతో ఇంతటి బాధ్యతగల పదవిని అప్పగించిందని, పార్టీలో కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తని అదిష్టానం గుర్తుపెట్టుకుంటుందని, పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే పదవుల అవే వస్తాయని ఆనందం వ్యక్తం చేశారు. విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ, పార్టీ రీజనల్ కో - ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్సీ వంశీకృష్ణ, కార్పొరేటర్ రోహిణికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రిని మనం ఎన్నుకోవాలి

### ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో నగర మేయర్



ఆరిలోవ, డిసెంబర్ 8, ప్రభాతవార్త

పేద ప్రజల అభ్యుదయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని అందుకు మరల రాష్ట్ర ముఖ్య మంత్రిగా జగన్మోహన్‌రెడ్డి కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నరని నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి అన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక 11వ వార్డు కైలాసనగర్, పార్వతీనగర్‌లో వార్డు ఇంచార్జు గొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం చేపట్టారు. సచివాలయంలో డిజిటల్ బోర్డ్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టిన తదుపరి పార్టీ జెండాను ఎగరవేశారు. మేయర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆనాటి పరిస్థితులను, ప్రజలు పడుతున్న బాధలను పాధయాత్రలో కల్లారా చూసి ప్రజలకు కొన్ని హామీలను ఇచ్చారని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చ దంతో పాటు పేద ప్రజల కొరక అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి, ప్రతి సంక్షేమ పథకం 100 శాతం అమలు చేసిన ముఖ్యమంత్రి మన జగనన్న అని కొనియాడారు.

## ప్రతి విద్యార్థికి ఒక ప్రత్యేకత ఉంటుంది...



విశాఖపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

సుల్తాన్‌కు అరోమ అనే పదానికి అర్థం సువాసన అని.. ఇది శ్రీ ప్రకాష్ కుటుంబం యొక్క పరిమళానికి అరోమ అనే పదం చాల బావుందన్నారు. ప్రతి విద్యార్థికి ఒక ప్రత్యేకత ఉందని ఏ విద్యార్థిని ఇతర విద్యార్థులతో పోల్చవద్దన్నారు. తమ చదువుకునే రోజుల్లో అతని ఉపాధ్యాయులు ఏదైతే అతని లోపం చూపించారో అదే అతనికి ఆశీర్వాదమై ఇంతటి గొప్ప స్థానానికి చేరారన్నారు. కనుక ఉపాధ్యాయులైన, తల్లిదండ్రులైన విద్యార్థులను ప్రోత్సహించాలి, సహకరించాలి, అండగా ఉండాలన్నారు. పిల్లలను కించపరచవద్దన్నారు. విద్యార్థులకు చదువు మాత్రమే ఇస్తే సరిపోదు విజ్ఞానాన్ని అందించాలన్నారు. నేటి సాధారణ విద్యార్థులే ఒకప్పుడు గొప్ప స్థాయికి చేరుతారన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే మన జాతీయ జెండా గుర్తు పెట్టుకోవాలన్నారు. మనల్ని మనం మేనేజ్ చేసుకుంటే అన్ని కార్యాలు సక్రమంగా జరుగుతాయన్నారు. పాఠశాల విద్యార్థుల విజయానికి ఉపాధ్యాయులే కారణమని శ్రీ ప్రకాష్ ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా నిర్వహించిన డైరెక్టర్ వాసు ప్రకాష్‌ని అభినందించాలి. డా. ఉమేష్ మహంత్ శెట్టి మాట్లాడుతూ వ్యక్తులు ఎంత గొప్ప స్థాయిలో ఉన్నా మానవత్వం అనేది చాలా ముఖ్యం. అది లేని వ్యక్తి ఎంత గొప్ప ఉన్నత శిఖరాలు అధిరోహించినా వ్య ర్థమే. విద్యార్థులకు కావలసినది ప్రతిభ, నైపుణ్యం పాఠ్యాంశాల కంటే నైతిక విలువలు ముఖ్యం. విద్యార్థులు కేవలం చదువే కాదు. ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ తీసుకోవాలన్నారు. డా. వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ వేదికపై తనతోపాటు ఉన్న అతిథులను పేరు పేరునా కొనియాడారు. గొప్పవ్యక్తులను విద్యార్థులకు పరిచయం చేస్తున్న శ్రీ ప్రకాష్ డైరెక్టర్ వాసు ప్రకాష్‌ని కొనియాడారు. దేశానికి వెన్నెముక ఉపాధ్యాయులన్నారు. శ్రీ ప్రకాష్ బ్యాండను నేవీ బ్యాండ్‌తో పోల్చారు. ఎం.ఎస్.కె. ప్రసాద్ మాట్లాడుతూ శ్రీ ప్రకాస్ విద్యార్థులు ప్రదర్శించిన బ్యాండ్లు అద్భుతమన్నారు. మహిళలకు వారి కృషికి సెల్యూట్ చేశారు. ధోనీతో అతని కున్న అనుభవాన్ని, ధోని జీవితంలో ఎలా పైకి ఎదిగారని వివరించారు. విరాట్ కోహ్లీ జీవితాన్ని గురించి, ఆయన భారత్ క్రికెట్‌లో చేసిన కృషిని వివరించారు.ముఖ్యఅతిధుల చేతుల మీదుగా పాఠశాల పత్రిక యంగ్ స్పైల్‌ను ఆవిష్కరించారు. ఈదుపరి చెన్నై ఈకో సైన్సు రీసెర్చు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డా.సుల్తాన్ అహ్మద్ ఇస్మాయిల్‌కి ముఖ్యఅతిధులు శ్రీ ప్రకాష్ డైరెక్టర్ చిట్టూరి వాసు ప్రకాష్ చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం జరిగింది. డా.సుల్తాన్ అహ్మద్ ఇస్మాయిల్ చేతుల మీదుగా వార్మింగ్ మై వే పుస్తకాన్ని ఆవిష్కరించారు.

## ముంపు గురైన పంట పొలాలని పరిశీలించిన ఎమ్మెల్యే గొల్ల బాబురావు..

నక్కపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త



మండలంలోని గుల్లిపాడు రేబాక ప్రాంతాల్లో తుఫాను ప్రభావంతో ముంపు గురైన వరి పొలాలను పాయక రావుపేట శాసన సభ్యులు గొల్ల బాబూరావు శుక్రవా రం పరిశీలించారు. రైతులు కన్నీరు మున్నీరై విలపించారు. వేలాది రూపాయలు ఖర్చు చేసిన పంట పొలాలు నీటి మునిగి దెబ్బతిన్నాయని చెప్పడంతో నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ ఎమ్మెల్యే దృష్టికి మండలంలో ముంపు గురైన పంట పొలాల వాటి వివరాలు తెలియజేశారు పలువురు వైకాపా నాయకులు ఉన్నారు.

## జగనన్నను ఆశీర్వదించండి ఎమ్మెల్యే గొల్ల బాబురావు..

నక్కపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల కోసం చేపట్టిన అభివృద్ధి పథకాలను ఆశీర్వదిస్తూ ఆ కోవలోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మన రాష్ట్రానికి మరోసారి అవసరమని గుర్తించి ఆశీర్వదించాలని పాయకరావుపేట శాసన సభ్యులు గొల్ల బాబూరావు పిలుపునిచ్చారు. మండలంలోని జాగాల పెదవలసలలో ఉన్న న్యాయం పూడి, వెదుళ్ళ పాలెం గ్రామాలను కలుపుకొని ఏపీకి జగన్ అన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ జెండాని మండల పార్టీ అధ్యక్షుడు సీరం నరసింహమూర్తి ఎమ్మెల్యే గొల్ల బాబురావు ఆధ్వర్యంలో ఎగురవేశారు. ఇంటింటికి వెళ్లి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు గ్రామాలకు జరిగిన అభివృద్ధి కార్యక్రమాల బోర్డును ఆవిష్కరించారు. వైయస్సార్ పార్టీ నాయకులు సర్పంచులు పోతంశెట్టి రాజేష్, రెడ్డి వరహాలు వెదుళ్ళ వరలక్ష్మి, పార్టీ నాయకులు ఎలమంచిలి తాతబాబు, గొర్ల బాబురావు, ఎస్. గోవిందు, సుధాకర్ బాబ్జి ఈవోపీఆర్డి సత్యనారాయణ ఉన్నారు.

## విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేసిన ఎంపీ ఎంవీవీ



ఆరిలోవ, డిసెంబర్ 8, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గం స్థానిక 18వ వార్డు ఎంవీపీ కాలనీ సెక్టార్ -09 ప్రాంతానికి చెందిన ఇద్దరు విద్యార్థులకు స్కూల్ ఫీజు నిమిత్తము 25వేల రూపాయలు విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ చేతుల మీదుగా ఎంవీపీ లాసన్స్ బేకాలనీలో ఉన్న పార్టీ క్యాంపు కార్యాలయంలో విద్యార్థుల తల్లి ఉమ్మిడి హారికకు ఆర్థిక సాయం అందజేశారు. ఆటోవేద్ హారిక భర్త అనారోగ్య కారణంగా మృతిచెందిన నేపథ్యంలో కుటుంబ పోషణ మరియు స్కూల్ ఫీజులు చెల్లించే విషయంలో ఇబ్బందులు తలెత్తడంతో విషయం తెలుసుకున్న ఎంవీవీ సత్యనారాయణ వారికి సహాయం చేయడంతో ఆ కుటుంబసభ్యులందరూ ఆనందం వ్యక్తం చేశారు. 13వ ఇంవార్డు కెల్ల సత్యనారాయణ, 9వ వార్డు ఇంచార్జ్ ఉమ్మడి చంద్ర, మొల్లి అప్పారావు, ఉమామహేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ ఫోరం అధ్యక్ష స్థానానికి నామినేషన్ వేసిన డా.ఎంఆర్ఎన్ వర్మ

విశాఖపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త



జర్నలిస్ట్ ఫోరం (వీజేఎఫ్) అధ్యక్ష స్థానానికి శుక్రవారం నామినేషన్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రభాకర్ శర్మకి అధ్యక్ష స్థానానికి డాక్టర్ ఎంఆర్ఎన్ వర్మ సమర్పించారు. నా నామినేషన్ కార్యక్రమానికి వచ్చిన జర్నలిస్టు మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. సుదీర్ఘ కాలంపాటు జర్నలిజంలోనే ఉంటూ అక్షరాలను నమ్ముకుని బ్రతికే పాత్రికేయులతోనే జీవన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారని వీజేఎఫ్ అధ్యక్షునిగా ఒక్క అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కొన్ని కీలక అంశాలతో పాటు జర్నలిస్ట్‌లకు మేలు చేసే మరికొన్ని విషయాలపై చిత్తశుద్ధితో పారదర్శకంగా జవాబు దారీతనంతో సమన్వయంగా పని చేస్తానని వినయ పూర్వకంగా తెలియజేసుకుంటున్నా అని తెలిపారు. వీజేఎఫ్ ఆర్థిక పరిస్థితి గాడిన పెట్టి నిబంధనలను అనుసరించి సకాలంలో సభ్యులకు లెక్కలు చెప్పడం, రెండేళ్లకు ఒకకసారి ఎన్నికలు జరిగేలా కట్టుబడి వ్యవహరించడం తద్వారా వీజేఎఫ్‌లో కొత్తవారు సేవలు అందించడానికి అవకాశం కలుగుతుంది.పండుగ సమయాల్లో కానులను నాణ్యతతో పారదర్శకంగా అందించడం, విహార యాత్రలు జరగవు నేటి తరం జర్నలిస్టులకు ఉపయోగపడే విధంగా శిక్షణా తరగతులు, వివిధ అంశాలపై విజ్ఞానదాయక కార్యక్రమాలు అప్పుడప్పుడు నిర్వహించడం విలువలు పోతే రావు వీజేఎఫ్ ప్రతిష్ట కోసం చిత్తశుద్ధితో పనిచేస్తానని తెలిపారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి నన్ను వీజేఎఫ్ అధ్యక్షునిగా గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులతో పాటు గాజువాక పెందుర్తి తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రాజవిద్యా రాజగుహ్యాయోగం ఇంగ్లీషులో నాలుగు రోజుల జ్ఞానయజ్ఞం

### -వేదాంత ఇనిస్టిట్యూట్ ఆఫ్ విశాఖ చారిటబుల్ ట్రస్టు



విశాఖపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

వేదాంత ఇనిస్టిట్యూట్ విశాఖ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆంధ్రయూనివర్సిటీ లోని వై వి ఎస్ మూర్తి ఆడిటోరింలో భగవద్గీత లోని 9వ అధ్యాయం అయిన రాజవిద్యా రాజగుహ్యాయోగం మీద ఇంగ్లీషులో జరుగు నాలుగు రోజుల జ్ఞాన యజ్ఞం (ప్రవచనాల) నిర్వహించారు. శుక్రవారం నాడు ఇందులో భాగంగా రెండోవ రోజు స్వామి పార్థసారధి శిష్యురాలైన శుషిలాజి, మానవులు అజ్ఞానం వలన తమలో ఉన్నఆత్మని గుర్తించక ఆత్మయే ఈ సృష్టికి మూలమని తెలుసుకోలేక ప్రాపంచిక సుఖాల కోసం, లేనిపోని ఆశలతో, భావోద్వేగాలతో ఆలోచనలతో కాలం వెల్లదిస్తున్నారు. జ్ఞానులు ఆత్మయే అన్నింటికి మూలమని గ్రహించి ఆత్మసాక్ష రత కోసం జీవితాంతం భక్తి శ్రద్ధలతో పాటుపడుతున్నారు అని తెలియజేసారు. ఈకార్యక్రమానికి ముందు భజన కీర్తనలను ఆలపించారు. అధిక సంఖ్యలో పురజనులు పాల్గొన్నారు. వేదాంత ఇనిస్టిట్యూట్ విశాఖ ట్రస్ట్ సభ్యులు విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు. స్వామి పార్థసారధి వివిధ అంశాలపై రచించిన పుస్తకాలు ప్రదర్శనకు ఉంచారు.

## ఘనంగా కె కె రాజు పుట్టినరోజు వేడుకలకు హాజరైన మంత్రి గుడివాడ



విశాఖపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం నియోజకవర్గంలో గల ఆయన అభిమానులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలు బాలయ్య శాస్త్రి లైఔట్‌లో గల ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పార్లమెంటు సభ్యులు ఎంవివి సత్యనారాయణ, నగర మేయర్ గొలగాని



హరివెంకటకుమారి, పలువురి శాసన సభ్యులు ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈసందర్భంగా కె కె రాజు కేక్ కట్ చేసి పలువురికి పంచారు. అనంతరం ఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో అధిక సంఖ్యలో కార్యకర్తలు యువకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ గత ఎన్నికల్లో స్వల్ప ఓట్లు తేడాతో ఓటమి చెందినా కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా కె కె రాజు గెలిచిన ఎమ్మెల్యేల కంటే బాగా పనిచేస్తూ విశాఖ ఉత్తర నియోజకవర్గంగా అభివృద్ధి చేయుటకు ఆహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి ఆశీస్సులతో వచ్చే ఎన్నికల్లో మన కె కె రాజు ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారని ప్రతి ఒక్కరూ ఆయనని దీవించి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని ఈసందర్భంగా కోరారు. ఈకార్యక్రమంలో మాజీ మంత్రి , భీమిలి శాసనసభ్యులు అవంతి శ్రీనివాస్, విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఎమ్మెల్సీలు వరుదు కళ్యాణి, కుంబా రవిబాబు, సురేష్‌రాజు, మాజీ శాసనసభ్యుడు తైనాల విజయకుమార్, కార్పొరేటర్లు, డైరెక్టర్లు, చైర్నన్లు, పలు శాఖల అధికారులు, సీనియర్ నాయకులు, మహిళలు, యువకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 10న దయాళ్‌బాగ్ వస్తు ప్రదర్శన

ఆరిలోవ, డిసెంబర్ 8, ప్రభాతవార్త

దయాళ్‌బాగ్ వస్తు ప్రదర్శన ఈ నెల 10న జరగనుందని దయాళ్‌బాగ్ ఇన్స్టిట్యూట్ ఇంచార్జు దక్షిణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. దయాళ్‌బాగ్ వర్సిటీ ఆధ్వర్యంలో విశాలాక్షినగర్ ప్రాంతం దయాళ్‌నగర్‌లో నిర్వహించనున్నట్లు దయాళ్‌బాగ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్‌లో ఆదివారం ఉదయం 11 గంటలకు వస్తు ప్రదర్శన ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాధాస్వామి సత్సంగులు తయారు చేసిన చేనేత దుప్పట్లు, తువ్వాళ్లు, షర్టింగ్ క్లాత్‌లు, డ్రెస్ మెటీరియల్, బనియన్లు, బూట్లు, లెదర్ చెప్పులు, ట్రావెల్ బ్యాగులు, సబ్బులు, డిటర్జెంట్ పౌడర్లు, అగర్ బత్తులు, ఆయుర్వేద మందులు, దోమ తెరలు ప్రదర్శనలో తక్కువ ధరకు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## సుప్రీంకోర్టు హైకోర్టు నియామకాల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలి

### -మూడు ప్రైవేట్ మెంబర్ బిల్లులు ప్రవేశపెట్టిన విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

సుప్రీంకోర్టు, హైకోర్టులలో జరిగే జుడిషియల్ నియామకాల్లో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ కల్పించేందుకు ఉద్దేశిస్తూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 124, 217 కు సవరణ చేయాలని కోరుతూ వైఎస్సార్సీపీ సభ్యులు వి విజయసాయిరెడ్డి శుక్రవారం రాజ్యసభలో ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెట్టారు. దీంతోపాటు అవాస్తవాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనలను ప్రచురించే ప్రకటనకర్తలు ప్రకటన సంస్థలకు భారీ పెనాల్టీ విధించేందుకు వీలుగా వినియోగదారుల సరక్షణ బిల్లులోని సెక్షన్ 89న సవరించాలని కోరుతూ మరో ప్రేవేట్ మెంబర్ బిల్లును ఆయన ప్రవేశపెట్టారు. అలాగే విద్యాసంస్థలు పరిశ్రమల మధ్య అనుసంధానం చేసే ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పడం ద్వారా విద్యా సంస్థలు, పరిశోధనా సంస్థల పరిజ్ఞానాన్ని పారిశ్రామిక మార్కెట్‌కు తరలించడం సులభతరం చేసే ఉద్దేశంతో ప్రతి కేంద్రీయ విశ్వవిద్యాలయం దీని కోసం ఒక ప్రత్యేక అనుసంధాన విభాగాన్ని విధిగా ఏర్పాటు చేయడానికి వీలుగా సెంట్రల్ యూనివర్సిటీస్ చట్టం సవరణ కోరుతూ విజయసాయిరెడ్డి మూడవ ప్రేవేట్ మెంబర్ బిల్లును సభలో ప్రవేశపెట్టారు ఈమూడు బిల్లులు ప్రవేశపెట్టడానికి సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్యనిర్వాహక ఇంజనీరు వారి కార్యాలయము ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌళిక వసతుల అభివృద్ధి సంస్థ విశాఖపట్నం జిల్లా

టెండరు నోటీస్ ఏట్ నెం.59 & 68/2023-24, తే.07.12.2023.

అనకాపల్లి జిల్లాలో, గ్రంథాలయాల మరామత్తులు మరియు విశాఖపట్నం జిల్లాలో వివిధ పనులకు గాను ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్లు పిలవడం అయినది వివరములు కొరకు ఫోన్ నెం.8142644595, 8143143293.

సం. కార్యనిర్వాహక ఇంజనీరు.

## కెకె ఆర్ ట్రోఫీ ప్రారంభం

### ముఖ్యఅతిథిగా డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్



విశాఖపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు జన్మదినం సందర్భంగా విశాఖ డిస్ట్రిక్ట్ ఆమెట్యూర్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడవ సంవత్సరం డిస్ట్రిక్ట్ మెన్ అండ్ విమెన్ సబ్ జూనియర్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ 2023 కైలాసపురం పోర్ట్ హాస్పిటల్ ఎదురుగా ప్రారంభమైంది. ఈకార్యక్రమంకు ముఖ్య అతిధులుగా జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ద్రోణంరాజు అవార్డు గ్రహీత ఐ వెంకటేశ్వర్లు ఏపీ స్టేట్ బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ బి లక్సమాన్ దేవ్, ఆర్‌టిసి సెక్రటరీ బి నాగేశ్వరరావు14వ వార్డు కార్పొరేటర్ పి ఉషశ్రీ, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు సంపంగి శ్రీనివాస్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ పోటీలు మూడు రోజులు పాటు జరుగుతాయాని ఫైనల్ ట్రోఫీ కె కె రాజు చేతులమీదుగా ఇవ్వడం జరుగుతుందని ఆర్గనైజర్ నీలి రవి, నిర్వాహకులు మామిడి శ్రీను, ఎన్ టీ ఆర్ రెడ్డి బులుసు జగదీష్ తెలియజేసారు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
ప్రహ్లాదపురం బ్రాంచి, విశాఖపట్నం

బంగారు నగల వేలము ప్రకటన

ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారు తమ బంగారు వస్తువుల హామీపై తీసుకొను అప్పులు తిరిగి చెల్లించమని అనేక డిమాండు నోటీసులు ఇచ్చిననూ అప్పులు తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేది.26-12-2023, మంగళవారం, మధ్యాహ్నం గం. 3.00లకు మా బ్యాంకు ఆవరణలో వేలం వేయబడును.

| ఋణగ్రహీత పేరు & చిరునామా | ఖాతా నెంబరు | లోన్ తేది |
|---|---|---|
| పి.కాశీ విశ్వేశ్వర రావు, 23-29, గణేష్ కాలనీ, వినాయక గుడి, శ్రీనివాస్ నగర్, సింహాచలం-530028 | 290803132001784 | 23.02.2022 |
| టి.శివ ప్రసాద్, 18-63, చంద్రానగర్, గోపాలపట్నం-530027 | 290803214000802 | 01.02.2020 |

షరతులు, నిబంధనలు: 1) వేలంలో పాల్గొనదలచినవారు రూ.10,000/-లు ధరావత్తు సొమ్ము చెల్లించి వేలంలో పాల్గొనవలెను. బాకీ మొత్తంతో పాటు ఇతర ఖర్చులు ప్లస్ వడ్డీ చేర్చబడతాయి. 2) ఖాతాదారులలో ఎవరికైనా బ్యాంకు పంపిన నోటీసులు ఏ కారణం చేతనైనా అందని యెడల వారికి కూడా ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 3) ఏ విధమైన కారణం చూపకుండా వేలం షరతులు మార్చుటకు, వేలం వాయిదా వేయుటకు గాని, రద్దు చేయుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 4) ఆభరణముల నాణ్యత బరువు, తదితర విషయాలలో వేలం తదుపరి వచ్చు ఏ విధమైన ఫిర్యాదు/క్లయిమ్‌లకు బ్యాంకు వారికి ఎటువంటి బాధ్యత ఉండదు.

సంప్రదించవలసిన ఫోన్ నెం.73972 55516

తేది : 08-12-2023 సం/- బ్రాంచి మేనేజర్

## మంత్రి గుడివాడ ఎక్కడ..? -చెరువులైన పొలాలు -పంటమొత్తం వరదపాలు

విశాఖపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

మిచాంగ్ తుఫాను అనకాపల్లి జిల్లాలో కన్నీటిని మిగిల్చింది వేలాది ఎకరాల్లో వరి పంట మునిగింది రైతుల కళ్ళలో కన్నీరు సుడిగుండమైంది. తన పోలంలో వర్షపు నీరు ముగిల్చిన విషాదాన్ని జిల్లాకు చెందిన కాండ్రేగుల ఈశ్వరరావు అనే ఒక రైతు వీడియో తీసి తన బాధను వివరించడం బాధాకరం ప్రస్తుతం ఆ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌అవుతోంది. ఇంత జరుగుతున్నా మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు కనీసం పట్టలేదు భారీ తుఫానుతో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించినా కనీసం అధికారులతో సమీక్షించలేదు. రైతులకు ఓదార్పు కలిగేలా కనీసం పేపర్ ప్రకటన కూడా ఇవ్వలేందంటే ఆరుగాలం శ్రమించి పనిచేసే రైతులు పట్ల ఈ దావోస్ మంత్రికి ఎంత ప్రేమ ఉందో తెలిసిపోతుంది మూడ్రోజుల పాటు భారీ వర్షాలు కురిసి వేలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లితే కనీసం రైతుల్ని మరామర్శించలేనంత బిజీలో ఉక్కిరి బిక్కిరి అవతున్నట్టుంది. రైతన్నలకు అండగా అండగా ఉంటామని ప్రకటించిన సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రకటనకు తూట్లు పొడిచేలా అమర్‌నాథ్ వ్యవహరి స్తున్నారని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### 32వేల ఎకరాల్లో వరి మునక

అనకాపల్లి జిల్లాలో దాదాపు 32వేల ఎకరాల్లో వరి పంట మునిగింది. ఇందులో 15వేల ఎకరాల్లో పంట ఇంకా నీటిలోనే మునిగి ఉంది. మరో 22వేల ఎకురాలల్లో పొలం ఒరిగిందని వ్యవసాయ శాఖ అధికారులే చెబుతున్నారు. సమారు 10వేల ఎకరాల్లో కోతలు ప్రారంభం కాగా అందులో 5వేల ఎకరాల్లో కుప్పలు వర్షానికి తడిసి ముద్దయింది. శుక్రవారం నుంచి ప్రాథమిక సమాచారం సేకరణ ధ్యానం సేకరణ ఉంటుందని అధికారులు చెబుతున్నా ఆ మేరకు సిబ్బంది నుంచి ఎలాంటి తొందరా కనిపించడంలేదు కనీసం మద్దతు ధర దేవుడెరుగు నానిపోయి ఉన్న ధాన్యాన్ని తక్షణ కర్తవ్యంగా కోనుగోలు చేయాల్సి ఉంది తేమ అంటిన బూజు పట్టిన పంట కొనుగోలుకు ఆదేశించినా అనకాపల్లి జిల్లా యంత్రాంగం మాత్రం అలాంటి ఏర్పాట్లు ఏవీ చేసినట్టు కనిపించడంలేదు రైతు క్షేమంగా ఉంటేనే దేశానికి అన్నం దొరకుతుంది రూపాయి రెండు రూపాయలు ఖర్చు చేసి లేబర్ ను పెట్టి వరి కోసి ఇంటికి పట్టుకెల్దామని సిద్ధం చేసిన సమయంలో వర్షాలు తమ జీవితాన్ని నాశనం చేసిందని రైతు కాండ్రేగుల ఈశ్వరరావు కన్నీంటి పర్యంతమైన వీడియా వైరల్ అయి ్యంది తన మూడేకరాల్లో పంట పోయిందని కళ్లాల్లోని పంట కళ్లెదుటే పోలాల్లోకి నీరు చేరి నాశనమైపోయిందని రైతన్నలు వాపోతున్నారు. ఇంత జరిగినా జిల్లా మంత్రి గుడివాడ అమర్నాథ్ ఎక్కడ వున్నారో ఆచూకి లేదు.

ప్రభాత వార్త
రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అనకాపల్లి స్టాఫ్ రిపోర్టర్, గాజువాక రూరల్ రిపోర్టర్

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 12-12-2023 మంగళవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ నెం. 98483 06312, 90521 42215, 85002 97996

## 12వ వార్డులో 'ఏపీకి జగనన్న ఎందుకు కావాలంటే'



ఆరిలోవ, డిసెంబర్ 8, ప్రభాతవార్త

స్థానిక 12వ వార్డు పరిధిలోగల బిటిఆర్ నగర్ ప్రాంతంలో 'ఏపీకి జగనన్న ఎందుకు కావాలంటే' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ హాజరయ్యారు. అనంతరం ఆమె సచివాలయం పరిధిలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం మరియు అభివృద్ధి పనులు వివరాలు బోర్డు ఆవిష్కరించి పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఒకటోవ తేదిన తెల్లవారుజామునే అవ్వకు, తాతకు ఫించన్ అందించడం జరుగుతుందని, గ్రామ వార్డు సచివాలయం ద్వారా ఎన్నో రకాల సేవలు ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. మళ్ళీ మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్మోహాన్‌రెడ్డి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సత్తి మందారెడ్డి, కన్నెటి సుబ్బారెడ్డి, మైనారిటీ నాయకులు హుస్సేన్, ఈగల బుజ్జి, వరహాలు, బాలు పాల్గొన్నారు.

## ఏఐ-ఆధారిత అసెస్‌మెంట్‌ను పరిచయం చేసిన లీడ్

అల్లిపురం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

భారతదేశపు అతిపెద్ద స్కూల్ ఎడ్‌టెక్ కంపెనీ లీడ్, తన 9కి పైగా పాఠశాలల నెట్‌వర్క్ కోసం ఏఐ ఆధారిత అసెస్‌మెంట్ లను ప్రారంభించనట్లు ప్రకటించింది. లీడ్ ఏఐ ఆధారిత మూల్యాంకన కార్యక్రమం భారతదేశంలోని పాఠశాలలతో 11సంవత్సరాలగా పైగా పనిచేయడం ద్వారా పొందిన అకడమిక్ పరిజ్ఞానంపై రూపొందించబడింది. ప్రతి ఉపాధ్యాయుడు తన నిర్దిష్ట తరగతి గది అవసరాలకు సరిపోయే మూల్యాంకనాలను అనుకూలీకరించడానికి, నిర్వహించడానికి వీలు కల్పిస్తుంది. ఆఫ్‌లైన్ ఆధారిత , స్వయం సంచాలకంగా సమకాలీకరించబడిన లీడ్ ఏఐ ఆధారిత అసెస్‌మెంట్‌లు ప్రశ్నల రకం కూర్పు క్లిష్టత స్థాయి మొదలైన అనుకూలీకరించదగిన ఇన్‌పుట్‌ల ద్వారా అందించబడతాయి ఉపాధ్యాయులు అవసరమైన విధంగా సమీక్షించడానికి సవరించడానికి ఈ ఎంపికలు ఉంటాయి రాబోయే ఐదేళ్లలో 26మిలియన్ల పాఠశాల విద్యార్థులకు ప్రోపల్సివ్ లెర్నింగ్‌ను తీసుకురావడానికి అంతర్జాతీయంగా బెంచ్‌మార్క్ చేయబడిన బోధనా పద్ధతులతో సరికొత్త సాంకేతికతను మిళితం చేయాలని లీడ్ దృష్టితో ఈ కార్యక్రమం సర్వపాటు చేయబడింది.

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
విశాఖపట్నం మెయిన్-2 బ్రాంచ్
గ్రౌండ్ ఫ్లోర్, ఎవిఎన్ కాలేజీ డౌన్, టౌన్ కొత్త రోడ్డు, విశాఖపట్నం-530001, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇ-మెయిల్: ubin0806081@unionbankofindia.bank

డిమాండ్ నోటీసు

సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To:

అప్లికెంట్: (1). శ్రీ సూరావతి రాము, డోర్ నెం. 23-5-18, మట్టా వెంకటప్ప వీధి, గాంధీబొమ్మ దగ్గర, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530001, కో-అప్లికెంట్స్ : (2ఎ) శ్రీమతి సూరావతి దానయమ్మ, భర్త: సూరావతి రాము, డోర్ నెం. 23-5-18, మట్టా వెంకటప్ప వీధి, గాంధీబొమ్మ దగ్గర, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530001, (2బి) శ్రీ సూరావతి నర్సింగరావు, తండ్రి: శ్రీ సూరావతి రాము, డోర్ నెం. 23-5-18, మట్టా వెంకటప్ప వీధి, గాంధీబొమ్మ దగ్గర, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530001, కో-ఆబ్లిగెంట్: (3) శ్రీమతి బెహర సుజాత, తండ్రి: బెహర లక్ష్మణ, డోర్ నెం. 21-27-1, గన్నేరు వీధి, వెలంపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530001.

డియర్ సర్ / మేడమ్

విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - మీరు మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మా విశాఖపట్నం మెయిన్-2 బ్రాంచ్ నందలి శ్రీ సూరావతి రాము, శ్రీమతి సూరావతి దానయమ్మ, శ్రీ సూరావతి నర్సింగరావు అనే పేరు గల మీ లోన్ ఖాతాను తేది 29.10.2023న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచటమైనది. మీ ఖాతా నందు తేది 30.10.2023 నాటికి క్రింద చూపిన విధముగా రూ. 17,02,238.35 (అక్షరాల పదిహేడు లక్షల రెండు వేల రెండు వందల ముప్పై ఎనిమిది రూపాయలు మరియు ముప్పై ఐదు పైసలు) మరియు ఛార్జీలు కలిపి మొత్తం బకాయి పడి ఉన్నది.

| లోన్ / రుణం స్వభావం | లిమిట్ (రూ॥) | మొత్తం బకాయి (రూ॥) |
|---|---|---|
| ప్రాపర్టీ టర్మ్ లోన్ | రూ.25,00,000.00 | రూ. 17,02,238.35 |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన రూ. 17,02,238.35 (అక్షరాల పదిహేడు లక్షల రెండు వేల రెండు వందల ముప్పై ఎనిమిది రూపాయలు మరియు ముప్పై ఐదు పైసలు) మరియు తేది. 31.10.2023 నుండి మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు ప్రకారం నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

తనఖా పెట్టిన ఆస్తుల వివరములు

విశాఖపట్నం జాయింట్ ఎస్ఆర్ఒ, రిజిస్టర్డు సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 852/2005, తేది. 05.02.2005 ప్రకారం శ్రీ సూరావతి రాము మరియు శ్రీమతి సూరావతి దానయమ్మ పేరున గల ఆస్తి). విశాఖపట్నం రిజిస్ట్రేషన్, (గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, శివాలయం గుడి వార్డు, మట్టా వెంకటప్ప వీధి, బ్లాక్ నెం. 3, సర్వే నెం. 181, డోర్ నెం.23-5-18 నందు మొత్తం 131.07 చ॥గ॥ లేదా 109.591 చ॥మీ॥ విస్తీర్ణం స్థలం మరియు అందులోని ప్లింత్‌ఏరియా 600 చ॥అ॥ ఆర్‌సిసి శ్లాబ్ ఇల్లు. హద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: టి. వెంకన్న శెట్టి ఆర్‌సిసి బిల్డింగ్, పడమర: సూరావతి రాము స్థలం, ఉత్తరం: సిహెచ్. రాఘవరావు స్థలం.

1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.

2] సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలసి వస్తుందని మీరు గమనించగలరు.

3] సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

తేది: 13.11.2023, స్థలం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## వరదబాధితులకు అండగా బైరా పౌండేషన్



ఎస్.రాయవరం, డిసెంబరు 8, ప్రభాతవార్త

మిచౌంగ్ తుఫాను ధాటికి వచ్చిన వరదతో ఇబ్బందులకు గురయిన బాధితులకు బైరా పౌండేషన్ అండగా నిలిచింది. శుక్రవారం ఉదయం మండలంలోని వెంకటాపురం, పెనుగొల్లులో వరద ముంపునకు గురైన ప్రాంతాలలోని నిరుపేద కుటుంబాలకు నిత్యావ సర సరుకులను పంపిణీ చేశారు. ఆపన్నులకు బైరా పౌండేషన్ ఎల్లవేళలా ఆపన్నహస్తం అందిస్తుందని డైరెక్టర్ ఎస్కె బషీర్ అన్నారు. తెదేపా నేతలు నల్లపు రాజు వెంకటరాజు, అమలకంటి అబద్ధం అమలకంటి పాపారావు గుర్రం రామకృష్ణ ఆకేటి శాంతి పాల్గొన్నారు.

## రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుంది : ఎమ్మెల్యే గొల్ల బాబురావు



ఎస్.రాయవరం, డిసెంబరు 8, ప్రభాతవార్త

మిచౌంగ్ తుఫాను ధాటికి విలవిల్లాడుతున్న రైతాంగాన్ని ప్రభుత్వం తప్పక ఆదుకుంటుందని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. శుక్రవారం ఆయన ధర్మవరం వద్ద వరహానది ఉధృతికి ముంపునకు గురైన పంట పొలాలను పరిశీలించారు. వరికి ఎకరాకు ముప్ఫై వేల రుపాయలు వరకు పెట్టుబడి పెట్టి చివర దశకు వచ్చేసరికి గంగపాలవడంతో తీవ్రం నష్టపోయామని రైతులు తెలిపారు. మండలంలోని పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి సత్వరమే పంపించాలని వ్యవసాయాధికారులను ఆదేశించారు. ప్రకృతి ప్రకోపానికి రైతాంగం బలి కావడం నిజంగా దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులతో పాటు వ్యవసాయాధికారి సౌజన్య, ఆర్బికె సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వం కోల్పోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఉదారంగా ఆదుకోవాలి



ఎస్.రాయవరం, డిసెంబరు 8, ప్రభాతవార్త

మిచౌంగు తుఫాన్ కారణంగా వరహానది ఉప్పొంగడతో సర్వం కోల్పోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఉదారంగా ఆదుకోవాలని ఏపి రైతుసంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం ఎస్.రాయవరం మండలం, ధర్మవరం అగ్రహారం రైతుల పంట పొలాలను ఏపి రైతుసంఘం సభ్యులు పరిశీలించారు. వరద నీరు పొలాల్లో వల్ల పంట చేతికొచ్చే సమయంలో పంట నీట మునిగి, నేల మట్టమై రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగిందని రైతులు బృంద సభ్యులకు తెలిపి గోడున విలపించారు. రైతుల గోడును కళ్ళారా చూసిన రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే మానవత్వంతో స్పందించి ఉదారంగా ఆదుకోకపోతే రైతులు వ్యవసాయం చేయడం కష్టమన్నారు. ఇప్పటికే వ్యవసాయ పెట్టుబడులు భారీగా పెరిగి, పండిన పంటలకు గిట్టుబాటు లేక తీవ్రంగా వ్యవసాయానికి దూరమవుతున్నారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఆరుగాలం కష్టపడి అప్పులు చేసి ఎకరానికి ముప్పై వేల నుండి ఐదు వేల వరకు పెట్టుబడులు పెట్టిన పంట చేతికి వచ్చి రేపోమాపో కోతలు కోద్దామనుకున్న సమయంలో మిచౌంగ్ తుఫాన్ పంటలను నేల మట్టం చేసి రైతును కోలుకోలేని దెబ్బతీసిందన్నారు. ప్రభుత్వం స్పందించి పంటలు నష్టపోయిన రైతులను ఏ స్థాయిలో ఎంత పంట నష్టపోయినా నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లబాబూరావుకు విన్నవించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజుతో పాటు రైతులు ఎస్.గోవిందరావు, ఎస్.వెంకటరమణ, కె.రాము, కె.రమణ, ఎం.కుమారి, జి.భూపతి, ఎం.వరహాలరావు,జి.సాయి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు



నర్సీపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

నర్సీపట్నం ఉత్తరవాహిని తీర ప్రాంతంలో వెలిసిన శ్రీరమాసమేత సత్యనారాయణస్వామి ఆలయంలో కార్తీక ఏకాదశి పురస్కరించుకొని శుక్రవారం శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రామం ఆధ్వర్యంలో ఈ వ్రతాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో దంపతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



నర్సీపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలోని హైస్కూల్లో చదువుతున్న పదో తరగతివిద్యార్థులకు అల్లాడ చారిటబుల్ ట్రస్ట్ తరఫున శుక్రవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ అల్లాడ సురేష్ మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులకు తమ వంతు సాయంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయులు, హరి చారిటబుల్ ట్రస్ట్ అధినేత హరి, ఈఓ చక్రవర్తి, రామచంద్ర, చిరంజీవి, దుర్గ పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో వాహనాల తనిఖీ



నర్సీపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

నర్సీపట్నం టౌన్ సీఐ సమ్మి గణేష్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహన చోదకులపై కేసులు నమోదు చేశారు. సీఐ మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిని, త్రిబుల్ రైడింగ్ చేస్తున్న వారిపై కేసులు నమోదు చేశారు. తనిఖీల్లో ఎస్ఐ సుధాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధురాలిపై దాడి చేసి బంగారం అపహరించుకుపోయినా ఆటో డ్రైవర్

### ఈ కేసులో ఇద్దరు అరెస్ట్ -విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన డిఎస్పి పి.శ్రీనివాసరావు -కేసు ఛేదించేందుకు మూడు టీంలు ఏర్పాటు



యలమంచిలి, డిసెంబర్ 8, ప్రభాతవార్త

వృద్ధురాలిని తన ఆటోలో ఎక్కించుకుని గమ్యస్థానానికి చేరుస్తానని మాయ మాటలు చెప్పి చివరకు ఆమెపై దాడి చేసి మెడలోని మూడు తులాల బంగారాన్ని అపహరించిన ఆటో డ్రైవర్ అతని సహకరించిన మరో వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు డిఎస్పీ పి.శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం యలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ వెల్లడించారు. ఈనెల రెండో తారీకు మధ్యాహ్నం చవితిని చిలకమ్మ వైఫ్ ఆఫ్ తాతారావు 70సం.లు అనకాపల్లికి చెందిన ఈమె తన పెద్ద కూతురు ఇంటికి రాంబిల్లి మండలం పంచదార్లకు వెళ్ళుట కోసం అనకాపల్లిలో ఆటోలో ఎక్కి ఆటో డ్రైవర్ ఆటోనం సర్వీస్ చేస్తూ ఆమెను ఎలమంచిలి టౌన్కి తీసుకువచ్చి అక్కడనుండి ఆమెను రేగుపాలెం హైవే వైపుకు తీసుకెళ్లి అక్కడ నుండి ఎలమంచిలి మండలం కొత్తలి ములకలపల్లి గ్రామం వైపు ఉన్న పోలవరం కాలవ ప్లై ఆటోను తీసుకెళ్లి ఆటోను ఆపి ఆమెను భయపెట్టి బెదిరించి ఆమె మెడలోని మూడు తులాల బంగారు గొలుసు లాక్కొని ఆమె తలపై రాయితో కొట్టడంతో ఆమె స్పృహ తప్పి పడిపోయింది. కొద్దిసేపటికి సమీపంలో కొత్త గ్రామస్తులు ఇద్దరు వచ్చి ఆమెను ఆటోలో ఎలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేయగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు టీములుగా ఏర్పడి సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించగా ఆటో నెంబర్ను ఆటో డ్రైవర్ గుర్తించి అతనికి సహకరించిన స్నేహితుడు తోటి ఆటో డ్రైవర్లు కూర్మన్నపాలెం హైవే జంక్షన్ వద్ద అదుపులోకి తీసుకుని బంగారం అమ్మిన నగదును ఆటోను సీజ్ చేసి ఆటో డ్రైవర్ను, సహకరించిన ఇద్దరిని అరెస్ట్ చేసి వారిని కోర్టుకు తరలించడమైనది ఈ కేసును ఎంత తొందరగా చాకచక్యంగా నిందితులను పట్టుకోవడంతో ఎలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ గఫూర్, రూరల్ ఎస్సై సన్నీ బాబు టౌన్ ఎస్ఐ పాపి నాయుడు సిబ్బందిని అభినందిస్తున్నట్లు తెలిపారు. ఆటోలో ప్రయాణం చేసేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిఎస్పీ ప్రయాణికులను కోరారు.

### పి.ఎర్రగొండ గురుకుల బాలికల కళాశాలలో

## మహిళా ప్రిన్సిపాల్ని నియమించాలి : లోతా రామారావు



రాజవొమ్మంగి, డిసెంబరు 8, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా ఎర్రగొండ గురుకుల బాలికల కళాశాలలో బాలికలు ఇబ్బందుల నేపథ్యంలో తక్షణం మహిళా ప్రిన్సిపాల్ నియమించాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు డిమాండ్ చేశారు. వై.రామవరం మండలం పి.ఎర్రగొండ గురుకులం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు సస్పెండ్ చెయ్యాలన్నారు. ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో జటిపిఎ కళాశాల గేటు ముందు విద్యార్థులు ఆందోళన చేపట్టారని తెలిపారు. ఈ కళాశాలలో ఉన్న సమస్యలు పరిష్కారం చెయ్యాలని కళాశాలకు వచ్చిన గురుకులం జాయింట్ సెక్రటరీకి విద్యార్థులు వ్రాతపూర్వకంగా వ్రాసి ఇచ్చామన్నారు. అలాగే ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు నవంబర్ నెల 25వ కళాశాలను సందర్శించినప్పుడు విద్యార్థులు సమస్యలు పై గత నెల 29న ప్రాజెక్టు అధికారి రంపచోడవరం వారికి ఫిర్యాదు చెయ్యగా ఆయన మీద చర్యలు తీసుకొకపోవడంతో కళాశాల గేటు ముందు ధర్నా చేపట్టారన్నారు. ఏకలవ్య ప్రిన్సిపాల్ రామకృష్ణ ధర్నా వద్దకు వచ్చి నాకు ప్రిన్సిపాల్ ఇంఛార్జ్ అప్పగించడం జరిగిందన్నారు. గురుకులం సెక్ జాయింట్ సెక్రటరీకి ఫోన్ చెయ్యగా ఆయన మాట్లాడుతూ, ప్రిన్సిపాల్పై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో తాత్కాలికంగా విద్యార్థినిలు ఆందోళనను విరమించారని తెలిపారు, ప్రిన్సిపాల్ని సస్పెండ్ చెయ్యని యెడల పిల్లలు, పిల్లలు తల్లిదండ్రులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిక చేయడం జరిగిందన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే తక్షణం ప్రిన్సిపాల్ని ఉద్యోగం నుండి తొలగించాలని బాలికల కళాశాలలో మహిళ ప్రిన్సిపాల్ను మాత్రమే నియమించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని రామారావు హెచ్చరించారు.

## తీవ్రంగా గాయపడ్డ వృద్ధుడు



యలమంచిలి, డిసెంబర్ 8, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో వైఎస్సార్ కూడలి సమీపంలో వృద్ధుడు పైకి కార్ ఢీ కొట్టిన సంఘటనలో వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల్లోకెళ్తే శుక్రవారం సాయంత్రం మెయిన్ రోడ్ వైఎస్ఆర్ విగ్రహం వద్ద రోడ్డు పక్కన కూర్చుని ఉన్న వృద్ధ పైనుంచి కారు ఢీ కొట్టిన సంఘటనలో వృద్ధుడు ఘనంగా గాయాలయ్యాయి. వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వినియోగదారులు చట్టంపై గిరిజన విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం



రాజవొమ్మంగి, డిసెంబరు 8, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం జడ్డంగి గ్రామంలో గల గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం హెచ్.ఎం.వారాతి శైలజ అధ్యక్షతన జిల్లా వినియోగదారుల సంఘం జిల్లా సెక్రటరీ డొక్కలూరి సంగీత ఆధ్వర్యంలో వినియోగదారుల విద్యపై విద్యార్థినులకు అవగాహన సదస్సును నిర్వహించారు. నిత్యావసర వస్తువుల నాణ్యత, కాలం చెల్లిన వస్తువులను ఎలా గుర్తించాలనే అంశాలను వివరించారు. సామాన్లు కొనేటప్పుడు బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని అధ్యక్షులు చవల రాజు అవగాహన కల్పించారు. నాణ్యత లేని సరుకులు వినియోగించడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలను తెలిపారు. ఈకార్యక్రమంలో హెచ్.ఎం వారాతి శైలజ, జిల్లా సెక్రటరీ డొక్కలూరి సంగీత, అధ్యకులు చవల రాజు, వైస్ ప్రెసిడెంట్ పి.చిన్నాలుదొర, సెక్రటరీ గోరా బాలరాజు, ఆర్.నరేష్, సి.హెచ్ రాజు, బి.నాగార్జున, మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా స్వామినాయుడు



రాజవొమ్మంగి, డిసెంబరు 8, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా అల్లి స్వామి నాయుడు శుక్రవారం విధుల్లోకి చేరారు. ఎన్నికల నేపథ్యంలో కొయ్యూరు నుండి బదిలీ వచ్చారు. రాజవొమ్మంగి సి.ఐ షేక్ బాజీలాల్ కొయ్యూరు బదిలీపై వెళ్లారు. సి.ఐ స్వామి నాయుడును ఎస్.ఐ వెంకయ్య, రఘునాధరావు, ఆడిసినల్ ఎస్.ఐ జాన్ కుమార్లు కలిసి ఆహ్వానించారు. సారాయి, గంజాయి, అసాంఘిక కార్యక్రమాలను ఉపేక్షించేబోమన్నారు. చట్టప్రకారం చర్యలు తీసుకొంటామని తెలిపారు.

## 10న చేరుకుంపాలెంలో ఉచిత కంటి వైద్య శిబిరం : సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు



రాజవొమ్మంగి, డిసెంబరు 8, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం చేరుకుంపాలెం ఎంపీపీ పాఠశాల ఆవరణలో ఈ నెల 10న కాకినాడ అంజు కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు తెలిపారు. కంటి సమస్యతో బాధపడేవారు వైద్య శిబిరానికి వచ్చి వైద్య సేవలను పొందాలని అన్నారు. ఆపరేషన్ కూడా ఆరోగ్య శ్రీ పథకం ద్వారా చేయడం జరుగుతుందని సర్పంచ్ నాగేశ్వరరావు వెల్లడించారు.

### ఉపమాక వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న

## రేంజ్ డీఐజీ హరికృష్ణ దంపతులు -ఆలయంలో ప్రత్యేక పూజలు





నక్కపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త

విశాఖ రేంజ్ డీఐజీ హరికృష్ణ కుటుంబ సభ్యులతో గురువారం మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామిని కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. ముందుగా ఆలయ మర్యాదలు ప్రకారం డీఐజీ హరికృష్ణ దంపతులకు ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాద్ ఆచార్యులు, ఇన్స్పెక్టర్ కూర్మేశ్వరరావులు కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, సన్నాయి మేళాలతో ప్రదక్షిణ చేయించారు. అనంతరం గోత్రనామాలతో ప్రసాదాచార్యులు పూజా కార్యక్రమంలో నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో నీరాజనం మంత్రపుష్పాలు, తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రములు, ఆశీర్వచనం తోపాటు స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ చరిత్ర కలిగిన ఉపమాక వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం ఎంతో మధురానుభూతిని నింపిందని అన్నారు. ఆయనతోపాటు నక్కపల్లి సిఐ జి,అప్పన్న, ఎస్ఐ ఏ విభూషణరావులు ఉన్నారు.

## వివి ప్యాడ్స్పై ఓటరులకు అవగాహన..



నక్కపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త

ఎన్నికల్లో ఓటర్లు అవగాహన కలిగి ఓట్లు వేసే విధంగా అవగాహన కల్పించేందుకు తహశీల్దార్ కార్యాలయంలోని పీఎస్లవారీగా వివి ప్యాడ్స్ పైన అవగాహన కల్పిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అంబేద్కర్, ఉప తాసిల్దార్ ఎంవిఎస్ నీరజ, ఎన్నికల డిటి తాతాచార్యులుల సారధ్యం ఒక వివి ప్యాడ్స్ను ఏర్పాటు చేయగా వచ్చిన ప్రజలకు ఏర్పాటు చేసిన సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. మరో పక్క సెక్యూరిటీతో కలిసి గ్రామాల్లో పిఎస్ల వారీగా ఓటర్లులకు వారి ఓటు హక్కు ఉపయోగించుకునేటప్పుడు వేసిన ఓటు సక్రమంగా ఉందా లేదా అనేది ఈవీఎం వివి ప్యాడ్స్ ద్వారా తెలుసుకునేటట్లు అది ఏవిధంగా సాధ్యమవుతుందనేది అవగాహన కల్పిస్తున్నారు 90 రోజులు పాటు గ్రామాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని, గతంలో ఓటు ఉపయోగించుకునేది సక్రమంగా లేదనేది అనుమానాలు ఉండేవని అటువంటి లేకుండా ఉపయోగించుకున్న ఓటు నేరుగా పోలింగ్ బూత్ వద్ద చూసుకునేటట్లు ఈ పాడ్స్ను ఏ విధంగా ఉపయోగించుకోవచ్చు అవగాహన కల్పిస్తున్నామని తహశీల్దార్ అంబేద్కర్ చెప్పారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన వివి ప్యాడ్స్ పైన తహశీల్దార్ అంబేద్కర్ ఓటర్లకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గణాంక శాఖ అధికారిని రమణి తోపాటు బంగారుపాప, జూనియర్ అసిస్టెంట్ ఎం.కన్నబాబులు ఉన్నారు.


## కోర్టులో వీసం వర్గీయులకు ఊరట...!



నక్కపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త

జన్మభూమి సభలో జరిగిన గలాటా విషయంలో ఒక అధికారి వైకాపా రాష్ట్ర నేత వీసం రామకృష్ణునితోపాటు నలుగురిపై కోర్టును ఆశ్రయించిన కేసు విషయమై శుక్రవారం తన వర్గీయులకు ఊరట లభించింది. 2017సం.లో నక్కపల్లి సచివాలయం వద్ద జరిగిన జన్మభూమి సభలో అప్పట్లో పనిచేసిన ఎండిఓ జగన్మోహనరావులో రేషన్ కార్డు విషయంలో నిలదీసిన విషయంలో గలాటా చోటుచేసుకుని విషయం తెలిసినదే! తనపై దాడి చేశారంటూ రామకృష్ణతో పాటు కొల్నాటి దుర్గాప్రసాద, అల్లాడ కొండబాబు, అల్లాడ బాబ్జి, వీసం శ్రీనుల పైన కేసు పెట్టారు. ఆ మేరకు వీరుపై కోర్టుని ఆశ్రయించగా ఈ కేసు ఏడు సంవత్సరాల పాటు వాదాపు వాదాలు కొనసాగాయి. ఈ మేరకు ఎలమంచిలి కోర్టులో సరైన సాక్షాదారాలు లేని కారణంగా ఈ కేసును శుక్రవారం సంబంధిత కోర్టు న్యాయమూర్తి కొట్టివేసినట్లు వేసం తరుపున లాయర్ సుభాషిని స్థానిక విలేకరులకు తెలిపారు.

## అంగన్వాడి సెంటర్కి సరుకులు..



నక్కపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త


మిచాంగ్ తుఫాన్ కారణంగా మండలంలోని నక్కపల్లి పట్టణంలో ఉన్న వీవర్స్ కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రానికి పాడైన సరుకులను దృష్టిలో ఉంచుకొని కాలనీ యువకులు శుక్రవారం బియ్యం అందజేశారు. తుఫాన్ కారణంగా కేంద్రంలో ఉన్న సరుకులు వాడేని విషయం తెలిసినదే ఇది దృష్టిలో ఉంచుకొని వైఎస్ఆర్ యూత్ నాయకులు 25 కేజీలు బియ్యం కేంద్ర నిర్వాహకురాలు దుర్గారాణికి అందజేశారు. వార్డు సభ్యులు మామిడి వరహాల బాబు, కల్లూరి మహేష్, గుద్దటి త్రిమూర్తులు, చేపల లోవరాజు, కల్లూరి సత్తిబాబు, మేడేటి శివలు ఉన్నారు.

## ఆ..ఇద్దరు ప్రజాప్రతినిధులు వారికి శుభాకాంక్షలు



నక్కపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త

భర్త మండల పరిషత్ ఉపాధ్యక్షులు, భార్య నక్కపల్లి ఎంపీటీసీ వీరి ఇరువురు ఒక ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనేందుకు రావడంతో నక్కపల్లి ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం వారి ఇరువురిని అభినందించారు. శుక్రవారం మండల పరిషత్ అధ్యక్షులు వీసం నానాజీ, భార్య దేవి ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వారిని ఆమె అభినందించారు.



నక్కపల్లి పోలీస్ స్టేషన్ను శుక్రవారం తనిఖీ చేసిన నేపథ్యంలో పలు నేరాలు విషయాలపై సిబ్బందికి సూచనలు ఇస్తున్న జిల్లా ఎస్పీ మురళీకృష్ణ (నక్కపల్లి - ప్రభాతవార్త)

## పకడ్బందీగా ఓటరు జాబితా రికార్డులు నిర్వహించాలి

### ఓటరు జాబితా తయారీ సంతృప్తికరం -ఓటర్ల జాబితా పరిశీలకులు, ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు



పాడేరు,డిసెంబర్8,ప్రభాతవార్త

పకడ్బందీగా ఓటరు జాబితా రికార్డులు నిర్వహించాలని ఓటరు జాబితా పరిశీలకులు ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామల రావు అన్నారు. జిల్లాలోని మూడు అసెంబ్లీ నియో జక వర్గాల ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారు లు, బూత్ స్థాయి అధికారులతో ఓటరు జాబితా తయారీ, రికార్డులు నిర్వహణపై శుక్రవారం కలెక్టరేట్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. బూత్ స్థాయి అధికారులు ఎన్నికల జాబితా రికార్డులు నిర్వ హణలో తగిన జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు. ఓటరు నమోదు, తొలగింపు, మార్పు చేర్పులకు దరఖాస్తు చేసిన వ్యక్తులకు తప్పని సరిగా ఎకనాలెడ్జ్మెంట్ ఇవ్వాలని సూచించారు. ఓటర్ల ఫోటోలు సక్రమంగా ఉండాలని, స్టాంపుసైజ్ ఫోటోలు పెట్టకూడదన్నారు. నాలుగు శాతం, రెండు శాతం ఓటరు తొలగింపు ఉన్న పోలింగ్ కేంద్రాలను ఎఇఆర్ఓలు పరిశీలించాలని చెప్పారు. జంక్ క్యారెక్టర్స్, ఒకే ఇంటిలో పది ఓటర్లు ఉన్న వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి సవరణ ప్రక్రియ చేపట్టాలన్నారు. ఓటర్లను జాబితా నుండి తొలగిస్తే ఎందుకు తొలగిస్తున్నామనేది వివరంగా నమోదు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రక్రియను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అక్టోబరు 27వ తేదీ నాటికి జిల్లాలో మొత్తం 740573 మంది ఓటర్లు ఉన్నార న్నారు. అరకు వ్యాలీ నియోజవర్గం, పాడేరు నియోజక వర్గం, రంపచోడవరం నియోజక వర్గాల్లో 3,56,969 మంది పురుష ఓటర్లు, 3,83,611 మహిళా ఓటర్లు, ఇతరులు 33 మంది ఉన్నారని వివరించారు. ఈనెల 7వ తేదీ నాటికి 22,632 మంది కొత్త ఓటర్లను నమోదు చేయడం జరగిందన్నారు. అదే విధంగా నిబంధనల మేరకు మృతి చెందిన, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు 10,459 మందిని ఓటరు జాబితా నుండి తొలగించడం జరిగిందని చెప్పారు. డిసెంబరు 7వ తేదీ నాటికి మొత్తం 7,52,746 ఓటర్లు ఉన్నారన్నారు.

### రికార్డులు పరిశీంచిన పరిశీలకులు....

అంతకు ముందు బూత్ స్థాయి అధికారులతో ప్రత్యేకంగా సమావేశ మయ్యారు. జి.కె.వీధి మండలం జి.కె. వీధి, ధారకొండ, అరకు వ్యాలీ మండలం అరకు వ్యాలీ, చొంపి, పద్మాపురం బూత్ల రికార్డులను పరిశీలించారు. ఫారం 6,7,8లను తనిఖీ చేశారు. ఓటరు జాబితాపై ఓటరు ఫోటో సక్రమంగా ఉండాలని ఆదేశించారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లాలోని 22 మండలాల తహశీల్దారులు, బూత్ స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బూత్ ఏజెంట్లను నియమించండి: ఓటరు జాబితా పరిశీలకులు జె.శ్యామలరావు



పాడేరు, డిసెంబర్8, ప్రభాతవార్త

రాజకీయ పార్టీలు తమ బూత్ ఏజెంట్లను నియమించాలని ఓటరు జాబితా పరిశీలకులు ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు అన్నారు. ఎన్నికల అధికారుల సమావేశం అనంతరం కలెక్టర్లో ట్లో వివిధ రాజకీయ పార్టీల నేతలతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ బూత్ ఏజెంట్లను నియమిస్తే లోపాలు లేకుండా ఓటరు సవరణ చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ఓటరు జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకారం అందించాలన్నారు. రాజకీయ పార్టీలతో నిర్వహిస్తున్న సమావేశాలకు వివిధ పార్టీల ప్రతినిధులు హాజరవు తున్నారని చెప్పారు. పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ చింతపల్లి మండలం కొమ్మంగి గ్రామానికి చెందిన రెండు వందల ఓట్లు ఎర్రబొమ్మలు పోలింగ్ కేంద్రం పరిధిలోకి వెళ్లాయని రెండు కిలో మీటర్లు పైబడి ఉంటుందని వాటిని సవరించాలని కోరారు. పాడేరు మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ చింతపల్లి మండలం కిటుముల పంచాయతీ బూసులు కోట గ్రామానికి చెందిన ఓట్లు రెండు కిలో మీటర్లు పైబడి కొండపైన ఉన్న గ్రామం పోలింగ్ పరిధిలోకి మారి పోయాయని వాటిన సవరించాలని కోరారు.ఈ సమావేశంలో జెసి జె. శివ శ్రీనివాసు, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్, రంపచోడవం సబ్ కలెక్టర్ శుభంబన్సల్, డిఆర్ఓ పి.అంబేద్కర్, గొందూరు సర్పంచ్ సీదరి రాంబాబు,మాజీ ఎంపిపి సీదరి మంగ్లన్న దొర, సిపిఐ(ఎం) ప్రతినిధి ఎల్. సుందరరావు, బిఎస్పి ఎం.పండన్న, కాంగ్రెస్, బి.జె.పి, టి.డి.పీ.ప్రతినిధులు పాల్గొన్నారు.

## కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలుద్దాం

### తుఫాన్ నష్టాన్ని అంచనా వేయించండి: పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి -ప్రజా ప్రతినిధులకు సూచనలు



పాడేరు, డిసెంబర్8, ప్రభాతవార్త

మిచౌంగ్ తుఫాను కారణంగా పాడేరు నియోజకవర్గంలో జరిగిన నష్టాన్ని అంచనా వేయించడంలోనూ బాధితులను పరామర్శించి భరోసానివ్వడంలోనూ ప్రజాప్రతినిధులంతా నిమగ్నం కావాలని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి సూచించారు. పాడేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం పాడేరు మండల సర్పంచులు, ఎంపీటీసీలతో సమావేశమయ్యారు. తుఫాను కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని చాలాచోట్ల ఇళ్లు కూడా నేలమట్టమయ్యాయని ఆమె తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల్లోనూ ఏయే పంటలు ఎంతెంత మొత్తంలో నష్టం జరిగిందన్న వివరాలను అంచనా వేయడంలో అధికారులను అప్రమత్తం చేసే బాధ్యతను ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. మీమీ గ్రామాల పరిధిలో ఉన్న ప్రతి ఒక్కరి దగ్గరికి వెళ్లి వాళ్లకు జరిగిన నష్టాన్ని తెలుసుకొని ఆ వివరాలు అధికారులకు తెలియజేసి ప్రతి ఒక్కరినీ ఆదుకునే విషయంలో చొరవ చూపాలని చెప్పారు. బాధితులను ఆదుకోవడంలో జగన్మోహన్ రెడ్డి చురుగ్గా స్పందిస్తున్నారో గ్రామీణ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉన్నటువంటి ప్రతినిధులు అందరూ కూడా అదే స్థాయిలో స్పందించి ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడే మనం వారికి అండగా నిలవాలని అందుకే ఏ చిన్నపాటి నష్టం జరిగినా దానికి పరిహారం వచ్చే విధంగా అధికారుల అంచనాల్లో ఆ నష్టం పోయిన వివరాలు నమోదయ్యేలా ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సూచించారు.

## పేట నియోజకవర్గంలో రైతులను అతలాకుతలం చేసిన మిచౌంగ్ తుఫాన్


### 10 వేల ఎకరాల్లో నీట మునిగిన వరి పంట:రూ.20 కోట్ల మేర నష్టం -తీవ్ర ఆర్థిక సంక్షోభంలో బాధిత అన్నదాతలు



పాయకరావుపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త

వరి పంటపై ఆధారపడి జీవనం సాగిస్తున్న పాయకరావుపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాలలోని అన్నదాతను గత కొద్ది రోజుల క్రితం ఏర్పడిన మిచౌంగ్ తుఫాన్ నిట్ట నిలువునా ముంచేసింది. తుఫాన్ కారణంగా నియోజకవర్గంలోని కోటవురట్ల ఎస్ రాయవరం నక్కపల్లి పాయకరావుపేట మండలాల్లో మరి కొద్ది రోజుల్లో చేతికంది వస్తాదనుకున్న10 వేల ఎకరాల్లో వరి పంట వరద ముంపునకు గురికాగా రూ.20 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ శాఖ అధికారుల ప్రాథమిక అంచనాన్ని బట్టి తెలుస్తోంది. తీవ్ర వరద తాకిడి ఫలితంగా నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 15550 మంది బాధిత రైతులు స్వాధం చిందించి ఆరుగాలం శ్రమించి పండించిన వరి వరి పంట కాస్త వరద పాలు కావడంతో ఏం చేయాలో తెలియని అయోమయ పరిస్థితిలో బాధిత రైతన్నలు కొట్టుమిట్టాడుతున్నారు. వేలాది ఎకరాల్లో వరి నీట మునగడంతో తీవ్ర గుండె కోతకు గురైన అన్నదాతలంతా వేరే దారి లేక తుఫాను దెబ్బకు చతికిల పడిపోయారు. ప్రభుత్వ అధికార యంత్రాంగం దీనిపై తక్షణం స్పందించి బాధిత రైతులకు నష్టపరిహారంతో పాటు తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన రైతన్నలో ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు. వ్యవసాయ శాఖ ఇన్చార్జ్ సహాయ సంచాలకులు ఉమా ప్రసాద్ వివరణ పాయకరావుపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో పదివేల ఎకరాల్లో వరి పంట పాడైనట్లు ప్రాథమిక గణాంక వివరాలను బట్టి తెలుస్తోందని పాయకరావుపేట డివిజన్ వ్యవసాయ శాఖ ఇన్చార్జ్ సహాయ సంచాలకులు ఉమా ప్రసాద్ శుక్రవారం ప్రభాత వార్తకు తెలిపారు. నియోజకవర్గంలోని కోటవురట్ల, ఎస్.రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట మండలాల్లో 2023 ఖరీఫ్ సీజన్లో 15,550 ఎకరాల వరి సాధారణ విస్తీర్ణం కాగా, అప్పట్లో తలెత్తిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా 13880 ఎకరాల్లో వరి పంట వేసినట్లు ఇంచార్జ్ ఏడి ఉమా ప్రసాద్ రావు తెలిపారు. కోటవురట్ల, ఎస్.రాయవరం మండలాల్లో అధికశాతం వరి పంట దెబ్బతినగా, నక్కపల్లి, పాయకరావుపేట మండలాలలో ఒక మోస్తరు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. మొత్తానికి తుఫాన్ ప్రభావం కారణంగా నియోజకవర్గంలో రూ.20 కోట్ల మేర నష్టం వాటిలినట్లు ప్రాథమిక అంచనాలను బట్టి తెలుస్తోందని చెప్పారు. భారీగా సంభవించిన తుఫాను ముంపు నష్టానికి సంబంధించి ఈ నెల 10న వ్యవసాయ శాఖ అధికారులు, వీఆర్వోలు, గ్రామ వ్యవసాయ సహాయకులు, ఆదర్శ రైతులు, వాలంటీర్లు తదితర సిబ్బంది సహాయంతో పూర్తిస్థాయిలో ప్రాథమిక అంచనా రూపొందించడం జరుగుతుందన్నారు. ఆ తర్వాత పూర్తిస్థాయి వరి పంట నష్టాన్ని నిర్ధారిస్తారని పాయకరావుపేట డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఉమా ప్రసాదరావు తెలిపారు.

## నక్కపల్లి పోలీస్స్టేషన్ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మురళీకృష్ణ..



నక్కపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త

జిల్లా పోలీసు అధికారి మురళీకృష్ణ శుక్రవారం సాయంత్రం నక్కపల్లి పోలీస్ స్టేషన్ను తనిఖీ చేశారు. స్టేషన్కు వచ్చిన ఆయనకు సీఐ జి.అప్పన్న ఆధ్వర్యంలో ఎస్సై ఏ.విభూషణరావు, సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ మురళీకృష్ణ గౌరవవందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ చుట్టూ పరిశీలించిన ఆయన పలు నేరాలకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎస్సై ఏ విభూషణరావు పనితీరును అభినందించారు. నేరాలు అదుపుకు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అందుకు ప్రత్యేకమైన కార్యక్రమాలు గ్రామాల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రధానమైన సెంటర్లో సిగ్నల్ లైట్స్ ఏర్పాటు చేసేటట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టేషన్కు వచ్చిన ఫిర్యాదుదారున్ని స్నేహపూర్వకంగా పలకరించి కేసు వివరాలు తెలుసుకొని పలు సూచనలు చేయాలని సిబ్బందికి సూచించారు. ఎస్పీతోపాటు డివిజనల్ ఏఎస్పీ అదిరాజ్సింగ్ రాణా ఉన్నారు.



# విద్యార్థులకు రూ.25 వేల ఆర్థిక సాయం అందజేత

విశాఖపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గం స్థానిక జీవీఎంసీ 18వ వార్డు ఎంవిపి కాలనీ సెక్టార్ 9 ప్రాంతానికి చెందిన స్కూల్ ఫీజులు నిమిత్తం ఇద్దరు విద్యార్థులకు 25వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి తమ దాతృత్వాన్ని విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ చాటి చెప్పుకున్నారు. ఈక్రమంలో విశాఖ లాసన్స్ బేకాలనీ విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ క్యాంపు కార్యాలయంలో విద్యార్థుల తల్లి ఉమ్మడి హారిక (28) కు ఎంవివి సత్యనారాయణచేతుల మీదుగా అందజేశారు. అయితే జీవితంలో తల్లి హారిక భర్త అనారోగ్య కారణంగా మృతి చెందిన నేపధ్యంలో కుటుంబ పోషణ, స్కూల్ ఫీజులు చెల్లించే విషయంలో ఇబ్బందులు తలెత్తడంతో విషయం తెలుసుకున్న ఎంపీ ఎంవివి సత్యనారాయణ కి వారికి సహాయం చేయడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు.

# అభివృద్ధి పనులకు ఆడారి శంకుస్థాపన

విశాఖపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

ఉప్పర కాలనీలో సిసి రోడ్లు, డ్రైన్స్ నిర్మాణానికి రూ. 20 వేల లక్షలతో ములగాడ కాలనీలో సీసీ రోడ్లు, సిసి డ్రైన్స్ మరమ్మతులకు రూ. 7.22 లక్షలతో, ఎయిరుపోర్టుకాలనీలో సిసి రోడ్లు డ్రైన్స్ స్లేప్స్ మరమ్మతులకు రూ. 5లక్షలతో గొందేసివానిపాలెం లో సీసీ రోడ్లు, డ్రైన్స్ మరమ్మతులకు రూ.7.78 లక్షలతో, గుల్లల పాలెం దగ్గర శ్రీహరిపురం మెయిన్‌రోడ్ నుంచి హెచ్‌పిసిఎల్ కాంపౌండ్ వాల్ వరకు స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ నిర్మాణానికి రూ. 41.40 లక్షలతో వైఎస్‌ఆర్‌సిపి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఉప్పర కాలనీలో రూ. 19.80లక్షలతో నిర్మించిన సామాజిక భవనాన్ని ప్రారంభించారు. గుల్లల పాలెంలో శ్రీ విగ్నేశ్వర విశాలాక్షి సహిత శ్రీ విశ్వేశ్వర దేవాలయములో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన మంచినీటి బోరును ప్రారంభించారు. గుల్లలపాలెంలో నూతనంగా నిర్మించిన రహదారిని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ని ఆయన అన్నారు. ఆర్థిక భారం అయినప్పటికి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాలను నిర్విరామంగా కొనసాగిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా అవినీతికి తావు లేకుండా జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని అన్నారు. పశ్చిమ నియోజకవర్గం అంటే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక అభిమానం అని ఆయన అన్నారు. స్థానిక వైఎస్‌ఆర్‌సిపి నాయకులు పొడుగు రాజు, వేణుగోపాలరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, అప్పలరెడ్డి, గిన్ని శ్రీను, రామారావు, జగన్నాథం, కన్నబాబు, పి సురేష్ సత్యానందం శ్రీరామ్‌రెడ్డి వంగ శ్రీను, కోటా కృష్ణ, సచివాలయ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది, వాలంటీర్లు, మీడియా కోఆర్డినేటర్లు యువత పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాల్లో ఆడారి పర్యటన

విశాఖపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం పరిధిలో గత రెండు రోజులుగా తుఫాను కారణంగా ఎడతెరపు లేకుండా కురిసిన వర్షాలకు ముంపునకు గురైన లోతట్టు ప్రాంతాల్లో శుక్రవారం పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పర్యటించారు. ఈమేరకు 59వ వార్డు పరిధి ములగాడ హౌసింగ్ కాలనీ న్యూ ఎక్స్ సర్వీస్ మన్ కాలనీలోఎమ్మార్వో వీరభద్రయ్యతో కలిసి పర్యటించి ప్రస్తుత పరిస్థితిని సమీక్షించారు. ములగాడ హౌసింగ్ కాలనీలో కూలిన నక్కవాని పాలెం సచివాలయం ప్రహరీ గోడ , న్యూ ఎక్స్ సర్వీస్ మేన్ కాలనీలో కూలిన ఇంటిని పరిశీలించారు. ప్రస్తుత పరిస్థితులను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. తాత్కాలికంగా కాకుండా శాశ్వత ప్రాతిపదికన కొండవాలు ప్రాంతాల్లో ప్రహరీలు నిర్మాణానికి లోతట్టు ప్రాంతాల్లో ముంపును గురవకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వోకి సూచించారు. గెడ్డలను, పరిశీలించి తక్షణమే పూడికలు తొలగించాలని ఎమ్మార్వో సూచించారు అదే విధంగా యుద్ధ ప్రతిపదికన ముంపు నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యాధులు ప్రబల కుండా పారిశుద్ధ్య పరిస్థితిని మెరుగుపరచాలని సానిటేషన్ సిబ్బందికి సూచించారు. వర్షాల కన్నా నష్టపోయిన బాధితులను ప్రభుత్వం తరపున సాయం అందేలాగా చూస్తానని హామీ ఇచ్చారు ముంపు ప్రభావిత ప్రాంతాల బాధితులకు అందుబాటులో ఉండాలని స్థానిక నాయకులను సూచించారు. వైయస్సార్ టియుసి పశ్చిమ నియోజకవర్గం ట్రేడ్ యూనియన్ ఇంచార్జ్ పుర్రె సురేష్ వార్డు అధ్యక్షులు రేపల్ల సత్యనారాయణ, రెవిన్యూ శానిటేషన్, సిబ్బంది, వార్డు వైసిపి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో 8 కోట్ల మొబైల్ వినియోగదారులు

7వ పేజీ తరువాయి..

భావిస్తోందని టెలికాం టవర్స్ ఏర్పాటు ఆప్టికల్ ఫైబర్ కేబుల్ విస్తరణ వంటి టెలికాం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ త్వరితగతిన ఏర్పాటుచేయడం ద్వారా రైట్ ఆఫ్ వే ఆమోదం క్రమబద్ధీకరించి వేగవంతం చేసేందుకు 2022 మే 14న గతిశక్తి పోర్టల్‌ను ఆవిష్కరించినట్లు తెలిపారు. గతిశక్తి పోర్టల్ దేశంలో 36రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలను అనుసంధానం చేయడంతోపాటు రైల్వే రోడ్ రవాణా జాతీయ రహదారుల పర్యావరణ అడవులు, వాతావరణ మార్పు రక్షణ శాఖ వంటి మంత్రిత్వ శాఖలతో అనుసంధానం చేస్తుందన్నారు. పోర్టల్ ఆవిష్కరణ అనంతరం ఆర్‌ఒడబ్ల్యు ఆమోద సమయం గణనీయంగా తగ్గించిందన్నారు. దేశవ్యాప్తంగా 738 జిల్లాల్లో 3.99లక్షల బీటీఎస్‌లు ఏర్పాటు చేసి ప్రపంచంలోనే అత్యంత వేగంగా 5జీ నెట్ వర్కును విస్తరించే దేశం సరసన ఇండియా నిలిచిందని అన్నారు. అలాగే దేశంలో 2014మార్చి నాటికి ఏర్పాటు చేసిన బీటీఎస్‌ల సంఖ్య 6.42లక్షల చేరిందని మంత్రి తెలిపారు.

**మత్స్యకారుల కోసం ఏపీకి 4484 ట్రాన్స్‌పాండర్స్**

నేషనల్ రోల్‌అవుట్ ప్లాన్ కింద ఏపీకి 4844 ట్రాన్స్‌పాండర్స్ కేటాయించినట్లు కేంద్ర మత్స్య శాఖ పశుసంవర్ధక శాఖ డైరీయింగ్ శాఖ మంత్రి పర్షోత్తం రూపాల వెల్లడించారు. రాజ్యసభలో విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ రీసర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టం బయోఫ్లాక్, రాజ్యాన్వాయర్ కేజెస్, సీకేజెస్, వాల్యూ యాడెడ్ ఎంటర్‌ప్రైజెస్ ఆమోదం వంటి టెక్నాలజీ జోడించడం ద్వారా భూమి నీటి వనరులు సార్థవంతంగా ఎక్కువగా వినియోగించుకుని నీటి నాణ్యత నిర్వహణ మెరుగుపడడం వ్యాధుల అదుపులోకి రావడం తద్వారా రాష్ట్రంలో చేపల ఉత్పత్తి ఉత్పాదకత గణనీయంగా పెంపునకు సాధ్యపడిందని ఏపీ కేంద్రానికి సమర్పించిన నివేదికలో పేర్కొందన్నారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద టెక్నాలజీ ఇన్ఫ్యూజన్‌లో భాగంగా ఏపీలో మూడేళ్లలో 1292 ప్రధాన మైన కార్యక్రమాలు ఆమోదించినట్లు మంత్రి తెలిపారు. దేశంలో మత్స్యకారుల సమగ్రాభివృద్ధికి అలాగే ఆక్వా రంగ అభివృద్ధికి కేంద్ర మత్స్యశాఖ పశుసంవర్ధక డైరీయింగ్ వంటి శాఖలకు మత్స్యకారులకు 58 ఆర్ఎఎస్ యూనిట్లు సముద్రంలో చేపల స్టాక్ పెంచేందుకు 732 కృత్రిమ రీఫ్స్ యూనిట్లు, ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాలుగు కేంద్రపాలిత ప్రాంతాల్లో వెసెల్ కమ్యూనికేషన్ సపోర్ట్ సిస్టంను ఏర్పాటు చేసేందుకు పీఎంఎంఎస్ వై కింద ఇస్రో మెరైన్ ఫిషింగ్ వెసెల్ ఆమోదించినట్లు తెలిపారు. ఇస్రోకు చెందిన న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీగా వ్యవహరిస్తోందని మంత్రి తెలిపారు.

# తప్పు ఎవరిదీ ...?

7వ పేజీ తరువాయి..

ప్రారంభించాల్సిందని రైల్వే వర్గాలు అంటున్నాయి. 106.89 కోట్లతో డీపీఆర్ తయారు చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పది కోట్ల రూపాయలను కేటాయించారు. భూమి సర్వేతోపాటు జోన్ కార్యాలయం , ఆఫీసర్ల రెసిడెన్షియల్ కాలనీ, ఇతర నిర్మాణాల లేఅవుట్ ప్లాన్ తయారీ బాధ్యత తూర్పు కోస్తా రైల్వేజోన్‌కు అప్పగించారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం బీఆర్ఎస్ రోడ్డు నిర్మాణానికి రైల్వే భూమిని బదులుగా ముడసర్లోవ 52.2 ఎకరాల భూమిలో జోన్ కార్యాలయం ఏర్పాటుకు ప్రతిపాదించారు. ఈ భూమిని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించిందని రైల్వే శాఖ అంటోంది. ఈ భూమి అప్పగించకపోవడం వల్ల రైల్వేజోన్ ఆలస్యం అవుతున్నాయని కేంద్రం ఇటీవల ప్రకటించింది. భూమి వ్యవహారం తేల్చాల్సిన బాధ్యత ఎవరిదీ. కేంద్రానిదా కాదా? చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి వెంటనే పరిష్కారమార్గాలను వెతికే వారని రైల్వే ట్రేడ్ యూనియన్లు అంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం భూములు అప్పగించడం లేదని ఎవరు నమ్మరు. విశాఖ డిఆర్ఎం కార్యాలయం దగ్గరలో వైర్‌లెస్ కాలనీలో గత అక్టోబర్‌లో రైల్వేజోన్ పనులకు శంకుస్థాపన జరిగింది. సుమారు 13 ఎకరాల్లో 8 ఎకరాల్లో రైల్వేజోన్ ప్రధాన కార్యాలయాన్ని బహుళ అంతస్థుల భవనాలు నిర్మించడానికి ప్రణాళిక తయారు చేశారు.అయితే, ఈ కార్యక్రమం ఆగిపోయింది.దేశంలో హుబ్లీ, బిలాస్పూర్, జబల్‌పూర్ వంటి రైల్వే జోన్లు ఏర్పాటు చేసినప్పుడు తాత్కాలికంగా రెండు, మూడు భవనాలు అద్దెకు తీసుకుని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం భూములు ఇవ్వలేదు. అందుకే జోన్ పనులు ప్రారంభించలేదని కేంద్రం చెప్పడం విడ్డూరంగా ఉందని బీజేపీ మినహా అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు విమర్శిస్తున్నారు. కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వానికి మంచి సంబంధాలు కొనసాగుతున్నాయి. ఈ నేపధ్యంలో విశాఖలో రైల్వేజోన్ పనులు ప్రారంభించడానికి ఏమాత్రం అడ్డంకి కాదని, కాకపోతే రాష్ట్రానికి చెందిన అధికార ప్రజా ప్రతినిధులు ఈ విషయంలో ప్రజలు అనుకున్నంత స్థాయిలో కేంద్రంపై ఒత్తిడి తీసుకురాలేకపోతున్నారని విమర్శలు వస్తున్నాయి. ముడసర్లోవలోని 52 ఎకరాలు భూమిని రైల్వేకు ఇవ్వలేదని, అందువల్ల జాప్యం జరుగుతుందని బీజేపీకి చెందిన ఎంపీ జీవీఎల్ నర్సింహారావు ఇటీవల ఆరోపించారు. ఈయన ప్రకటనపై ఉత్తరాంధ్ర ప్రజాసంఘం పెదవి విరుస్తోంది. టీడీపీకి మొదటి నుంచి విశాఖకు రైల్వేజోన్ ఇవ్వడం ఇష్టం లేదని ఆరోపణలు ఉన్నాయి.

అందువల్ల మొదటి నుంచి తూతూ మంత్రంగానే ప్రకటనలు చేయడం, ముడసర్లోవ భూములు ఇవ్వడం ప్రభుత్వానికి ఇష్టం లేదని టీడీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ అన్నారు. అయితే, రైల్వేజోన్ సమస్యను బీజేపీ, టీడీపీ వారు రాజకీయంగా వాడుకుంటున్నారు తప్ప జోన్ పనులు సాధనకు చిత్తశుద్ధి లేదు. అధికార పార్టీ పై తీవ్ర ఒత్తిడి తీసుకురావడంలో ప్రతిపక్ష పార్టీలైన టీడీపీ, బీజేపీలు పూర్తిగా విఫలమయ్యాయి. రైల్వేజోన్ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డ్రామాలు ఆడుతున్నాయని ప్రజాసంఘాలు అంటోంది. జోన్ పనులు ప్రారంభించకపోవడానికి రాష్ట్ర ప్రభుత్వం భూమి ఇవ్వలేదని , అనేక సమావేశాల్లో కేంద్ర పెద్దలు చెబుతూ వచ్చారు. ఇప్పుడు ఆ సాకు చెప్పడానికి వీల్లేదని ప్రజలు అనుకుంటున్నారు. రైల్వేజోన్ పనులు ప్రారంభించాల్సిన బాధ్యత కేంద్రానిది. రాష్ట్ర ప్రభుత్వంపై తప్పు నెట్టడం ఎంతవరకు సబబని రాజకీయ వర్గాలు అంటున్నాయి. రైల్వేజోన్ నిర్మాణం ఎప్పటికి పూర్తవుతుంది? ఇప్పటివరకు ఎన్ని నిధులు కేటాయించారు? అని ఉత్తరాంధ్ర జిల్లాకు చెందిన ఒక లోకసభ సభ్యుడు ఇటీవల లోకసభలో ప్రశ్నించారు. అసలు దక్షిణ కోస్తా రైల్వే జోన్ సాకారం అవుతుందా? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆసక్తి ఉందా, కేంద్రం చెబుతున్న విషయాలు నిజమేనా? అనే ప్రశ్నలు తలెత్తున్నాయి. ఈ విషయంపై ఇప్పుడు అన్ని వర్గాల్లో చర్చ కూడా నడుస్తోంది.

# పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు చర్యలు

విశాఖపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

పరిశ్రమల ఫ్యాక్టరీల్లో ప్రమాదాల నివారణకు ముందస్తు ప్రణాళికాయుత చర్యలు చేపట్టాలని ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్ పేర్కొన్నారు. ఆయా కంపెనీల పరిధిలో ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ మాక్ డ్రిల్స్ తప్పకుండా నిర్వహించాలని వివిధ కంపెనీల ప్రతినిధులు సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన పరిశ్రమల్లో ప్రమాదాల నివారణ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. సేఫ్టీ కమిటీలను నియమించుకోవాలన్నారు. అత్యవసర సమయంలో తక్షణమే స్పందించే విధంగా ఎమర్జెన్సీ రెస్పాన్స్ బృందాలను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. ఆయా కంపెనీలు భద్రతా చర్యలకు మాక్‌డ్రిల్స్‌కి సంబంధించిన నివేదికలు సమర్పించాలన్నారు. క్రమం తప్పకుండా స్టేఫ్టీ ఆడిట్లు నిర్వహించాలని కంపెనీలు భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. లీకేజీలు లేకుండా చూసుకోవాలని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్న చోట్ల పటిష్ట చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సేఫ్టీ బృందాలు తరచూ కంపెనీలను సందర్శించాలని అక్కడ పరిస్థితులపై నివేదికలు సమర్పించాలని సూచించారు. భవిష్యత్ కార్యాచరణ రూపొందించాలని చెప్పారు.

**21న రాష్ట్ర స్థాయి మాక్ డ్రిల్స్**

ఈనెల 21 రాష్ట్రస్థాయిలో వివిధ కంపెనీల పరిధిలో నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ ఆథారిటీలో మాక్ డ్రిల్స్ నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లాలోని కంపెనీలు భాగస్వామ్యం కావాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. జిల్లాలో గుర్తించిన ఆంధ్రా పెట్రో కెమికల్ కేంటెక్ కంపెనీల పరిధిలో జిల్లా స్థాయి మాక్ డ్రిల్స్ జరుగుతాయని జిల్లాలోని అన్ని కంపెనీలు ఆయా ప్రతినిధులను పంపించాలన్నారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం వహిస్తూ ప్రమాదాలు నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్ భాస్కరరెడ్డి ఫ్యాక్టరీస్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ వి. సురేష్, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు టివిఎస్ సేవా మద్దతు

జగదాంబ, డిసెంబర్ 8, ప్రభాతవార్త

తమిళనాడు, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్‌లోని వరదల బారిన పడిన జిల్లాల్లోని తమ వినియోగదారులకు అదనపు సేవా మద్దతును టివిఎస్ మోటార్‌కంపెనీ ప్రకటించింది. ఈ మద్దతులో భాగంగా ప్రాధాన్య మరమ్మతులు, ఐసిఇ, ఎలక్ట్రిక్‌వాహనాలకు భీమారహిత వరదసంబంధిత మరమ్మతుల కోసం ఉచిత తే సమీపంలోని టివిఎస్ మోటర్ అధీకృత సేవా కేంద్రానికి వాహనాలను తీసుకువెళ్ళే సౌకర్యం వంటివి ఈనెల8 నుంచి 18వ తేదీ వరకు అందుబాటులో ఉన్నాయని టివిఎస్ మోటార్ కంపెనీ డైరెక్టర్, సిఇఒ కెఎన్ రాధాకృష్ణన్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైచాంగ్ తుఫాను తర్వాత ఏమి జరిగిందో అది వినాశకరమైనదని, భాధిత కుటుంబాలకు మేము అండగా ఉంటామని, ప్రకృతివైపరీత్యాల నేపథ్యంలో రాజీపడే ముఖ్యమైన విషయాలలో మొబిలిటీ ఒకటిగా ఉందన్నారు. అందువల్ల వరదల వల్ల ప్రభావితమైన వాహనాల మరమ్మత్తులు, నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వడానికి మేము అదనపు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో ప్రజలు కనీసం ఈ విషయం గురించి ఆలోచించకుండా ఉండటం చేయగలరని ఆశిస్తున్నామన్నారు. టివిఎస్ అధీకృత సేవా కేంద్రాలలో ఏర్పాటు చేసిన సేవా శిబిరంలో ఏవైనా వరద సంబంధిత నష్టాలు, తక్షణ మరమ్మతుల ఆవశ్యకతకోసం వివరణాత్మక , సమగ్రమైన వాహన తనిఖీ ఉంటుందని చెప్పారు.

# బాలల హక్కులకు ప్రాధాన్యతనివ్వండి

## -రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్



జగదాంబ, డిసెంబర్ 8, ప్రభాతవార్త

ఈనెల 13వ తేదీ నుండి శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో నిర్వహించనున్న మార్గశిర మాసోత్సవాల్లో భాగంగా లక్షలాది మంది భక్తులు పెద్దలు, చిన్నారులు హాజరౌతున్న సందర్భంగా బాలల హక్కులు, పరిరక్షణలో భాగంగా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు, కమిషన్ సభ్యులు డా.గొందుసీతారాం పేర్కొన్నారు. శుక్రవారం శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఎపిఎస్‌ఆర్పిసి నేతృత్వాన ఆలయ ఉన్నతాధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షాసమావేశంలో బాలలకుసంబంధిత పలు అంశాలపై చర్చించారు.ఈ ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ ఇఒ కె.శిరీష, దేవాదాయ శాఖాధికారుల నుండి సమాచారం రాబట్టారు.తల్లిపాలు పెట్టేందుకు పత్యేక క్యాబిన్‌లు ఏర్పాటు చేయాలని, దివ్యాంగ బాలల దర్శనానికి ప్రత్యే ఏర్పాట్లుచేస్తున్నారా? పిల్లల వైద్యులతో కూడిన ప్రత్యేక వైద్య శిబిరాలు, అంబెలున్స్‌లు ఏర్పాటు చేస్తున్నారా?బాలల హక్కుల పరిరక్షణకు విఘాతం కలగకుండాఅన్ని ఏర్పాట్లు చేయనునానమని తదితర అంశాలపై ఇఒ శిరీషా చర్చించారు.అనంతరం కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు, సభ్యుడు డా.గొందుసీతారాం మాట్లాడుతూ నెలరోజులు నిర్విరామంగా నిర్వహించే మార్గశిరమాసోత్సవాల్లో బాలల హక్కులు ఎరి సంక్షేమానికి సంబంధిత అన్ని ఏర్పాట్లు చేయాల్సిందేనన్నారు. క్యూలైన్లు, బాలింతలు, దివ్యాంగ, చంటి బిడ్డలతో హాజరయ్యే భక్తులకు దర్శనం కల్పించడంలో ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని ఆదేశించారు.

# బోట్‌ఓనర్స్‌కు ఆర్థిక సాయం విషయమై కింజరాపుకు వినతి



జగదాంబ, డిసెంబర్ 8, ప్రభాతవార్త

విశాఖ పిష్పింగ్ హార్బర్‌లో అగ్ని ప్రమాదానికి గురైన బోట్ ఓనర్స్‌కు పార్టీ తరపున మత్స్యకారులకు ఆర్థిక సహాయం అందించనందుకు విశాఖపట్నం విచ్చేసిన టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడుని శుక్రవారం విశాఖ విచ్చేసిన సందర్భంగా సౌత్ నియోజకవర్గం 33వ వార్డు నుంచి టిడిపి పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, 33వ వార్డు క్లస్టర్ ఇన్‌చార్జి, టిడిపి రాష్ట్ర బిసి గవర సామాజిక వర్గం సాధికారిక సమితి సభ్యురాలు తిరుమలదేవి చక్రవర్తి కింజరాపు అచ్చెన్నాయుడి నివాసంలో మత్స్యకారుల సమస్యలపై విన్నవించారు. ఈ సందర్భంగా విల్లూరి చినతల్లి చారిటబుల్ ట్రస్టు మెమెంటోను, శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూబిసి కుల సంఘాలు అంతా ఏకతాటిపై వచ్చి నారాచంద్రబాబునాయుడిని 2024లో ఎపి రాష్ట్ర సిఎంగా చేయాలని, లాగే వార్డుస్థాయి నుంచి రాష్ట్రస్థాయి నాయకులంతా అహర్నిశలు కష్టపడి పార్టీని గెలిపించడమే ధ్యేయంగా పనిచేయాలని కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారని తెలిపారు.

# వివేకానంద సంస్థ ఉచిత అన్నదానం

జగదాంబ, డిసెంబర్ 8, ప్రభాతవార్త



ఎన్ఆర్ఐ భరత్ మట్టపర్తి వారి సహకారంతో రౌండ్ టేబుల్, లేడీస్ సర్కిల్ సభ్యుల సహకారంతో శ్రీస్వామి వివేకానంద సంస్థ ఆధ్వర్యంలో మేరీ మాత ఉత్సవాల సందర్భంగా దూరప్రాంతాల నుంచి వచ్చిన కొండగుడి భక్తులకు ఉచిత అన్నదానాన్ని నిర్వమించారు. ముఖ్యఅతిధిగా సంస్థ గౌరవాధ్యక్షులు డాక్టర్ జహీర్ అహ్మద్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఏడాది కూడా దూరప్రాంతాల నుంచి కొండగుడికి విచ్చేసే భక్తులకు ఈ ఉచిత భోజనాలను నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. కొంతమంది విదేశాల్లో ఉంటు ఇక్కడి సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను గమనించి కొండగుడి భక్తులకు ఉచిత భోజనాలు అందచేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా న్ఆర్ఐ భరత్‌కి, రౌండ్‌టేబుల్ సంస్థ వారిని అభినందనలు తెలిపారు. రౌండ్‌టేబుల్, ఏడీస్ సర్కిల్ సభ్యుల మక్సుద్ అహ్మద్, సందీప్ రెడ్డి అల్కారాజ్‌పుట్, కళ్యాణ్ ఆదిత్య, రవినల మోతు, సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పా రావుసిహెచ్ పోతురాజు, సంస్థసభ్యులు సత్తిబాబు, అప్పలకొండ, బానోజీరావు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# 28వ వార్డులో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే

## -ఎంపీ, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవివి



విశాఖపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

28వ వార్డులో కార్పొరేటర్ పల్లా అప్పలకొండ ఆధ్వర్యంలో భానోజీ నగర్ వద్ద ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సచివాలయం పరిధిలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం , అభివృద్ధి పనులు వివరాలు బోర్డు ఆవిష్కరణ చేసి అనంతరం జెండా ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విశాఖ ఎంపీ, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో గడిచిన నాలుగున్నర ఏళ్ళుగా విశాఖ ఎంతో అభివృద్ధి చెందిందని అదేవిధంగా ఈ ప్రాంతములో కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్ల నిర్మాణాలు, గెడ్డల ఆధునీకరణ పనులు వైద్య కేంద్రాలు నాడు నేడు పనుల్లో భాగంగా పాఠశాలల అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. రానున్న కాలంలో మరలా ఏపీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి గెలిపించాలని పేర్కొన్నారు. తూర్పు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, 28వ వార్డు వైసీపీ నాయకులు, పల్లా దుర్గారావు, పార్టీ శ్రేణులు, మహిళలు, గృహసారథులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక రంగానికి ఇండస్ట్రియల్ స్టేటస్ కల్పించాలి

## మంత్రి అమర్నాధ్‌కు హెూటల్ అసోసియేషన్ ప్రతినిధుల విజ్ఞప్తి

విశాఖపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

రాష్ట్రంలో పర్యాటక రంగానికి ఇండస్ట్రియల్ స్టేటస్ కల్పించాలని హెూటల్ అసోసియేషన్, ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వీరు మంత్రి అమర్నాధుని కలిసి వివిధ అంశాలపై చర్చించారు. విశాఖ నగరం పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందేందుకు అవసరమైన సూచనలు సలహాలు అందించారు. దేశంలోని 12 రాష్ట్రాలలో పర్యాటక రంగానికి ఇండస్ట్రియల్ స్టేటస్ కల్పించారని అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రతినిధులు మంత్రి అమర్నాథ్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన స్పందిస్తూ ఆయా రాష్ట్రాలలో దీనికి సంబంధించిన పాలసీ ఏ విధంగా అమలు జరుగుతుందో తెలుసుకొని తనకు వివరాలు అందం చేయాలని సూచించారు. పర్యాటక రంగానికి ఇండస్ట్రియల్ స్టేటస్ కల్పిస్తే, ఎంప్లాయిమెంట్ ఏమైనా పెరుగుతుందా? అన్న అంశంపై కూడా ఈ సందర్భంగా చర్చించారు. అలాగే విశాఖలో పర్యాటక రంగం చాలా వరకు దెబ్బతిందని, పర్యాటకుల సంఖ్య గణనీయంగా తగ్గిందని వారు మంత్రి అమర్నాథ్ దృష్టికి తీసుకువెళ్లారు. పర్యాటకంగా కొత్త ప్రాజెక్టులు అభివృద్ధి చెందకు పోవడంతో బెంగాలుకు చెందిన పర్యాటకులు ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్ ప్రాంతాలకు తరలిపోతున్నారని అసోసియేషన్ ప్రతినిధులు తెలియజేశారు. దీనిపై మంత్రి అమర్నాథ్ స్పందిస్తూ పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన భూమి ఇవ్వాలని రెవిన్యూ శాఖను కోరామని చెప్పారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో అమలు జరుగుతున్న లిక్కర్ పాలసీ లైసెన్స్ ఫీజు తగ్గించాలని వీరు మంత్రి అమర్నాధుని కోరారు. స్టార్ హెూటల్స్‌లో విక్రయించే మద్యానికి, సాధారణ బార్లలో విక్రయించే మద్యానికి చాలా తేడా ఉందని దీన్ని దృష్టిలో ఉంచుకొని స్టార్ హెూటల్స్‌లో లిక్కర్ లైసెన్స్ ఫీజు తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. దీనిపై మంత్రి అమర్నాథ్ స్పందిస్తూ పర్యాటకంగా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటాదని, అసోసియేషన్ ప్రతినిధులు ఇచ్చిన సమాచారాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి, దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

# ఐ.టి రంగంలో ప్రతి ఒక్కరూ స్కిల్స్‌పై దృష్టి పెట్టాలి

విశాఖపట్నం, డిసెంబర్ 8,ప్రభాతవార్త

ప్రస్తుత పరిస్థితుల్లో ఐ.టి రంగంలో పనిచేస్తున్న వారంతా స్కిల్స్‌పై ద్రుష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ సురేష్ బాత (అడిషినల్ డైరెక్టర్ అండ్ ఐ.వో.సి ఎస్.టి.ప.ఎల్.) అన్నారు. మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ 24వ వార్షికోత్సవం సందర్భంగా మ్యాట్ (మిలీనియం ఆప్టిట్యూడ్ టెస్ట్-2023) మెరిటోరియన్ స్కాలర్షిప్ పరీక్షలో విజయం సాధించిన వారికీ శుక్రవారం నగదు, ప్రోత్సాహక బహుమతులు ప్రధాన కార్యక్రమం జరిగింది. దీనికి చీఫ్ గెస్ట్‌గా డా.సురేష్ బాత హాజరై మాట్లాడారు. గతంలో మాదిరిగా ఐ.టి రంగంలో ఉద్యోగాలు పొందాలంటే చాలా కష్టతరంగా ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితిలో సాంకేతిక శిక్షణ చాలా అవసరమన్నారు. అనంతరం ప్రొఫెసర్ రాజా పి.పప్పు, (స్కూల్ అఫ్ బిజినెస్ డీన్, గీతం యూనివర్సిటీ) మాట్లాడుతూ కంప్యూటర్ నాలెడ్జి ఉంటే అన్నీ రంగాల్లో రాణించవచ్చని అయన పేర్కొన్నారు. డా.వై.జాహ్నవి (సి.ఎస్.ఈ. డిపార్టుమెంటు హెడ్ కృష్ణ డిగ్రీ కాలేజి) మాట్లాడుతూ ఒకప్పుడు చదువు లేకపోతే నిరక్షరాస్యులు అనేవారని ఇప్పుడు కంప్యూటర్ లిటరసీ లేకపోతే నిరక్షరాస్యులు అంటున్నారని తెలిపారు. దీనిలో భాగంగానే స్కాలర్షిప్ పరీక్షలో విజయం సాధించిన ఐదుగురు విద్యార్థులు నగదు, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. విజయం సాధించిన విద్యార్థుల వివరాలను మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సెంట్రల్ మేనేజర్ వి.రవి కుమార్ ప్రకటించారు. వీరిలో మొదటి బహుమతి సి.హెచ్.మనోజ్, (గీతం యూనివర్సిటీ) రూ.50వేలు 2వ బహుమతి జి.వి.వి.ఎస్.ఎస్.మధులత (ఆంధ్ర యూనివర్సిటీ)- ల్యాబ్టాప్, 3వ బహుమతి ఆర్.అర్జునరావు (శ్రీబాలాజీకాలేజీ)-ట్యాబ్, 4వ బహుమతి ఆర్.అమృతకాయ (సీతంకాలేజీ )-వాచ్, ఐదవ బహుమతి ఎన్.సంతోష్ కుమార్ (శ్రీబాలాజీకాలేజీ) -ట్యాగ్ అను అందజేశారు. ఈ కార్యక్రమం మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సిబ్బందితో పాటు ఆయా కళాశాల విద్యార్థులు హాజరయ్యారు.

# డ్రంక్ అండ్ డ్రైవర్లపై కొరడా

## -116 మందికి రూ.3,53,500ల జరిమాన -56 మందికి కమ్యూనిటీ సర్వీస్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో డ్రంక్ అండ్ డ్రైవర్లపై పోలీసులు కొరడా ఝులిపించారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరుస్తున్నారు. ఈ మేరకు తాజాగా పోలీసులు నిర్వహించిన డ్రంక్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిలో కొందరికి కమ్యూనిటీ సర్వీస్, మరికొంత మందికి అపరాధ రుసుము విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. పోలీసుల సమాచారం మేరకు నగర పోలీసు కమిషనర్ ఏ.రవి శంకర్ అదేశాలతో నగరంలో ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ త్రాగి మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న వారిపై క్రమం తప్పకుండా కేసులు నమోదు చేస్తున్న విషయం విధితమే. ఈ మేరకు శుక్రవారం కంచరపాలెం, భీమిలీ, పీఎం పాలెం, ఆరిలోవా, ఫోర్త్ టౌన్, గాజువాక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలలో నిర్వహించిన డ్రంకన్ - డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన వారిని కోర్టు వారి ఎదుట హాజరుపరచగా సంబంధిత మేజిస్ట్రేట్ 116 మందికి మొత్తముగా రూ.3,53,500ల జరిమానా, భీమిలీ పోలీస్ స్టేషన్ పరిధిలో 56 మందికి కమ్యూనిటీ సర్వీసు విధించినారు. కావునా త్రాగి డ్రైవ్ చేయడం వలన ప్రాణాలే పణంగా పెట్టాలని, కుటుంబసభ్యులకు ఇది తీరని శోకాలను మిగులుస్తుందని, వాహనదారులు, వాహనములు నడుపున ప్పుడు మద్యం మత్తుకి దూరంగా ఉంటూ, అప్రమత్తంగా ఉండాలని తద్వారా వాహనదారులు తమ, పాదచారుల, భద్రత కాపాడాలని, మద్యం సేవించి వాహనం నడుపుతూ జైలు శిక్షల ద్వారా వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని నగర పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# ప్రజాసేవలో అలుపెరగని నిరంతరం వాలంటీర్ అవంతి

విశాఖపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో ముచ్చర్ల గ్రామంలో రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు పాల్గొన్నారు. రెండవ రోజు పర్యటనకు విచ్చేసిన అవంతి శ్రీనివాసరావుకి స్థానికులు అడగడుగునా సాదర స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం - గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ జలజీవన్ నిధులు అంచనా విలువ రూ.167.76లక్షలతో ముచ్చర్ల గ్రామ పంచాయితీ ఇంటింటి కొళాయిలు నిర్మాణంకై అవంతి చేతులు మీదుగా శంకుస్థాపన ప్రారంభోత్సవం చేశారు. ముచ్చర్ల పంచాయితీ ప్రజలు మాకు సచివాలయం సేవలు అందేలా మాకు అవకాశం కల్పించాలని అవంతి దృష్టిలో పెట్టడంతో ఆయన వెంటనే స్పందించి విశాఖ జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున రావుతో ఒక్కరోజులోనే జీవో రప్పించి వారంలో మూడు రోజులు ముచ్చర్లలో సచివాలయం సిబ్బంది సేవలు అందించేలా చేశారు. జీవోని సంబంధిత అధికారులకు అవంతి ప్రజలు సమక్షంలో అందజేయగా స్థానికులు సంతోషం అవంతికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రెండవ రోజు పర్యటనలో భాగంగా (12 క్లస్టర్స్) 615 ఇళ్ళు గడప గడపకు వెళ్ళి నాలుగు ఏళ్ళలో వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనను అవంతి వివరించారు. నాలుగేళ్ళ పాలనపై ప్రజలు అభిప్రాయం అడగగా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా కూడా లంచం లేకుండా సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా ముఖ్యమంత్రి శాసనసభ్యులు అవంతి అందిస్తున్న పాలన వలన నేరుగా మా వద్దకే పాలన అందింస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలతో అవంతి మాట్లాడుతూ ఇదే భీమిలి నియోజకవర్గంలో రెండు మార్లు నన్ను గెలిపించి మీకు సేవలు అందించే అవకాశం కల్పించారు. వైసిపి ప్రభుత్వం జగనన్న పాలనలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని, అంతేకాక ఎక్కడా ఎలాంటి కులం మతం ప్రాంతం పార్టీ వివక్ష చూపకుండా జగన్ ఆలోచనకు అనుగుణంగా నేను పాలన అందించడం జరిగిందని, అది నియోజకవర్గంలో ప్రతీ ఒక్కరికి తెలుసునని దానికి సాదృశ్యమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పర్యటనకు వెళుతుంటే ప్రజలు చూపుతున్న ఆదరణే అని, మళ్ళీ అందరి దీవెనలతో రాబోయే ఎన్నికల్లో భీమిలిలో గెలిచి మీకు మరిన్ని సేవలు అందిస్తానని మీరంతా ఫ్యాన్ గుర్తుపై ఓటేయాలని పిలుపునిచ్చారు. మచ్చర్ల - తంగుడు బిల్లి - గొంపవాని పాలెం -జోడివానిపాలెంలలో దీర్ఘకాలిక సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ప్రజలను అవంతి అడగగా ఎంపియుపి స్కూల్ నుంచి రచ్చబండ వరకూ సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని అంగన్వాడీ భవనం నుంచి కొత్త పంచాయితీ కార్యాలయం వరకూ సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని అంతర్గత డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపట్టాలని సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపట్టాలని సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపట్టాలని జగనన్న ఇళ్ళు ఇప్పించాలని పలు కారణాలు చేత సంక్షే పథకాలు అమలు కాలేదు వాటిని మరల పునర్వపరిశీలన చేసి అందేలా చేయాలని సమస్యలు విన్న అవంతి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఆదేశాలు జారీ చేశారు. సమస్యలు విని పరిష్కారంకి శ్రీకారం చుట్టిన అవంతికి స్థానికులు సంతోషంతో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు -మండల వైసిపి శ్రేణులు - ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# గంజాయి రవాణాపై టాస్క్ ఫోర్స్ ఉక్కుపాదం

## -5 కేజీ గంజాయి స్వాధీనం..ఇద్దరు అరెస్ట్



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో గంజాయి రవాణాపై ద్రుష్టి సారించిన పోలీసులు నిఘా కట్టుదిట్టం చేసి గంజాయి నిందితులపై ఉక్కుపాదం మోపారు. పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్, ఎస్బి ఎడిసిపి నాగేంద్రుడు ఆదేశాల మేరకు శుక్రవారం ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి, అక్రమంగా గంజాయి నూనె రవాణా జరుగుతున్నట్టు టాస్క్ ఫోర్స్ పోలీసులకు అందిన సమాచారంతో సదరు ప్రదేశంలో దాడి చేశారు. ఈ మేరకు ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి నుండి 5 కేజీల గంజాయి, మూడు సెల్ ఫోన్స్‌ను స్వాధీనపరచుకున్నారు. తదుపరి చర్య నిమిత్తం నిందితులను ఫోర్త్ టౌన్ పోలీసులకు అప్పగించారు.

# పాఠశాలలో గౌతమ బుద్ధుని విగ్రహం ఏర్పాటు...



నక్కపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త

మండలంలోని ఎన్. నరసాపురం స్కూల్లో ఆవరణలో శుక్రవారం ఏర్పాటుచేసిన గౌతమ బుద్ధుని విగ్రహాన్ని సర్పంచ్ పల్లా నాగరత్నం, భర్త చిన్నబ్బాయి చేతుల మీదుగా ప్రధానో పాధ్యాయులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం ఆవిష్కరిం చారు. పాఠశాలకు విగ్రహాన్ని అందజేసిన నాగరత్నం, చిన్నబ్బాయి దంపతులను ప్రధానోపాధ్యాయులు సత్కరించారు.

## గ్లకోమా నివారణకు అరుదైన గ్లూకోస్ ఐ-స్టెంట్ శస్త్రచికిత్స

పీఎం పాలెం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి, నాయుడుతోట ప్రజలకు అధునాతన వైద్య ము అందించే ప్రక్రియలో భాగంగా గ్లకోమా నివారణకు గ్లూకోస్ ఐ-స్టెంట్ అనే అతి చిన్న పరికరాన్ని కంటిలో అమర్చే అరుదైన శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించి ఘనత సాధించింది. ఈ శస్త్రచికిత్స గురించి వివరిస్తూ, గ్లూకోస్ ఐ-స్టెంట్ అనే పరికరం అమెరికా ఎఫ్.డి.ఏ. ద్వారా 2012లో అనుమతిపొంది తరువాత దానిని ఆధునీకరించి 2018లో మరింత చిన్నది, సురక్షితమైన సమర్థవంతమైన పరికరంగా వినియోగంలోకి తేవడం జరిగిందని ఈ శస్త్రచికిత్స నిర్వ హించడం ద్వారా గ్లకోమా రోగులలో కంటి లోపల ఒత్తిడిని గణనీయంగా తగ్గించగలమని తద్వారా గ్లకోమా వ్యాధిని అదుపులో వుంచడానికి దోహదపడుతుంది. శంకర్ ఫౌండేషన్‌లో ఈ శస్త్రచికిత్స మొదటిసారిగా విజయవంతంగా నిర్వహించడం ద్వారా అధునాతన వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రకటించారు. ఈ శస్త్రచికిత్స గ్లూకోస్ ట్రాబెక్యు లర్ మైక్రో బైపాస్ టెక్నాలజీ ద్వారా రెండు బైపాస్ మార్గాలు ఏర్ప రిచి కంటిలోపల ద్రవాన్ని స్కెల్మెన్ ద్వారం ద్వారా ప్రవహించడానికి ఈ స్టెంట్ అమర్చడం జరుగుతుంది. ఈ శస్త్రచికిత్స ప్రస్తుతం వున్న అన్ని విధానాలలో సురక్షితమైన మరియు సమర్థవంతమైనదిగా నిరూపించబడింది. ఈ ఆధునిక పరికరాన్ని తయారుచేసిన గ్లూకోస్ ఇంటర్నేషనల్, అమెరికా మొదటిసారిగా 2023 నవంబర్ నెలలో భారతదేశంలో అందుబాటులోకి తేవడం జరిగింది. ఐ- స్టెంట్ పరికరం టైటానియం మెటల్ ద్వారా తయారుచేయబడి 360 మైక్రోమీటర్ పరిమాణంలో వుండి పేషంట్ కంటిలో అమర్చ డానికి చాలా నిష్ణత, అనుభవంతో కూడిన ప్రక్రియ. ఈ శస్త్రచికిత్స నిర్వహించడంలో ముఖ్య పాత్ర పోషించిన శంకర్ ఫౌండేషన్ గ్లకోమా వైద్యులు, వారి బృందానికి మేనేజ్మెంట్ అభినందించింది.

## 10 నుంచి ఆల్ ఇండియా ఫెడరేషన్ క్యారమ్ కప్ టోర్నమెంట్

### ఆల్ ఇండియా క్యారమ్ ఫెడరేషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డా.నీరజ్ కుమార్ సంపతి



మాధవధార, డిసెంబర్ 8, ప్రభాతవార్త

ఈ నెల 10 నుంచి ఆల్ ఇండియా క్యారమ్ ఫెడరేషన్ 28వ ఆల్ ఇండియా ఫెడరేషన్ కప్ క్యారమ్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా క్యారమ్ ఫెడరేషన్. సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డా.నీరజ్ కుమార్ సంపతి అన్నారు. ఈ మేరకు శుక్రవారం వుడా కాలని, స్కూలులో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ మేరకు ఆంధ్రా స్టేట్ క్యారమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖ గీతం (డీమ్డు యూనివర్శిటీ) క్యాంపస్, కెఆర్ఎమ్ ఇండోర్ స్టేడియం లో డిసెంబర్ 10 నుండి 13 వరకు (4 రోజులపాటు) జరుగుతుందన్నారు. టోర్నమెంటుకు హాజరయ్యే క్రీడాకారులకు క్యాంపస్‌లోనే ఉచిత వసతి భోజన సదుపాయం కల్పిస్తామని తెలిపారు. 30 అనుబంధ రాష్ట్రాలు, 15 అనుబంధ సంస్థల నుండి సుమారు 400 మంది క్రీడాకారులు అధికారులు ఈ టోర్నమెంట్లో పాల్గొంటారన్నారు. టోర్నమెంట్ ఫార్మాట్‌లో పురుషులు సింగిల్స్, పురుషుల డబుల్స్, ఉమెన్ సింగిల్స్, ఉమెన్ డబుల్స్ నాకౌట్ మ్యాచ్‌లు ఉంటాయన్నారు. అగ్రశ్రేణి జాతీయ అంతర్జాతీయ ఛాంపియన్‌లు పాల్గొంటారన్నారు. టోర్నమెంట్‌లో ఇంటర్నేషనల్ క్యారమ్ ఫెడరేషన్ అధ్యక్షులు జోసెఫ్ మేయర్ ఐసిఎఫ్ ప్రధాన కార్యదర్శి వి.డి.నారాయణ్ హాజరవుతారు. అదేవిధంగా ఆల్ ఇండియా క్యారమ్ ఫెడరేషన్ అధ్యక్షులు రకీబుల్ హుస్సేన్ ప్రధాన కార్యదర్శి భారతీ నారాయణ్ పాల్గొంటారని తెలిపారు. టోర్నమెంట్‌లను ఘనంగా నిర్వహించి ఖ్యాతి గడించిన ఆంధ్రా రాష్ట్ర క్యారమ్ అసోసియేషన్‌కు ఇది మరో ఘనత అన్నారు. మరిన్ని వివరాలకు ఆర్గనైజింగ్ సెక్రెటరీ,ఎ.ఎస్.సిఎ ప్రధాన కార్యదర్శి, అబ్దుల్ జలీల్ ఫోన్ నెంబర్ 9951115678 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర స్టేట్ క్యారం అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ అబ్దుల్ జలీల్, కోశాధికారి ఏ ఆదినారాయణరెడ్డి, డాక్టర్ ప్రీతి సంపత్తి, ఇంటర్నేషనల్ క్యారమ్ ఫెడరేషన్. భారతీ నారాయణ్, ఏఐసిఎఫ్ కోశాధికారి ఎస్.మదన్ రాజ్, మీడియా కమిటీ కన్వీనర్ టి.ప్రవీణ్ కుమార్, డివిఎస్ వై శర్మ పాల్గొన్నారు.

## కొండకరకం గ్రామంలో సీతం ఆధ్వర్యంలో ఈచ్ వన్ -రీచ్ వన్ కార్యక్రమం

మాధవధార, డిసెంబర్ 8, ప్రభాతవార్త




స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో భాగంగా చేపట్టిన ఈచ్ వన్ -రీచ్ వన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించడానికి కళాశాలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు మొత్తం 30 మంది బృందం కొండకరకం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఈ బృందం గ్రామస్తులకు పర్యా వరణ పరిరక్షణపై, భూగర్భ జలాలను సంరక్షించుకోవడం, ప్లాస్టిక్ నివారణ, పారిశుధ్య నిర్వహణ, మొదలగు అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది. ఇటువంటి కార్యక్రమం నిర్వహించినందుకు సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి రామమూర్తి, ఈ బృందాన్ని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా సూచించారు.

## సీతంలో స్లో సైక్లింగ్ పోటీ




మాధవధార, డిసెంబర్ 8, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 4న స్లో సైక్లింగ్ పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజయనగరం జిల్లా భూగర్భ జల అధికారి దుర్గాప్రసాద్, జెఎన్టియు-గురజాడ విజయనగరం, ప్రొఫెసర్ ఆర్.రాజేశ్వరరావు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఆర్.రాజేశ్వరరావు మాట్లాడుతూ మన రోజువారీ కార్యకలాపాలలో సైక్లింగ్ చేయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఆయన వివరించారు. ఆరోగ్యకరంగా, శారీరకంగా దృఢంగా ఉండడానికి సైక్లింగ్ అనేది మన దైనందిన జీవితంలో భాగం కావాలని విద్యార్థులకు సూచించారు. సైక్లింగ్ అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. రెగ్యులర్ సైక్లింగ్ హృదయ, ఊపిరితిత్తులు, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుందని, అలాగే సైక్లింగ్ అనేది పర్యావరణానికి హాని కలిగించని అత్యంత స్థిరమైన రవాణా విధానమని తెలియజేశారు. సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు, ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, ఎలక్ట్రికల్ విభాగాధిపతి వై.సంతోష్, ఎలక్ట్రికల్ అధ్యాపకురాలు స్వాతి, సివిల్ ఇంజనీరింగ్ అధ్యాపకురాలు భార్గవి, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## 9 నుంచి రాష్ట్ర యోగ పోటీలు

చోడవరం, డిసెంబర్ 8, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9, 10, 11 తేదీల్లో గుంటూరు జిల్లా నాగార్జున యూనివర్సిటీలో జరగబోయే రాష్ట్ర యోగ పోటీల్లో పాల్గొంటున్న చోడవరం పతంజలి యోగా శిక్షణ కేంద్రం విద్యార్థులు కొట్టాపు హరి కిరణ్ పొట్నూరు పవన్ కుమార్ పందిరి వెన్నెల గౌంతిన లయవర్ధన్ పుల్లేటి క్రాంతి సాగర్ విజయం సాధించి వచ్చే నెలలో జరగబోయే జాతి యోగ పోటీలకు అర్హత సాధించాలని కోరుతూ, అనకాపల్లి జిల్లాకు చోడవరం గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని పతంజలి యోగా శిక్షణ కేంద్రం యోగ గురువు సతీష్ తెలిపారు. పతంజలి యోగా శిక్షణ కేంద్రం సభ్యులు చోడవరం పెద్దలు ప్రముఖులు ప్రజలు అభినందించారు.

## ప్రగతి దిశగా గాజువాక వార్డులు : ఎమ్మెల్యే నాగిరెడ్డి




గాజువాక, డిసెంబర్ 8,ప్రభాతవార్త

నియోజకవర్గంలోని వార్డులన్నీ ప్రగతి దిశగా పరుగులు తీస్తున్నాయని ప్రజా భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. జీవీఎంసీ 65వ వార్డు సంజీవిగిరి కోలనీ, కెవిల్ రావు నగర్‌లో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శుక్రవారం గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి ఈ నాలుగున్నరేళ్లలో జరిగింది అని చెప్పారు. తెలిపారు. గ్రేటర్ విశాఖ నగరం దేశంలోనే ఆదర్శ నగరంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ బిఎన్ పాత్రుడు నాయకులు మద్దాల అప్పారావు, లోకనాథం, నగిశెట్టి శ్రీనివాస్, జుత్తు లక్ష్మీ,మంత్రి మంజుల, అడిగర్ల రమణ, పుష్ప, పెంటయ్య రెడ్డి, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సౌకర్యాలు కల్పించాం అని చెప్పడం కాదు...

### వాటి అని ఆచరణలోకి తీసుకురండి : జనసేన యువ నాయకులు ఆదారి శ్రీకాంత్

మునగపాక, డిసెంబర్ 8, ప్రభాతవార్త



మేజర్ పంచాయతీ మునగపాక గ్రామంలో జగనన్న కాలనీ పేరుతో ఇల్లు స్థలాలు పంపిణీ చేసి వాటికి సౌకర్యాలు కల్పించడంలో వైఎస్ఆర్సీపీ పూర్తిగా విఫలం అయిందని వాటి నిదర్శనమే మునగపాక జగనన్న కాలనీ అని జనసేన పార్టీ యువ నాయకులు ఆదారి శ్రీకాంత్ ఈ సందర్భంగా వెల్లడించారు. జగనన్న కాలనీలో రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు చేయకపోవడం వల్ల కాలనీలో ఉన్న కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాలనీ ఏర్పాటు చేసినప్పుడు నుంచి ఇప్పుడు వరకు కనీసం రోడ్లు ఏర్పాటు చేయకపోవడం అది లోతట్టు ప్రాంతం అవడంతో ఇళ్ళ ముందు నీరు ఉండడం చోటుచేసుకుందని దీనిని తక్షణమే అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని తక్షణమే పరిశీలించాలని కోరారు. అలాగే తిమ్మరాజుపేట నుండి వాడ్రాపల్లి రోడ్డు మార్గాన్ని విశాఖ డెయిరీ నిధులలో ఏర్పాటు చేసిందని కొంతవరకు కలవట్లను ఏర్పాటుచేసిన లోతట్టు ప్రాంతం అవడంతో అటు నీరు ఇటు వెళ్లకపోవడం జరుగుతుంది అని దానివల్ల పొలాలు పాడైపోవడం జరిగిందని తెలిపారు. సమస్యలను ప్రజా ప్రతినిధులు మరియు ప్రభుత్వ అధికారులు చొరవ చూపించి పరిష్కరించాలని శ్రీకాంత్ కోరారు.

## తుఫాన్ వలన నష్టపోయిన రైతులను, కౌలు రైతాంగాన్ని ఆదుకోవాలి

### ఈ-క్రాప్, భూహక్కు నిబంధనలకు అతీతంగా ముంపునకు గురైన అన్ని పంటలకు నష్టపరిహారం చెల్లించాలి!!



చోడవరం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

రైతుకూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) జిల్లా నాయకత్వం మిచౌంగ్ తుఫాన్ వలన ముంపునకు గురైన చోడవరం మండలంలోని రేవళ్ళు, అన్నవరం గ్రామాల రైతుల వరి పొలాలను పరిశీలించారు. సంఘం జిల్లా కార్యదర్శి కోన మోహన్ రావు మాట్లాడుతూ తుఫాన్ వలన పంట చేతికి వచ్చే సమయానికి ముంపుకు గురై మన జిల్లాలోనే 30వేల ఎకరాల్లో వరి పంటను రైతాంగం నష్టపోయారని, చెరుకు, కూరగాయలు,పత్తి, మినుములు, పెసర, కూరగాయల పం టలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయి. కావున తక్షణమే 1)ఈ క్రాప్,1బి, భూమి హక్కుల నిబంధనలతో సంబంధం లేకుండా నష్టపోయిన ప్రతీ రైతు పంట నష్టాన్ని నమోదు చేయాలని, శిస్తు, భాగం, తనఖాలకు పండిస్తున్న కౌలు రైతుల పంటలను కూడా నమోదు చేయాలని, 2) తడిచిన, రంగు మారిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరకి కొనుగోలు చేయాలని, 3) ఆహార పంటలకు ఎకరానికి రూ.35వేలు వాణిజ్య పంటలకు రూ. 50వేలు నష్టపరిహారం అందించి, రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కరువు(అనావృష్టి), తుఫాన్ (అతివృష్టి)లతో రెండు విధాలుగా నష్టపోయిన అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, ఉపాధిని కోల్పోయిన రైతులను, వ్యవసాయ కూలీలను ఆదుకునేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) జిల్లా సహాయ కార్యదర్శి కిళ్ళి దేముడు, ఎఐఎఫ్‌టియు కార్మిక సంఘం నాయకులు అయితిరెడ్డి అప్పలనాయుడు, రేవళ్ళు గ్రామం సంఘం సభ్యులు లెక్కల వెంకటరమణ, వేచలపు ముత్యాల నాయుడు, వేచలపు అప్పలనాయుడు తదితరులు ఉన్నారు.

## 1న ప్రభుత్వ ఆర్ఐటిఐలో అప్రెంటీస్ షిప్ మేళా

అరకులోయ, డిసెంబర్ 8, ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ ఆర్ఐటిఐ ఈ నెల 11న అప్రెంటిస్ షిప్ మేళా జరగనున్నట్లు ఆర్ఐటిఐ ప్రిన్సిపాల్ డి వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈనెల 11వ తేదీ ఉదయం 10గంటలకు అప్రెంటీస్ షిప్ మేళా జరుగుతుందని తెలిపారు. ఈ అప్రెంటీస్ షిప్ మేళాకు ప్రముఖ 5 కంపెనీలు రానన్నట్లు ఆయన చెప్పారు. ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, వెల్డర్, మోటార్ మెకానిక్, డి.ఎం.సివిల్ మరియు డిజిల్ మెకానిక్, ట్రేడులలో ఉత్తీర్ణులైన ఆసక్తి గలిగిన అభ్యర్థులు, తమ అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్, బయో డేటా, రెండు పాస్ ఫోటోలు, ఒక జత జెరాక్స్ కాపిలతో అప్రెంటీస్ షిప్ మేళాకు హాజరు కావాల్సిందిగా ప్రిన్సిపల్ తెలియజేశారు.

## పోలింగ్ బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం చేయాలి

### -గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు

గాజువాక, డిసెంబర్ 8,ప్రభాతవార్త



మాజీ కౌన్సిలర్ 74వ వార్డు అధ్యక్షులు పేర్ల సత్యారావు ఆధ్వర్యంలో దయాళ్ నగర్ బీజేపి వార్డు కార్యాలయంలో శుక్రవారం కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. వార్డులో గల పోలింగ్ బూత్ అధ్యక్షుల సమక్షంలో పదకొండు మందితో బూత్ కమిటీలను నియమించారు. ప్రతి బూత్‌కి ఒక వాట్సప్ గ్రూప్ పెట్టి కేంద్ర సంక్షేమ పథకాల వివరాలు అందరికీ పంపాలని పలు సూచనలు చేశారు. బూత్ స్థాయిలో ఎవరికి ఎటువంటి సమస్య వున్నా తమ దృష్టికి తీసుకొనిరావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి బొడ్డు రామకృష్ణ, మహిళామోర్చా అధ్యక్షురాలు అంజలీదేవి, యు.దేముడు, పి.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టులను పరిశీలించిన పోలీసులు



పెదబయలు, డిసెంబర్ 8, ప్రభాతవార్త

కల్వర్టులు పరిశీలిస్తున్న పోలీసులు, పిఎల్‌జిఏ వారోత్సవాలు సందర్భంగా పాడేరు నుండి పెదబయలు వచ్చే రహదారుల్లో కల్వర్టులను పోలీసులు క్షుణంగా పరిశీలించారు. వారోత్సవాలు సందర్బంగా ఎటువంటి అవంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగతమ సిబ్బందితో పరిశీలిస్తున్నట్లు ఎస్ఐ పులి మనోజ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. రహదారుల్లో డాగ్ స్కవాడ్‌తో పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

## యధావిధిగా నేడు పాఠశాలలు

పెదబయలు, డిసెంబర్ 8, ప్రభాతవార్త

మించంగ్ తుపాను కారణంగా అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు మూడురోజులు పనిదినాల్లో సెలవు దినాలుగా ప్రకటించడంతో మండలంలో విద్య సంస్థలు మూతపడ్డాయి. రెండవ శనివారం సెలవు దినాన్ని పని దినంగా పరిగణలోకి తీసుకొని పాఠశాలలు యధావిధిగా తెరవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారని మండల విద్యాశాఖధికారి కొమ్ము కృష్ణమూర్తి శుక్రవారం తెలిపారు.

## నాగులాపల్లిలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం



మునగపాక, డిసెంబర్ 8, ప్రభాతవార్త

మునగపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నాగులాపల్లి 1,2 సచివాలయాల పరిధిలో జరిగే ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారి కె.వరహాల దొర పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ ఫ్రైడే అనగానే ప్రజలందరూ తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్న ఆలోచన వచ్చేలా అవగాహన కల్పించాలని, నీటి నిల్వల వలన దోమలు వృద్ధి చెంది మలేరియా, ఫైలేరియా, డెంగీ, చికున్ గున్య తదితర వ్యాధులు వచ్చే అవకాశం వుందని, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆర్.దేవ కాంత, ఆరోగ్య పర్యవేక్షకులు ఎం.ఉమామహేష్, వైద్య సిబ్బంది పిఎన్వి అప్పారావు, వి.జగన్నాథరావు, ఎంఎల్ హెచ్ పి.మౌనిక, ఎఎన్ఎం గునలక్ష్మి, పద్మ, ఆశా కార్యకర్తలు కుమారి, చంద్రకాంత, శ్రావణి, అరుణ పాల్గొన్నారు.

## తిమ్మరాజుపేటలో గర్భిణులకు పోషకాహార పంపిణీ



మునగపాక, డిసెంబర్ 8, ప్రభాతవార్త

మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలు 1,2లో గర్భిణీలకు స్త్రీలకు పౌష్టిక ఆహారం పంపిణి చేయడం గ్రామ సర్పంచ్ భీమిశెట్టి మంగ లక్ష్మి కృష్ణారావు, గ్రామ ఉపసర్పంచ్ కాండ్రేగుల జగన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు, గర్భిణులకు ఈ పోషక ఆహారం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అన్నపూర్ణ, 1వ వార్డు సభ్యుడు కాండ్రేగుల జగన్మోహనరావు, అంగన్‌వాడీ టీచర్లు బి.తులసి లక్ష్మి, కె.సత్య, ఆయాలు బి.రమణమ్మ, ఎం.రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తుపాను దెబ్బకు రవాణా సౌకర్యం కోల్పోయిన శంకరం పంచాయితీ గ్రామాలు


### నిత్యావసరాలకు ఆర్థిక సహాయం అందజేత -తక్షణమే అధికారులు స్పందించాలని డిమాండ్ : టీడీపి నేత పైలా ప్రసాదరావు



మాడుగుల, డిసెంబర్ 8, ప్రభాతవార్త

మిచౌంగ్ తుఫానుతో కురిసిన వర్షాలకు గెడ్డల ఉధృతి మూలంగా మాడుగుల మండలం శంకరం పంచాయతీలో గ్రామాలకు గొటివాడ, మాడుగులను కలిపే వంతెన కొట్టుకుపోయింది. దీంతో కొత్తవలస, వెళంపాడు, గొప్పూరు, రావిపాలెం, రాజంపేట గ్రామాల ప్రజలు ఏ అవసరాలకైనా మాడుగుల వెళ్ళాల్సిన పరిస్థితి. వంతెన సౌకర్యం లేకపోవడంతో ఈ గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. నిత్యావసర వస్తువులు కొనుక్కోవడానికి, ఆసుపత్రికి వైద్య సదుపాయాల కోసం వెళ్ళడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలిసిన మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు శుక్రవారం ఆ ప్రాంతాన్ని సందర్శించి స్థానికులతో వారికి తక్షణ సాయంగా పది వేల రూపాయలను నిత్యావసరాల కోసం అందజేశారు. ఇప్పటికీ సంబంధిత అధికార్లు వంతెన పునరుద్ధరణ చర్యలు చేపట్టకపోవడం విచారకరమని అన్నారు. తక్షణమే అధికార్లు స్పందించిన అవసరమైన చర్యలను వేగవంతంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జనపురెడ్డి ఈశ్వరరావు, జనపురెడ్డి నూకరాజు, చిన్ని రాము,పేలూరి రాము, గుమ్మాల నానాజీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన : ఎస్పీ మురళీకృష్ణ



ఎస్.రాయవరం, డిసెంబరు 8, ప్రభాతవార్త

సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన చేపడుతున్నట్లు జిల్లా యస్పీ కెవి మురళీకృష్ణ తెలిపారు. శుక్రవారం అడ్డురోడ్డులోని నక్కపల్లి సర్కిల్ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సర్కిల్ కార్యాలయంను సందర్శించినట్లు తెలిపిన ఆయన కార్యాలయంలో రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సర్కిల్ పరిధిలోని మూడు పోలీస్ స్టేషన్‌ల్లో కేసుల పురోగతిని సమీక్షించారు. జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. దొంగతనాలు నివారణ, సైబర్ క్రైం వంటి పలు అంశాలపై గడచిన రెండు సంవత్సరాలుగా జిల్లాలోని పలు గ్రామాలలో విద్యాసంస్థలలో మొబైల్ టీం ద్వారా విస్తృత ప్రచారం చేపట్టామన్నారు. పాత నేరస్థులు, రౌడీషిటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచడంతో పాటు వారికి సకాలంలో కౌన్సిలింగ్ ఇచ్చే విధంగా సిబ్బందికి సూచనలిచ్చారు. జాతీయ రహదారి వెంబడి దాబాలలో మద్యపాన సేవనం, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. రాత్రి పగలు గస్తీ సమయంలో ఉద్యోగులు తమ భద్రత చూసుకుంటూ నేరస్థులను గుర్తించి వారిని అదుపులో తీసుకునే చర్యల పట్ల సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామాలలో శుభకార్యాలకు, విహారయాత్రలకు వెళ్ళే వారు స్థానిక పోలీసులకు తెలిపి వారి సహకారం పొందితే దొంగతనాలు నివారించవచ్చని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈయన వెంట నర్సీపట్నం ఏ ఎస్పీ అదీప్ సింగ్ రానా, సిఐ అప్పన్న ఎస్.రాయవరం ఎస్ఐ ప్రసాదరావు, పాల్గొన్నారు.

## చోడవరం పంచాయతీలో జగన్ అన్న ఎందుకు కార్యక్రమం నిర్వహించాలి



మాడుగుల, డిసెంబరు 8, ప్రభాతవార్త

చోడవరం పంచాయతీ పరిధిలో జగనన్న ఈ రాష్ట్రానికి అవసరము అనే కార్యక్రమం ప్రతి వార్డులో నిర్వహించాలని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ విజ్ఞప్తి చేశారు. సర్పంచ్, వైస్ ప్రెసిడెంట్, వార్డ్ మెంబర్లు, ఎంపీటీసీలు, గ్రామ సచివాలయం సిబ్బంది,గ్రామ వాలెంటీరులు, సచివాలయం కన్వీనర్లు, గృహా సారథులు రోజుకి 30 నుంచి 40 ఇల్లు పర్యటించి ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమం పంచాయతీ పరిధిలో గల అన్ని వార్డుల్లో జరగాలని ఇంతవరకు ఏ ఒక్క వార్డులో కూడా సరిగా పర్యటించలేదన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు.కాబట్టి ఈనెల 15 వరకు జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పథకాలను వివరించి ఏ రోజుకి ఆ రోజు ఫోటోస్ పంపించాలని సూచించారు.

## రైతన్నకు సంపూర్ణ న్యాయం చేయడమే ప్రభుత్వం ముందున్న లక్ష్యం : డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు

### ప్రతి రైతు సోదరులకు సహాయం అందిస్తాం : కలెక్టర్ రవిపటాన్ శెట్టి

### -అలమండలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం



మాడుగుల, డిసెంబర్ 8, ప్రభాతవార్త

రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతుల సమక్షంలోనే వారి వారి గ్రామాలలో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి బూడీ ముత్యాలనాయుడు అన్నారు. శుక్రవారం దేవరపల్లి మండలం ఎం.అలమండలో జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టితో కలిసి పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఏ ఒక్క రైతు కూడా తన పంటని కనీసం మద్దతు కన్నా తక్కువకు అమ్ముకోవాల్సిన అవసరం లేకుండా దళారులు, మధ్యవర్తులు, మిల్లర్ల చేతిలో రైతన్న నష్టపోకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్టు చెప్పారు. అలాగే ఎటువంటి మోసాలకు తావు లేకుండా గత ప్రభుత్వాలు రైతులను ఏ విధంగా అమ్మకంలో మోసాలకు చేశాయో అలాంటివి పునరావృతం కాకుండా రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. ఈ కేంద్రాల ద్వారా కనీసం మద్దతు ధరకు రైతులు తమ ధాన్యాన్ని విక్రయించే విధంగా సీఎం జగన్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారన్నారు. సాధారణ, గ్రేడ్ ఏ రకం ధాన్యాన్ని ప్రభుత్వం కేటాయించిన మద్దతు ధరకు ప్రతి రైతు నుండి కొనుగోలు చేస్తామని, ప్రతి రైతు సోదరులకు సహాయం అందిస్తామని, తుఫాన్ ప్రభావం వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్నా రైతులు అధైర్య పడవద్దని రంగు మారిన, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొంటుందని జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారు. ధాన్యం విక్రయించిన రైతులకు వేగంగా చెల్లింపులు జరుగుతాయని, రెండుమూడు రోజులకోసారి రైతులకు చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### తుఫాన్ ప్రభావిత పొలాలలో డిప్యూటీ సీఎం, కలెక్టర్

అలమండ గ్రామంలో భారీ వర్షాల కారణంగా తడిచి ఆరబెట్టిన ధాన్యం రాశులను దెబ్బతిన్న పంటలను డిప్యూటీ సిఎం, జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కౌలు రైతులనుంచి కూడా ధాన్యం కొనుగోలు చేస్తామని అన్నారు. సబ్సిడీపై మినుము విత్తనాలు సరఫరా చేసి రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం పంట పొలాలో తడిచిన కంకులపై ఉప్పు నీటి ద్రవాన్ని మంత్రి పిచ్చికరి చేశారు. రవాణా, హమాలీ చార్జీలు, గోనె సంచుల డబ్బులను కూడా త్వరగా చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కౌలు రైతులనుంచి కూడా ధాన్యం కొనుగోలు చేస్తామని అన్నారు. సివిల్ సప్లై, వ్యవసాయ తదితర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, జడ్పిటిసి కరిసత్యం, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు కీలపర్తీ భాస్కర రావు, స్థానిక సర్పంచ్ దాడి జగన్, వీఆర్వో పోతల శంకర్ పాల్గొన్నారు.

## 13న సామాజిక బస్సుయాత్ర రద్దు : ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



అరకులోయ,డిసెంబర్ 8, ప్రభాతవార్త

అరకులోయ నియోజకవర్గ హుకుంపేట మండల కేంద్రంలో 13న నిర్వహించ తలపెట్టిన వైసిపి పార్టీ సామాజిక సాధికారిక బస్సుయాత్ర రద్దయినట్లు స్థానిక శాసన సభ్యులు చెట్టి పాల్గుణ తెలిపారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ వలన గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా పంట పొలాలు, వివిధ రకములైన వాణిజ్య పంటలు దెబ్బతిన్నాయన్నారు. దీంతో ప్రభుత్వం పంట నష్టం నివారణ చర్యలుకై తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టిందని తెలిపారు. రైతన్నల అసౌకర్య పరిస్థితుల దృష్ట్యా సామాజిక సాధికారిక బస్సుయాత్ర రద్దు చేయడమైనదని విజయవాడ వైసిపి కేంద్ర కార్యాలయం వర్గాలవారు సమాచారం తెలియజేసి ఉన్నారని తెలిపారు. ఈ విషయమై సంబంధిత వైసిపి శ్రేణులు ప్రజాప్రతినిధులు తదితరులు గమనించాలని ఎమ్మెల్యే కోరారు.

## ఘనంగా సత్య వ్రతాలు

మాడుగుల డిసెంబర్ 8, ప్రభాతవార్త



కార్తిక శుద్ధ ఏకాదశి పురస్కరించుకుని శుక్రవారం మాడుగుల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి సన్నిధిలో కొలువై ఉన్న శ్రీ వీర వెంకట సత్యనారాయణమూర్తి వారి ప్రాంగణంలో సామూహిక సత్యవ్రతలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అనేక మంది దంపతులు పాల్గొని వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరించారు. అలాగే గ్రామంలో అనేకమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల వినియోగ అనర్థాలపై అవగాహన సదస్సు




అరకులోయ, డిసెంబర్ 8, ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వాడుక వలన జరిగే అనర్థాల గురించి అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. కేబికే నాయక్ అధ్యక్షత వహించగా, ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎస్సైలు ఎస్ సంతోష్, సెబ్ ఎస్సై దాసులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వలన విద్యార్థులు ఎంతగా నష్టపోతున్నారో వివరించారు. ఎస్ఐ సంతోష్ మాట్లాడుతూ విద్యార్థి దశలో మాదిగ ద్రవ్యాలకు అలవాటు పడటం వలన జరిగే దుష్ఫలితాలను గురించి తెలియజేస్తూ, జీవితాన్ని నష్టపరిచిపోకుండా సక్రమమార్గంలో నడుచుకోవాలి అన్నారు. అలాగే ఎస్సై దాసు మాట్లాడుతూ మన రాష్ట్రంలో మన జిల్లా గంజాయి అక్రమ రవాణాలో ప్రథమ స్థానంలో ఉందని, అటువంటి అక్రమ రవాణాలకు పాల్పడవద్దని తమ జీవితాలను నష్టపరచుకోవద్దని, మీకు తెలిసిన సమాచారాన్ని పోలీసులకు అందించి సహకరించాలన్నారు. మంచి లక్షాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఎన్ఎస్ఎస్ పిఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు మంచి విషయాలను అలవర్చుకుంటూ, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, దేశ అభివృద్ధికి యువత పాటుపడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.కె.పుష్పరాజు, ఐక్యుఎసి కో-ఆర్డినేటర్ డా.పి కొండబాబు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏటి గైరంపేటలో మళ్లీ జగనన్న కావాలి

గొలుగొండ, డిసెంబర్ 8, ప్రభాతవార్త




అన్ని పార్టీల వారికి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని జెడ్పిటిసి స్వర్ల వెంకటగిరి బాబు అన్నారు. ఏటి గైరంపేటలో నిర్వహించిన కార్యక్రమంలో జడ్పీటీసీతో పాటు ఎంపీపీ గజ్జల మణికుమారి మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు సుజాత పాల్గొని జెండాను ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ మళ్లీ ముఖ్యమంత్రిగా జగనే ఎందుకు కావాలో ఇంటింటా వివరించారు. పంచాయతీలో గడిచిన నాలుగు నెలలు జరిగిన అభివృద్ధి ప్రజా సంక్షేమంపై ప్రతి ఇంటికి గ్రామ వాలంటీర్లు గృహసారధులు వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటివరకు పంచాయతీలో సంక్షేమ పథకాలు ద్వారా అర్హులకు లబ్ధి చేకూరిందని అన్నారు. అలాగే అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా అర్హత ఒకటే కోలమానంగా పథకాలను నేరుగా లబ్ధిదారులకే చేరేలా కార్యక్రమాల రూపొందించారన్నారు. చోద్యం పిఎసిఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు, వైసిపి నాయకులు పాము అప్పలనాయుడు, కార్యదర్శి అప్పారావుతో పాటు ముఖ్య నాయకులు, గ్రామ వాలంటీర్లు గృహ సారధులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతల సొమ్ము స్వాహాకు అధికారులు నాయకులు యత్నం



ఎస్.రాయవరం, డిసెంబరు8 ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలం కొత్తరేవుపోలవరంలో ఇంకుడు గుంతలు తవ్వించి సొమ్ము కాజేసేందుకు నాయకులతో అధికారులు కుమ్మక్తై స్వాహా చేసేందుకు యత్నిస్తున్నట్లు స్థానిక యువకుడు దూడ నూకరాజు ఆరోపించారు. శుక్రవారం ఆయన స్థానిక విలేఖరులకు ఇచ్చిన సమాచారం మేరకు గ్రామంలో ఇంకుడు గుంతలు తవ్వేందుకు ప్రభుత్వం నుండి అనుమతి రావడంతోనే రంగంలోకి దిగిన స్థానిక నాయకులు లబ్ధిదారులను తప్పుదోవ పట్టిస్తూ-ఉచితంగా ఇంకుడు గుంతలు వేస్తున్నామంటూ నాయకులు మాయమాటలు చెపుతున్నట్లు ఆయన ఆరోపించారు. ఇంకుడు గుంతలకు ప్రభుత్వం డబ్బులు మంజూరు చేస్తుందన్న విషయాన్ని లబ్ధిదారుడుకు చెప్పకుండా అమాయక మత్స్యకారుల నుండి సంతకాలు సేకరించి, ఒక్కొక్క లబ్ధిదారుడు దగ్గర మూడు వేల రూపాయలు కాజేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇంకుడు గుంతల కోసం సమగ్ర సమాచారాన్ని లబ్ధిదారుడుకి తెలియజేయకుండా గ్రామస్థాయి అధికారులు నాయకులతో కుమ్మక్కై దాగుడుమూతలు ఆడుతున్నారన్నారు. ఈ విషయంపై సమాచారం అడుగుతున్న గ్రామ యువకులను మీకేమీ సంబంధమని హౌసింగ్ అధికారిణి అనడం పరిస్థితికి అద్దం పడుతుందన్నారు. ఉన్నత స్థాయి అధికారులు దృష్టి సారించి, ఇంకుడు గుంతలు అవినీతికి అడ్డుకట్టవేయాలని ఆయన కోరుతున్నారు.

## పంట నష్ట ప్రాంతాలను పరిశీలించిన టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు అశోక్



విజయనగరం అర్బన్, డిసెంబర్ 7, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరోసభ్యులు పూసపాటి అశోకగజపతిరాజు విజయనగరం మండలం మరిడిపల్లి గ్రామంలో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. పరిశీలన అనంతరం రైతులతో మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తుందని, రైతులను పంటలను కోల్పోయి ఆవేదనలో ఉంటే పుండుపై కారం చల్లినట్లు రైతులకు ప్రభుత్వం ఉచిత సలహాలు ఇస్తున్నారన్నారు. అయినప్పటికీ ప్రతిపక్ష పార్టీగా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నామని, కానీ ఈ ప్రభుత్వం వారి బాధ్యతను విస్మరిస్తుందన్నారు. కాబట్టి బాధ్యత లేని ఈ ప్రభుత్వాన్ని ప్రజలు ఎంత తొందరగా ఇంటికి పంపిస్తే రాష్ట్రానికి అంత మంచిదని అవకాశం వచ్చిన ప్రజలు సద్వినియోగం చేసుకుంటారని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బొద్దల నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి గంటా పోలినాయుడు, తెలుగు రైతు నాయకుడు కంది సాయి జగ్గారావు, మాదుగల నియోజకవర్గ పరిశీలకుడు కర్రోతు వెంకట నర్సింగరావు, యువ నాయకుడు బెవర భరత్ తదితరులు పాల్గొన్నారు.

## 10న కామాక్షినగర్‌లో తూర్పు కాపుల ఆత్మీయ కలయిక



విజయనగరం అర్బన్, డిసెంబర్ 7, ప్రభాతవార్త

తూర్పుకాపుల అందరూ ఈ నెల 10వ తేదీన ఆదివారం జరగనున్న తూర్పుకాపు సామాజిక వర్గ కార్తీక సమారాధన కార్యక్రమాన్ని తూర్పుకాపులందరూ హాజరై విజయవంతం చేయాలని తూర్పు కాపు సామాజిక వేదిక ఆహ్వానం పలికింది. శుక్రవారం తూర్పుకాపు సామాజిక వేదిక భవనంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రొంగలి రామారావు, ప్రధాన కార్యదర్శి ముదిలి నాగభూషణరావు, ముఖ్య సలహాదారులు గిరడ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. విజయనగరం, మన్యం, శ్రీకాకుళం, విశాఖపట్నం తూర్పుకాపులంతా ఐక్యంగా ఈ కార్తీక సమారాధన (పిక్నిక్) హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్తీక సమారాధన ఏ వర్గాలకు అతీతం కాదని కేవలం తూర్పుకాపులంతా ఐక్యం కావాలన్న ఉద్దేశ్యమన్నారు. ఈ సమారాధన కార్యక్రమంలో పల్సర్ బైకు రమణతో రేలా రేలా కార్యక్రమం, మహిళలకు హౌసీ, ఆటపాటలతో పాటు తూర్పు కాపుల వధూవరూల వివాహ పరిచయ కార్యక్రమం మెడికల్ క్యాంపు సామాజిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో తూర్పు కాపు సామాజిక వేదిక ఉపాధ్యక్షుడు అంభళ్ల అప్పలనాయుడు, మాజీ కౌన్సిలర్ పిన్నింటి చంద్రమౌళి, కార్పొరేటర్ నడిపల్లి ఆదినారాయణ, పిన్నింటి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ రక్తదానం చేయండి : డా.ఎం.వెంకటేశ్వరరావు



విజయనగరం అర్బన్, డిసెంబర్ 7, ప్రభాతవార్త

రక్తదానం చేసేందుకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలి రక్తదానం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉండవని 18 ఏళ్ళ నిండిన ప్రతీ ఒక్కరూ రక్తదానం చేయవచ్చని, ఆరోగ్యకరమైన ఆహారం ద్వారా రక్త హీనత దూరమవుతుందని రక్తదానం సామాజిక బాధ్యతగా గుర్తించుకోవాలని డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు హితవు పలికారు. యువత అపోహలు విడనాడి రక్తదానం ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించి రక్తదానం చేసేందుకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. స్థానిక హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రక్తదానం చేయడం వల్ల యువతలో ఉన్న అనేక అపోహలు వల్ల రక్తదానం చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదన్నారు. సరైన సమయానికి రక్తం అందక భారతదేశంలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. యువత బాధ్యతగా రక్తదానం చేయించేందుకు కృషిచేయాలన్నారు. అనారోగ్య సమస్యలు ఉండవన్నారు. 18 ఏళ్ళ నుంచి 64 ఏళ్ళ వరకు ఎవరైనా రక్తదానం చేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సుధాకుమారి, హెచ్‌డిఎఫ్‌సి బ్రాంచి మేనేజర్ సాయికుమార్, ఎన్‌విఎన్ బ్లడ్‌బ్యాంకు మేనేజర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి వాసు విద్యా సంస్థలు జనరల్ నాలెడ్జ్ అందజేత



బొబ్బిలి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

బొబ్బిలి శాఖా గ్రంథాలయానికి శుక్రవారం వాసు విద్యా సంస్థలు తరపున జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు అందించడం జరిగింది. రౌతు రామమూర్తి వ్యవస్థాపకులు, రిటైర్డ్ ఉద్యోగు, రెడ్డి కృష్ణమూర్తి, నాయుడు, గేదెల చంద్రినాయుడు, గేదెల శ్రీరామూర్తి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## సీఎం సహాయనిధి అందజేత



గజపతినగరం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని ముచ్చర్ల గ్రామానికి చెందిన సనపతి కృష్ణకు మంజూరైన సీఎం సహాయనిధి 1,30,000 రూపాయలను ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య తన చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో చెక్కును అందజేశారు. లబ్దిదారులు కృష్ణ మెకాళ్ళకు శస్త్ర చికిత్స నిమిత్తం ఈ సహాయాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బెల్లాన జ్ఞాన దీపిక, ఎ.ఎం.సి చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, సర్పంచ్ బెల్లాన త్రినాధరావు, యువ నాయకులు లంక గణేష్ పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి



కురుపాం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా ఎస్ఎఫ్ఐ 31వ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి పి.రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎ.గంగారావు అన్నారు. శుక్రవారం స్థానిక కురుపాం కేంద్రంలో మహాసభలకు సంబందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజశేఖర్, గంగారాం మాట్లాడుతూ ఉమ్మడి విజయనగరం జిల్లాలో సంఘం ఏర్పడి 40 ఏళ్ళు గడుస్తున్న నేపథ్యంలో పార్వతీపురం మన్యం జిల్లా ఎస్ఎఫ్ఐ 31వ జిల్లా మహాసభల్లో విద్యారంగంలో వస్తున్న మార్పులు, సమస్యలపై ఎస్ఎఫ్ఐ చేసిన పోరాటాలు వాటి ఫలితాలపై చర్చించి భవిష్యత్ విద్యాభివృద్ధికి దోహదపడే విధంగా ఈ వేదిక కానున్నదని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విదాం వల్ల విద్యారంగం అధోగతి పాలవుతుందని వాపోయారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు అనేక అవకాశాలు ఇస్తూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేపడుతుందని, ఈ విధానం అమలు వల్ల పేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్షలా మారుతుందన్నారు. ప్రాంతీయ బాషలను నిరీర్యం చేస్తూ, శాస్త్రీయ విద్యను దూరం చేస్తున్న ఈ విద్యా విధానాన్ని దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయడానికి ముందుకు రాకపోగా మన రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుండటం దుర్మార్గమని వాపోయారు. అందులో భాగమే పాఠశాలలు విలీనం, ఎయిడెడ్ విద్యా సంస్థలు మూతపడటం, ప్రభుత్వ విద్యా సంస్థలు బలహీనపడి, కార్పొరేట్ విద్యా సంస్థలు బలోపేతం కావడమేనని తెలిపారు. విద్యా రంగం సమగ్రమైన విద్యాభివృద్ధితో ముందుకు పోవాలని అటువంటి అభివృద్ధిలో భారత విద్యార్థి ఫెడరేషన (ఎస్ఎఫ్ఐ) కృషి చేపడుతుందని, భవిష్యత్ ఉద్యమాలను, నిర్మాణాలను ఉదృతం చేపట్టేందుకు ఈ మహాసభ చేపడుతున్నామని, ఈ మహాసభలకు జిల్లా నలు మూలల నుంచి 200 మంది ప్రతినిధులు, రాష్ట్ర నాయకత్వం పాల్గొనున్నారని, 18న పాలకొండ పట్టణంలో ప్రదర్శన, 19న ప్రతినిధుల సభ ఉంటుందని తెలిపారు. విద్యార్థులు, మేధావులు, అభ్యుదయ వాదులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు బి.రమేష్, విద్యార్థులు సోమేష్, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి



మక్కువ, డిసెంబర్ 7, ప్రభాతవార్త

తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని పోలిట్‌బ్యూరో సభ్యురాలు తెలుగుదేశం నియోజకవర్గ ఇన్‌చార్జి గుమ్మడి సంధ్యారాణి నినాదాలు చేస్తూ మక్కువ మండలం చెముడు పంచాయతీలో మిచౌంగ్ తుఫాన్ దాటికి నష్ట పోయి నీట మునిగిన పంట పొలాలను పరిశీలించడం జరిగింది. తుఫాన్‌తో మడుల్లో నీరు ప్రవహించడంతో వందల ఏకరాల్లో పంట నేలకొరిగిందని, మిగిలిన పంట నీటిలో ఉండి పోవడం వల్ల మొలకెత్తే ప్రమాదం ఉందని, చేలల్లో మూడు నుంచి నాలుగు అడుగుల మేర నీరు నిలిచి పోవడంతో పంట కుల్లిపోయే ప్రమాదం ఉందని ఆమెకు రైతులు తెలిపారు. తుఫాన్ వల్ల చాలా ప్రాంతాల్లో వర్షం కురవడంతో రైతులు త పంటను కాపాడుకోవడానికి చాలా అవస్థలు పడుతున్నారని వరి పంటను కోసి అమ్మకానికి సిద్దంగా ఉన్న పంటను వాహనాలు లేకపోవడంతో కొంత మంది రైతులు కిరాయి వాహనాలను ఏర్పాటు చేసుకుని దాన్యాన్ని తరలిస్తున్నారన్నారని మరి కొంతమంది రైతులు కళ్లాల్లోనే కుప్పలుగా వేసి తార్పున్లు కప్పుకుంటున్నారన్నారు. తుఫాన్ కారణంగా పంటను కోల్పోయిన రైతులను అధికారులు పరిశీలించి కొనుగోలు కేంద్రాల ద్వారా తడిసిన దాన్యాన్ని సైతం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని, తడిసిన దాన్యాన్ని నిబంబనల పేరుతో ఆపకుండా గిట్టుబాటు ధరకే కొనుగోలు చేయాలని, రవాణాకు అవసరమైన మేరకు వాహనాలను ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలను తరలించాలని, కొన్న పంటకి పూర్వంలా సంవత్సరాల తరబడి రైతులను తిప్పకుండా వెంటనే డబ్బులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని సంధ్యారాణి కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుళ్ల వేణుగోపాలరావు, సీనియర్ నాయకులు మావుడి ప్రసాదనాయుడు, గొంగాడ భూషణం, చింతల తవిటినాయుడు, బొంగు వాసుదేవరావు, బూడిపెట్టి గౌరీశంకరరావు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ రీడింగ్ చైర్స్ వితరణ



శృంగవరపుకోట, డిసెంబర్ 7, ప్రభాతవార్త

ఎస్.కోట గ్రంథాలయానికి ఎస్.కోట ఐసిడిఎస్ సూపర్ వైజర్ కోన దేవి శుక్రవారం ఆరు వేల రూపాయలు విలువగల ఆరు రీడింగ్ చైర్స్, ఆరు రీడింగ్ ప్లాంక్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

## తాటిగూడ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



గరివిడి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని తాటిగూడ రైతుభరోసా కేంద్రంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వైకాపా నాయకులు ప్రారంభించారు. ఎంపిపి ప్రతినిధి మీసాల విశ్వేశ్వరరావు, మండల వైకాపా అధ్యక్షుడు కొణిశి కృష్ణంనాయుడు, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం రైతు ప్రభుత్వమన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేసే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని వారు పేర్కొన్నారు. తుఫాన్ ప్రభావంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని వారు స్పష్టం చేశారు. రైతు పండించే ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు యడ్ల అప్పారావు, పొన్నాడ కుమార్, గుడివాడ వెంకట శ్రీరాములునాయుడు, సర్పంచ్ రమణమ్మ తదితరులు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ ఎనిమియా గుర్తించాలి



పార్వతీపురం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

సికిల్ సెల్ ఎనీమియా గుర్తించాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి పి.విష్ణు చరణ్ అన్నారు. గిరిమిత్ర సమావేశ మందిరంలో వైద్యాధికారులకు, ఎఎన్ఎంలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సికిల్ సెల్ ఎనిమియాపై శుక్రవారం నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు విష్ణుచరణ్ మాట్లాడుతూ ప్రజల్లో సికిల్ సెల్ ఎనిమిమాపై అవగాహన కల్పించాల ఇసన అవశ్యకత ఉందని, వ్యాధిని త్వరగా గుర్తించడం వల్ల ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడవచ్చని అన్నారు. ఇందుకు ప్రభుత్వం వ్యాధిని త్వరగా గుర్తించేందుకు వీలుగా పంపిణీ చేసిన ర్యాపిడ్ టెస్ట్ కిట్లు ద్వారా మరింత సులభతరం అవుతుందని ఆయన అన్నారు. సికిల్ సెల్ ఏనీమియాను నిర్మూలించడం ప్రభుత్వ లక్ష్యమని ప్రతీ ఒక్కరూ ఈ శిక్షణా ద్వారా పూర్తి పరిజ్ఞానం పొంది వ్యాధిని త్వరగా గుర్తించి ప్రజల్లో అవగాహన పెంపొందించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బగాది జగన్నాథరావు మాట్లాడుతూ సికిల్‌సెల్ ఎనీమియాపై శిక్షణ ఇవ్వడానికి రాష్ట్రస్థాయి స్క్రీనింగ్ బృందం జిల్లాకు రావడం జరిగిందని ఈ బృందం రాపిడ్ టెస్ట్ కిట్లు ద్వారా వ్యాధిని గుర్తించే విధానం వివరాల ఆన్‌లైన్ చేసే పద్దతులపై శిక్షణ ఇస్తారని అన్నారు. రక్త హీనత, అలసట, బలహీనత, కళ్ళు లేదా చర్మం పసుపు రంగుగా మారటం, తీవ్రమైన ఒళ్లు నొప్పులు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది మొదలగు లక్షణాలు ద్వారా గుర్తించ వచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అర్బిఎస్కె అధికారి డాక్టర డి.బాస్కరరావు, డిప్యూటీ డిఎంహెచ ఒలు శివకుమార్, విజయపార్వతి, పోగ్రాం అధికారులు డాక్టర్ టి.జగన్మోహనరావు, డాక్టర ఎం.వినోద్, శిక్షణ బృందం సంతోష్ కుమార్ పాత్రో, సి.హెచ్.పి.వి. కిరణ్ తదితరులు ఉన్నారు.

## ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన అమ్మనరావు



గరుగుబిల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

మండల పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా వై.అమ్మనరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక పోలీస్‌సబ్‌ఇన్‌స్పెక్టంగా పని చేసిన ఎం.రాజేష్‌కు సీతానగరం పోలీస్‌స్టేషన్‌కు ఇటీవల బదిలీ అయ్యింది. ఈ మేరకు బత్తిలి పోలీస్టేషన్లో ఎస్.ఐగా పని చేస్తున్న అమ్మనరావును స్థానిక ఎస్.ఐగా నియమిస్తూ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అమ్మనరావు విలేకర్లతో మాట్లాడుతూ నాటు సారా తయారు చేసిన విక్రయించిన వారిపై కఠిన చర్యలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జెసి



మక్కువ, డిసెంబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం జెసి ఆర్.గోవిందరావు సందర్శించారు. ధాన్యం సేకరణ, రీ సర్వే పురోగతి వివరాలు, నీట మునిగిన పంట తాలూకా వివరాలను రెవెన్యూ సిబ్బందితో చర్చించారు. డి పట్టా భూములు ఫ్రీ హోల్డ్ జాబితా గురించి తహశీల్దార్ ఎ.సూర్యనారాయణ అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఎవరైనా జాబితాలో లేనట్లయితే పరిశీలన చేసి వెంటనే జాబితాను తయారు చేయాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. డిప్యూటీ తహశీల్దార్ ఇబ్రహం, రీ సర్వే డిటి హేమలత, ఆర్.ఐ. స్వాతి పాల్గొన్నారు

## అక్రమంగా పశువుల రవాణా



దత్తిరాజేరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త

జీవహింస చేయరాదు జీవులను చంపరాదు గోవులను పూజించాలని శాస్త్రాలు చెబుతున్నా వాటిని పక్కన పెట్టి గోవులను చంపడం తప్పడం లేదు. మండలంలోని పెదమానాపురం సంత నుంచి వేలాది పశువులు ఇతర రాష్ట్రాలకు చత్తీస్‌గడ్, కేరళ మహారాష్ట్రకు కంటైనర్ ద్వారా పశువులు లోడ్ చేసి అనుమతి పత్రాలు లేకుండా తరలిస్తున్నారు చిన్న వాహనాలు బొలెరా టాటా ఏసీలతో విజయనగరం, విశాఖపట్నం నక్కపల్లి పశువులను అక్రమంగా తరలిస్తున్నారు. పోలీస్‌స్టేషన్ కూతవేటు దూరంలో పశువులను లోడ్‌లు చేసిన స్టేషన్ ముందు నుంచి పశువులు వాహనాలు వెళ్లాయి కానీ చూసిచూడనట్లు వదిలేస్తునా న్నరు. ఒడిశా నుంచి సాలూరు మీదుగా కూనేరు నుంచి బొబ్బిలి రామభద్రపురం మీదుగా కాలినడక మానాపురం సంతకు పశువులను తోలుకొచ్చి ఇక్కడ వ్యాపారస్తు క్రయవిక్రయాలు జరపుకొని వాహనాలు మీదకు గాలి వెలుతురు తగలకుండి కిక్కిరిసి పెట్టి ఎక్కించి తరలిస్తుంటారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా తరలిస్తున్న పశువులను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. మానాపురం ఎస్.ఐ వివరణ కోరగా ఇప్పటివరకు పశువులపై ఏడు కేసులను పెట్టామన్నారు.

## గ్రామ పంచాయితీల అభివృద్ధికి కార్యదర్శులు కృషి చేయాలి



వేపాడ, డిసెంబర్ 7, ప్రభాతవార్త

గ్రామ పంచాయతీల అభివృద్ధికి కార్యదర్శులు కృషి చేయాలని ఎంపిపి డి.సత్యవంతుడు కోరారు. శుక్రవారం వేపాడ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు పంచాయతీకి నిధులు సేకరణ, విధులు నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ కార్యదర్శులు అంకితభావంతో పని చేసి సహకరించిన నాడే ప్రభుత్వానికి మంచి పేరు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి లక్ష్మినారాయణ, ఎంపిడిఒ పట్నాయక్, పలు శాఖాధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందజేసిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

బొబ్బిలి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

నిరుద్యోగ యువత ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసు కొవాలని ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక విద్యాన్ డిగ్రీ కళాశాల లో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు శిక్షణ ఇస్తూ ఉద్యగ ఆవకాశాలు కలి ్పంచే యందుకు చర్యలు తీసుకొంటుందని అన్నారు. ఈమెగా జాబ్ మేళాను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శంబంగి శ్రీకాంత్ మాట్లాడుతూ సుమారు 12వందలమందికి నియామక పత్రాలు అందజేయడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమం లో నైపుణ్యాబి వృద్ధి సంస్థగోవిందరావు మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి ద్వారా ఆనేక మంది యువతీ యువకులకు శిక్షణ ఇచ్చి ఇలాంటి క్యాంపైనులు జరుపుతున్నామని అన్నారు. యువత సద్వినియోగం చేసుకొని భవిష్యత్‌ను సది ్వనియోగం చేసుకొవాలని అన్నారు. వీరితో పాటు శంబంగి వేణుగోపాలనాయుడు, ప్రిన్సిపాల్ నల్లశ్రీధర్ పాల్గొన్నారు.




పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## టీడీపీ నేతలకు భవిష్యత్తుకు గ్యారంటీ లేదు

### జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



గుర్ల, డిసెంబర్ 7, ప్రభాతవార్త

టీడీపీ నేతలకు భవిష్యత్‌కు గ్యారంటీ లేదు ప్రజలకు గ్యారంటీ ఎలా ఇవ్వగలరని జిల్లా పరిషత్ చైర్మన్ చిన్నశ్రీను విమర్శించారు. శుక్రవారం మండలంలో పెద్ద బంటుపల్లి గ్రామంలో గ్రామ సచివాలయం నూతన భవనాని ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సచివాలయాన్ని ప్రారంభించారు. ఎంపిపి ప్రమీల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముందుగా మన రాష్ట్రానికి జగన్ ఎందుకు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలి కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు గ్రామ సచివాలయ పరిధిలో వివిధ సంక్షేమ పథకాలు ద్వారా 18.76 కోట్ల రూపాయలు నగదు లబ్ది బోర్డును ఆవిష్కరించిన తరువాత గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మొదలు పెట్టి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధిపై వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి చిన్నశ్రీను మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గాంధీజి కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని సాహకారం చేస్తూ ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయ వ్యవస్థ వలంటీర్ వ్యవస్థను రూపొందించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వారి అందిస్తున్నామన్నారు. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో మాయ, మోసపూరిత హామీలతో తెలుగుదేశం నాయకులు భవిష్యత్‌కు గ్యారంటీ అనే నినాదంతో గ్రామాల్లోకి వస్తారని వాళ్ల భవిష్యత్‌కే వారికి గ్యారంటీ లేదు మన భవిష్యత్‌కు వారు ఏమి గ్యారంటీ ఇస్తారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పలాస నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు కె.వి. సూర్యనారాయణరాజు (పులిరాజు) జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, జిల్లా వైఎస్సార్ పార్టీ కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జమ్ము స్వామినాయుడు, జిల్లా పశుసంవర్ధకక చైర్మన్ బెల్లాన బంగారునాయుడు, వైస్ ఎంపిపి తిరుపతిరావు, జిల్లా వ్యవసాయ సలహ మండలి సభ్యడు కెంగువ మధు, ఎంపిడిఒ కల్యాణి, తహశీల్దార్ పద్మావతి, గ్రామ సర్పంచ్ సతీష్, ఎంపిటిసి కంకణాల రమణ, మండలంలో గల ప్రజాప్రతినిధులు మండల అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సొంతనిధులతో రోడ్డు మరమ్మత్తులు



బొబ్బిలి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

బొబ్బిలి- తెర్లాం రూట్ పారాది బ్రిడ్జి మర్మత్తులుకు గురికావడంతో బారీ వాహానాలు ఆరూట్ మీదనుంచి వెల్లడంతో ఈ రహాదారి పూర్తిగా పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఈరహాదారి పై వెళ్ళాలంటే నరక యాతన పడుచున్నారు. ఈరోడ్ ్డను స్థానిక ఎమ్మెల్యే పరిశీలించి తన సొంత నిధులు తో గురువారం సొంతవాహాలు ఉపయోగించి మర్మత్తులు చేపట్టారు. ఆలాగా ఇటీవల బొబ్బిలి - రామబద్రపురం రొడ్డ్ కూడా ఇలా పూర్తిగా పాడు అవ్వడంతో ఈమార్గం గుండా పోవు అనేక వాహానంలు మర్మత్తులుకు గురవ్వడమే కాకుండా ఆనేక ప్రమాదాలు జరిగి ప్రణనష్ట ం జరిగేది. దీనివలన ఆరోడ్డు గుండా వాహానలు దారులు ఇబ్బంది పడకుండా అప్పుడు తన సొంత నిధులు తో రోడ్డ మర్మత్తులు చేపట్టిన ఎమ్మెల్యే సోదరులు క్లాస్1 కా ంట్రాక్టర్ , ఎంపిపి ప్రతినిధి అయన శంబంగి వేణుగోపాలనాయుడు ఉధారత చూసి పలువురు హర్షంవ్యక్తం చేస్తూన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణారావు, కోఆప్సన్ సభ్యులు తెర్లిసత్యారావు, దమ్మా అప్పచ్చి ఆర్‌అండ్‌బి సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి త్రో బాల్ పోటీలకు పెదబంటుపల్లి విద్యార్థుల ఎంపిక

గుర్ల, డిసెంబర్ 7, ప్రభాతవార్త

కర్నూలు జిల్లా నంద్యాల లో ఈ నెల 9వ తేదీ నుంచి జరు జరుగునున్న రాష్ట్ర స్థాయి అండర్ -14 త్రోబాల్ పోటీ లకు మం డ లం లోని పెదబంటుపల్లి ఉన్నత పాఠశాల విద్యా ర్దులు కదుముల ఉమా మహేశ్వరి, గొర్లె యశ ్వంత్ ఎంపిక య్యారని ఆ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సుంకర కుమారి తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయిన వీరికి పాఠశాల ప్రధానోపాధ్యా యుడు కె.శ్రీనివాస రావు, ఫిజికల్ డైరెక్టర్ కుమారి, పాఠశాల ఉపా ధ్యా య ు సిబ్బంది శుక్రవారం అభినం దించారు.

పబ్లిక్ నోటీసు

ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్

(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమసంస్థ యొక్క అనుబంధ సంస్థ)

రి. నెం ABC – CS/006/2015

HO : ABCCS, Endowments Commissionerate Campus, Gollapudi, Vijayawada-521225, Phone: 0866-6650307.

BO: ABCCS: # 8-25-9, Sainagar, Thotapalem, Vizianagaram-535002, Ph: 08922-228822.

ఈ ప్రకటనలోని వారి తాలుకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్థిపై సొసైటీ నందు తనఖా పెట్టి సొసైటీ నుంచి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్థి తనఖా పై సొసైటీ వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైనను ఏట్టి అభ్యంతరములు ఉన్న ఎడల ఈ ప్రకటన తేది నుండి 7 రోజులలోపుగా లిఖిత పూర్వకముగా అభ్యంతరములను రిజిస్టర్ పోస్ట్ విత్ ఏక్ నాలెడ్జ్ మెంట్ ద్వారా మా బ్యాంకు కు తెలియ పరచవలసినదిగా కోరుతున్నాము.

| Sl.No | Applicant Name & Present Address | Description of the Mortgaged Property |
|---|---|---|
| 1 | Sri YEDAVILLI GOVINDA RAO<br>GI no : 88367<br>S/o Y VENKATA RAMANA MURY,<br>#24-12-12,MAHARANIPETA,<br>OPP RAJYA LAKSHMI TOWERS<br>VIZIANAGARAM-535002<br>Ph No:7032505552/ 8639199233 | The property an extent-of undivided and unspecified site of 21.25 Sq.yards of site out of total extent 300 Sq.yards of apartment under the name and style of "ANASUYA RESIDENCY", SECOND FLOOR,Flat no :S-3, in R.S.NO:182/30[P],Assessment No: 1093075122, Situated at Paul nagar, Kanapaka Madhura Ayyannapeta village, Ayyannapeta panchayat,Vizianagaram Mandal,Vizianagaram District.<br>Value: Rs. 14.65 Lakhs. |
| 2 | YEDAVILLI RAMYA<br>G I no:88473<br>W/o Y GovindaRao<br>#24-12-12,MAHARANIPETA,<br>OPP RAJYA LAKSHMI TOWERS<br>VIZIANAGARAM-535002<br>Ph No: 8639199233/7032505552 | The property an extent-of undivided and unspecified site of 30 Sq.yards of site out of total extent 300 Sq.yards of apartment under the name and style of "SAI GOWTHAM RESIDENCY", GROUND FLOOR,Flat no :G-2, in R.S.NO: 49/1[P], PLOT NO:169 ,Assessment No: 1406, Situated at Paulnagar lay out , Duppada village and gram panchayt ,Vizianagaram Mandal,Vizianagaram District.<br>Value: Rs. 21.10 Lakhs. |
| VIZIANAGARAM<br>Date:<br>08.12.2023 | | Branch Manager<br>M V N MURTY<br>Cell: 9281029462/85558335 |

ఇండియన్ బ్యాంక్ (इंडियन बैंक) | పెందుర్తి శాఖ | డోర్ నెం. 13-3, లక్ష్మీనరసింహ వీధి, సుజాత నగర్, పెందుర్తి - 530051. ఫోన్: 0891-2549504

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన

"APPENDIX- IV-A" (రూలు 86)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ (ఎన్ఫోర్స్‌మెంట్) ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, పెందుర్తి శాఖ, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ది. 10-01-2024న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, పెందుర్తి శాఖ, విశాఖపట్నంకు బకాయి మొత్తం ది. 05-12-2023 నాటికి రూ. 18,63,729/- (అక్షరాల పద్దెనిమిది లక్షల అరవైమూడు వేల ఏడువందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. ఋణగ్రహీత /తనఖాదారు(లు): (1) అరిపాక నాగ సత్య జగన్ మోహన్‌రావు (దరఖాస్తుదారు) తండ్రి: లేటు రామారావు, ప్లాట్ నెం. 4, యస్.నెం. 506, యస్.కోట గ్రామం & పంచాయతీ, విజయనగరం జిల్లా -535183 (2) శ్రీమతి ఎ. వరలక్ష్మి (సహ దరఖాస్తుదారు) భర్త: అరిపాక నాగ సత్య జగన్ మోహన్‌రావు ప్లాట్ నెం. 4, యస్.నెం. 506, యస్.కోట గ్రామం & పంచాయతీ, విజయనగరం జిల్లా -535183.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ -వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్ కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| విజయనగరం జిల్లా, శృంగవరపుకోట యస్.ఆర్.ఒ. పరిధి, శృంగవరపు కోట పంచాయతీ, సుంకరి చెరువు ఏరియా, శృంగవరపుకోట గ్రామం యొక్క యస్.నెం. 506-3, ప్లాట్ నెం.4లోని 130.00 చ॥గ॥లు లేదా 109.2 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణంలో క్రింది అంతస్తుతో కూడిన నివాస భవనం యావత్తు ఆస్తికి హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 5 స్థలం, దక్షిణం: 16 అ॥ల వెడల్పుగల రోడ్డు, పడమర: ప్లాట్ నెం3 స్థలం, ఉత్తరం: వి. తిరుపతిరావు (ఎల్ఐసి ఏజెంట్) గారికి చెందిన స్థలం. ఆస్తి ఐ.డి. నెం. IDIB3228564876 | రూ. 25,57,000/- (అక్షరాల ఇరవైఐదు లక్షల యాభై ఏడు వేల రూపాయలు మాత్రమే) | రూ. 2,56,000/- (అక్షరాల రెండు లక్షల యాభైఆరు వేల రూపాయలు మాత్రమే) | 10-01-2023 సమయం: ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం: ది.09.01.2023 & సాయంత్రం గం. 5:00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ MSTC LTD వారి వెబ్సైట్ (www.mstcecommerce.com / auction/home/ibapi) నందు ఆన్లైన్ బిడ్లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు MSTC హెల్ప్ డెస్క్ నెం. 033-23400020/ 23400021/23400022 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్ లైన్ నెంబర్లను సంప్రదించండి. MSTC LTD రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి ibapiop@mstcecommerce.com మరియు ధరావత్తు స్టేటస్‌కోసం దయచేసి ibapifin@mstcecommerce.com సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ibapi.inను సంప్రదించండి. మరియు ఈ పోర్టలుకు సంబంధించిన వివరణలకోసం హెల్ప్ లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. https://ibapi.in మరియు www.mstcecommerce.comలో వెబ్సైట్లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం: పెందుర్తి
తేది. 05-12-2023

సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్

# షెడ్యూల్ మార్పు..



సూపర్ స్టార్ మహేష్‌బాబు హీరోగా శ్రీలీల,మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా నటించిన చిత్రం గుంటూరు కారం ..ఈచిత్రానికి త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తురు.. మాస్ యాక్షన్ ఫ్యామిలీ చిత్రంగా రూపొందు తోంది.. ఇప్పటికే రిలీజ్‌అయిన ఫస్ట్‌లుక్,టీజర్, ఫస్ట్‌సాంగ్ అందరినీ ఆకట్టుకుంది.. మూవీపై అందరిలో భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. మూవీ నుంచి సెకండ్ సింగిల్‌ను సోమవారం విడుదల చేయనున్నారు.. కాఆ గుంటూరు కారం చిత్రా నికి సంబంధించి మహేష్, శ్రీలీల పై ఒక సాంగ్‌ను కేరళలో చిత్రారించాలని భావించిన యూనిట్ , కొనిన కారణాలతో అక్కడి షెడ్యూల్‌ను హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్‌సిటీకి మార్చినట్టు తెలిపారు. హారికాఅండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై సూర్యదేవర రాధాకృష్ణ నిర్మిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం జనవరి 12న విడుదల కానుంది.

# సందడి చేసిన 'గుంటూరు కారం' భామ



ప్రముఖ హీరోయిన్ మీనాక్షిచౌదరి తాజాగా హైదరాబాద్‌లో సందడి చేశారు. చిల్లపల్లి వీవర్స్ చేనేతలను ఆమె ప్రారంభించారు.. బంజారాహిల్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, చీరలంటే తనకు చాలా ఇష్టం అని అన్నారు. తెలుగువారికి మరింత ఎక్కువ ఇష్టమన్నారు. కారణం శారీస్ లేడీస్ చక్కదనాన్ని పెంచుతాయన్నారు. వాళ్లకు నిండుదనాన్ని నింపుతాయన్నారు. అంతేకాకుండా అమ్మతనాన్ని అద్భుతాయన్నారు. మహిళల జీవితంలోని మధుర ఘట్టాలన్నీ చీరలతో 'ముడి'పడి ఉన్నాయన్నారు. కార్యక్రమంలో చిల్లపల్లి నాగేశ్వరరావు అండ్ సన్స్, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# రక్త పిశాచాలు ఉన్నాయా?

మల్లేశం, వకీల్‌సాబ్ సినిమాలతో ప్రేక్షకులను మెస్మరైజ్ చేసిన మన తెలుగు హీరోయిన్ అనన్య నాగళ్ల ప్రధాన పాత్రలో నటించిన తంత్ర.. ఈచిత్రానికి సంబంధించిన టీజర్‌ను శుక్రవారం ప్రియదర్శి చేతులమీదుగా విడుదల చేశారు.. ఊరిలో పుట్టిన దుష్టశక్తి రక్తదాహంతో విరుచుకుపడుతుంది.. అంటూ చెబుతున్న డైలాగులు మీద కట్ అయిన టీజర్ రకరకాల తాంత్రిక పూజలను చూపిస్తూ, మైండ్ బ్లోయింగ్‌గా ఉంది.. టీజర్‌ను బట్టే ఈసినిమాలో మన పురాతన తాంత్రిక రహస్యాలను వెలికితీస్తున్నట్టు తెలుస్తోంది.. అనన్య దుష్టశక్తి బారిన పడిన అమ్మాయిగా కొత్తగా కన్పిస్తోంది.. అనన్య ఇంతవరకు చేయని పాత్రలో నటిస్తోంది. క్షుద్రపూజలు చేసే తాంత్రికుడిగా టెంపర్ వంశీ లుక్ బాగాసెట్ అయ్యింది.. సలోని పాత్ర మిస్టీరియస్‌గా ఉండనుంది. ప్రస్తుతం



హారర్ ట్రెండ్ నడుస్తోంది.. క్షుద్రపూజలు ఇతివృత్తంగా వస్తున్న సినిమాలు బ్లాక్‌బస్టర్ హిట్స్ కొడుతున్న టైమ్‌లో వస్తున్న ఈమూవీ కూడ ప్రామిసింగ్‌గా కనపడుతోంది.. శ్రీహరి తమ్ముడు కొడుకు ధనుష్ రఘుముద్రి ఈమూవీతో హీరోగా పరిచయం అవుతున్నారు.. సలోని ఈ సినిమాతో గట్టిగా రీఎంట్రీ ఇస్తోందని అర్థమవుతోంది.. రీసెంట్‌గా మంగళవారం సినిమాతో ఆకట్టుకున్న మీసాల లక్ష్మణ్ ఈసినిమాలో ఒక మంచి రోల్ చేశారని తెలుస్తోంది. ఫస్ట్‌కాపీ మూవీస్, బి ద వే ఫిల్మ్స్ బ్యానర్లు కలిసి నిర్మిస్తున్న ఈసినిమా ఫస్ట్‌లుక్ ఇప్పటికే మంచి స్పందన అందుకుంది.. వాల్ట్‌డిస్నీలో పనిచేసిన శ్రీనివాస్ గోపిశెట్టి ఈమూవీతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు .టీజర్‌చూసి ఇంప్రెస్ అయిన ప్రియదర్శి దీన్ని లాంచ్ చేయటానికి ముందుకొచ్చారని మేకర్స్ తెలిపారు.

# త్వరలో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా..

ప్రముఖ టాలెంటెడ్ దర్శకుడు తేజ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'అహింస'.. ఈచిత్రం థియేటర్లలో రిలీజైంది.. ఈచిత్రం శాటిలైట్ హక్కులను ప్రముఖ టివి ఛానల్ జెమిని టీవి సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే.. త్వరలో ఈ చిత్రం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా బుల్లితెర



ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. టివి ప్రీమియర్‌కు సంబంధించిన మరిన్ని వివరాలను వెల్లడించనున్నారు.. అభిరామ్ దగ్గుబాటి, గీతికా తివారి, రజత్ బేడి, కీలకపాత్రల్లో నటించారు. ఈచిత్రాన్ని ఆర్పీపట్నాయక్ సంగీతం అందించారు.. ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్ పతాకంపై పి.కిరణ్ నిర్మించారు.




లేటెస్ట్ ఫొటో షూట్: ఆలియాభట్

# క్రిష్ చేతుల మీదుగా 'ఈ కథలో నేను' ట్రైలర్

అవతార్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఎం.అచ్చిబాబు సమర్పణలో నిర్మాత కేశతీర్ధ నిర్మించిన చిత్రం 'ఈకథలో నేను' ..బుర్రా సాయిమాధవ్ రచన చేసిన సినిమా ఇది.. ఈకథలో నేను చిత్రానికి ఎమ్మెస్ ఫణిరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు.. లవ్ అండ్ లస్ట్‌తో ఇపుడున్న ట్రెండ్‌కు అనుగుణంగా





ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు. యూత్ ట్రెండ్‌కు సరిపోయే విదంగా ఉండే స్క్రిప్టను ఇచ్చినందుకు సాయిమాధవ్‌కు దర్శకుడు కృతజ్ఞతలు తెలిపారు.. ఈసినిమా ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు క్రిష్ చేతులమీదుగా విడుదల చేశారు. ఈమూవీలోని పాటలు నచ్చి మంచి ధరకు ఆదిత్య ఆడియో సొంతం చేసుకుంది . క్రిష్ మాట్లాడుతూ, సాయి మాధవ్ బుర్రా రచనలో వస్తున్నటు వంటి ఈచిత్రం కచ్చితంగా ఈ ట్రెండ్‌కు తగ్గట్టు ,ఇప్పటి యువతకు సరిపోయేలా ఆయన రచన శైలితో కలిసి మరింత కొత్తగా ఉంటుందన్నారు. ముఖ్యంగా ఈసినిమా ట్రైలర్‌లో ఉన్న డైలాగులు చాలా బాగున్నాయని అన్నారు. కచ్చితంగా ఈసినిమా డైరెక్టర్‌కు ,టీంకు మంచి పేరు తెస్తుందన్నారు. సినిమా మంచి సక్సెస్ కావాలని కోరుకుంటున్నానని తెలిపారు. కార్యక్రమంలో హీరో హోమానంద్, అచ్చిబాబు, దర్శకుడు ఎమ్మెస్ ఫణిరాజ్ మాట్లాడారు.

# 'సత్యభామ'లో అమరేందర్ పాత్ర



స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ లీడ్ రోల్‌లో నటిస్తున్న సినిమా సత్యభామ.. ఈచిత్రంలో కాజల్ పవర్ ఫుల్ పోలీసు ఆఫీసర్ పాత్రలో నటిస్తోంది.. సత్యభామ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క , శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. మేజర్ మూవీతో దర్శకుడు శశి కిరణ్ తిక్క సమర్పకుడిగా వ్యవహరిస్తూ స్క్రీన్‌ప్లే అందించారు.. సుమన్ చిక్కాల దర్శకత్వం వహిస్తు న్నారని, ఆయన లుక్ ను రిలీజ్ చేశారు. ఈసినిమాలో నవీన్ చంద్ర మాటాడుతూ, పెర్ఫామెంగ్ టెర్రిఫిక్‌గా ఉంటుందనారు. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతోంది. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతోందని మేకర్స్ తెలిపారు.

# నోబడ్జెట్ మూవీగా '1134'

ప్రస్తుతం తాజాగా కొత్త కాన్సెప్ట్‌తో వస్తున్న చిత్రాలకు ఆదరణ లభిస్తోంది.. ఇలాంటి ఓ డిఫరెంట్ ప్రయోగమే 1134 మూవీ.. డిఫరెంట్‌టైటిల్‌తో థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌ప్రధానంగా ఈ సినిమాను రూపొందిస్తున్నారు. నూతన దర్శకుడు శరత్‌చంద్ర తడిమేటి,శాన్వీ మీడియాబ్యానర్‌పై ఈమూవీకి భరత్ పాలకుర్తి సహనిర్మాతగా వ్యహరిస్తున్నారు.. రాబరీ నేపథ్యంలో బలమైన కథ,కథనంతో ఈసినిమా సాగనుందని ఫస్ట్‌లుక్ పోస్టర్, ట్రైలర్‌ను చూస్తూనే అర్థమవుతోంది.. 2 నిమిషాల 28 సెకన్ల నిడివితో వచ్చిన ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంటోంది.. సొంతంగా తనే కథ




రాసుకుని హైటెక్నికల్ వాల్యూస్‌తో అన్నివర్గాల ప్రేక్షకులను అట్రాక్ట్ అయ్యేలా ఈసినిమాను తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ మూవీ డేట్‌ను మేకర్స్ ప్రకటించారు.. ఈచిత్రాన్ని డిసెంబర్ 15న విడుదల చేయబోతున్నట్టు తెలిపారు. రాంధుని క్రియేషన్స్, శాన్వీ మీడియా బ్యానర్లపై తెరకెక్కుతున్న ఈ 1134 చిత్రంలో కృష్ణ మడుపు, గంగాధర్‌రెడ్డి , ఫణిశర్మ ,ఫణి భార్గవ్, నర్సింగ్ వాడేకర్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి మురళీ కార్తికేయ సంగీతం అందిస్తున్నారు.

# 'కలశ' మూవీ ట్రైలర్ ఆవిష్కరణ

చంద్రజ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌లో బిగ్‌బాస్ ఫేం భానుశ్రీ, సోనాక్షి వర్మ, అనురాగ్ కీలకపాత్రల్లో నటించిన చిత్రం కలశ.. కొండా రాంబాబు దర్శకత్వంలో రూపొందిన ఈచిత్రాన్ని డాక్టర్ శ్రీమతి రాజేశ్వరి చంద్రజ వాడపల్లి నిర్మించారు. ఇటీవల ఈసినిమా టీజర్ రిలీజ్‌అయి సినిమాపై మరింత అంచనాలను పెంచేసింది.. శుక్రవారం ఈ సినిమా ట్రైలర్‌ను స్టార్‌డైరెక్టర్ గోపీచంద్ మలినేని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. కలశ మూవీ ట్రైలర్ చాలాబాగుందన్నారు. ఈసినిమా థ్రిల్లరా? లేక హారరా? అనేది తెలియకుండా కట్ చేశారన్నారు. కలశ అనే ఇంట్రెస్టింగ్ టైటిల్ పెట్టి డైరెక్టు చేసిన దర్శకుడు రాంబాబుకు,నిర్మాతకు అందరికీ ఆల్‌దిబెస్ట్ అని అన్నారు.డిసెంబర్ 15న రిలీజ్ అవుతుందని అందరూ తప్పకుండా



చూడాలన్నారు. హీరోయిన్ భానుశ్రీ మాట్లాడుతూ, కలశ ట్రైలర్‌ను డైరెక్టర్ మలినేని గోపీచంద్ గారు లాంచ్ చేశారన్నారు. అందుకు ధన్యవాదాలు అని అన్నారు. డిసెంబర్ 15న మా చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోందన్నారు. దర్శకుడు కొండా రాంబాబు మాట్లాడుతూ, మా కలశను అందరూ తప్పకుండా చూడాలన్నారు. డిసెంబర్ 15న రిలీజ్ అవుతుందన్నారు. నిర్మాత మాట్లాడుతూ, స్టార్ డైరెక్టర్ గోపిచంద్ మలినేనిగారు ట్రైలర్‌ను విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు. మా చిత్రాన్నిచూసి యూనిట్‌ను ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈచిత్రంలో భానుశ్రీ, సోనాక్షి వర్మ, అనురాగ్ రోహిణి కామిశెట్టి, జీవా, సమీర్, రవివర్మ తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు

# చివరి శ్వాస వరకు సినిమాలు నిర్మిస్తూనే ఉంటా: నిర్మాత సి.కల్యాణ్

గతరెండేళ్లుగా నా పూర్తి ఏకాగ్రత చెన్నైలోని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న కల్యాణ్ అమ్యూజ్‌మెంట్ పార్క్‌పై ఉందని ప్రముఖ నిర్మాత సి.కళ్యాణ్ పేర్కొన్నారు.. త్వరలోనే అది ప్రారంభమవుతోందని తెలిపారు.. డిసెంబర్ 9న ఆయన పుట్టినరోజు సందర్భంగా మీడియాతో మాట్లాడారు.

ఈ బడ్జెట్ విశేషాలే నిద్రపోకుండా ఉండే 60 సినిమాలను విజయవంతంగా చేశామన్నారు. బాలకృష్ణ తో కలిసి సినిమా చేయాలనే మా కోరికను నిర్మాతను అడిగి తెలుసుకున్నారన్నారు కల్యాణ్ అమూన్యజ్‌మెంట్ పార్క్ అద్భుతంగా ఉంటుందన్నారు. చాలా వినోదాన్ని పంచు తుందన్నారు. ఇండియాలో తొలిసారి అందులో స్ప్రె థియేటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కళ్యాణ్ అమ్యూజ్‌మెంట్ పార్క్ అద్భుతంగా ఉందన్నారు చాలా వినోదాన్ని పంచుతుందన్నారు. ఇండియాలో తొలిసారి, అందులో తెలగులో కల్యాణ్‌రామ్ అమ్యూస్మెంట్ ప్రారంభం జరుగుతుందన్నారు. పార్క్ ప్రారంభం తర్వాత మంచి ఆదాయాలు సంపాదిస్తుందనే ఆలోచన ఉందన్నారు. .కొన్నాళ్లు షూటింగ్‌లు ఆపి పెద్దసినిమాల్లో డబ్బు ఎక్కడ వృధా అవుతుందని గమనించాలన్నారు. నేను ఎపుడు సినిమా ధోరణిలోనే ఉంటాను. వెబ్‌సిరీస్ కూడ సీరియల్ లానే అన్నారు. దానికి రైటర్ వెర్షన్ తీస్తున్నారని అన్నారు. తెలంగాణ నూతన సిఎం రేవంత్‌రెడ్డిని తప్పకుండా కలుస్తామన్నారు



చిరంజీవి గారితోపాటు జగన్‌ను కలిసినవుడు కూడా చాలా సానుకలంగా స్పందించారన్నారు. సినిమా వాళ్లను వదులు కోనేనని పేర్కొన్నారు. సినిమా వాళ్లను ఒదులు కోనని, అందరినీ తప్పకుండా వెళ్లి కలుస్తామని అన్నారు. వైజాగ్‌లో ఇంటర్నేషనల్‌ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహిద్దామని ప్రపోజల్ పెట్టానని, హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ జరగటం లేదన్నారు. దాన్ని మళ్లీ ఓపెన్ చేస్తే విశేష గుర్తింపు వస్తుందన్నారు. దాన్ని మళ్లీ జరపమని సిఎం రేవంత్‌రెడ్డిగారిని కోరతామన్నారు. కొత్త ప్రాజెక్టుల విషయానికొస్తే, బాలకృష్ణగారితో సినిమా 2024లో స్టార్ట్ అవుతుందని భావిస్తున్నామన్నారు. అలాగే మరో రెండు చిన్నచిత్రాలు చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని కళ్యాణ్ తెలిపారు..

# నాలుగు నెలలుగా జీతాలు లేవు

**సీఆర్పిలకు ఆర్థికంగా ఆదుకున్న ఉపాధ్యాయులు -2.5 లక్షలు అందజేసిన ఉపాధ్యాయులు**



వీరఘట్టం, డిసెంబర్ 8 ప్రభాతవార్త

వారంతా చిరుద్యోగులే ఇంటిల్లపాది బ్రతకాలంటే వారి జీతమే వారికి ఆధారం. అటువంటి ఈ నిరుద్యోగులకు మేమున్నామంటూ ముందుకొచ్చి 9 మంది సిఆర్పిలకు మండలంలోని ఉపాధ్యాయులంతా కలిసికట్టుగా సేకరించిన రెండు లక్షల 50వేల రూపాయలను శుక్రవారం స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద వారికి నగదును అందజేసి వారి సేవ నిరతిని ఈ విధంగా చాటుకుని అందరికీ ఆదర్శంగా నిలిచారు. మూడు నెలలుగా జీతాలు రాక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఎమ్మార్సీ సిబ్బంది సిఆర్ఎంటి (సిఆర్పి)లకు ఆర్థిక సహకారం అందజేయడం కోసం మండల విద్యాశాఖ అధికారులు, జెఏసి నాయకులు ప్రధానోపాధ్యాయులు నిర్ణయం మేరకు వీరఘట్టం మండలంలోని సుమారు 300 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు కలిసి 2.5 లక్షలు సేకరించి ఎమ్మార్సీ సిబ్బంది, సిఆర్ఎంటి (సిఆర్పి)లు 9 మందికి మండల విద్యాశాఖ కార్యాలయంలో అందజేస శభాష్ అనిపించుకున్నారు వీరఘట్టం మండల ఉపాధ్యాయులు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు డి.గౌరునాయుడు, ఆర్.ఆనందరావు, జెఏసి నాయకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది, సిఆర్ఎంటిలు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నతి పథకం ద్వారా మహిళా శక్తి ఆటో పంపిణీ

**సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు**

ఆముదాలవలస, డిసెంబర్ 9 ప్రభాతవార్త



కట్యాచార్యులపేట గ్రామంలో శ్రీలక్ష్మీస్వయం శక్తి సంఘంలో సభ్యురాలైన మన్నేన గాయత్రికి పంచాయతీ సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు చేతుల మీదుగా శుక్రవారం కొత్త బజాజ్ ఆటోను అందజేశారు. 3లక్షల 50వేలు రూపాయల విలువైన ఆటోను కేవలం 10 శాతం లబ్ధిదారుని వాటా, మిగతా 90 శాతం వడ్డీ లేని రుణంగా అందిస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలకు ప్రభుత్వం అందజేస్తున్న వైఎస్సార్ ఆసరా, చేయూత, సున్నా వడ్డీ పథకంతో పాటు షెడ్యూల్డ్ కులాలు, తెగలకు సంబంధించిన పంచసూత్రాలు పాటిస్తున్న సంఘాలలో మహిళలకు ప్రభుత్వమే వడ్డీ భరిస్తూ వారి ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు సొంత యూనిట్లును స్థాపించుకోవడానికి ఉత్పత్తి పథకం ద్వారా రుణాలను మంజూరు చేస్తున్నట్లు వైఎస్సార్ క్రాంతిపథం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు వివరించారు. ప్రతినెలా గడువు దాటకుండా బకాయి లేకుండా అప్పు వాయిదా చెల్లించిన సభ్యులకు వడ్డీ ఉండదు. మొత్తం వడ్డీని ప్రభుత్వమే భరిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది కొత్తగా ఆటో నడిపే లైసెన్సు ఉన్న స్వయం శక్తి సంఘ మహిళా సాధికారితే లక్ష్యంగా వైఎస్సార్ మహిళా శక్తి ఆటోలను మహిళలకు వారి పేరున రిజిస్ట్రేషన్ చేసి అందజదేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం వి.ఓ.ఎ రాజుతో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్లు రమణ, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ ఖర్చుతో భూమికి సారం పెంచే మార్గాలపై రైతులకు అవగాహన



కొత్తూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త

కొత్తూరు మండలం మాకవరం గ్రామంలో సర్పంచ్ ప్రతినిధి నెల్లి అమృత ఆధ్వర్యంలో మహిళలకు, స్థానిక రైతులకు ప్రకృతి వ్యవసాయ రిసోర్స్ పర్సన్ జగన్ శుక్రవారం తెలిపారు. జీవామృతం మరియు ప్రకృతిలో లభించే వేపాకులతో వేప కషాయం తయారీపై ఆయన రైతులకి అవగాహన కల్పించారు. ఈ విధంగా తయారుచేసుకుని పంట పొలాలపై పిచికారి చేయడం వల్ల పంటలను ఆశించే చీడ పీడలను నివారించవచ్చని తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ఎంతో దోహదపడుతుందని వివరించారు. కార్యక్రమంలో ఐసిఆర్పి ధనలక్ష్మి, పూనమ్, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల వారికి న్యాయం

**-జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీరు : ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం**

ఆముదాలవలస, డిసెంబర్ 8 ప్రభాతవార్త



పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందజేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శుక్రవారం సరుబుజ్జిలి మండలం సింధువాడ సచివాలయం పరిధిలోని మూల సవలాపురం తురకపేట మరియు వ్యాసులపేట గ్రామాల్లో స్పీకర్ తమ్మినేని సీతారాం ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. సంబంధిత అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. గ్రామంలో గల ప్రజానీకంతో ఆయన మమేకమయ్యారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను తెలియజేస్తూ ఒక్కొక్క లబ్ధిదారునికి ఎంత మేరకు ఆర్థిక సహాయం అందిందో వివరించారు. స్థానికంగా మీరు ఎదుర్కొంటున్న సమస్యలేమైనా ఉంటే తనకు నేరుగా చెప్పాలని పలువురిని అడిగారు. తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను అక్కడికక్కడే అధికారుల దృష్టిలో పెట్టారు. వాటిని అప్పటికప్పుడే పరిష్కరించేలా చొరవ చూపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలన్నదే లక్ష్యంగా గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. ప్రతి కుటుంబాన్ని కలిసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. గ్రామానికి చెందిన పలువురితో మాట్లాడి, వారి నుంచి సంక్షేమ పథకాలు అమలు తీరుతెన్నులు గురించి సమాచారం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ కులం, మతం, ప్రాంతం, పార్టీలు చూడకుండా కేవలం అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న జగనన్న ప్రభుత్వం దేశానికే ఒక ఆదర్శమని కొనియాడారు. రైతు భరోసా పథకం ద్వారా సేద్యం చేసే రైతన్నలకు చేదోడుగా నిలుస్తున్నారన్నారు. ముందుగా మూలసవలాపురం గ్రామంలో సుమారు 50 లక్షల నిధులతో సుమారు 9లక్షలతో తురకపేట కాలనీలో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచి కొళాయిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె.వి.జి.సత్యన్నారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు మార్కెట్ కమిటీ చైర్మన్ బెవర మల్లేశ్వరరావు, పిఏసిఎస్ అధ్యక్షులు కోవిలాపు చంద్రశేఖర్, మండల సచివాలయాల కోఆర్డినేటర్ రవికాంత్, వైస్ ఎంపీపీ శివానందబాబు, బిసి సెల్ డైరెక్టర్ ముడాడ్ల రమణ, ఎస్‌సి సెల్ డైరెక్టర్ ఎడ్ల ఈశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు బద్రి రామారావు, స్థానిక నాయకులు సిరిపల్లి శ్రీనివాసరావు, గదిలి రమణమూర్తి, కనపల ఎర్రయ్య, కర్రి గణేష్, మీసాల మురళి, కోరాడ గంగన్న, ఈగల నాగరాజు, గదిలి రమణ, బెండి పూర్ణ, బెండి శ్యామలరావు, తదితర వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# కర్లెమ్మ రైతు భరోసా కేంద్రం పరిధిలో కౌలు రైతులకు పంట రుణాలు

కొత్తూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త



కొత్తూరు మండలం కర్లెమ్మ రైతు భరోసా కేంద్రం పరిధిలో గుర్తించిన పలువురు కౌలు రైతులను జెఎల్‌జి గ్రూపులుగా ఏర్పాటు చేసి యునియన్ బ్యాంక్ ద్వారా రుణాలు మంజూరు చేసినట్లు మండల వ్యవసాయాధికారి ఎన్.శ్రీనివాసరావు తెలిపారు. కౌలు రైతుల రుణాల్లో భాగంగా శుక్రవారం యూనియన్ బ్యాంక్ మేనేజర్ డి.రాజశేఖర్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కౌలు రైతులకు రుణాలు ఇచ్చే పథకం నిబంధనల ప్రాప్తికి 3లక్షల రూపాయల రుణం మంజూరు చేసినట్లు స్థానిక విలేకర్లకు ప్రకటనలో తెలియజేశారు. ఈ ప్రభుత్వ హయాంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కౌలు రైతులకు ఆదుకోవడానికి బ్యాంక్ నుంచి పంట రుణాలు మంజూరు జరిగేలా కృషి చేసినందుకు బ్యాంక్ మేనేజర్ రాజశేఖర్‌కి, మండల వ్యవసాయాధికారి ఎన్.శ్రీనివాసరావుకి, కర్లెమ్మ రైతు భరోసా కేంద్రం వ్యవసాయ సహాయకురాలు లక్ష్మి కళ్యాణికి కౌలు రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి, వైకాపా ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లతో కలమట సమావేశం

పాతపట్నం, డిసెంబర్ 8 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో టీడీపీ కార్యాలయంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ క్లస్టర్ మరియు యూనిట్ ఇన్‌చార్జ్‌లతో మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి సమావేశమ య్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ గ్రామాల్లో, పట్టణాల్లో ఓటరు నమోదు, ఓటరు జాబితాలో చేర్పులు, మార్పులు ఏవైనా ఉంటే ఈ రెండు రోజుల్లో చేయాలని, అలాగే పార్టీ కార్యక్రమాల కోసం చేపట్టవల్సిన కార్యాచరణను వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్‌తో పాటు క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, పలువురు మండల టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# యువతకు సాధికారత కల్పించడమే లక్ష్యం

ఎల్ఎన్.పేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త

యువతకు సాధికారత కల్పించడమే లక్ష్యమని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పయనీర్స్ యూనిక్ ఇండస్ట్రీ - అకాడెమియా అలయన్స్‌తో ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లను అప్‌గ్రేడ్ చేసేందుకు 100 కోట్లతో ప్రణాళికలు ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నైపుణ్యాభివృద్ధి, శిక్షణా సంస్థలను పునర్నిర్వచించడానికి సిద్ధమవుతుందన్నారు. యువత స్వాభావిక సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయడంలో నైపుణ్యాభివృద్ధి మూలస్తంభం అన్నారు. మా కార్మికుల నైపుణ్యాలలో పెట్టుబడి పెట్టడం ద్వారా కెరీర్‌లను రూపొందించడం మాత్రమే కాకుండా సంపన్నమైన ఆంధ్రప్రదేశ్‌కు పునాది నిర్మిస్తున్నామని తెలిపారు. స్కిల్ గ్యాప్ అనాలిసిస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెటప్, కరికులం డెవలప్‌మెంట్, ఇండస్ట్రీ పార్టనర్‌షిప్‌లు వంటి కీలక భాగాలలో ఉన్నాయన్నారు. 188 సంస్థలు, 203 పరిశ్రమల టైఅప్‌లు, 144 పరిశ్రమలతో ఎంవోయులను ఆధునీకరించడంతో ఒకటో దశలో పురోగతి అన్నారు. ఈ సందర్భంగా ఉపాధి, శిక్షణా డైరెక్టర్ బి.నవ్య మాట్లాడుతూ నైపుణ్యాల అభివృద్ధికి మార్గదర్శకత్వం వహించడంలో చరిత్రతో ఆధునీకరణలో పెట్టుబడి అనేది శ్రామికశక్తికి శక్తివంతం చేయడంలో మా అంకితభావాన్ని ప్రతిధ్వనిస్తుందని తెలిపారు. డైనమిక్ ఎకానమీ డిమాండ్‌లకు అనుగుణంగా నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని పెంపొందించడంపై దృష్టి పెట్టామని తెలిపారు. గత నాలుగు సంవత్సరాల్లో గణనీయంగా ఉపాధి అవకాశాలను అందించిందన్నారు.

# మండలస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం

సోంపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త



సోంపేట మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండలస్థాయి వ్యవసాయ సలహా మండలి నెలవారి సమావేశంలో ముఖ్య అతిథులుగా ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ 2023 పంట కాలంలో కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల మేరకు రైతులు వద్ద కొనుగోలు అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని అందుకు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు బాధ్యతగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌డిటి పూడి కూర్మారావు, జలవనరుల శాఖ ఇంజనీర్ సూర్యప్రకాష్, పశు వైద్యాధికారి శిరీష, పిఏసిఎస్ అధ్యక్షులు రౌతు విశ్వనాథం, ఎంపీడీఓ బెందాళం వెంకటరమణ, వైస్ ఎంపీపీలు గున్రాల శ్రీను, రేగు ప్రేమ, మండలంలో గల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, నారాయణరావు, ప్రియాంక, రాజేష్, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీలకు విశేష స్పందన

ఇచ్ఛాపురం, డిసెంబర్ 8 ప్రభాతవార్త



ఈ నెల 10న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకుని నేషనల్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నియోజకవర్గ శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మానవ హక్కుల ప్రాముఖ్యత, ఓటు వజ్రాయుధం, దేశ ప్రగతికై ప్రధానివైతే? గొప్ప జీవితానికి జీవిత కాలం ఎలా ఉపయోగించుకోవాలి అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. స్వర్ణభారతి, ఆదిత్య మరియు ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. లిఖిత సాహు, జ్యోతిర్మయి, లీలావతి, ప్రియదర్శిని, స్వదన్ మహర్ణ, పితాంబర్, రామారావు, కృష్ణ మహర్ణ, జ్ఞానేశ్వరి, చాందిని, లావణ్యారెడ్డిలు విజేతలుగా నిలిచారు. అధ్యక్షులు దక్కత కృష్ణమూర్తి అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కెసిపూరి, చాట్ల తులసీదాస్‌రెడ్డి, సందీప్, త్రినాధ్, కెసహెచ్ పట్నాయక్, శివప్రసాద్, సీనా ప్రధాన్ తదితరులు పాల్గొన్నారు.

# లాలాపేట సచివాలయంలో ఆడుదాం ఆంధ్ర కిట్లు పంపిణీ



ఇచ్ఛాపురం, డిసెంబర్ 8 ప్రభాతవార్త

స్థానిక మున్సిపాలిటీ 16, 17 వార్డుల లాలాపేట సచివాలయంలో ఆడుదాం ఆంధ్ర కిట్లును పంపిణీ చేశారు. ఎంఎల్ఓ సాయిసందీప్ ఆధ్వర్యంలో జగనన్న కాలనీ గృహనిర్మాణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. హౌసింగ్ ఏఈ ప్రసాద్, మెప్మా మిషన్ మేనేజర్ జానకిరామారావు, పిఓ సంతోష్‌లు సమీక్షలో పాల్గొన్నారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది, ఆర్‌పిలు పాల్గొన్నారు.

# భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

ఇచ్ఛాపురం, డిసెంబర్ 8 ప్రభాతవార్త



ముత్యాలమ్మపేట భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ర్యాలీ నిర్వహించారు. వినికిడి లోపం, దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు ఉపకరణాలు, ట్యాబ్‌లు అందజేశారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కె.అప్పారావు, హెచ్‌ఎంలు విశ్వనాథం, కమలాకర్, వజీర్ అహ్మద్, శివకుమార్, ఉదయ్‌కుమార్, పావని, తేజేశ్వరరావు, సూర్యం, సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లు తొలగించేందుకు యత్నం



కోటబొమ్మాళి, డిసెంబర్ 8 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల సవరణ కార్యక్రమంలో భాగంగా అధికార పార్టీ నాయకులు వారి అనుచరులతో టెక్కలి నియోజకవర్గంలో ఇటీవల పెంటూరు, గొల్లూరు, దిమ్మిడిజోల, తురకలకోట, కోటబొమ్మాళి మండలంలో పట్టుపురం, నీలంపేట, కిష్టిపురం ఇలా అన్ని మండలాల్లో చాలా బూత్‌లలో బూత్‌లకు సంబంధం లేని ప్రైవేటు వ్యక్తులతో అధికార పార్టీ వారు ఆన్‌లైన్ ద్వారా తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగింపుకు ఫారం 7లు అధికంగా ధరఖాస్తు చేసియున్నారని టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. అధికార పార్టీ అక్రమంగా ధరఖాస్తులు చేసిన వారి పూర్తి వివరాలు ఆధారాలతో సహా మాదగ్గర ఉంచామని ప్రభుత్వం మారాక మిమ్మల్ని ఇప్పుడు వెనకేసుకు వస్తున్న ఏ ఒక్క నాయకుడు నా నుండి రక్షించలేడని అన్ని విధాలా కఠినంగా శిక్షింపబడతారని ఆయన ఆ ప్రకటనలో తెలియజేశారు. ఇదే విధంగా వారి పూర్తి వివరాలను టెక్కలి సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా వారు మరియు వారి బిఎల్‌ఓల ద్వారా ప్రత్యక్ష విచారణ జరిపి భోగస్ ఫారం 7లుగా తేల్చడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రతి బూత్‌లోను ఎక్కువ సంఖ్యలో ప్రైవేటు వ్యక్తులతో అధికార పార్టీ నాయకులు ఫారం 7లు ధరఖాస్తు చేసి తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లును తొలగించి రాబోవు ఎన్నికల్లో న్యాయంగా గెలిచే సత్తా లేక ఇలా ఓట్లు తొలగించి అక్రమార్గంలో గెలవాలని చూస్తున్నారని అన్నారు. అనధికారికంగా ధరఖాస్తులు చేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టెక్కలి సబ్‌కలెక్టర్‌కు, కోటబొమ్మాళి తహశీల్దార్‌కు, పోలీస్‌స్టేషన్‌కు తెలుగుదేశంపార్టీ తరపున ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అధికార పార్టీ నాయకులు మన్ననలు పొంది గెలవాలని ఇలా చేతకాని విధంగా ఓట్లు తొలగించి గెలవాలని చూసిన ప్రజలు మీ అక్రమాలు, అన్యాయాలు అంతా గమనిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# స్థానిక సంస్థలకు బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలి

కోటబొమ్మాళి, డిసెంబర్ 8 ప్రభాతవార్త



భారతదేశంలో అణగారి ఉన్న కులాల్లో బిసి కులం ఒకటని, దాంట్లో అనేక రకమైన సామాజికవర్గాలు ఇంకా అట్టడుగు జీవనం స్థాయిలోనే ఉన్నారని అందుకు ఇప్పటికైనా బిసిల కోసం రిజర్వేషన్లు కల్పించి రాజ్యాధికారం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎన్.వెంకటరావు యాదవ్ అన్నారు. వారు ఇచ్ఛాపురం నుంచి తిరుపతి వరకు బిసిల రాజ్యాధికారం కోసం మరోస్వతంత్ర రథయాత్రలో భాగంగా శుక్రవారం ఉదయం చేరుకన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో 90శాతం బిసిలు ఉన్నప్పటికి ప్రభుత్వాలు బిసిలకు అణగదొక్కుతున్నాయని ఎన్నికల సమయంలో బిసిలను వినియోగించుకుని వారి ఓట్లుతో గద్దెనెక్కి ఎన్నికల అనంతరం వారి సంక్షేమం చూడడం లేదన్నారు. మహిళా బిల్లులో మొండిచేయి చూపి అన్ని వర్గాల హక్కులను కాలరాస్తున్నారని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలు కొంత వరకు కార్పోరేషన్లు ఏర్పాటు చేసి జీవనోపాధి కలిగే విధంగా పథకాలు రూపొందించిందని ఈ ప్రభుత్వంలో కార్పోరేషన్లుకు పైసా నిధులు లేకుండా ఉత్సవ విగ్రహాలుగా కూర్చోబెట్టిందని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. అది కాకుండా అణగారిన వర్గాల మహిళలపై దాడులు హక్కులు కల్పించాలని పోరాడితే వారిపై కేసులు పెడుతూ ఇబ్బందులు పాలు చేస్తున్నారని, ఇసుక, మద్యం, మైనింగ్‌లలో యధేచ్ఛగా దోచుకుంటున్నారని అన్నారు. 40 రోజుల తర్వాత ఈ యాత్ర ముగింపు కార్యక్రమంలో భారీ ఎత్తున 8 రాష్ట్రాల బిసి నేతలతో బహిరంగ సభ నిర్వహించనున్నామని ఆయన తెలిపారు. ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి రావుల నర్సింహరావు, జిల్లా బిసి సంఘం అధ్యక్షుడు చంద్రపతిరావు, యువజన ప్రచార కార్యదర్శి ఆళ్ల శివప్రసాద్, ప్రభాకర్, గౌరవ అధ్యక్షులు బోయిన గోవిందరాజులు, ఎస్.రామ్‌కుమార్, కోరాడ పెదగోవింద, చిన్న గోవింద, బోయిన ద్వారక, నౌగాపు నాగరాజు, బొమ్మాళి ప్రసాద్ ఉన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించాలి

కోటబొమ్మాళి, డిసెంబర్ 8 ప్రభాతవార్త



వైసీపీ ప్రభుత్వంలో అమలవుతున్న అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు గురించి ప్రజలకు వివరించాలని టెక్కలి నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి కోరారు. శుక్రవారం మేజర్ పంచాయతీ కోటబొమ్మాళిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అంతకు ముందు కోటబొమ్మాళి కొత్తమ్మతల్లిని ఆమె దర్శించుకున్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధి గురించి వివరించారు. సమస్యలు ఉంటే తక్షణం పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. సీనియర్ నాయకులు సంపతిరావు రాఘవరావు, రొక్కం సూర్యప్రకాష్, సర్పంచ్ కాళ్ల సంజీవరావు, మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, జెసిఎస్ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, పొట్నూరు బుజ్జి, ఇర్రి చిరంజీవి, వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## వైసీపీతోనే సంక్షేమ పథకాలు

వైసీపీ ప్రభుత్వంలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. శుక్రవారం మండలం నీలంపేట గ్రామంలో మానమ్మకం నువ్వే జగన్, ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే, పల్లెనిద్ర కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వంలో ఏ కుటుంబం ఎంత లబ్ధి పొందిందని ఆ కుటుంబానికి వివరించి వారిని నమోదు చేసుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వం అందించిన కరపత్రాలు చదివి వినిపించాలన్నారు. అంతకు ముందు వివిధ పథకాలతో కూడిన బోర్డును ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, జెసిఎస్ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, చిన్నసాన ఎంపీటీసీ నంబాళ్ల రాజశేఖర్, ఎంపీటీసీ ప్రతినిధి బొడ్డు చెంచులు, తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.



# ఘనంగా జన్మదిన వేడుకలు

జలుమూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త

చల్లవానిపేట జంక్షన్‌లో మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ప్రజలు మధ్య, ప్రజలతో ప్రజా నాయకుడుగా పేరు సంపాదించిన వ్యక్తి. ఆయన పుట్టిన రోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చల్లవానిపేట జంక్షన్‌లో కేక్ కటింగ్‌లో అనేక మంది నేతలు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొని తమ నాయకునికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బగ్గు లక్ష్మణరావు, టీడీపీ నాయకులతో పాల్గొన్నారు. అన్నసంతర్పణ చల్లవానిపేట సర్పంచ్ పి.రామచంద్రరావు ఏర్పాట్లు చేశారని తెలిపారు.

# గుండెపోటుతో లైన్‌మేన్ మృతి



సంతకవిటి, డిసెంబర్ 8 ప్రభాతవార్త

మండలంలో పని చేయుచున్న లైన్‌మేన్ గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. ఈయన సొంత గ్రామం ఎల్ఎన్‌పేట మండలం రావిచంద్రి గ్రామానికి చెందిన గాళాల రమణమూర్తి (53) తెల్లవారి ఉదయం రెండు గంటలకి గుండెపోటు రావడంతో రాజాం ఆసుపత్రికి తరలించడం జరిగింది. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రమణమూర్తికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన రెండు సంవత్సరాలుగా సంతకవిటిలో లైన్‌మెన్‌గా పని చేస్తున్నాడు. ఈయన చనిపోయిన వార్త విని సంతకవిటిలో ఉన్న గ్రామస్తులు రవిచంద్రి గ్రామస్తులు శోక సంద్రంలో మునిగిపోయారు. ఇలాంటి మంచి వ్యక్తిని దేవుడు తీసుకెళ్లిపోవడం చాలా బాధాకరమని గ్రామస్తులంతా సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పక్కా ఏర్పాట్లు చేయాలి

**పండగ వాతావరణం ఉట్టిపడేలా ఏర్పాట్లు ఉండాలి -పర్యటనను విజయవంతం చేయాలి : జిల్లా అధికారుల సమీక్షలో మంత్రి సీదిరి అప్పలరాజు**

శ్రీకాకుళం, డిసెంబర్ 8 ప్రభాతవార్త



ఉద్దానం కిడ్నీ రోగుల కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రూ.50 కోట్లతో పలాసలో నిర్మించిన వైఎస్సార్ సూపర్ స్పెషాలిటీ కిడ్నీ రీసెర్చ్ సెంటర్, రూ.700 కోట్లతో ఉద్దాన ప్రజల మంచినీటి అవసరాల కోసం నిర్మించిన వైఎస్సార్ సుజలధార పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 15న ప్రారంభించనున్నారని పశు సంవర్ధక శాఖామంత్రి సీదిరి అప్పలరాజు తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, ఎస్పి జి.ఆర్.రాధికలతో కలిసి ఏర్పాట్లుపై శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులతో ఆయన సమీక్షించారు. మంత్రి అప్పలరాజు మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటన పండగ వాతావరణం ఉట్టిపడేలా విజయవంతం చేయాలని కోరారు. ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు పర్యటన ఏర్పాట్లును చూసుకోవాలన్నారు. ముఖ్యమంత్రిగా తొలిసారి జగన్మోహన్‌రెడ్డి జిల్లాలో పలాసకు వచ్చారని గుర్తు చేశారు. పండగ వాతావరణం తలపించాలని అందుకు కృషి చేయాలని కోరారు. జిల్లాలోని అన్ని మండల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, కార్పోరేషన్ చైర్మన్లు, పలాస నియోజకవర్గంలోని కౌన్సిలర్లు, ఎంపీటీసీలకు సైతం ఆహ్వానపత్రాలు అందజేయాలన్నారు. పర్యటనలో భాగంగా ఇండస్ట్రియల్ పార్కునకు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారన్నారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖపట్నం నుంచి జిల్లాలో కంచిలి మండలం మకరాంపురం గ్రామానికి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా చేరుకుంటారని అక్కడ 20వేల కిలో లీటర్ల సామర్థ్యంతో నిర్మించిన ట్యాంక్ వద్ద వైఎస్సార్ సుజలధార పథకాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. హెలీప్యాడ్ వద్ద ఏర్పాట్లు చేయాలని ఆర్అండ్‌బి ఎస్ఈ కి ఆదేశించారు. అక్కడ నుంచి కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌కు హెలికాప్టర్‌లో చేరుకుంటారని, తర్వాత రైల్వే మైదానంలో బహిరంగ సభ ఉంటుందన్నారు. వర్షం పడితే సభా స్థలంలో నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పరిశుభ్రతకు సంబంధించిన అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా పంచాయతీ అధికారి బాధ్యత వహించాలన్నారు. సభకు వచ్చే వారికి మంచి నీరు పలాస మున్సిపల్ కమిషనర్, భోజన ఏర్పాట్లు జిల్లా సరఫరాల అధికారి చూడాలన్నారు. వేదిక వద్ద బారికేడ్లు చూసుకోవాలని ఆర్అండ్‌బి ఎస్ఈకి చెప్పారు. వేదిక వద్ద పక్కాగా ఏర్పాట్లు ఉండాలని ఆదేశించారు. ఇన్‌చార్జ్ మంత్రి, ఇతర మంత్రులు పక్క జిల్లాల మంత్రులు, రాష్ట్ర ఉన్నతాధికారులు జిల్లాకు వచ్చే అవకాశం ఉందని ప్రోటోకాల్ ఏర్పాట్లు చూసుకోవాలని పలాస సబ్‌కలెక్టర్‌కి ఆదేశించారు. కాన్వాయ్‌లో అంబులెన్స్ ఏర్పాటు, సమావేశ వేదిక వద్ద అందుబాటులో మెడికల్ పాయింట్లు ఏర్పాట్లు చేయాలని డిఎంహెచ్ఓకు తెలిపారు. సమావేశానికి వచ్చే లబ్ధిదారులకు వాటర్ బాటిల్స్, భోజన ఏర్పాట్లు చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారి, సిఈఓ జిల్లా పరిషత్ వారికి ఆదేశించారు. వేదిక వద్ద విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఎపిఇపిడిసిఎల్ ఎస్ఈని ఆదేశించారు. వేదిక వద్ద జగనన్నకు చెబుదాం పేరుతో నాలుగు గ్రీవెన్స్ కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎస్పి జి.ఆర్. రాధిక మాట్లాడుతూ 2వేల మంది సివిల్, ఏ.ఆర్.పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తామన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు, ఐదు చోట్ల పార్కింగ్ ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ సమావేశంలో నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ పర్యటన విజయవంతం చేసేందుకు అధికారులు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఉప కలెక్టర్లు నూరల్ అహ్మద్, ప్రత్యేక ఉప కలెక్టర్ జయదేవి, ఆర్డీఓలు భరత్‌నాయక్, సిహెచ్ రంగయ్య, డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్, పలాస మున్సిపల్ కమిషనర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.మీనాక్షి, డిఎస్ఓ వెంకటరమణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ప్రసాదరావు పాల్గొన్నారు.



అరసవిల్లి సూర్యనారాయణస్వామి దేవస్థానం, ఇంద్ర పుష్కరిణి పునర్నిర్మాణానికి శంకుస్థాపనకు రాష్ట్రష రెవెన్యూశాఖామంత్రి ధర్మాన ప్రసాదరావును ఆహ్వానిస్తున్న ఆలయ ఈఓ సూర్యప్రకాశరావు, వైకాపా సీనియర్ నాయకుడు గురుగుబెల్లి లోకనాధం, కె.ఎల్.ప్రసాద్, జి.వి.కృష్ణారావు ప్రభృతులు చిత్రంలో ఉన్నారు. ప్రభాతవార్త-శ్రీకాకుళం



# 43 బంతుల్లో 193 పరుగులు

## ప్రపంచరికార్డు బ్రేక్‌చేసిన క్రికెటర్ హాంజా సలీమ్

**మలాగా(స్పెయిన్):** టి10 క్రికెట్ చరిత్రలో వ్యక్తిగత అత్యధిక స్కోరు ప్రపంచ రికార్డు నమోదయింది. ఎడమచేతి వాటం బ్యాటర్ హాంజా సలీమ్ రికార్డు సాధించాడు. 43 బంతుల్లో ఏకంగా 193 పరుగులుచేసి ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక రన్స్ చేసిన క్రికెటర్‌గా రికార్డులకెక్కాడు. యూరోపియన్ టి10 లీగ్‌లో కాటలున్యా జాగ్వార్ తరపున ఆడుతున్న సలీమ్ సోహల్ హాస్పటల్టెట్ జట్టుపై ఈ ఘనత సాధించాడు. హాంజా సలీమ్ సిక్సర్లు, బౌండరీలతో బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఆతడు 22 సిక్సర్లు, 14 బౌండరీలు బాదాడు. ఆతడు ఆడిన 43 బంతుల్లో 36 బంతుల్ని బౌండరీకి తరలించాడు. అంతకుముందు టి10 క్రికెట్‌లో వ్యక్తిగత స్కోరు 163గా ఉంది. ఈరికార్డును సలీమ్ బ్రేక్‌చేసాడు. ముందు బానయటింగ్‌చేసిన కాటలున్యా జాగ్వార్ పది ఓవర్లలో వికెట్‌నష్టపోకుండా 257 పరుగులుచేసింది. హాంజా సలీమ్‌కి తోడుగా వచ్చిన మరో ఓపెనర్ యాసిర్ ఆలీ 19 బంతుల్లో 58 పరుగులుచేసాడు. భారత ఛేదనకు దిగిన సోలహల్ హాస్పటల్టెట్ పది ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 104 పరుగులే చేసింది. బానయటుతో విధ్వంసంచేసిన హాంజా సలీమ్ మూడు వికెట్లు తీయడం విశేషం. సోహల్ జట్టులో షాజద్ 22చేసిన పరుగులే అత్యధిక స్కోరు. ఆతడు 13 బంతుల్లో రెండురన్స్‌చేసాడు. హాస్పటల్టెట్ జట్టుపై గెలిచిన ఉత్సాహంతో కాటలున్యా జాగ్వార్ మరో విజయం సాధించింది. బెంగాలీ సీసీ జట్టుతోజరిగిన మ్యాచ్‌లో గెలిచింది.

# మోతేరా పిచ్‌కు ఐసిసి యావరేజ్ రేటింగ్



**న్యూఢిల్లీ:** భారత్‌లోజరిగిన వన్డే ప్రపంచకప్ నరకికెట్ అభిమానులకు ఎంతో ఉత్కంఠ కలిగించింది. టీమిండియా వరుసగా పది మ్యాచ్‌లు గెలిచి ఫైనల్‌కు చేరినా ఆసీస్ విజేతగా నిలిచి కప్పును గెలిచింది. ఇరుజట్లమధ్య జరిగిన ఫైనల్‌కోసం వినియోగించిపిచ్‌తోపాటు కీలక మ్యాచ్‌లకు సంబంధించినపిచ్‌ల రేటింగ్‌ను ఐసిసి తాజాగా విడుదలచేసింది. భారత్ ఆసీస్ ఫైనల్ మ్యాచ్ జరిగిన మోతేరా పిచ్‌కు ఐసిసి యావరేజ్ రేటింగ్ ఇచ్చింది. పిచ్ చాలా మందకొడిగా ఉన్నట్లు వెల్లడించింది. అయితే ఔట్‌ఫీల్డ్‌మాత్రం చాలా బాగుందని ఐసిసి మానయచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ వెల్లడించాడు.

తొలుత బ్యాటింగ్‌చేసిన టీమిండియా 50 ఓవర్లలో 240 పరుగులు మాత్రమే చేసింది. ఆ తర్వాత లక్ష్యఛేదనలో ఆసీస్ నాలుగు వికెట్లను నష్టపోయి 43 ఓవర్లకే లక్ష్యం ఛేదించింది. వాంఖడే పిచ్‌ను కూడా మార్చారంటూ కథనాలు రావడంతో ఐసిసి అధికారులు స్పష్టత ఇచ్చారు. కొత్తపిచ్‌కు బదులు వాడిన పిచ్‌పై మ్యాయచ్‌ను నిర్వహించారంటూ ఆరోపణలు వచ్చాయి. ఈ నరకమంలో ఆపిచ్‌కు ఐసిసి బెస్ట్ పిచ్ అని రేటింగ్ ఇచ్చింది. రెండో సెమీస్ జరిగిన కోల్‌కత్తాలోని ఈడెన్ గార్డెన్‌కు యావరేజ్ రేటింగ్ దక్కింది.

ఆస్ట్రేలియా దక్షిణాఫ్రికా మధ్య రెండో సెమీస్ జరిగిన సంగతి తెలిసిందే. స్వల్ప స్కోర్లు నమోదయిన ఆ మ్యాచ్‌లో ఆసీస్ విజయం సాధించింది. ఐసిసి రిఫరీ జవగళ్ శ్రీనాథ్ ఈడెన్ గార్డెన్స్ మైదానం ఔట్‌ఫీల్డ్‌కు వెరీగుడ్ అనిరేటింగ్ ఇచ్చాడు. టీమిండియా దేశవ్యాప్తంగా తొమ్మిదిమైదానాల్లో తొమ్మిది లీగ్ మానయచ్‌లు ఆడింది. కోల్‌కత్తా, లక్నో, అహ్మదాబాద్, చెన్నై మైదానాల్లో జరిగిన మ్యాచ్‌లకు వాడిన పిచ్‌లన్నింటికీ కూడా ఐసిసి యావరేజ్‌రేటింగ్ ఇచ్చింది.



## ప్రొటీస్ సిరీస్ తొలిమ్యాచ్‌కు

# వరుణ గండం!

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాలోని దర్బన్ కింగ్స్‌మీడ్‌లో జరిగే భారత్ తొలి టి20 మ్యాచ్‌కు వర్షం ముప్పు ఉండటంతో మ్యాచ్ డౌటే అని ఆందోళన కలుగుతోంది. వన్డే వరల్డ్‌కప్ చేజార్చుకున్న భారత క్రికెట్ జట్టు తర్వాత ఆసీస్‌తో టి20 సిరీస్‌ను సొంతంచేసుకుని కొంత రికవరీ అయింది. ఇపుడు ప్రొటీస్ టూరుకు సిద్ధం అయింది. దర్బన్‌లోని కింగ్స్‌మీడ్ గ్రౌండ్‌లో దక్షిణాఫ్రికాతో తొలి టి20 ఆడుతుంది. అయితే ఆదివారం జరిగే ఈమ్యాచ్‌కు వర్షం ముప్పు ఉంది. ఈటీ20 సిరీస్‌కోసం భారత క్రికెటర్లు ఇప్పటికే దర్బన్‌కు చేరుకున్నారు.

అయితేవిమానం దిగినప్లేయర్లను వర్షం పలకరించింది. అందరూ తలపై లగేజి బ్యాగ్స్ పెట్టుకుని బస్సు వద్దకు పరుగులు తీసారు. మరో రెండురోజులు కూడా దర్బన్‌లో వాతావరణం ఇలాగే ఉంటుందని అంచనా. ఫస్ట్ మ్యాచ్ జరిగే ఆదివారంకూడా వర్షం వస్తుందని వాతావరణశాఖ హెచ్చరించింది. అందు వల్ల ఈమ్యాచ్ ఆపేసే అవకాశాలుకూడాఉన్నాయి. దర్బన్ వాతావరణంలో తేమ ఎక్కువ ఉంటుంది. ఉష్ణోగ్రత 21 డిగ్రీలవరకూ ఉండవచ్చు. ఈ పరిస్థితి ప్లేయర్స్‌కు అంత వీలుకాదని తెలుస్తోంది. తొలిమ్యాచ్ రాత్రి 9.30గంటలకు జరగాల్సి ఉంది. రెండో టి20 ఈనెల 12వ తేదీ రాత్రి 9.30కి గ్కెబెర్హాలోని సెయింట్ జార్జ్ పార్క్‌లో జరుగుతుంది. మూడో టి20 ఈనెల 14నఅదే టైమ్‌కు జోహాన్స్ బర్గ్‌లోని న్యూవాండర్స్ స్టేడియంలో జరుగుతుంది.

# పంజాబ్ కింగ్స్‌కు మళ్లీ సంజయ్‌బంగార్!

**అమృత్‌సర్:** ఐపిఎల్ 2024 సీజన్‌కుముందు పంజాబ్ కింగ్స్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ జట్టు క్రికెట్ డెవలప్‌మెంట్ హెడ్‌గా టీమిండియా మాజీ ఆటగాడు సంజయ్ బంగర్‌ను నియమించింది. పంజాబ్ ఫ్రాంచైజీతో బంగర్ జతకట్టడం మొదటిసారేమీ కాదు. 2014 సీజన్‌లో పంజాబ్‌కు అసిస్టెంట్‌కోఎచ్‌గా, 2015, 2016 సీజన్లలో హెడ్‌కోచ్‌గాను పనిచేసాడు.

వచ్చే ఏడాదిసీజన్‌లోప్రధాన కోచ్‌ట్రెవర్ బేలిస్‌తో కలిసి బంగర్ పనిచేస్తాడు. పంజాబ్ డెవలప్‌మెంట్ హెడ్‌గా బాధ్యతలు చేపట్టడంపట్ల బంగర్ సంతోషం ప్రకటించాడు. మరోసారి పంజాబ్‌ఫ్రాంచైజీతో కలిసి పనిచేయడం మంచి పరిణామంగా పేర్కొన్నాడు. మేం ఈ ఏడాది తక్కువమంది ప్లేయర్లను విడుదలచేసామని, మా జట్టులోప్రస్తుతం అద్భుతమైన ఆటగాళ్లు ఉన్నారని, అన్ని విభాగాల్లో మా జట్టు పటిష్టంగా ఉందని, రాబోయే సీజన్‌లో విజయం సాధించేందుకు అన్ని విధాలా ప్రయత్నిస్తామని బంగర్ వెల్లడించాడు. ఐపిఎల్ 2024 సీజన్‌కు సంబంధించినమ ఇనీ వేలం డిసెంబరు19న దుబాయ్ వేదికగా జరుగుతుంది.

# ఆసియాకప్‌లో టీమిండియా బోణీ

## ఏడు వికెట్ల తేడాతో అఫ్గాన్ జట్టు ఓటమి



**న్యూఢిల్లీ:** అండర్19 ఆసియా కప్‌లో టీమిండియా బోణీ కొట్టింది. దుబాయ్ వేదికగా ఆఫ్గనిస్తాన్‌తోజరిగిన తొలి మ్యాచ్‌లో ఏడు వికెట్ల తేడాతో భారత యువ జట్టు ఘనవిజయం సాధించింది. భారత విజయంలో కెప్టెన్ కులకర్ణి ఆల్‌రౌండ్ ప్రదర్శనతో కీలకపాత్ర పోషించాడు. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆఫ్గనిస్థాన్ 50 ఓవర్లలో 173 పరుగులకే ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో రాజ్ లింబానీ, కులకర్ణి తలామూడు వికెట్లు తీసి ఆఫ్గన్ పతనాన్ని శాసించగా నమన్ తివారీ రెండు వికెట్లు తీసాడు. ఆఫ్ఘన్ బ్యాటర్లలో ఓపెనర్ జమ్షీద్ జద్రాన్ 43 పరుగులతో టాప్ స్కోరరుగా నిలిచాడు. అనంతరం 174 పరుగుల స్వల్పలక్ష్యంతో బరిలోకిదిగిన టీమిండియా 37.3 ఓవర్లలో మూడు వికెట్లు నష్టపోయి లక్ష్యం ఛేదించింది. భారత ఇన్నింగ్స్‌లో కెప్టెన్ కులకర్ణి(70) పరుగులతో అజేయంగా నిలిచి మ్యాచ్‌ను ఫినిష్‌చేసాడు. ఆతడితో పాటు ముషీర్‌ఖాన్ 489 పరుగులతో రాణించాడు. ఇక టీమిండియా తమ తదుపరి మానయచ్‌లో డిసెంబరు పదిన దాయాది పాకిస్థాన్‌తో తలపడనుంది.

# వాణిజ్యం

# ఐదోసారి వడ్డీరేట్లు యధాతథం..

**ముంబై, డిసెంబరు 8:** కీలక వడ్డీరేట్లను యధాతథంగా ఉంచుతున్నట్లు రిజర్వ్ బ్యాంకు గవర్నర్ శక్తికాంతదాస్ శుక్రవారం వెల్లడించారు. దీంతో రెపోరేటు 6.5శాతం వద్ద స్థిరంగా కొనసాగనుంది. కీలక రేట్లలో ఎలాంటి మారునప చేయకపోవడం వరుసగా ఇది ఐదోసారి. బుధవారం ప్రారంభమైన ఆర్‌బిఐ ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన కమిటీ సమావేశ నిర్ణయాలను శక్తికాంత దాస్ శుక్రవారం ప్రకటించారు. భారత ఆర్థిక వ్యవస్థ బలంగా పుంజుకుం టోంది. దేశ ఆర్థిక వ్యవస్థ పునాదులు పటిష్టంగా ఉన్నాయని శక్తికాంత దాస్ తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరం రిటైల్ ద్రవ్యోల్బణం 5.4 శాతంగా ఉండొచ్చని ఆర్‌బిఐ అంచనా వేసింది. 2023-24 మూడో త్రైమాసికంలో ఇది 5.6 శాతంగా, నాలుగో త్రైమాసికంలో 5.2శాతం ఉండొచ్చని తెలిపింది. లక్ష్యిత పరిధి అయిన నాలుగు శాతానికి ఇంకా చేరుకోవాల్సి ఉందని పేర్కొంది. 2023-24లో దేశ జిడిపి వృద్ధిరేటు అంచనాలను 6.5శాతం నుంచి 7శాతానికి ఆర్‌బిఐ పెంచింది. మూడో త్రైమాసికంలో ఇది 6.5శాతంగా, నాలుగో త్రైమాసికంలో 6శాతంగా ఉండొచ్చని తెలిపింది. వచ్చే ఆర్థిక సంవత్సరం తొలి మూడు త్రైమాసికాల్లో వృద్ధిరేటు వరుసగా 6.7శాతం, 6.5శాతం, 6.4 శాతంగా ఉండే అవకాశం ఉందని పేర్కొంది. వర్ధమాన ఆర్థిక వ్యవస్థ కరెన్సీలతో పోలిస్తే రూపాయి విలువలో ఒడుదుడుకులు చాలా తక్కువగా ఉన్నాయని దాస్ తెలిపారు. 2023 డిసెంబరు 1 నాటికి భారత విదేశీ మారక నిల్వలు 604 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఆర్‌బిఐ వెల్లడించింది. డిజిటల్ రుణాల్లో మరింత పారదర్శకత తెచ్చేలా రుణ ఉత్పత్తులను అందించే వెబ్ అగ్రిగేటర్ల కోసం ఆర్‌బిఐ మార్గదర్శకాలను రూపొందించనున్నట్లు శక్తికాంత దాస్ తెలిపారు.



# ఐపిఓకు ఇండియా షెల్టర్ ఫైనాన్స్

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** గృహ రుణాలు అందించే ఇండియా షెల్టర్ ఫైనాన్స్ ఐపిఓ డిసెంబరు 13న ప్రారంభం కానుంది. డిసెంబరు 15 వరకు షేర్లకు బిడ్లు దాఖలు చేయొచ్చు. ఐపిఓ షేరు ధరల శ్రేణిని రూ.469-493 గా నిర్ణయించారు. గరిష్ఠ ధర వద్ద మొత్తం రూ.1,200 కోట్లు సమీకరించాలని కంపెనీ యోచిస్తోంది. ఈ ఐపిఓలో రూ.800 కోట్ల విలువ చేసే కొత్త షేర్లను ఇండియా షెల్టర్ ఫైనాన్స్ జారీచేయనుంది. మరో రూ.400 కోట్ల విలువ చేసే షేర్లను 'ఆఫర్ ఫర్ సేల్' కింద అందుబాటులో ఉంచుతున్నారు. క్యాటలిస్ట్ ట్రస్టీషిప్ లిమిటెడ్, మ్యాడిసన్ ఇండియా ఆపర్చునిటీస్-4, నెక్సస్ వెంచర్స్ 3 లిమిటెడ్, నెక్సస్ ఆపర్చునిటీ ఫండ్ 2 లిమిటెడ్, ఎంఐఒ స్టారాక్ ప్రమోటర్లు తమ షేర్లను ఆఫర్ ఫర్ సేల్‌లో విక్రయిస్తున్నారు. ఈ ఐపిఓ ద్వారా సమకూరిన నిధులను ఇండియా షెల్టర్ ఫైనాన్స్ తమ భవిష్యత్ మూలధన అవసరాలు, సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం వినియోగించనుంది. తాజా పబ్లిక్ ఇష్యూలో అందుబాటులో ఉన్న షేర్లలో సగం వరకు అర్హతగల సంస్థాగత కొనుగోలుదారులకు, 35శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు, 15శాతం సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు కేటాయించారు. ఇన్వెస్టర్లు గరిష్ఠంగా 30 షేర్లకు బిడ్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ లెక్కన గరిష్ఠ ధర వద్ద రూ.14,790 పెట్టుబడిగా పెట్టాలి. వెస్ట్‌బ్రిడ్జ్ కేపిటల్, నెక్సస్ వెంచర్ పార్ట్‌నర్స్ మద్దతు ఉన్న ఇండియా షెల్టర్ ఫైనాన్స్, రిటైల్ గృహ రుణాలు జారీ చేస్తుంటుంది. ఈ కంపెనీకి బలమైన టెక్నాలజీ మౌలిక వసతులు, విస్తృత పంపిణీ నెట్‌వర్క్ ఉంది. స్వయం ఉపాధి కస్టమర్లే లక్ష్యంగా ఇది సేవలందిస్తోంది. అల్ప, మధ్యాదాయ వర్గాల్లో తొలిసారి గృహ రుణం తీసుకుంటున్న వారిపై ప్రధానంగా దృష్టిసారిస్తుంది.




# ప్రజ్ ఇండస్ట్రీస్ షేర్లు భారీ పతనం

**ముంబై, డిసెంబరు 8:** దేశంలోని పలు రాష్ట్రాల్లో వర్షభావం కారణంగా ఈ సంవత్సరం చెరకు దిగుబడి తగ్గింది. దీంతో దేశీయంగా చక్కెర కొరత ఏర్పడింది. దీంతో ప్రభుత్వం ఎగుమతులపై ఆంక్షలు విధించింది. అయినప్పటికీ చక్కెర కొరత కొనసాగడంతో చెరకు నుంచి ఇథనాల్ ఉత్పత్తిని అరికట్టాలని భావిస్తోంది. దీంతో చక్కెర నుంచి ఇథనాల్ తయారు చేసే కంపెనీల షేర్లు పడిపోతున్నాయి. శుక్రవారం ప్రజ్ ఇండస్ట్రీస్ దాదాపు 8శాతం నష్టపోయింది. 2023-24లో ఇథనాల్ ఉత్పత్తికి చెరకు రసం లేదా చక్కెర సిరప్‌ను ఉపయోగించకుండా ఉండాలని అన్ని చక్కెర కర్మాగారాలు, డిస్టిలరీలను ఆదేశిస్తూ వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశించింది. 'గత త్రైమాసికాల్లోఇథనాల్‌లోకి మళ్లించడం చాలా అర్థవంతంగా ఉంది. చక్కెర కంపెనీలకు మార్జిన్ అక్రెటివ్ ఉంది. ఇథనాల్ సేకరణలో మందగమనం ఉన్నందున అటువంటి అభివృద్ధి చక్కెర కంపెనీలకు మంచిది కాదు. ఓఎంసిలు, దాని మార్జిన్‌లపై ప్రభావం చూపుతుంది' అని ఫిన్లమ్ రీసెర్చ్ హెడ్ నిరవ్ కర్కేరా తెలిపారు. అనేక చక్కెర కంపెనీలు తమ ఆదాయాల్లో గణనీయమైన వాటా కోసం ఇథనాల్ ఉత్పత్తిపై ఆధారపడతాయి. ప్రజ్ ఇండస్ట్రీస్ భారతదేశంలో దేశీయ ఇథనాల్ తయారు చేయడంలో బలమైన అధిక వాటా కలిగి ఉంది. ప్రజ్ ఇండస్ట్రీస్ దాదాపు 60-65 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరం సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ తన ఆదాయంలో 75శాతం బయో-ఎనర్జీ విభాగం నుంచి ఉత్పత్తి చేసింది. ప్రభుత్వం నిర్ణయంతో ప్రజ్ ఇండస్ట్రీస్ స్టాక్‌పై ఒత్తిడి కొనసాగుతోంది.




# యుపిఐ లిమిట్ రూ.5 లక్షలకు పెంపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** దేశంలో ఆన్‌లైన్ చెల్లింపులు ఏటికేడాది పెరుగుతున్నాయి. అదే సమయంలో మోసాలు కూడా పెరుగుతున్నాయి. దీంతో ఆర్‌బిఐ యుపిఐ చెల్లింపు విధానంలో ఎప్పటికప్పుడు సమీక్షలు జరుపుతూ మార్పులు చేర్పులు చేస్తోంది. ఇదే క్రమంలో శుక్రవారం జరిగిన ఆర్‌బిఐ ద్రవ్య పరపతి సమీక్షలో కీలక నిర్ణయం తీసుకుంది. ఆసుపత్రులు, విద్యాసంస్థలకు చేసే చెల్లింపుల పరిమితిని భారీగా పెంచుతూ ఆర్‌బిఐ కీలక నిర్ణయం వెలువరించింది. దేశంలో యుపిఐకి సంబంధించి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ రెండు ప్రకటనలు చేశారు. ఇందులో మొదటిది ఆన్‌లైన్ చెల్లింపుల వ్యవస్థకు సంబంధించి ఓ ప్రత్యేక నిర్ణయం కాగా, మరొకటి యుపిఐ వ్యవస్థకు సంబంధించింది. మొదటి నిర్ణయం ప్రకారం ఇకపై ఆసుపత్రులు, విద్యాసంస్థలకు చేసే చెల్లింపులను ప్రస్తుతం ఉన్న లక్ష రూపాయల నుంచి 5 లక్షలకు పెంచారు. విద్య, ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాల కోసం ఎక్కువ మొత్తంలో యూజర్లు చెల్లింపులు చేయడానికి ఇది ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. మరోవైపు కొన్ని నిర్ణీత వర్గాలకు చేసే రిపీటెడ్ చెల్లింపుల కోసం ఆన్‌లైన్ ఇ-ఇన్‌స్ట్రక్షన్ పరిమితిని కూడా పెంచుతూ ఆర్‌బిఐ మరో నిర్ణయం తీసుకుంది. ఇందులో మ్యూచువల్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్‌లు, ఇన్సూరెన్స్ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్‌లు, క్రెడిట్ కార్డు రీపేమెంట్‌లు ఉన్నాయి. ఇలా రిపీట్ పేమెంట్స్ చేసే పరిమితిని లక్ష రూపాయలకు పెంచారు. ప్రస్తుతం 15వేలకు మించి తరచుగా చేసే పేమెంట్స్‌కు అదనపు ప్రామాణీకరణ అవసరం అవుతుంది. దీన్ని ఇప్పుడు లక్షకు పెంచారు.




# అర్బన్ బ్యాంకు లైసెన్స్ రద్దు చేసిన ఆర్‌బిఐ

**ముంబై, డిసెంబరు 8:** గత కొన్ని రోజులుగా ప్రభుత్వ, ప్రైవేట్ అనే తేడాలేకుండా నిబంధనలు అతిక్రమించిన బ్యాంకుల లైసెన్స్ క్యాన్సిల్ చేయడం, లేదా భారీ జరిమానాలు విధించడం వంటి కఠిన చర్యలు తీసుకుంటున్న రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తాజాగా మరో బ్యాంకు లైసెన్స్ రద్దు చేస్తూ, ఉత్తర్వులు జారీచేసింది. ఉత్తరప్రదేశ్‌లోని సీతాపూర్‌లోని అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ లైసెన్స్‌ను ఆర్‌బిఐ క్యాన్సిల్ చేసింది. ఈ బ్యాంకుకు సరైన ఆదాయం లేకపోవడమే కాకుండా ఆదాయ మార్గాలు వచ్చే అవకాశాలు కూడా బాగా క్షీణించడంతో ఆర్‌బిఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బ్యాంకు లైసెన్స్ రద్దు చేయడంతో లావాదేవీలన్నీ కూడా వెంటనే నిలిపివేయాలని రిజర్వ్ బ్యాంకు ఆదేశించింది. అయితే కస్టమర్లు ఆందోళన చెందకుండా ఉండడానికి ప్రతి డిపాజిటర్ డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ నుంచి రూ.5 లక్షల బీమా క్లెయిమ్ స్వీకరించడానికి అర్హులని వెల్లడించింది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకుల లైసెన్స్ రద్దు చేయడం ఇదే మొదటి సారి కాదు, గత కొన్నిరోజులకు ముందు కొల్హాపూర్ కేంద్రంగా పనిచేస్తున్న 'శంకర్రావు పూజారి నూతన్ నగరి సహకారి బ్యాంకు లిమిటెడ్' లైసెన్స్‌రద్దు చేస్తూ ఆర్‌బిఐ ఉత్తర్వులు జారీచేసింది. అంతే కాకుండా బ్యాంకు ఆఫ్ అమెరికా, ఎన్ఎ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు లిమిటెడ్ వంటి వాటికి భారీ జరిమానాలు విధించింది.



# ఉల్లి ఎగుమతులపై కేంద్రం నిషేధం..

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** దేశంలో ఉల్లి ధరలు మళ్లీ మండిపోతున్నాయి. చాలా రాష్ట్రాల్లో కిలో ఉల్లి కనీస ధర రూ.50పైనే పలుకుతోంది. దీంతో వీటి ధరల కట్టడికి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. 2024 మార్చి 31 వరకు ఉల్లి ఎగుమతులపై నిషేధం విధించింది. ఈ మేరకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ ఫారిన్ ట్రేడ్ (డిజిఎఫ్‌టి) తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసింది. దేశీయంగా ఉల్లి అందుబాటులో ఉంచడంతో పాటు ధరలు అదుపు చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. శుక్రవారం డిసెంబర్ 8 నుంచే ఈ నిషేధం అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. అయితే ఇందులో కొన్ని మినహాయింపులు కల్పించింది. ఈ నోటిఫికేషన్‌కు ముందే ఓడల్లో లోడ్ అయిన ఉల్లిని, ఇప్పటికే కస్టమ్స్‌కు అప్పగించిన ఉల్లి లోడ్‌ను ఎగుమతి చేసుకోవచ్చని డిజిఎఫ్‌టి వెల్లడించింది. అయితే ఇతర దేశాల అభ్యర్థనల మేరకు భారత ప్రభుత్వం అనుమతిస్తే, ఆయా దేశాలకు ఉల్లి ఎగుమతులు చేసుకోవచ్చని స్పష్టం చేసింది. దేశీయ మార్కెట్లలో ఉల్లి ధరలను అదుపు చేసేందుకు ఇటీవల కేంద్రం పలుమార్లు ఎగుమతుల పాలసీని సవరించిన విషయం విదితమే. ఈ యేడాది ఆగస్టులో ఉల్లి ఎగుమతులపై 40శాతం కస్టమ్స్ సుంకాన్ని విధించింది. ఆ తర్వాత అక్టోబర్‌లో దాన్ని సవరిస్తూ, ఉల్లికి కనీస ఎగుమతి ధరలను 800 డాలర్లుగా నిర్ణయించింది. తాజాగా ఎగుమతుల పై నిషేధం అమల్లోకి తెచ్చింది.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. కీలక వడ్డీరేట్లను యధాతథంగా కొనసాగిస్తున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించడంతో సూచీలు శుక్రవారం సరికొత్త గరిష్టాలను తాకాయి. చివరికి సెన్సెక్స్ 303.91 పాయింట్లు పెరిగి 69,825.60పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 68.25 పాయింట్ల పెరిగి 20,969.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.38 వద్ద నిలిచింది. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇన్ఫోసిస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, విప్రో, యాక్సిస్‌బ్యాంకు, ఐసిఐసిఐబ్యాంకు టైటాన్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎల్‌అండ్‌టి, ఎస్‌బిఐ వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. ఐటిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్ టాటా మోటార్స్, నెస్లే, ఏసియన్ పెయింట్స్, టాటా స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.